

న్యూఢిల్లీ లేఖ

డా.జయ్ దుబాషి

"థై హాండ్, గ్రేట్ అనార్క్! (మహా అరాచకవాదీ! నీ హస్తం!) అనే విచిత్రమైన శీర్షికతో నీరద్ సి. చౌధురి రాసిన తాజా విడత ఆత్మ కథ ఖరీదు ఆరు వందల రూపాయల పై చిలుకు. అది ఆ రచయిత శాశ్వతంగా ఇంగ్లండ్‌కు వెళ్ళిపోయే ముందు అయన ఆస్తి మొత్తం విలువ కన్నా ఎక్కువ. అంత డబ్బు నేను వెచ్చించగలిగి ఉన్నా ఆ పుస్తకం కొనను. అంటే ఆ పుస్తకం అంత విలువ లేనిదని కాదు. అది దాదాపు వెయ్యి పేజీల బరువైన ఉద్గ్రంథం. బ్రిటిష్ సామ్రాజ్యం ఉచ్ఛ దశలో ఉన్నప్పుడు మెకాలే రాస్తూ ఉండినటువంటి ఉద్గ్రంథం లాంటిది అది. దాని భావాలలో కూడా అది విక్టోరియన్ యుగానికి చెందినదే. ఇంగ్లండ్‌లో చౌధురి పట్ల చాలా మోజు ఉంది. అక్కడి దుకాణాల నిండా ఆయన ఆత్మ కథ మొదటి భాగం పుస్తకాల సెకండ్ హాండ్ ప్రతులు ఉంటాయి. పారిస్‌లో లెఫ్ట్ బ్యాంక్ పక్కన పుస్తకాల దుకాణాల్లో నేను ఒకసారి ఆ పుస్తకం సెకండ్ హాండ్ ప్రతిని చూశాను. ఆ దుకాణాల్లో 'ట్రాపిక్ ఆఫ్ కాన్సర్' మొదలయిన దాదాపు అశ్లీల పుస్తకాలు అనదగిన వాటిని అమ్ముతుంటారు. ఇంకా కౌమార దశ వీడని యువకులు ఆ పుస్తకాలు కొనుక్కోవడానికి ఒకప్పుడు ఉబలాట పడుతుండే వాళ్ళు. ఆ దుకాణంలో నేను చౌధురి ఆత్మకథను కొందామనే అనుకున్నానుగాని ఆ పుస్తకం మీద చౌధురి సంతకం ఉండటం చూసి ఆ ఆలోచన విరమించుకున్నారు. నీరద్ బాబును చదవటం ఒక ఎత్తయితే, ఆయనను స్వయంగా ఇంట్లో ఉంచుకోవటం మరో ఎత్తు. కనుక నేను నచ్చలేదన్నట్టు భజాలెగరేసి పుస్తకాన్ని దుకాణావారుకు తిరిగి ఇచ్చేశాను.

చౌధురి పట్ల నాకు ఇంత వ్యతిరేకత దేనికో, మరి కొందరి పట్ల కూడా, ఇందిరాగాంధీ విషయంలో ఆమె బతికి ఉన్నంత కాలమూ, చనిపోయాక ఆమె తరహా మనుషులు పట్ల ఇంత వ్యతిరేకత దేనికో నాకు అర్థం కాదు. కొన్నేళ్ళ కిందట నేను ఆక్స్‌ఫర్డ్‌లో ఉండటం తటస్థించింది. ఇప్పుడు చౌధురి ఉంటున్నది అక్కడే. ఐతే ఆయనకు అక్కడి విశ్వ విద్యాలయంతో ఎటువంటి సంబంధమూ లేదు. కాని ఆయన స్నేహితులు మాత్రం అటువంటి అభిప్రాయం కల్పించడానికి ప్రయత్నిస్తుంటారు. నేను అక్కడ ఉన్నప్పుడు ఒక స్నేహితుడు నన్ను ఆయన దగ్గరకి తీసుకు వెళ్తానన్నాడు. కాని నేను నిరాకరించాను. మొదటిది నాకు అప్పుడు అంత వ్యవధి లేదు. రెండో కారణం ఏమంటే. ఒక సాయంత్రం మొత్తాన్ని ఆక్స్‌ఫర్డ్‌లో ఆయన దగ్గర వ్యర్థం చేయటం నాకు ఇష్టం లేకపోయింది. ఆయన రాసిన కొత్త పుస్తకం నేను ఇంకా చదవలేదు. కాని బ్రిటిష్ పత్రికలో సమీక్షలు చదివాను. నేను ముందే చెప్పినట్టు ఆ సమీక్షలు ప్రశంసాత్మకమైనవి. చౌధురి ఇంగ్లీషు వాళ్ళను ఎంతగా పొగుడుతారంటే, వాళ్ళు ఆయన పట్ల సమానమైన అభిమానాన్నే చూపుతారు. ఆయన ఒక బ్రౌన్ సాహెబ్‌గా మారిపోయారు. 1947కు ముందు నిజమైన సాహెబ్‌లు రాయ్ బహదూర్‌లను, సామంత రాజులను చూసినట్లే ఈ బ్రౌన్ సాహెబ్‌ను చూస్తారు. చౌధురి ఇది గుర్తించలేనంత అజ్ఞాని కాదు. కానీ ఆయన చేయగలిగింది మరి ఏమీ లేదు. 91 సంవత్సరాల వయసులో ఇంగ్లండ్‌లోని

జననీ జన్మభూమిశ్చ..


ఆక్స్‌ఫర్డ్‌లో అసౌకర్యమైన ఇంటిలో జీవితం గడుపుతూ ఆయన స్వాతంత్ర్యానికి ముందరి భారత దేశం గురించి కథలు చెపుతూ వలస పోయిన సాహెబ్‌లను, బ్రౌన్ సాహెబ్‌లను, పింక్ సాహెబ్‌లను కూడా ఆనందింప జేస్తుంటారు. తాను ఒక విదూషకుడిగా మారిపోయానని, అందరికీ వినోదం కలిగిస్తున్నానని కూడా ఆయన గుర్తించలేక పోతున్నారు. సెయింట్ జేమ్స్‌లోని తమ క్లబ్బుల్లో బ్రిటిష్ వాళ్ళు ఆయన గురించి ఏమి అనుకుంటూ ఉంటారోనని నేను ఆలోచిస్తుంటాను. చౌధురికి ఆ క్లబ్బు వాకిట్లోకి కూడా ప్రవేశం లేదు.

చౌధురి భారత దేశాన్ని ఎందుకు ద్వేషిస్తారంటే తనను తానే ద్వేషించుకుంటారు గనుక. ఒక రకంగా ఆయన ఇలా మారడానికి బాధ్యత మనదే. ఎందుకంటే ఆయన ఇక్కడ ఉన్నప్పుడు మనం ఆయనను తీవ్రంగా పట్టించుకోలేదు. అయితే అటువంటి వ్యక్తిని ఆయన కోరుకున్నంత తీవ్రంగా మనం ఎట్లా పట్టించుకుంటామో నాకు అర్థం కాదు. "1947లో భారత దేశాన్ని వదిలి వేయడం బ్రిటిష్ చరిత్రలో కెల్లా సిగ్గు చేటయిన చర్య" అని ఆయన రాస్తాడు. ఆయన చెప్పేదానికంతా నేపథ్యం ఇదే. పైగా అది చాలా చౌకబారు నేపథ్యం కూడా. 1947లో జరిగిన ప్రతిదీ ఇటువంటి వదిలేయడమే నని ఆయన భావిస్తారు. మనం అనాథలమైనట్టు, బ్రిటిష్ వాళ్ళు హఠాత్తుగా అనాథ శరణాలయాన్ని మూసివేసి మనను లోకం మీదికి వదిలినట్టు ఆయన భావిస్తారు. మనను బ్రిటిష్ వాళ్ళు వదిలేశారా? మనం వాళ్ళను వదిలేశామా? ఆ చర్య ఎందుకు సిగ్గు చేటయిన చర్య అవుతుంది? బ్రిటిష్ పాలన మొత్తం మీద న్యాయమైనదని, సమర్థమైనదని, నిజాయితీ కలిగినదని చౌధురి భావిస్తారు. అది నిజమే కావచ్చు. అయినా ఆ పాలన బ్రిటిష్ వారిదని, భారతీయులది కాదనే వాస్తవం అట్లాగే ఉంటుంది. వారి పాలనలో న్యాయం, సమర్థత, నిజాయితీ ఉన్నాయనే కారణం మీద మనం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడగూడదా? ప్రభుత్వాలను అంచనా కట్టడానికి కొలబద్దలు ఇవేనా? చౌధురి అలాగే భావిస్తారు. బహుశా అందుకే బ్రిటిష్ వారు భారత దేశాన్ని వదిలేసిన వెంటనే ఆయన కూడా దేశాన్ని వదిలేశారు. వారి "న్యాయమైన, సమర్థమైన, నిజాయితీగల" పాలనలో నివసించేందుకు ఐదు వేల మైళ్ళ దూరం వెళ్ళిపోయారు.

ఈ న్యాయమైన, సమర్థమైన, నిజాయితీ పరులైన పాలకులు రేపు అన్యాయపరులు, అసమర్థులు, నిజాయితీ లేని వారు అని తేలితే ఏం జరుగుతుంది? నీరద్‌బాబును, ఆయన భార్యను ఆక్స్‌ఫర్డ్ సందుల్లో ఒక గూండాల ముఠా చుట్టుముట్టి కొడితే ఏం జరుగుతుంది? లండన్‌లోను, బ్రాడ్‌ఫోర్డ్‌లోను ఎంతో మంది భారతీయులు ఈ అనుభవాన్ని ఎదుర్కొన్నారు. లండన్‌లోని చాలా ప్రాంతాలతో సహా బ్రిటిష్ పట్టణాలెన్నిటిలోనో శ్వేత జాతి బ్రిటిష్ కర్కోటకులు రాజ్యం చేస్తున్నారు. వాళ్ళు ఆక్స్‌ఫర్డ్‌లోని ఈ అనామక భారతీయుడి పైన ఏదో ఒక రోజు పడి ఆయన కిటికీ అద్దాల్ని పగలగొట్టవచ్చు. ఆయన గోడల్ని మానవ మలంతో నింపవచ్చు. బ్రిటిష్ పత్రికలలో వార్తల ప్రకారం ఎన్నో పట్టణాలలో ఈ పనులు ఇప్పటికే జరుగు


నీరద్ సి. చౌధురి





తున్నాయి. 1947లో చౌధురిగారు ఢిల్లీ నడి బొడ్డున భారతీయులు భారతీయలను చంపుకోవడం చూశారు. నిజంగానే భారతీయులు భారతీయులను చంపుకున్నారు. వారు అలా చేసేందుకు బ్రిటిష్ వారు ఈ దేశంలో కాలు మోపినప్పటి నుంచి రెచ్చగొడుతూ వచ్చారు. కానీ బ్రిటిష్ వారు తమ దేశంలో భారతీయులను చంపడం ప్రారంభిస్తే ఏమవుతుంది? లండన్, మాచెస్టర్ వీధుల్లో, ఆక్స్‌ఫర్డ్ కళాశాలల దీర్ఘ చతురస్రాకార ప్రాంతాల్లో రక్తపుటేరులు ప్రవహిస్తే ఏమవుతుంది? నీరద్ బాబు అప్పుడు ఎక్కడికి పరుగెత్తుతారు? ఆయన అప్పుడు ఫ్రాన్స్‌కు పరుగెత్తి నెపోలియన్‌ను పొగుడుతారా?ఆయన ఒక పుస్తకంలో రాబర్ట్ క్లయివ్‌ను పొగిడినట్టుగా. లేక గోర్బచేవ్ రష్యాకు ఆయన పారిపోయి కమ్యూనిస్టుల "న్యాయమైన, సమర్థవంతమైన, నిజాయితీ పూరితమైన' పాలనను పొగడుతుంటారా?

ఆయన ఇన్నాళ్ళూ ఏం చేస్తూ వచ్చారో అదే చేస్తారని నా ఉద్దేశం. ఆయన ఇంకా పదమటికి పరుగెత్తుతారు. అమెరికాకు వెళ్తారు. ఆధునిక కాందిశీకులందరికీ చిట్ట చివరి ఆశ్రయం అదే. నీరద్ సి. చౌధురి కాందిశీకుడే. ఎప్పుడూ సురక్షిత ప్రాంతం కోసం వెతుకుతుంటారు. భౌతికంగా కాక పోయినా, మేధో పూర్వకంగా సురక్షిత స్థానం కోసం చూస్తారు. ఆయన భారత దేశానికి బైటివాడు. నిజంగా "బైటి వాళ్ళు" అయిన వారిలాగా ఆయన సాహసి కాడు. పిరికి వాడు. ఇక్కడిదాకా చాలు, ఇక ముందుకి వద్దు అని అనుకోలేనంతటి భయస్తుడు ఆయన. భారతీయ పాలకులు అసమర్థులు, నిజాయితీ లేని వారు అయితే భారతీయులమైన మనమే స్థిరంగా నిలబడి వాళ్ళ మీద పోరాడాలి. గాంధీల మీద, నెహ్రూల మీద పోరాడి వాళ్ళు దిగిపోయి, సమర్థులు, నిజాయితీ పరులు అధికారానికి వచ్చేలా చూడాలి. ఏది ఏమైనా, ఇది మన దేశం. మనం ఇక్కడ ఒక్కసారే పుడతాం. మనకు ఒక్క జీవితమే ఉంటుంది. ఆ ఒక్క జీవితాన్ని ఇక్కడ నా దేశంలో అన్యాయాన్నీ, అక్రమాన్నీ ఎదిరించడానికి ఉపయోగిస్తానుగాని ఏదో విదేశ నేల మీద వెయ్యి పేజీల ఉద్గ్రంథం రాసి నా దేశాన్ని, నా ప్రజలను అక్కడి నుంచి తెగనాడటానికి, తద్వారా ఒకప్పుడు మన శత్రువులుగా ఉండి, ఇప్పుడు మిత్రులమని చెప్పుకునే వాళ్ళ ప్రశంసలను అందుకోవడానికి ప్రయత్నించను. □



హా!!

ప్రతి శ్వాసలోనూ తాజాదనం.
ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం



సిబాకా టాప్‌లోని చెదిరి వ్యాప్తిచెందే ప్రత్యేకమైన పదార్థం, నోటిలో నలుమూలలా యిట్టే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మజీవులను నిర్మూలించి నోటి నుంచి దుర్వాసన రాకుండా కాపాడుతుంది. మీ నోటిని మరింతగా శుభ్రం చేస్తూ మీ నోటి శ్వాసను పూర్తిగా తాజాగా వుంచుతుంది.

అంటే, సిబాకా టాప్‌తో ప్రతి శ్వాసలోనూ తాజాదనం. ప్రతి శ్వాసలోనూ ఆత్మవిశ్వాసం. అహా....హా....



సిబాకా టాప్
టూత్‌పేస్ట్

హిందూస్థాన్ సిబా-గాయగీ వారి నాణ్యతగల ఉత్పాదన.

RCA/CT/143/88-TL-C

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు.

దేశోద్ధారక కాశీనాథుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు (1938-1972)

25 3 88, 1 4 88

శ్రీ విభవ నామ సం శు అష్టమి, శు చతుర్దశి

సంపుటము 80 : సంచికలు 31; 32

ముఖ్య సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

కార్యవాహక(యాక్టింగ్) సంపాదకుడు.

మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు. 3.00
పోస్టులో 6 నెలల చందా	రు 87 10
పోస్టులో 12 నెలల చందా	రు 174 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ 520 003

విషయానుక్రమణిక

ఉత్తరాలు

ముఖచిత్రం

అశ్వని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక ఎంతో అందంగా ఉంది ఇలాంటి ముఖచిత్రం ప్రింట్ ఇంతవరకు ఏ పత్రిక మీదా రాలేదు థాంక్స్. – రావెళ్ళ ప్రసూన, బలిజేపల్లి

సీరియల్స్

ముచ్చటైన సీరియల్స్, జీవితానికి దర్పణం పట్టే కథలు ప్రచురించడంలో అగ్రగామి అయిన "ఆంధ్ర సచిత్ర వారపత్రిక"లో నా అభిమాన రచయిత శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తి గారి "వినాయకరావు పెళ్ళి" ఒక హాస్య సినేరియోలా వుండి, చదువుతుంటే పరిసరాలు మర్చి పోతున్నాం – కె బి కృష్ణ, పలాస

★ ★ ★

ప్రముఖ రచయిత 'మల్లాది వెంకట కృష్ణమూర్తి" గారి "వినాయకరావు పెళ్ళి' సీరియల్ మా మనస్సును ఎంతగానో ఆకట్టుకుంది ఇంత మంచి సీరియల్ అందిస్తున్న రచయితకు మా ధన్యవాదాలు

– వక్కెంరెడ్డి నాగ వెంకటక్రిష్ణ, కంకిపాడు

★ ★ ★

వినాయకరావు పెళ్ళి" ప్రారంభం నుంచే మా మనసులను గిలిగింతలు పెడుతుంది డి. యస్ ప విజయ్', 'ఈ తరం యువతి సీరియల్స్ ఆసక్తిదాయకంగా సాగు తున్నాయి

–ఐ సత్యనారాయణ, శ్రీకాకుళం

★ ★ ★

'వినాయకరావు పెళ్ళి" సీరియల్ హాస్యంతో లాస్యం వేయిస్తూ మమ్మల్నెంతగానో ఆకట్టుకుంటోంది "ఈ తరం యువతి", 'మంజీరనాదం" బాగున్నాయి

– బూరుగపల్లి అచ్యుత రామారావు, వేలివెన్ను

★ ★ ★

రావినూతల సువర్ణా కన్నన్ గారి "మంజీరనాదం సీరియల్ చివరి భాగం చాల బాగుంది సీరియల్ ముగింపు చాల బాగా వ్రాసారు రచయిత్రి గారు కాని ఈ సీరియల్ ఇంత త్వరగా ఐపోతుందని నేననుకోలేదు – చలపాక ప్రకాష్, విజయవాడ

★ ★ ★

నా అభిమాన రచయిత్రి రావినూతల సువర్ణాకన్నన్ గారి మంజీరనాదం సీరియల్ చాల బాగుంది ఆడ పిల్లలు– అనుభవాలు సీరియల్ చాల ఉత్కంఠతతో చదువు తున్నాము

– వల్లూరు నాగభూషణం, వల్లూరుపాలెం

★ ★ ★

మంజీరనాదం' సరికొత్త మలుపులు తిరుగుతూ ఆసక్తిని పెంచుతోంది డి ఎస్ ప విజయ్' సీరియల్ వర్ణించడానికి మాటలు రావు అంటే అతిశయోక్తి కాదు కదా!

– పడిందల గిరిజాకుమారి, పురుషోత్తపల్లి

★ ★ ★

హరికిషన్ గారి 'ఆడపిల్లలు– అనుభవాలు' చాలా బాగుంది ఈ సీరియల్ చదివిన ప్రతి ఆడపిల్ల ధైర్యం చేసి తను చదువుకునేది ఉద్యోగం కోసం కాదని, మన మెంత విజ్ఞానము నేర్చుకున్నాము అనే విషయం గుర్తించి వారు ఒక స్టేజికి అంటు ఎదిగేంత వరకు పెళ్ళి చేసుకోరు ఈ సీరియల్ అందిస్తున్న రచయిత గారికి నా నమస్సుమాంజలులు

– పి అనిత రాణి, నీలిమ, హన్మకొండ

కథలు

మాటల్లో కాదు చేతల్లో కథ నాకు ఎంతగానో నచ్చింది నీతులు చెప్పగల పెద్దలు, వాస్తవానికి, అందులో తమ వరకు వచ్చేసరికి, పెద్దల బుద్ధులు ఎలా వక్రిస్తాయో అయినా తమ కృత నిశ్చయాలను విడిచి పెట్టకుండా, ఒక సదుద్దేశం గల, తమ ధ్యేయాన్ని ఆచరణలో పెట్టగల యువతరానికో మేలుకొలుపు

– కీర్తి కిష్టయ్య, రామపురం

★ ★ ★

కుమారి ఏ వి శేషారత్నం గారి 'మేఘరంజని' కథ చదువు తున్నంత సేపు పల్లెటూరి వాతావరణం లలితాంబ గారి సంగీతం, కొడుకులు, కోడలు ఎంత ఉద్యోగాల పేరిట పట్నాల్లో ఉన్నా తమ అలవాట్లు మానుకోలేక తిరిగి పల్లెటూర్లో తమ ఇంటికే వచ్చి ఫ్రీగా ఉండడం చాలా చక్కగా ఉంది

– పోలోజు వెంకటాచారి, ధనలక్ష్మి, హెచ్ ఎ యల్ టౌన్‌షిప్

★ ★ ★

'అశ్వని ముఖచిత్రం ఆకర్షణీయంగా ఉంది. సూత్రదారి కథ సూపర్బ్.

– ఎస్ మహమ్మద్ రఫీ, కాశీబుగ్గ

★ ★ ★

అందాల యువ నటి 'అశ్వని' ముఖచిత్రం రమణీయంగా వుంది 'మేఘరంజని', సూత్రధారి' మాటల్లోకాదు చేతల్లో' మూడు కథలు ముచ్చటగా వున్నాయి

– చోతవరపు నాగేశ్వరరావు, హైదరాబాదు

శీర్షికలు

మీరు వారం వారం ప్రచురిస్తున్న షేర్ మార్కెట్లు గురించి వ్రాస్తున్న వ్యాసాలు చాలా ఉపయోగ కరంగా, షేర్ మార్కెట్లు గురించి మేము అడగాలను కుంటున్న విషయాలన్ని శ్రీ రాంజీగారు చాలా చక్కగా వివరిస్తున్నారు

– కె రేవతి, బరంపురం


ధర్మపథం

వృద్ధాప్యంలో తల్లిని, తండ్రిని ఆదుకొని వారికి శ్రమ లేకుండా దినం తీర్చడం పుత్రుని విధి యీ సందేశాన్ని తమ ధర్మపథం శీర్షికలో శ్రీ బులుసు వెంకట రమణయ్య గారు చక్కగా వివరించారు

– జిట్టా రమణ మోహన్, కడప □

సీరియల్

వినాయకరావు పెళ్ళి



మల్లాది వెంకటకృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

ఆ రోజు ఉదయం అద్దంలో తన టక్ చూసుకుంటూ వినాయకరావు శృతి పాడిన ఓ లలిత గీతం ట్యూన్‌ని ఈల వేస్తున్నాడు.

"ఎవరండి ఇంట్లో" అనే మాటలు వినపడటంతో బయటకి వచ్చాడు.

గుమ్మం బయట ఇద్దరు నిలబడి వున్నారు ఆ ఇద్దరిలో ఒకతను లావుగా వున్నాడు. అంత లావు మనిషి ప్రపంచంలో మరెక్కడా వుండరనిపించింది వినాయకరావుకి.

"ఎవరు కావాలి?" అడిగాడు వినాయకరావు.

"రమణమూర్తి గారు"

"ఇంటాయన కోసమా? ఆయన పోర్షన్ అది" చూపించాడు.

"మీరు నెలకి ఎంత అద్దె ఇస్తున్నారు?" అడిగాడు సన్నపాటి వ్యక్తి

"ఇంతకీ మీరెవరో చెప్పనే లేదు?" అడిగాడు శాస్త్రి

"మేం మునిసిపల్ కార్పొరేషన్ నించి వస్తున్నాం ఇళ్ళ పన్నులు ఫిక్స్ చేసే డిపార్ట్‌మెంట్ వాళ్ళం."

వెంటనే శాస్త్రి, వినాయకరావు ఒకరి మొహాల వంక మరొకరు చూసుకున్నారు.

"అలాగా? రండి రమణమూర్తిగార్ని పరిచయం చేస్తాను "

వినాయకరావు వాళ్ళని రమణమూర్తి పోర్షన్ దగ్గరకి తీసుకెళ్ళి ఆయన్ని పిలిచాడు. ఆయన బయటకి రాగానే చెప్పాడు

"వీళ్ళిద్దరు ఇళ్ళ టేక్సులు నిర్ణయించే అధికారులు సర్"

వెంటనే రమణమూర్తి కాళ్ళలోంచి వణుకు బయలుదేరింది.

"అలాగా! నమస్కారం. ఏమిటిలా దయ చేసారు?" అడిగాడాయన రెండు చేతులు జోడించి

శాస్త్రి అప్పటికే శతభిషానికి, ధనలక్ష్మికి ఇతరులందరికీ ఎవరొచ్చారో చెప్పడంతో అంతా బయటకి పరిగెత్తుకు వచ్చి ఏం జరుగుతుందా అని ఆసక్తిగా చూడసాగారు

"మేమెవరం పిలవలేదు వాళ్ళంతట వాళ్ళే వచ్చారు" చెప్పాడు వినాయకరావు రమణమూర్తి తన వంక కోపంగా చూడటంతో

"ఎందుకిలా దయ చేసారు?" అడిగాడు రమణమూర్తి


"మీ ఇంటి పన్ను ఫిక్స్ చేసినప్పుడు మీరొక్కరే ఇంట్లో వుంటున్నారని 'సెల్ఫ్ ఆక్యుపేషన్' కింద అసెస్ చేసి పన్ను నిర్ణయించాం ఇప్పుడలాంటి సెల్ఫ్ ఆక్యుపైడ్ ఇళ్ళకన్నిటికీ వెళ్ళి అది నిజమో కాదో విచారించి, అద్దెకి ఇచ్చి వుంటే పన్ను రివైజ్ చేస్తున్నాం" చెప్పాడు లావుపాటి వ్యక్తి

'అలాగా . ఇహిహి " ఆ తర్వాత రమణమూర్తి నోట్లోంచి మాట పెగల్లేదు.

"మీరెంత అద్దె ఇస్తున్నారన్నారు?" అడిగాడు సన్నటి వ్యక్తి ఓ పుస్తకం తెరచి.

వినాయకరావు రమణమూర్తి వంక చూసాడు ఆయన ఆకలిగొన్న పులి

జరిగిన కథ-6 వినాయకరావుకు అభిమాన గాయని శ్రుతి, ఆదిలక్ష్మి ఒకరేనని తెలియదు కూతురు పాడుతుందని రమణమూర్తికి తెలియదు స్వరాజ్యలక్ష్మి పెళ్ళిలో ఆదిలక్ష్మికి వినాయకరావుకు సయోధ్య కుదురుతుంది శ్రుతి పరిచయం కావటం కొద్దిలో తప్పిపోతుంది. ఆదిలక్ష్మి పెళ్ళి సంబంధాన్ని తప్పించుకుంటుంది వినాయకరావు పెళ్ళి గురించి మాట్లాడడానికి మామయ్య వస్తాడు. ఆ పెళ్ళి తప్పించుకోవడానికి మార్గాలు వెతుకుతుంటాడు వినాయకరావు.


మీ పాపాయికి ఇవ్వండి కూరగాయలలోని మంచి పుష్టి
ముందుగానే వండిన
ఫారెక్స్®-వెజ్
6 నెలల నుంచి
క్రొత్త ఫారెక్స్-వెజ్ విటమిన్లు సమృద్ధిగా గల కాయగూరలు–క్యారట్లు, టమాటాలలోని మరియు పెసరపప్పులోని సహజమైన పోషణ గుణములతో కూడినది.
ముందుగానే వండినది, కనుక మీ పాపాయి యొక్క సున్నితమైన జీర్ణశక్తికి అనుకూలమైనది.
ఫారెక్స్–పెరుగుదల కోసం రుచికరమైన విధానం.
Nutritious
farex-veg®
WITH CEREAL, VEGETABLES, DAL AND MILK

GX/41/244 TEL

వంక చూసే లేడిలా చూసాడు. మిగతా పోర్షన్‌లలోని వాళ్ళంతా నిశ్శబ్దంగా వినాయకరావు ఏం సమాధానం చెప్తాడా అని చూడసాగారు.

"వినాయకం భోజనం చేసావుటోయ్?" అతని భుజం మీద చిన్నగా తట్టి ఆప్యాయంగా అడిగాడు రమణమూర్తి.

"ఆ.. జీర్ణం కూడా అయిందండి" చెప్పాడు శాస్త్రి.

"ఇక నించి నీళ్ళ దగ్గర మీరెలాంటి ఇబ్బంది పెట్టరు కదూ?" అడిగాడు వినాయకరావు ఆయన వంక గంభీరంగా చూస్తూ.

"ఉహు. ఇక్కడున్న వాళ్ళంతా పట్టుకున్నాకే మేం ఆఖరున పట్టుకుంటాం" చెప్పాడాయన వేడికోలుగ.

"గట్టిగా అందరూ వినేలా చెప్పండి."

ఆ వాక్యం ఆయన అందరికీ చెప్పాడు. ఎవరూ మాట్లాడలేదు.

"ఎంటండీ? మీ గొడవలు మేం వెళ్ళాక పోట్లాడుకోండి" లావుపాటి వ్యక్తి చెప్పాడు విసుగ్గా.

"భలేవారే మీరు. అద్దెందుకిస్తాను" అడిగాడు వినాయకరావు నవ్వుతూ.

"అంటే మీరు అద్దెకి వుండటం లేదా?" అడిగాడు సన్నటివ్యక్తి.

"లేదండి. రమణమూర్తిగారి స్వయానా నా మేనమామ. ఈ వూళ్ళో వుద్యోగానికి వచ్చి వేరేచోట అద్దెకి వుంటే ఆయనే వచ్చి 'నాకు లంకంత ఇల్లు వుండగా ఇంకెక్కడో వుండటం ఏమిట్రా వినాయకం' అని కోప్పడి, రిక్షా డబ్బులు కూడా ఆయనే యిచ్చి నా సామానుని, నన్ను ఇక్కడికి తీసుకొచ్చారు. నా పోర్షన్ ఇంకాసెల్ఫ్ ఆక్యుపేషనే."

"అలాగా? మరి ఆయన?" అడిగాడు శతభిషాన్ని చూపిస్తూ.

"ఆయన రమణమూర్తిగారి తమ్ముడు. ఆయనా అద్దె యివ్వడం లేదు" చెప్పాడు వినాయకరావు.

"అవును. మా రమణానికి నేను అద్దె ఇవ్వడం ఏమిటి? ఎవరయినా వింటే నవ్విపోతారు" చెప్పాడు శతభిషం.

"విచిత్రంగా వుందే! మరి తమరు?" చిట్‌ఫండ్ కంపెనీలో పనిచేసే అతన్ని అడిగాడు లావుపాటి వ్యక్తి.

"నేను రమణమూర్తి అక్క కొడుకిని. లంకంత కొంప వుంది కాబట్టి సర్దుకుందాం అంటే వచ్చాను. అద్దెకింద ఒక్క పైసయినా ఇవ్వడంలేదు" చెప్పాడాయన.

"మీరు?" అడిగాడు బట్టలకొట్టతన్ని.

"రమణమూర్తి అత్తకొడుకుని నేను. ఇది నా భార్య, రమణమూర్తి కూతురు కూతురున్నూ. మేం అద్దె ఎందుకు చెల్లిస్తాం? బంధువులకి, బంధువులకి ఆమాత్రం యిదిలేకపోతే ఎలా?" చెప్పాడాయన.

లావుపాటి వ్యక్తి, సన్నపాటి వ్యక్తి ఒకరివంక వొకరు చూసుకున్నారు.

"ఈ ఇల్లు ఇంకాసెల్ఫ్‌ఆక్యుపైడే అని రాసుకోండి" చెప్పాడు వినాయకం.

"నావంక అనుమానంగా చూడకండి. నేను ఆయనకు బంధువునే" చెప్పాడు శాస్త్రి.

"మీ రేమవుతారు? రమణమూర్తిగారి తమ్ముడా?"

"భలే కనిపెట్టేశారే. కరెక్ట్‌గా అదే నేను" చెప్పాడు శాస్త్రి.

వాళ్ళిద్దరు ఒకరి చెవుల్లో ఒకరు గుసగుసలాడుకున్నారు కాసేపు.

"మీ క్కావాలంటే ఇలా అని రాసివ్వమంటే రాసిస్తాం. అద్దె ఇస్తూ అబద్ధాలు ఎందుకు ఆడతాం?" చెప్పాడు వినాయకరావు.

మళ్ళీ కాసేపు గుసగుసలాడుకొన్నారు. వాళ్ళవంక కొద్దిగా భయంతో చూసారు రమణమూర్తి.

వినాయకరావు బయటికి వచ్చి జరిగేది చూస్తున్న కనకమహాలక్ష్మితో చెప్పాడు.

"పిన్నీ అందరికీ కాస్తంత టీ తీసుకురా."

ఆవిడ లోపలకి వెళ్ళిపోయింది.

"ఏమన్నారు? పిన్నా?" అడిగాడు లావుపాటివ్యక్తి.

"ఏం?"

"ఇందాక రమణమూర్తి స్వయాన మేనమామవుతారన్నారు. అప్పుడామెని మీరు అత్తయ్య అని పిలవాలిగా!"

"అత్తా అనే అన్నానే."

"కాదు. పిన్ని అన్నారు" చెప్పాడు సన్నపాటివ్యక్తి.

"మామయ్య ఇందాక అత్తయ్యని ఏమని పిలిచాను?" అడిగాడు వినాయకరావు రమణమూర్తిని.

"అత్తయ్య అన్నావు."

"నువ్వు చెప్పు శాస్త్రి?"

"అత్తయ్య అన్నావు."

"అవును. అత్తయ్య అనే పిలిచాడు" చెప్పాడు శతభిషం.

"చూసారా ఎంతమంది చెప్తున్నారో? మీరు పొరబాటు విన్నారు" చెప్పాడు శాస్త్రి.

వాళ్ళకి కలిగిన అనుమానం తొలగిపోవడానికి అకస్మాత్తుగా అక్కడున్న వాళ్ళంతా ఒకరొకరు కరెక్ట్ బంధుత్వంతో పిలిచి మాట్లాడుకోసాగారు.

శతభిషం: అన్నయ్య వదినతో చెప్పు నాకు టీ వద్దని".

చిట్‌ఫండ్‌కంపెనీలో పనిచేసేవ్యక్తి: "మామయ్యా! నాకు టీలో చక్కెర ఎక్కువ వేయమని అత్తయ్యతో చెప్పు."



బట్టలకొట్టతను: "బావా. నాకు టీలో చక్కెర తక్కువ వేయమని అత్తకి చెప్పు"

ఆదిలక్ష్మి టీ గ్లాసులని ఓ కంచంలో వుంచి దాంతో బయటకివచ్చింది.

"ఏం మరదలా. హుషారుగా వున్నావ్ ఇవాళ?" పలకరించాడు వినాయకరావు చొరవ నటిస్తూ.

ఆదిలక్ష్మి అతనివంక కోపంగా చూసి అందరికీ టీ గ్లాసులు ఇవ్వసాగింది.

"మా మరదలు మూగది లెండి. మాటలురావు." చెప్పాడు వినాయకరావు.

టీ తాగి వాళ్ళు పుస్తకంలో రమణమూర్తి 'సెల్ఫ్‌ఆక్స్‌ఫైడ్' అని రాసుకుని వెళ్ళిపోయారు.

మునిసిపల్ కార్పొరేషన్‌వాళ్ళు వెళ్ళిపోయాక రమణమూర్తి అందరివంక కృతజ్ఞతగా చూసి, వినయకరావుతో చెప్పాడు...

"మీ రంతా నా కొంప ముంచుతారనుకున్నాను. అందరికీ నా వందనాలు."

"దాందేముందండి. మేం అడిగినవన్నీ చేస్తున్నారు. వాళ్ళకి చెప్పి పన్ను పెరిగితే, ఆ పన్నుభారం మామీద కూడా మీరు సమానంగా వేస్తారు గదండి. ఊరికే అప్పుడప్పుడు మిమ్మల్ని లైన్‌లో పెట్టడానికి అలా అంటూటానంతే" చెప్పాడు వినాయకరావు.

ఆదిలక్ష్మి అతనివంక కోపంగా చూసి లోపలకి వెళ్ళిపోయింది.

"ఈరోజు నించి నీళ్ళని అంతా సమానంగా పట్టుకుందాం" చెప్పాడు రమణమూర్తి.

"ఈరోజు కాదు. నీళ్ళొచ్చేది రేపు" చెప్పింది కనకమహాలక్ష్మి అందరి మధ్యా సఖ్యత కుదరదంతో.

"అరెరె! ఆఫీసుకి అప్పుడే లేటయింది" చెప్పాడు శాస్త్రి వాచీ చూసుకుని.

ఇద్దరూ సైకిళ్ళు తీసుకుని బయటకి నడిచారు.

ఆదిలక్ష్మి తల్లి ఓ యిన్‌లాండ్ కవర్‌ని వినాయకరావు కిచ్చి చెప్పింది.

"కాస్తంత దారిలో పోస్ట్ చేస్తావా నాయనా? మా అమ్మాయి రాసిన ఉత్తరం."

తల వూపి వినయకరావు దాన్నందుకుని అడ్రస్ కూడా చూడకుండా జేబులో వుంచుకున్నాడు.

ఇద్దరూ "లంచాల రాముడు" సినిమా గురించి మాట్లాడుకుంటూ ఆ విషయమే మరిచిపోయారు. ఆఫీస్‌లో గుర్తొస్తే దానిమీద చిరునామా చదవకుండా. ప్యూన్‌కిచ్చి చెప్పాడు వూపిరిసలపని పనిలో వున్న వినాయకరావు.



"కాస్త దీన్ని డిస్పాచ్ సెక్షన్‌లో ఇచ్చి పోస్ట్ చేయమని చెప్పవోయ్."

అతను ఉత్తరం తీసుకుని వెళ్ళిపోయాడు. క్లెయిమ్స్‌కోసం వచ్చిన క్లయింట్‌ని అడిగాడు.

"అయితే నిచ్చెనమీంచి పడిపోలేదంటావ్?"

"చెట్టు, నిచ్చెన, గడ మూడింటిమీంచి పడిపోయాడండి."

"అదెలా?"

"ఓ కాలు నిచ్చెనమీద, ఓ కాలు గోడమీద, రెండుచేతులు చెట్టు కొమ్మలమీద వున్నాయండి. అయినా కిందపడి మంచినీళ్ళడక్కుండా పోయాడండి."

ఆ ఉత్తరం అదిలక్ష్మి వినాయకరావుకి రాసిన జవాబే!

* * * * *

ఆ రోజు సాయంత్రం పోస్ట్‌లో మద్రాస్ నించి ఓ ఉత్తరం వచ్చింది అదిలక్ష్మికి. తనకి ఇంటికి ఉత్తరం రాసే దెవరా అనుకుంటూ కవరు చింపింది అదిలక్ష్మి.

మద్రాస్

డియర్ అది,

ఇక్కడికి వచ్చాక తీవ్రంగా ఆలోచించాను. నీకు సినిమాల్లో పనిచేసే వాళ్ళంటే అయిష్టం కదా! కాని నువ్వంటే నా కెంత ఇష్టమో తెలుసా? ఈ మద్రాస్ నగరాన్ని వదిలేసేటంత. హైదరాబాద్‌లో నో, ఏలూరులో నో ఎక్కడో ఓ చోట చిన్న వ్యాపారం చేద్దామనుకుంటున్నాను. కేవలం నీకోసమే. ఎవరికిందో వుద్యోగం చేయడం నా కిష్టం లేదు. కాబట్టి ఇక నీకు అభ్యంతరం లేదనుకుంటాను. మార్చిలో గాపెళ్ళి చేసేసుకుందాం. సరేనా?

నీ

కామేశ్వరరావు.

ఆ ఉత్తరాన్ని తల్లికి చూపించింది అదిలక్ష్మి. ఆవిడ చదివి నవ్వి చెప్పింది.

"అయితే అదృష్టవంతురాలివన్నమాట."

ఆ రాత్రి రమణమూర్తి నాదకర్ణికి లెటర్ రాసారు తాంబూలాలు పుచ్చుకోడానికి మంచిరోజు చూసుకొని బయలుదేరమని.

* * * * *

గురువారందాకా రోజు పోస్ట్ వచ్చే సమయానికి ఆదుర్దాగా కుమారి శృతి నుంచి తనకి సమాధానం వస్తోందని ఎదురుచూసాడు వినాయకరావు.

రాలేదు. తన ఉత్తరం అందలేదో, అందీ సమాధానం రాస్తే తన కింకా చేరలేదో తెలీలేదు. కనీసం ఫోనయినా వస్తుందేమోనని ఎదురుచూసాడు కాని అదీ రాలేదు.

శుక్రవారం ఉదయం నిద్రలేచేసరికి వినాయకరావు మామయ్య షణ్ముగరావు ప్రత్యక్షం అయ్యాడు.

"అంతా వచ్చేసాంరా. సాయంత్రం ఆఫీసయాక ముదినేపల్లి వారింటికొచ్చేయ్" చెప్పాడాయన.

"మేం ఇద్దరం కలిసివస్తామండి. రాత్రి భోజనాలు అవీ అక్కడేగా?" అడిగాడు శాస్త్రి.

"అన్నట్టు నీవు కూడారావోయ్. పెళ్ళికొడుకు తరఫున ఒక్క స్నేహితుడయినా వుంటే బావుంటుంది" చెప్పాడు షణ్ముగరావు.

ఆయన కాఫీ తాగి వెళ్ళాక అడిగాడు వినాయకరావు శాస్త్రిని.

"మిత్రమా. ఏదీ నాకు దారి?"

"నీ కో ప్రియురాలుంటే ఓకే. లేదుకాబట్టి మీ సుబ్బులుతో డైరెక్ట్‌గా మాట్లాడు. నువ్వంటే నా కిష్టంలేదనడమే నీ దారి."

సాయంత్రం నాలుగున్నరకి షణ్ముగరావు సరాసరి ఆఫీస్‌కి వచ్చేసాడు.

"ఎంతయినా కాబోయే అల్లుడివికదట్రా. స్వయంగా తీసుకెళ్ళడం గౌరవంగా వుంటుందని కారు తెచ్చాను." చెప్పాడు.

మా ఊరికి పది కిలోమీటర్ల దూరములో ఉన్న మొగిలీశ్వరస్వామి దేవస్థానములో నాపెళ్ళి జరిగింది.



ముహూర్తమైన తర్వాత గుడికి అరకిలో మీటరు దూరాన ఉన్న సత్రములో భోజన సదుపాయాలు చేశాము.

నేను బంధువులతో స్నేహితులతో కలసి భోజనానికి వెళుతున్నాను. పెళ్ళి బట్టలతో. అంటే కీపాసు కట్టుకొని.... నడచుటకు చాలా ఇబ్బందిగా వుంది. అవస్థ పడుతున్నాను.

వెనుకవైపు కాళ్ళదగ్గర పంచకొంగులు జీరాడుతున్నవి.

మావెనుకవైపు వస్తున్న అమ్మాయిల్లో నన్నుచూచి కోతి జానెడు –తోక బారెడు అని కిసుక్కున నవ్వింది. పడుచుపిల్ల.

ప్రక్కన వస్తున్న అమ్మాయిలు శ్రుతికలిపారు.

మా పెద్దన్నయ్య నా అవస్థ చూచి – నీకు కీపాసు కట్టుకొనే అలవాటు లేదు. రూముకిపోయి మామూలుగ పంచ కట్టుకొనిరా చంద్రం అన్నాడు.

బ్రతికించావురా దేవుడా అనుకొని పరుగున రూములో దూరి- పంచె మార్చుకొని వచ్చి పంక్తిలో విందుకు

కోతి జానెడు తోక బారెడు!

కూర్చున్నాను.

ఎదురు పంక్తిలో కూర్చున్న అల్లరి అమ్మాయిలకు నవ్వు ఆగలేదు. నాకు చాలా సిగ్గేసింది.

ఇప్పటికి తలంపు వస్తే సిగ్గేస్తుంది.

ఎన్. పి. చంద్రమనాయుడు,
నలగాంపల్లి(చిత్తూరు)

★ ★ ★

నా పెళ్ళి అయి రెండు సంవత్సరాలైంది. నా పెళ్ళి నాటి విషయం తలుచుకుంటే యిప్పటికి నవ్వు

అర్ధరాత్రి ముహూర్తం

వస్తుంది. అర్ధరాత్రి 12 గంటలకు ముహూర్తం. రాత్రి పెళ్ళి అనగా నాకు విపరీతముగా నిద్ర ముంచుకు వచ్చింది. పెళ్ళికూతురికి సిగ్గు లేకపోయినా ఆసమయంలో సిగ్గు పడాలికదా అని తల వంచుకుంటే కళ్ళు

మిత్రులిద్దరు ఆఫీసయ్యాక బయటకి వచ్చారు.

"కాసేపు నే నిక్కడ లేననుకోండి" చెప్పాడు షణ్ముగరావు.

"ఆయన తన మాటలు పిల్లలిద్దరికీ అర్థంకాలేదని గ్రహించి చెప్పాడు మళ్ళీ.

"మీ ఇష్టం. నేనిక్కడ కాసేపు లేననుకోండి!"

"అనుకుని?" అడిగాడు శాస్త్రి.

"సిగరెట్ అలవాటుంటే లాగించండి. ఈ రోజుల్లో సిగరెట్ పెద్దగా చెడ్డ అలవాటుకాదు."

"మా ఇద్దరికీ అలవాటు లేదు మామయ్యా" చెప్పాడు వినాయకరావు.

"అయితే నేనే ఒకటి ముట్టిస్తాను" జేబులోంచి ఆయన సిగరెట్ తీసాడు.

"నీకు ఈ అలవాటు ఎప్పటినించి మామయ్యా?" అడిగాడు వినాయకరావు ఆశ్చర్యంగా.


"పాతికేళ్ళనించి. రోజుకొకటో, రెండో. అంతే!"

కారు ముదినేపల్లివారి ఇల్లు చేరుకుంది. ఇంటి బయట మామిడాకులతో మంగళతోరణాలు కట్టివుండటం గమనించారు మిత్రు లిద్దరూ. లోపలికి నడిచారు.

వినాయకరావు తలితండ్రు లిద్దరూ అతన్ని పలకరించారు.

నాటి పెళ్ళి ముచ్చట్లు

మూసుకు పోతున్నాయి. బలవంతంగా మెలకువ తెచ్చుకున్నాను. ప్రతీసారి ఎన్నో ఫోటోలు కెమెరాలో క్లిక్ మంటున్నాయి. పెళ్ళి అయిన పది రోజులకు మా పెళ్ళి ఫోటోలు వచ్చాయి. ప్రతి ఫోటోలోను మత్తుగాపడ్డాను. అవి చూసిన నాకు నవ్వు, బాధ రెండు వచ్చాయి. ఇప్పటికి మా ఆడపడుచులు, మరుదులు వుడికిస్తూ వుంటారు, పెళ్ళిలో నువ్వు పెట్టిన ఫోజులు మర్చిపోలేమని. నాకు ఎప్పుడైనా కోపమొస్తే మావారు పెళ్ళి అల్బమ్ తెచ్చి ఈ ఫోటోల్లో నిద్రపోతున్న అమ్మాయి ఎవరూ అంటారు చిలిపిగా. నాకు అంత కోపంలోనూ నవ్వు వచ్చేస్తుంది. నాకోపంపై మావారు



ఉపయోగించే వజ్రాయుధం యిదే.

కొల్లూరు సావిత్రీనారాయణ్,
పెనుగొండ(ప. గో.)



పెళ్ళి అనగానూరేళ్ళ పంట. మరపురాదు. ఆపెళ్ళిలో జరిగినది జీవిత కాలమంతా గుర్తుంటుంది. ముహూర్తం వేళ దగ్గరకు వస్తోంది. తల్లి తండ్రుల మధ్య నేను కూర్చోగా మధ్య తెరసెల్లా ఉంచి ఎదుట మావారిని కూర్చో బెట్టారు. ముహూర్తం సమయానికి వారు నా తల మీద ఉంచవలసిన జీలకర్ర, బెల్లం మా అమ్మ తలమీద ఉంచబోయారు.

'నేనండి, మీరు ఉంచవలసినది మా అమ్మాయి తలమీద' అని అమ్మఅనటం

ముహూర్తం సమయం దాటక మునుపే ఆయన నా తల మీద ఉంచటం అందరూ నవ్వుముఖాలతో మమ్మల్ని ఆశీర్వదించటం జరిగింది. తెరసెల్లా ఉండగా ముఖం చూడలేరు (కూడదు) గనుక నేను అమ్మ ఒకేరకం బార్డరు ఉన్న చీరలు కట్టుకోవటమే ఆయన కన్ఫ్యూషన్‌కి కారణమని తెలిసి తిరిగి

తికమక పెట్టిన బోర్డర్!

అందరం నవ్వుకున్నాము.

జి. పద్మావతి, మదరాసు

★ ★ ★

నా పెండ్లినాటికి, నావయస్సు 12 సం. వున్నాయి. నా పెండ్లి 5రోజులు జరిగింది. వేళాకోళాల తోటి నవ్వుల తోటి జరిగింది. నాగవల్లి జరిగినపుడు

అన్నంవండుకోవాల్సిన పనిలేదు!

పెండ్లి కుమార్తె చేత అగ్నిహోత్రంలో వంట చేయించుతారు. అపుడు నేను అన్నం వట్టి బియ్యంలాగ వండేను. అది చూసి అందరు నీ భర్తకి ఇలాగే పెడతావా అని వెళాకోళం చేసారు. అత్తవారు ఇంక మేము వట్టి బియ్యం తినటమే అన్నం వండుకోనక్కర్లేదు అన్నారు.

కంత తగువులో ఏయ్యాల వారిని పీటల మీద కూర్చోపెట్టి, చీమచింత కాయల (దండలు), వడియాల (దండలు) పచ్చి మిర్చి దండలు వేస్తారు. వెండి తామర పువ్వులు మా పిన్నిలకి, మా మేనత్తకి తలలో అలంకరించారు.

భోజనాలలో చేపలు తింటున్నారు అంటు వెండి చేపలు పెట్టి, బూర్లు, బజ్జీలు వేసారు. పెండ్లి కుమారునకు వెండి తమలపాకులు, వెండి వక్క ఇచ్చి నమిలి తమలపాకులు వేసుకోమని ఇచ్చారు. తమలపాకులు, వక్క వేసుకో లేనివాడవు నీవు ఏమిచెయ్యకలవు అని వేళాకోళం చేస్తారు. పచ్చి మిర్చి పెట్టి



కిళ్ళీలు కట్టి పెళ్ళి వారికి ఇచ్చారు. వాళ్ళు కారం పుట్టి గంతులు వేశారు.

కె. ఎస్. చంద్రిక, తణుకు

"ఎప్పుడొచ్చారు నాన్నాగారు? కులాసానా' లాంటి ఫార్మాలిటీస్ అయ్యాయి.

"ముహూర్తాని కింకా టైంవుంది. స్నానం చెయ్యరా" చాముండేశ్వరి కొడుకుతో చెప్పింది.

"అదిసరేకాని ఓ సారి సుబ్బుల్ని మేడమీదకి రమ్మను. దాంతో మాట్లాడాలి" చెప్పాడు వినాయకరావు.

"ఎందుకురా?"

"సుబ్బుల్ని తర్వాత అడిగితే ఎందుకో చెప్తుంది?"

"ఇది మనిల్లుకాదు. ముదినేపల్లివాళ్ళు చూస్తే బావుండదు."

"చాలా ముఖ్యం."

"హైదరాద్‌కి వచ్చి చాలా నేర్చుకున్నట్లున్నావ్ సరే పద. నేను పంపిస్తాను."

వినాయకరావు డాబాఎక్కి పక్కింటి వంక చూస్తూ నిలబడ్డాడు. కాసేపట్లో వెనకాల అడుగుల చప్పుడు వినిపించింది. గొంతు సర్దుకొని చెప్పాడు వినాయకరావు.

"పెళ్ళనేది ఇద్దరు వ్యక్తుల కలయిక కాదు సుబ్బులు. ఇద్దరి మనస్తత్వాల కలయిక అయివుండాలి. అప్పుడే అది విజయవంతం అవుతుంది."

"కాస్త జరగండి బాబు" అన్న మాటలు విని వెనక్కి తిరిగి చూశాడు.

పని మనిషి పిట్ట గోడ మీద ఎండేసిన చీరని తీసి వినాయకరావు వంక ఒకటి, రెండు సార్లు వెనక్కి తిరిగి వింతగా చూస్తూ వెళ్ళి పోయింది.

"డామిట్" తన చేత్తో పిట్ట గోడ మీద గట్టిగా కొట్టి చెప్పాడు వినాయక రావు.

"నొప్పెట్టిందా బావా?" అన్న మాటలు విని వెనక్కి తిరిగి చూసాడు.

సుబ్బులు!

"నేను రాసిన పుత్తరానికి సమాధానం రాయలేదే? నాతో ఏదో మాట్లాడా లన్నావట? ఇంటి గురించా? కాస్తంత గాలి బాగా వచ్చే ఇల్లు చాలు ఎలా వున్నా ఫరవాలేదు. వాళ్ళిల్లు కూడా కిటికీ లనేవే కనబడనంత చిన్నవి."

అది కాదు సుబ్బులు. నాకు నీతో పెళ్ళి ఇష్టం లేదు" సూటిగా చెప్పాడు వినాయకరావు.

"ఇష్టం లేదా?"

తెల్లరంగు చూపించి అది నల్లరంగని చెప్తే చూసేట్టుగా చూసింది.

"ఊహు"

"ఎందుకు లేదు? ఎప్పటి నించి లేదు?"

"అవన్నీ చెప్పలేను కాని తాంబూలాలు, ఫలహారాలు ఏం వద్దు. అవేవీ నేను వద్దంటాను. నీవు సరే అను. ప్లీజ్. నాకీ సహాయం చెయ్యి"

"ఎందుకని బావా?"

వినాయకరావు పెళ్ళి

ఎందుకంటే ఎందుకంటే ''

"నేను లావనా?'

'కాదు. లోకంలో ఎంత మంది లావుగా లేరు '

'కళ్ళజోడుందనా?'

"కానే కాదు దాందేముంది లోకంలో ఎంత మందికి కళ్ళ జోళ్ళు లేవు '

"సెవెన్త్ తప్పాననా?'

దాందేముంది లోకంలో ఎంత మంది సెవెన్త్ తప్పడం లేదు. అవేమి కావు '

"చిన్నప్పటి నించి నిన్నే భర్తగా వూహించు కున్నాను ఇంకొకర్ని ఆ స్థానంలో వూహించుకోలేను బావా' ఆడది ఒకరికే మనసిస్తుంది

వినాయకరావు మళ్ళీ మాట్లాడే అవకాశం ఇవ్వకుండా అక్కడి నించి వెళ్ళి పోయింది కొద్ది క్షణాల్లో "నీళ్ళకి రారా' అన్న తల్లి కేకని కిందనించి విని, చిన్నగా నిట్టూర్చి కిందకి కదిలాడు

సరిగ్గా అదే సమయంలో వీధి బయట ఆగిన రిక్షాలోంచి ఆదిలక్ష్మి కిందకి దిగింది ఆదిలక్ష్మి ఫ్రెండ్ అయిన ముదినేపల్లి వారమ్మాయి ఆదిలక్ష్మిని సాదరంగా ఆహ్వానించింది

తల్లి, తండ్రి తెచ్చిన పట్టు బట్టలు కట్టుకున్నాడు వినాయకరావు

ఏమైంది?' అడిగాడు శాస్త్రి మిత్రుణ్ణి రహస్యంగా

"లాభం లేదు. విఫలం అయింది దిగులుగా చెప్పాడు వినాయకరావు

"నీవు కుమారి శృతిని ప్రేమిస్తూండటం తథ్యం" జాలిగా చెప్పాడు శాస్త్రి

ముహూర్తం సమీపించ డానికి ఇంకా పది నిముషా లుంది ముదినేపల్లి వారితో చాముండేశ్వరి. షణ్ముగరావు భార్య పిచ్చాపాటి మాట్లాడ సాగారు

"కొత్త టి వి స్టాండ్ వుంది కాని టి వి లేదేం? అడిగాడు డాంబికేశ్వర రావు.

'మొన్ననే మా ఇంట్లో దొంగలు పడ్డారు. టి వి , వెండి సామాను ఎత్తుకు పోయారు ' చెప్పింది ముదినేపల్లావిడ

"టి వి పోయిందా? మరి రిలయన్స్ కప్ క్రికెట్ మేచ్ ఎలా చూసారు?' అడిగాడు డాంబికేశ్వరరావు వెంటనే.

"మీ రూరుకోండి" అని భర్తని కసిరి చెప్పింది చాముండేశ్వరి

"మా ఇంట్లో కూడా చెంచాలు అవీ పోతుంటాయి కాని మనుషుల పని కాదు కాకు లెత్తుకెళ్తుంటాయి."

'మా ఇంట్లోనూ అంతే వాటికీ షోకు. చెంచాలతో నే తినాలి కామోసు చెప్పింది షణ్ముగరావు భార్య కాకుల మీద నిరసనగా

' పోలీస్ రిపోర్టిచ్చారా?" అడిగాడు షణ్ముగరావు.

'ఇచ్చాం కాని దొంగ దొరకాలిగా' చెప్పాడు ముదినేపల్లాయన విచారంగా.

"రావే" ముదినేపల్లాయన కూతురు తన స్నేహితురాలు ఆదిలక్ష్మిని లోపలకి తీసుకు వచ్చింది

ఆ అమ్మాయిని చూసి మిత్రు లిద్దరూ షాక్ అయారు ఆదిలక్ష్మి కూడా పట్టు బట్టల్లోని వినాయకరావుని చూసి అలాగే ఫీలయింది

"ఆదిలక్ష్మని నా ఫ్రెండండి పరిచయం చేసింది ముదినేపల్లి వారి అమ్మాయి

' ఇంక మొదలు పెడదామా?' అడిగాడు పురోహితుడు చేతి గడియారం వంక చూసుకుని.

తల వూపారంతా ఆ అమ్మాయిని గుర్తు పట్టాకు షణ్ముగరావు

ఆయన "శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం" శ్లోకం చదివి సంస్కృత మంత్రాలు అందుకున్నాడు వినాయకరావు బిక్క మొహం వేసి చూసాడు శాస్త్రి వంక

అబ్బాయి గారికి మంగళ హారతి పట్టండి చెప్పాడు శాస్త్రులు గారు

ఇత్తడి పళ్ళెంలో హారతి కర్పూరం పొట్లం విప్పి వేసి అగ్గిపుల్ల గీసి దాన్ని అంటించారు

'మంగళ హారతి నే పాడనా?' అడిగింది చాముండేశ్వరి

"అంతా దడుసుకు చచ్చే పన్లు చేయక మన పక్కింటి కుర్రాడు ఇంతదాకా హాస్పిటల్ నించి విడుదల కాలేదు కసిరాడు డాంబికేశ్వరరావు

వెంటనే ఓ కంఠం మంగళ హారతి పాడసాగింది

' మంగళ హారతు లివిగో గైకొనుమా

క్షణాల్లో అక్కడ గుండు సూది పడితే వినపడేంత నిశ్శబ్దం ఆదిలక్ష్మి తల వంచుకుని పాడసాగింది ఆమె పాడటం గమనించీ గమనించని వినాయకరావు వెంటనే చెప్పాడు–

"ఆ రేడియో కాస్త పెద్దగా పెట్టండి

రేడియో పెద్దగా పెట్టడం ఏమిటి?" అడిగింది ముదినేపల్లి వారమ్మాయి ఆశ్చర్యంగా

"కుమారి శృతి రేడియోలో పాడుతోందిగా' నాకా అమ్మాయి పాటంటే చచ్చేంత ఇష్టం చెప్పాడు వినాయకరావు

"శృతిలేదు, కృతిలేదు నా ఫ్రెండ్ ఈ పాట పాడేది బాగా పాడుతుందని ఇలాంటి సందర్భాల్లో ఫ్రెండ్‌ని ఇన్‌వైట్ చేస్తుంటాం

వినాయకరావు నోరు తెరచుకుని ఆదిలక్ష్మి వంక కాసేపు తెల్లబోతూ చూస్తూండి పోయాడు అతని కన్నా ముందు తేరుకున్న శాస్త్రి వినాయకరావుకి తొడపాశం పెట్టడంతో అతనూ తేరుకున్నాడు

'మీరు మీరు కుమారి శృతి మీరా?' వణికే కంఠంతో అడిగాడు

' నా మారు పేరు మీ కెలా తెలుసు?' రెట్టింపు ఆశ్చర్యంతో అడిగింది ఆదిలక్ష్మి

' నేను మీకు వుత్తరాలు రాస్తుంటాను "

అధిలక్ష్మి, ఇంకా దిగ్భ్రమగా అడిగింది–

"వై. వి. రావ్ అంటే మీరేనా?!"

'అవును యద్దేపల్లి వినాయకరావు నా పూర్తి పేరు వినాయకరావు పేరు అదోలా వుంటుందని వై వి రావ్' అని రాసాను '

ఇద్దరూ ఒకరి వంక మరొకరు అలాగే సంభ్రమంగా చూసుకుంటూండి పోయారు

(ఇంకావుంది)



మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం



ఘనపదార్థాలను తొలిసారిగా రుచి చూపిస్తూ

పిల్లలకు 4 నెలలనుంచి మీ పాపాయికి పాలతోపాటు ఘనపదార్థాలు కావాలి. వీటిని సెరిలాక్ లాభంతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం.

పోషకాహార లాభం.
సెరిలాక్ ప్రతి మోతాదులోను (ప్రతిసారి మీ పాపకు తినిపించే సెరిలాక్ లోను) మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు, ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, క్రొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజాలు అన్నీ ఉన్నాయి. మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్లుగా సరైన పాళ్ళలో అన్నీ సమతూకంలో ఉన్నాయి.

రుచి లాభం.
సెరిలాక్ మంచి పోషక పదార్థాలకు మంచి రుచినీ కలిపింది. పాపాయిలకు సెరిలాక్ రుచి ఎంతో ఇష్టం.

సమయం ఆదా లాభం.
సెరిలాక్ ముందుగానే వండినది, దానిలో పాలు కలపబడి ఉన్నాయి. దానికి నీళ్ళు కలిపితే చాలు, కమ్మని ఆహారం తయారు.

ఎంపిక లాభం.
పాపాయికి ఆహారం తినిపించడం మరింత ఆహ్లాదకరంగా చేసేందుకు, ఇప్పుడు ఎంచుకునేందుకు రెండు రకాల సెరిలాక్ దొరుకుతోంది. 4 నెలల నుంచి సెరిలాక్ వీట్, 6 నెలల తరువాత కొత్త సెరిలాక్ ఆపిల్ మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారు చేయడంలో పరిశుభ్రతను పాటించేందుకు డబ్బా మీద సూచనలను జాగ్రత్తగా పాటించండి.

ఉచితం:
పాపాయి ఆరోగ్య రికార్డు పుస్తకం
కోసం వ్రాయండి:
సెరిలాక్, పోస్ట్ బాక్స్ నం. 4
న్యూ ఢిల్లీ-110 008.



Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంలో పరిపూర్ణం-ఎంతో రుచికరం

పరదాకిమ్మత్తు

సి.వి. సర్వేశ్వర శర్మ
సి.యస్. సోమయాజులు

సాంబయ్య ఠీవిగా ముందు నడుస్తున్నాడు. ఆయిదారుగురు అనుసరిస్తున్నారు. నడుస్తూ నడుస్తూ పెద్దగా మాట్లాడుతున్నాడు. వెనకాల వారు వింటున్నారు.

బస్సుస్టాండు నుండి మొదలయిన నడక వందగజాల వరకూ సాగింది. సాంబయ్య ఇల్లు వచ్చింది. పాతకాలపుకొంప. పెద్ద పెద్ద అరుగులు. చెక్కు చెదరని దూలాలు. సరంబీతో ఉన్న పెంకుటిల్లుగా ఉంది.

అరుగు మీద కుర్చీలు ఉన్నాయి. సాంబయ్య ఇల్లు చేరే సరికి పనికుర్రాడు నీళ్ళు ఇచ్చాడు. కాళ్ళు కడుకున్న సాంబయ్య అరుగు మీద కుర్చీలో కూర్చున్నాడు. వచ్చిన వారందరూ తలొక కుర్చీలో కూర్చున్నారు.

'చంద్రయ్యగారు. మీకు తెల్వం లేదుగాని! జిల్లా లెవెల్లో చచ్చేంత రాజకీయం నడుస్తోంది. మీ బామ్మర్ది కాంట్రాక్టు ఇషయం యింజనీరుతో సెప్పాను. 'తస్సాగొయ్య ఆడెంత సాగదీసాడో తెలుసా? యవ్వారం' సాంబయ్య ఆగాడు.

అందరూ ఆసక్తిగా వింటున్నారు.

'ఒరేయ్! అర్జిగా! బేగే కాఫీలు పట్రారా!' ఇంట్లోకి వినిపించేటట్టు సాంబయ్య అరిచాడు.

'మీరు కూకోండి. ఒక్కడుగులోని కెళ్ళొస్తాను. వచ్చి మాట్లాడతాను' సాంబయ్య కుర్చీలోంచి ఇంట్లోకి వెళ్ళాడు.

గోపాలం ఆ ఇల్లు పరికించి చూస్తున్నాడు. ఎదురుగా మంచినీళ్ల చెరువు వుంది. తను కూర్చున్న అరుగులకు ఆనుకుని ఇల్లులేదు. గోపాలం ఎదురుగా కిటికీ ఉంది. ఆ కిటికీ లోంచి చూస్తే దూరంగా ఉన్న అసలు ఇల్లు కన్పిస్తోంది.

ఇంటికి ముందు ప్రహరీగోడకు బదులు బయటకు అరుగులు లోపలి వైపున చాలా మంది కూర్చునేందుకు వీలైన వసారావంటి ఏర్పాటుతో ఉంది ఇంటి ముందున్న నిర్మాణం.

గాజులు చప్పుడు వినిపించింది. కిటికీలోంచి చూస్తున్న గోపాలానికి ఆమెకన్పించింది. ఆమె చూడడానికి ఎంతో బాగుంది. చదువుకున్నామెలాగుంది.

మర్యాదగా ఉండదని గోపాలం చూపు మరల్చాడు. గోపాలాన్ని గమనించిన వీరయ్య అదోలా నవ్వాడు. గోపాలానికి మళ్ళీ ఆమెను చూడాలన్పించింది. దృష్టి అటు వైపు తిప్పాడు. కాని ఆమె ఇంట్లోకి వెళ్ళిపోయింది.

ఆమె ఎవరు? సాంబయ్యకు ఏమవుతుంది? వీరయ్య ఎందుకు అదోలా నవ్వాడు? గోపాలానికి తెలుసుకోవాలని ఉంది. అపరిచిత మనుషుల మధ్య ఎలా అడుగుతాడు. మెల్లిగా అసలు సంగతి తెలుస్తుందని సమాధాన పడ్డాడు.

కాఫీలు వచ్చాయి. అందరూ తాగారు. నిశ్శబ్దం. ఎవరూ మాట్లాడడం లేదు. అరగంట కూర్చున్నారు. సాంబయ్య వచ్చాడు. మంచి వాసన వేసింది. ప్రయాణ బడలిక తీరేందుకు బహుశా ఏదో ఖరీదయిన సబ్బుతో స్నానం చేసివచ్చాడు.

'అందరకూ కాఫీలు అందాయా?' సాంబయ్య అడిగాడు. తలూపారు. సాంబయ్య కూర్చున్న కుర్చీ వెనుక కిటికీఉంది. కిటికీ తలుపులు మెల్లిగా మూసుకుంటున్నాయి. గోపాలం గమనిస్తున్నాడు. సాంబయ్యలో ఏదో ఆవేశం చోటు చేసుకుంటోంది. గొంతు సవరించుకుంటున్నాడు. మీసాలు దువ్వుకుంటున్నాడు.

'మాగొప్ప ఛిరయిపోయాను' ఒళ్ళు విరచుకుంటూ అన్నాడు. 'ఒకపనా? ఒకగొడవా? లక్ష్మయ్యగాడి కోర్టు గొడవ మొదలు మన పెంటయ్యా గాడి కొడుకు ఉద్యోగం ఇషయం దాకా అన్నీ చూడాల్సిందే గదా! ప్రజాసేవ తప్పుద్దామరి!'

'తమరు ఊళ్లో లేకపోతే ఊరు చిన్నబోయిందయ్యాగారు. మీ కోసం ఎంత మందొచ్చారో బాబుగారు' దూరంగా నుంచుని ఉన్న అర్జిగాడు వినయంగా తన దొరను చూసి మురిసి పోతూ అన్నాడు.

'వత్తారా! ఎవడు పని సేయ గలిగితే ఆడి చుట్టూ జనం సేరతారు' దర్పంగా అన్నాడు సాంబయ్య.

'ఆమధ్య సత్తిగాడొచ్చి ఎలక్షనులో నిలబడ్డానికి పార్టీ టిక్కట్టు ఇప్పించమని తెగ గోలసేసాడు. ఆడికి పెద్ద బ్యాగ్రౌండులేదు. తప్పదని కాళ్లట్టేశాడు' సాంబయ్య ముక్కుపుట లెగరేస్తూ చెప్పాడు.

'మీకు సాధ్యం కానిది ఏముంది? నందిని పంది చేయగలరు పందిని నంది చేయగలరు' చంద్రయ్య కొంచెం ఊతం ఇచ్చాడు.

'తప్పుద్దా మరి. ఆడి కోసం మొత్తం లిష్టు మార్పించాలి సొచ్చింది' సాంబయ్య మాటల్లో గర్వం కన్పించింది.

కిటికీ వెనకాల గాజులు చప్పుడు వినిపించింది. సాంబయ్య హుషారెత్తి పోతున్నాడు. గోపాలం అర్థం కానట్టు వింటున్నాడు.

'మీరనుకున్నంత తేలిగ్గా జరిగిందా? జిల్లా లెవెల్లో ఎగస్పార్టీ వాళ్లకి గొప్ప పలుకుబడి ఉంది. ఆళ్ళు పార్టీ టికెట్ కొట్టేసేందుకు పథకం ఏశారు

సాంబయ్య చెబుతున్నాడు. అందరూ వింటున్నారు.

'ఆడు మన పార్టీకాదు. ఎగస్పార్టీవాడు.

టిక్కట్టు ఇవ్వొద్దని హెచ్చరించాను ఇంటారా? హైదరాబాద్ ఫోను కొడతానన్నాను లొంగారా? పార్టీ పెద్దలతో డైరెక్టుగా ఇషయం సెబుతానన్నా'

'అప్పుడూ వినలేదాండి?' అమాయకంగా అడిగాడు చక్రవర్తి మాష్టారు

'మరిచి పోయానండి కబుర్లలో పడి. మాష్టారు మీ బదిలీ ఇషయం సెప్పా మీపనయిపోతుంది ఇహ మీరు నిచ్చింతగా ఉండొచ్చు'

'ఏం చప్పారండి. బదిలీ చేయమనాండి' చక్రవర్తి బెదురుగా అడిగాడు

'ఏందయ్యా! అలా బెదిరిపోతావ్! మీరేం సెప్పారో నేను అదే సేసాను' సాంబయ్య కోపంగా చకవర్తికేసి చూసి అన్నాడు

'బదిలీ ఆపుచేయించమని ' చక్రవర్తి నసుగుతూ అన్నాడు. 'ఏం పంతులువయ్యా? మీరేం పాఠాలు సెబుతున్నారండా? కంగారు పడితే సరిపోద్దా? అదే ఇషయం సెప్పాను. సరా?'

'సాంబయ్యగారు తల్చుకుంటే ఏముంది ఏపనైనా అయిపోతుంది' చంద్రయ్య సందు చూసుకుని తన విషయం గుర్తుకు వస్తుందని అన్నాడు

'అదంతా మీ యభిమానం మొత్తానికి ఆ యింజనీరు ఎంత బెటకాయించినా సివరకు నాయవ్వారం తెల్సి ఒప్పుకోక తప్పలేదు'.

సాంబయ్య మాటలకు చంద్రయ్య ముఖం వికసించింది

'ఆకాంట్రాక్టు మీ బామ్మరిదికి వస్తుంది'

'మరి టెండర్లలో తక్కువ కొటేషన్ సంగతి చెప్పారా?' చంద్రయ్య ఉత్సుకతతో అడిగాడు

సాంబయ్యకు చిరాకు వేసింది గంబీరంగా అయిపోయాడు

'మీకు పనయిందంటే సంపేత్తారేంటయ్య అదెలా? యిదెలా? పనిముఖ్యమా? ఇషయం ముఖ్యమా?'

చంద్రయ్య మారు మాటాడ లేకపోయాడు కాసేపు ఎవరూ మాట్లాడలేదు

'మాతమ్ముడు కొడుకు ఉద్యోగం సంగతి తెలుసుకుందామని వచ్చాను' భద్రయ్య మెల్లిగా చెప్పాడు

'అయ్యిందయ్యా! దాని సంగతి పూర్తయ్యింది సెప్పాను యివరాలన్నీ నీక్కూడా సెప్పమంటే సెపుతాను ఏం సేత్తాం ప్రజాసేవ తప్పద్దామరి' సాంబయ్య నవ్వుతూ అంటున్నాడో, కోపంతో అంటున్నాడో తెలియటం లేదు అక్కడ కూర్చున్న వారికి

వీరయ్య కలుగ జేసుకుని చెప్పడం ప్రారంభించాడు 'నిన్న సాయంత్రం తమరు వస్తారని ఈ వేళ మీదర్శనం కోసం చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చారు వీళ్ళంతా ఉదయం మీరు రాలేదని తెల్సింది మీదర్శనం చేసుకుని వెళ్ళొచ్చుకదా అని మీకోసం బస్సుస్టాండులో



ఎదురు చూస్తూ ఉండి పోయాం'

'పని నిన్నటికి పూర్తి కాలేదు రాత్రి పొద్దు పోయాకా అఫీసరొచ్చాడు మీ స్కూల్లో లెక్కల మాష్టర్ని ఎయ్యమని సెపొచ్చాను' సాంబయ్య చెబుతూ గోపాలం ఎవరన్నట్లు చూసాడు

'వరుసకు నాకు తమ్ముడవుతాడు మా పెదతండ్రి గారబ్బాయి'

గోపాలం నమస్కరించాడు సాంబయ్య తల పంకించాడు 'గతంలో మీగురించి విన్నాను ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాను' గోపాలం మాటలకు సాంబయ్య సంతోషంగా ముఖం పెట్టాడు

'ఇందాకా ఎవరి విషయమో టిక్కట్టు గురించి



చెప్పారు అప్పుడేం జరిగిందండి' కుతూహలంగా అడిగాడు గోపాలం

'ఏం సెప్పమంటారు" ఎక్కడ వాత పెట్టాలో అక్కడ వాత పెడితే గాని పనిజరగలేదు'

'ఎవరికి వాత పెట్టాల్సి వచ్చిందండి?' గోపాలం అమాయకంగా అడిగాడు

గోపాలం కేసి చూసి అమాయకుడు అనుకున్నాడు సాంబయ్య కిటికి వెనుక గాజులు చప్పుడు వినిపించింది

'ఇంకెవరికి పెడతాం జిల్లా పెద్దకే పెట్టాల్సి వచ్చింది' చాలా దర్జాగా ఉంది సాంబయ్య మాటతీరు

'మీ పార్టీ జిల్లా పెద్ద రాఘవగారంటే మంచి పలుకుబడి గలిగిన మనిషి ఆయన్ని మీరు ఓడించగలిగారంటే చాలా గొప్ప విషయం' గోపాలం అన్నాడు

సాంబయ్యకు తన గొప్పదనం గుర్తించినందుకు ఇష్టంగా ఉన్నా రాఘవను పొగడడం ఏమాత్రం నచ్చలేదు.

'ఆడి ముఖం పలుకుబడి' ఆడి సంగతి మీకేటి తెలుస్తాది. దూరాన్న ఉన్నాడు కాబట్టి ఏదో అనుకుంటున్నారు ఆడు సుద్ద లంచగొండి. దానికి తోడు తాగుబోతు మొన్నటికి మొన్న నేను అడ్డుకోపోతే ఎగిరిపోయేవాడు' సాంబయ్య గుక్క తిప్పుకోకుండా చెబుతున్నాడు.

కిటికీ వెనకాల గాజులు చప్పుడు సాంబయ్యకు గిలిగింతలుగా ఉన్నాయి

'అంత తప్పుడు పని ఆయన ఏమి చేశారండి?' గోపాలం అయోమయంగా అర్థంకాని వాడిలా అడిగాడు

'ఆడికి బుర్ర ఉంటే కదా? మంచి పనికి తప్పుడు పనికి తేడా తెలీడానికి అసలు నన్నుండమన్నారు జిల్లా పెద్దగా ఆడు సేసిన పదవిలో నాకుంద బుద్ధి కాలేదు' సాంబయ్య తన అభిప్రాయం చెప్పాడు

'మీకు పార్టీకట్టుబాటు ఉంటుంది కదా" గోపాలం అడిగాడు

'అందుకే ఇన్నాళ్ళున్నాడు. ఆడి మీద అవిశ్వాసం పెకటించేత్తారు ఇలాంటోళ్ళు రాజకీయంలో నిలబడలేరు' నిక్కచ్చిగా చెప్పేసాడు సాంబయ్య

'శానా బడలికగా ఉంది మళ్లీ కలుద్దాం' ఎందుకో ఉన్నట్టుండి సాంబయ్య అన్నాడు 'సాయింతరం రండి మీ పనులు సంగతి సెపతాను' మిగిలిన వాళ్లతో చెప్పాడు

వీరయ్య, గోపాలం రోడ్డు మీదకు వచ్చారు గోపాలం అడిగాడు సాంబయ్యకు సంభందించిన కొన్ని సంగతులు వీరయ్య చెప్పాడు. పల్లెటూరు పట్నంకాని ఆ ఊళ్లో నలుగురికి దిక్కయిన రాజకీయనాయకుడు సాంబయ్య. చుట్టు పక్కల పల్లెటూళ్ల వారికి పని ఏదైనా కావాలంటే సాంబయ్య దగ్గరకు వస్తారు

సాంబయ్యకు పరపతి ఎంత ఉందోగాని ఎవరకూ తెలియదు కొంతమందికి మాత్రం పనులు చేయించుకుని వస్తాడు. నిశాని చదువుకుని ఉంటే చాలా ఎత్తుకు ఎదిగి ఉండేవాడని అతనితో బాగా పరిచయం ఉన్నవారు అంటారు

సాంబయ్యకు ఆడవారంటే చాలా ఇష్టం కొంతమంది స్త్రీలు అతనికోసం వస్తూ ఉంటారు ఎందుకు వస్తారో? ఏమి జరుగుతుందో ఏమి ఎవరకూ తెలియదు

ఆడా మగా చేరువుగా ఉన్నారంటే అనేక కథలు, పుకార్లు పుట్టించడం మన సమాజం బలహీనత. సాంబయ్య ఏ స్త్రీకి అన్యాయం చేసినట్లు మాత్రం ఎప్పుడూ వినలేదు

'కిటికీ తలుపు దగ్గర జేరిన స్త్రీ ఎవరు?' గోపాలం అడిగాడు

'సాంబయ్య చదువుకోలేదు. ఆమె చదువుకుంది ఎలా స్నేహం కల్సిందో ఇద్దరకూ స్నేహం కల్సింది వారిద్దరి మధ్య ఏమి సంబంధం ఉందో ఎవరకూ తెలియదు ఆమెకు సాంబయ్య మాటలంటే ఇష్టం ఆమె వింటోందంటే సాంబయ్య ఆమెకు తన గొప్పదనం తెలియాలని ఒళ్ళు తెలియకుండా మాట్లాడతాడు' వీరయ్య చెప్పాడు

'ఒక్కొక్క మనిషికి ఒకొక్క రకం సరదా' గోపాలం అన్నాడు

★ ★ ★ ★ ★

ఆ ఊరి పెద్దలు చాలామంది హడావుడిగా సాంబయ్య ఇంటికి చేరారు సాంబయ్య తలస్నానం చేసి అరుగు మీదకు వచ్చాడు పెద్దల్ని చూసి 'ఏమిటి విశేషం?' అడిగాడు

విశ్వమాత దిన పత్రిక చూపించారు సాంబయ్యకు అర్థం కాలేదు. వచ్చిన పెద్దల్లో ఒకాయన పత్రికలోని పెద్ద అక్షరాలకేసి వేలు పెట్టి చూపిస్తూ చదవ సాగాడు

'జిల్లా రాజకీయాల్లో పెద్ద మార్పు : జిల్లా పెద్ద రాఘవకు పదవిగండం – త్వరలో అవిశ్వాస తీర్మానం సాంబయ్య ప్రకటన'

సాంబయ్య ఖంగుతిన్నాడు 'సదువు. ఇదేటబ్బా' ఎవడురాశాడు' యింకా సదువు'

' పార్టీ జిల్లా పెద్ద రాఘవ పెద్దలంచగొండి, తాగుబోతుగా అదేపార్టీకి చెందిన సాంబయ్య అనే సభ్యుడు బహిరంగంగా విమర్శించి రాఘవ పదవికి గండం రాబోతోందని ప్రకటించారు '

'అపు సదవక ఇషయం అర్థమయ్యింది ఎవడు రాశాడు దీనిసిగతరగ నా కొంప ముంచాడు గదరా' సరే అదీ సూత్తాను ముందు ఈ పేపరోడికి ఓ నోటీసు పారేత్తాను

ఇంట్లోకి వెళ్లాడు

'ఏంటి మంజులా ఇట్టా జరిగింది' పేపరు పుచ్చుకుని మంజుల దగ్గరకు వెళ్లాడు


'ఎవడో ఇష్టం లేనివాళ్ళు రాశారు సూడు ఆళ్ల సంగతి తేల్చిపారేస్తాను' పైకి ధైర్యంగా అన్నాడే కాని లోపల కంగారు పడి పోతున్నాడు

జిల్లా పెద్ద రాఘవ దగ్గరకు వెళ్లి తనకేం తెల్దని సెప్పుకోవాలి లేకపోతే సభ్యత్వం ఎగిరి పోద్ది ఎవరూ తనని లెక్క సెయ్యరు సాంబయ్యకు గొప్ప దిగులుగా ఉంది

★ ★ ★ ★ ★

'నమస్కార మండి సాంబయ్యగారు' అరుగు మీద కూర్చుని వున్న సాంబయ్యను గోపాలం పలకరించాడు.

'ఏంటి బాబు ఇలా వచ్చారు' కూర్చోమన్నట్లు



ఇ'వేమన' పద్యాలు

అతిగా



అన్న మధికమైన నరయ మృత్యువు సిజం
బన్న మంటకున్న నాత్మనొచ్చు
చంపు పెంపు బువ్వ చాలాదా వెయ్యేల
విశ్వదాభిరామ వినుర వేమ.

కుర్చీ చూపించాడు

'మీతో పని తగిలింది వచ్చాను' గోపాలం చెప్పాడు

'వీరయ్య గారి తాలుక మీకు పని సెయ్యక పోతే ఎట్టాగ సెప్పండి' సాంబయ్య అన్నాడు

'మీరు విశ్వమాత దిన పత్రిక ఆఫీసుకు నోటీసు పంపారట'

'అవును మీ కెట్టా తెల్సింది?'

ఆఫీసు నుండి ఆనోటీసు నాకు వచ్చింది గోపాలం చెప్పాడు

'మీకేంటి సంబంధం'

'ఆ వార్త నేనే రాశాను దాని గురించి నన్ను

సరదా కిమ్మత్తు

సంజాయిషీ అడిగారు' గోపాలం చెప్పాడు

'నువ్వెందుకు రాశావు సంజాయిషీ ఇచ్చుకో' సాంబయ్య కోపంగా అన్నాడు

'నేను ఆ పత్రికకు ప్రతినిధిని మీరు చెప్పిన మాటలే గదా నేను రాశాను గోపాలం అన్నాడు

'అదేందయ్యో! నువ్వు గొప్ప తిరకాసు మనిసిలా ఉన్నావు సెప్పొచ్చు కదా నువ్వు పత్రిక మనిసివని ఏదో సరదాకోసం మాట్లాడితే అవన్నీ పేపర్లో ఎక్కిస్తావుటయ్యా? నువ్వేమయినా పెద్దమనిషేనాంట నీ గురించి నా పవరు ఎంత పడిపోయిందో తెల్సా?' గోపాలాన్ని ఉరిమి ఉరిమి చూస్తూ అన్నాడు

'సరదా కోసం మీ చుట్టూ చేరిన మనుషుల్లో మీ నాయకుణ్ణి నోటికొచ్చినట్లు విమర్శించడం పెద్దమనిషి లక్షణమా?' గోపాలం సూటిగా అడిగాడు

'నన్నునిల్తేసి అడిగే ధైర్యం ఎవ్వడికీ లేదు నీ కెక్కడ నుంచి వచ్చింది కబడ్దార్ జాగ్రత్త' కోపంతో ఊగిపోతూ కుర్చీలోంచి లేచాడు

'సాంబయ్య గారు! మీ స్థితిని మీరు మరచి ప్రవర్తిస్తున్నారు మీ ఇష్టం వచ్చినట్లు మీరు ప్రవర్తించడానికి ఇది మీ సొంత విషయం కాదు ప్రజావ్యవస్థకు సంబంధించినది'

'అయితే ఏం సేత్తావంట?'

'రాజకీయం మీకు తెలుసునని నామీద ప్రయోగించకండి ఒక భాద్యత గల సభ్యుడిగా మీ పార్టీ పెద్ద గురించి చవుకబారుగా మాట్లాడడం మీరు సరదా చర్యగా చెబుతున్నారు. పౌరులకు ఆదర్శంగా ఉండాల్సిన మీరు ఇలా ఉండవచ్చా?'

సాంబయ్యకు ఆలోచన ఆగిపోయింది

'మీలా ఆలోచించే రాజకీయ వ్యక్తులకు మా ప్రెస్ ఎప్పుడూ శత్రువుగానే కన్పిస్తుంది సొంతంగా మేము ఏమీ రాయం మీ మాటలే మేము రాసేది' గోపాలం మాట్లాడుతున్నాడు

'మీ ఇష్టం మీరు ఎమి సమాధానం చెబితే అదే రేపు దిన పత్రికలో వస్తుంది' గోపాలం నిర్భయంగా చెప్పాడు

'మీరు ఫలానా అని తెలసి ఉంటే నేను అలా మాట్లాడి ఉండక పోదును' సాంబయ్య జరిగిన, జరగబోయే ప్రమాదాన్ని గుర్తించి అన్నాడు

'ముందు ఒకమాట తర్వాత మరొక మాట, నేనుఫలానా అంటె ఒక విధంగాను, కాకపోతే మరొక విదంగాను మాట్లాడడం మీ ఉద్దేశ్యంలో' గోపాలం ప్రశ్నిస్తున్నాడు

సాంబయ్యకు ఒళ్లంతా చెమటలు పట్టేసింది

'ఈ ఇషయం వదిలెయ్యండి దీనిగురించి నేను ఇరమించుకుంటున్నాను మరెప్పుడైనా రెండు రకాలుగా మాట్లాడడం సెయ్యను మా గొప్ప బుద్ధి సెప్పావయ్యా' అన్నాడు సాంబయ్య

'మా పత్రిక ఆపీసుకు రాస్తున్నాను దీని మీద మీ నుండి ఎటువంటి గొడవా లేదని, మీరు కూడా రాయండి'

సాంబయ్య మౌనంగా ఉండిపోయాడు

"ఇన్నాళ్ళూ రాజకీయం, రాజకీయం అని గొప్ప సంబరపడి పోయాడు తమ తప్పుల్ని ఎత్తి సూపే వాళ్లెవరుంటారని అనుకున్నాడు తేడా వస్తే రాజకీయ వాళ్లకు ఈ పేపరోళ్లు గొప్పతంటా అయిపోతారు అనుకున్నాడు సాంబయ్య

తన సరదా కిమ్మత్తు ఎంతో సాంబయ్యకు తెల్సింది □

షేర్ మార్కెట్‌లలో పెట్టుబడులు



–యన్. రామ్‌జీ, న్యూఢిల్లీ

ఈ పతనంలో బాగా దెబ్బ తిన్నదెవరు అంటే ముఖ్యంగా జపనీయులే. జపాన్‌లో వున్న 7 లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు కలిసి 1.7 ట్రిలియన్ యన్స్ అంటే 13.39 బిలియన్ డాలర్స్ (నేటి మారకపు విలువకు) నష్టపడినవి

అభివృద్ధి చెందిన దేశాలలో వాడకందారుని నమ్మకాన్ని కూడా ఎప్పటికప్పుడు నిర్దుష్టంగా లెక్క కట్టగల సంస్థలు వున్నాయి. ఈ సంస్థలు మన ధరల సూచిక లాగా ఒక సూచికని తయారు చేసాయి. వీరి సర్వే ప్రకారం ఈ సూచిక 116.9 నుంచి 110.4 పాయింట్స్‌కు పడిపోయి, వారి యొక్క చెదిరిన విశ్వాసాన్ని ప్రస్ఫుటంగా చూపుతున్నప్పటికీ, ఈ పతనం 1973, అయిల్ సంక్షోభం వలన కలిగిన పతనం కన్న తక్కువేనట. అదే విధంగా తాజాగా వెలువడిన సర్వే ఫలితం ఏమని చెపుతున్నది అంటే వాడకందారుని వినియోగం 2.5 శాతం పెరుగవలసి వుంటే కేవలం 1.2 శాతం మాత్రమే పెరిగిందిట ఈరకంగా అనేక రకాలైన పరిణామాలు కల్గించింది ఈ బ్లాక్ మండే

పలువురి కోరికపై ప్రవాస భారతీయులు ఇన్‌వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియో ఈ క్రింది విధంగా మార్చుకుంటే బాగుంటుంది. వ్యక్తిగతంగా జవాబులు ఇవ్వటానికి పూర్తి ప్రయత్నాలు జరుగుతున్నాయి కూడా. మీరు ఎక్కువ రిస్క్ తీసుకోలేని వారైతే, 40 శాతం బాండ్స్‌లో పెట్టి, 20 శాతం బంగారంలోకి మార్చండి. (బంగారం ఇప్పుడున్న రేటు కన్నా 7-12 శాతం పడటానికి అవకాశం వుంది. ఆ దశలో కొనటం చాలా లాభదాయకం), 20 శాతం, మనీ మార్కెట్‌లో డాలర్ యన్ బాండ్‌లో యన్‌ని కొని వుంచండి మిగతా 10 శాతం తక్కువ ధర షేర్‌లు అయి వుండి ఈల్డింగ్ బాండ్‌ల వడ్డీకన్నా అధికంగా వుండే వాటిల్లో మరియు సూపర్ మార్కెట్‌లలో వాటాలు కొనుక్కుంటే లాభదాయకంగా వుంటుంది. రిస్క్ తీసుకోగల స్థోమతను బట్టి, పైన తెలిపిన శాతాలలో మార్పు చేస్తే సరిపోతుంది. నా వుద్దేశంలో ఈ మార్కెట్‌లు 1983 నుంచి బూమ్‌లో మొన్నీ పతనం వరకు వున్నవి. దాని తరువాత దశ ఐయినటువంటి రిసెషన్ దశలో అడుగు పెట్టింది. ఈ దశలో మార్కెట్ నుంచి తప్పుకుంటే వుత్తమం. ఎందుకంటే ఈ దశ తరువాత స్లంప్ మొదలు అవుతుంది. ఆ దశలో అమ్మటం వలన చాలా నష్టపడ్తాము. ఆ దశ కొంత కాలం సాగి రికవరీ మొదలు అవుతుంది మరల ఆ దశలో ప్రవేశించటం, వుత్తమం. భారత దేశపు స్టాక్ మార్కెట్‌లు 1986 నుంచి రిసెషన్‌లోకి ప్రవేశించాయి. ఈ దశ యొక్క ఫైనల్ లెగ్‌లో వున్నది ఈ ఆర్టికల్ వ్రాసేటప్పటికి అంటే మార్చి 7వ తారీకునాటికి బి.ఎస్.ఇ. ఇండెక్స్ సుమారు 406 పాయింట్స్‌కు చేరి వుంది. అత్యల్ప దశలో మార్కెట్ 396 పాయింట్‌లకు చేరి, పిదప ఈ దశకు చేరింది. మార్కెట్ ఏ క్షణంలోనైనాసరే పెరిగే అవకాశం వుంది. ఈసారి పెరిగే పెరుగుదల ఇంక వచ్చే రెండు సంవత్సరాలలో చేరే అవకాశం లేదు. దాని తరువాత మొదలు అయ్యే పతనం స్లంప్ దశ ప్రారంభం అన్న మాట. ఈ దశలో సుమారు 370 పాయింట్‌లకు చేరి, అక్కడనించి క్రమేపి 310-325 పాయింట్స్‌కు చేరి, అక్కడ స్థిరపడి, అటు పిమ్మట పరిస్థితులు అనుకూలిస్తే తిరిగి కోలుకోవటం మొదలు అయ్యి, దాని తరువాత మరల ఉచ్చ దశలోకి వస్తుంది. ఇది కూడా తిరిగే రంగుల రాట్నమే. ఈ దశలో సరైన షేర్ ఇన్‌వెస్ట్ చేసుకోవటం, సగభాగం డిబెంచర్స్‌లోకి మార్చి 15 శాతం సాలు వడ్డీ సంపాదించటం వుత్తమం.


చాలా శ్రద్ధగా వింటున్న శ్రీ ఎన్. ఆర్. నాయుడుగారు ఒక ప్రశ్న వేశారు మీరు డాలర్ కూడా పడిపోతుంది అంటున్నారు కదా, అది ఏ విధంగా సమర్థిస్తారు ఈయన బరంపురంలో ఒక బాంక్‌లో పని చేయటం మూలంగా దానికి సంబంధించిన ప్రశ్న వేశారు

ఏ దేశంలోనైన సరే, కరెన్సీ విలువ, ఆ దేశం తయారు చేసే వస్తు వుత్పత్తి మరియు ఆ దేశ రాజకీయ స్థిరత్వాన్నిబట్టి ప్రపంచ మార్కెట్‌లలో వాటి కరెన్సీకి విలువ పెరగుట మరియు తరగటం

రు. 100/- బహుమతి పొందండి!

మే 18వ తేదీకి ఈ క్రింద తెల్పిన ఐదు కంపెనీల షేరు విలువ ఢిల్లీ స్టాక్ ఎక్స్‌ఛేంజ్‌లో క్లోజింగ్ రేటు ఏ విధంగా వుంటుంది.

1. హెచ్. ఎం. ఎం., 2. ఫుడ్ స్పెషల్, 3. ఆస్వాల్ ఆగ్రో, 4. ఏషియన్ హోటల్స్, 5. ఆపోలో టైర్స్. తెల్పి సదరన్ కన్సెల్టెన్సీ సర్వీసస్, సీతమ్మధార బ్రాంచి, విశాఖపట్నం వారి వద్ద నుంచి రు. 100/- బహుమతిగా పొందండి. వారపత్రిక, విజయవాడలో విడుదలైన తేదీ నుంచి 10 రోజులలో పంపాలి. –రామ్‌జీ



షేర్ మార్కెట్‌లో పెట్టుబడులు

జరుగుతూ వుంటుంది. గత కొద్ది సంవత్సరాలలో అమెరికాలో వస్తు వుత్పత్తి కుంటుబడుటయే కాక, ఋణభారం కూడా పెరిగిపోయింది. ఈ కారణాలు మాత్రమే కాక ఈ దేశం తను తయారు చేసే ఆయుధాలని అమ్ముట కోసం చాలా దేశాల అంతరంగిక రాజకీయాలలో కల్పించుకుని వారియొక్క పబ్బం గడుపుకుంటున్నారు. ఇంకొక విషయం ఏమంటే 86లో జరిగిన దిగుమతులకన్నా 87లో 14.8% అధికంగా జరిగినాయి. డాలర్ అనుకోని విధంగా, రెండవ ప్రపంచ యుద్ధంలో విపరీతంగా దెబ్బ తిన్న జపాన్ దేశం గట్టి పట్టుదలతో కృషి చేసి, అమెరికన్ కంపెనీలు ఏ మాత్రం పోటీ చేయడానికి వీలు లేనటువంటి ప్రగతిని, జపానీయుల సాధించ కల్గారు. అంతే కాక జపాన్‌లో రక్షణ వ్యయం అసలు లేకపోవటం మరియు ఇతర దేశ రాజకీయాలలో వేలు పెట్టకపోవటం యన్ విలువ పెరగటానికి గల కారణం. ఈ కారణాలే కాక స్టాక్ మార్కెట్‌ల లె కరెన్సీ మార్కెట్ కూడా వుంది. యు.ఎస్.టి. ట్రెజరీ ఆ దేశపు కరెన్సీని బాండ్సుని వేలం వేస్తూ వుంటారు. ఈ వేలంలో జపనీయలు సుమారు 30 శాతం కంట్రిబ్యూట్ చేస్తారు. స్టాక్ మార్కెట్‌లలో విపరీతంగా దెబ్బ తిన్న జపాన్ దేశస్థులు వుత్సాహంగా పాల్గొనటానికి అవకాశం లేదు. అందు మూలంగా మరల అమెరికన్‌లు వడ్డీని పెంచవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. వడ్డీ పెంచితే దేశానికి అధిక భారం అవుతుంది. పెంచకపోతే డాలర్- యన్‌ల ఇంకా దెబ్బ తింటుంది. ఈ పరిస్థితులలో యన్ విలువ పెరగటం, డాలర్ విలువ పడటం కూడా తప్పదు.

ఇంతలో శ్రీ రమణమూర్తిగారు ప్రశ్నించారు "ఏమండీ అమెరికాలో మన దేశస్థులు ఎవరైనా స్టాక్ మార్కెట్‌లలో వున్నారా?" అని.


చాలాసేపటి నించి సీరియస్‌గా ఈ టాపిక్ కంటిన్యూ అవ్వటం మూలంగా దీనికి నా సహజ హాస్య సమాధానం ఇవ్వదలిచి ఇలా మొదలు పెట్టాను. మూర్తిగారు మన దేశస్థుల మనస్తత్వం మీకు వివరిస్తాను. దాన్నిబట్టి మీరు వూహించండి భారతీయులు అక్కడ స్టాక్ మార్కెట్‌లలో వుండటానికి గల అవకాశాల్ని.

ఒకసారి అమెరికన్స్‌కి క్రాబ్సు (పీతలు) కావలసి వచ్చి గ్లోబల్ టెండర్‌వేసారు. ఈ పోటీలో జపాన్‌కు చైనాకు మరియు భారత దేశానికి సమంగా ఆర్డర్స్ రావటం జరిగింది. జపానీయులు చాలా అందమైన ప్యాక్‌లలో పంపితే, చైనా పురాతన విధానంగా ప్యాక్ చేసి పంపటం జరిగింది. ఇండియాలో మన బందర్ నాయుడుగార్కి ఆ ఆర్డర్ రావడం మూలంగా పీతలను తారు డబ్బాలలో వేసి, కనీసం పై మూత కూడా పెట్టకుండా పంపటం జరుగుతున్నది. ఈ పరిస్థితిని ఒక సంవత్సరం గమనించిన పిదప అమెరికన్ కంపెనీ వారు, మన నాయుడుగార్ని పిలిపించి "మీరు సీలు వేయకుండా పంపినప్పటికీ, ఒక్కటి కూడా మిస్ కావటం లేదు. దీని సీక్రెట్ మాకు తెల్పండి అని కోరారు. దానికి మన నాయుడుగారు అన్నారు కదా, ఈ పీతలు అన్నీ భారత దేశంలో దొరికిన పీతలు, ఒక పీత కనుక పైకి వెళ్ళటానికి ప్రయత్నిస్తే క్రింద వున్న పది పీతలు, దాన్ని క్రిందకు లాగుతాయి. వాటికి మా దేశీయుల బుద్ధులే వచ్చినాయి. మా దేశంలో ఎవరైన ఒకడు పైకి వస్తే అలాగే పది మంది క్రిందకు లాగుతారు. అని చాలా సిన్సియర్‌గా సమాధానం ఇచ్చాడు. ఈ జవాబుకు అప్పుడు అమెరికన్స్ చిరు నవ్వులు చిందిస్తే ఇప్పుడు మీ అందరి మొహాలలో ఆ చిరునవ్వే నేను కూడా చూడకల్గుతున్నాను. ఎందుకంటే, ఎంతో కష్టపడి, లార్సన్ అండ్ టూబ్రో లాంటి కంపెనీయొక్క పోటీని కూడా అధిగమించి కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ని సాధిస్తే దాన్ని అమలు చేయటానికి మన రాష్ట్రం వారే ఎన్నో అడ్డంకులు కలిగించారు. కాలుష్యం వుండదాఅని మీరు ప్రశ్నించవచ్చు. కాని దీన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకోవచ్చు. అన్నీ బాగుండి వుంటే ఈపాటికి ఈ సంస్థ కూడా మన రాష్ట్రానికి ఒక 'కలికితురాయి' అయి వుండేది కదా! ఎన్నో చిన్న పరిశ్రమలు దీనికి అనుబంధంగా వచ్చి వుండేవి. కొన్ని వందల మందికి జీవనోపాధి కల్గి వుండేది.

వచ్చే వారం కాన్సర్‌లాగా పెరుగుతున్న ప్రీమియమ్ మార్కెట్, కన్సెల్టెన్సీ సర్వీసెస్ మరియు సబ్ బ్రోకర్‌పై ఎంత వరకు ఆధారపడవచ్చు అనే అంశాలు తెలుసుకొందాము.


Marvel
మార్వెల్-కంచిపట్టు వంటి మృదువైన,
అపూర్వమైన అనుభూతి.
పట్టు కుచ్చు వంటి కోమలత్వం, కంచిపట్టువంటి లావణ్యం. కొబ్బరి
నూనె సహజ గుణాన్ని రంగరించుకున్న. పాల మీగడవంటి నురగ.

కొత్త సీరియల్ ప్రారంభం!



రాకా!

హార్డ్‌కోర్ క్రిమినల్!!

రూత్‌లెస్ ఆపరేటర్!!

రాకా!

పోలీసుల కళ్ళు కప్పి తాను చేయదలచుకున్న పనిని సాధించ గల నేర్పరి!

పోలీస్ వ్యవస్థను రాత్రింబవళ్ళు నిద్ర పోకుండా చేస్తున్న నేరస్తుడు!!

ఆ రోజు.....

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కళ్యాణ్‌రాం ఏర్పాటు చేసిన మిటింగ్‌లో 'రాకా' గురించిన చర్చ తీవ్రంగా సాగుతోంది.

ఈస్ట్రన్‌జోన్ ఎ. సి. పి. కుందన్‌లాల్ లేచి నిల్చోగానే మిగితా పోలీసు ఉన్నతాధికారులంతా నిశ్శబ్దంగా అతనేం చెబుతాడోనని ఆసక్తిగా చూసారు.

"ఎస్ మిస్టర్ కుందన్‌లాల్! ప్రొసీడ్!" అన్నాడు డి. జి. పి. కళ్యాణ్‌రాం.

"యస్ సర్! నా జోన్‌లో అందరికీ కంట్లో నలుసులా వున్న పేరు మోసిన రౌడీ చిట్టిబాబును 'రాకా' హెచ్చరించాడు. చిట్టిబాబు రాకా హెచ్చరికని విని, మరింత విజృంభించి తన కార్య కలాపాలు సాగించాడు. అయితే గత మంగళవారం చిట్టిబాబు శవం నగర శివార్లలో – ఒక కొండకు దిగువగా దొరికింది. శవం పడివున్న తీరును బట్టి చిట్టిబాబు కొండ మీద నుంచి కాలుజారి పడినట్టుగా వుంది. కానీ, చిట్టిబాబు ఆ కొండ మీదికి ఒంటరిగా ఎందుకెళ్ళాడన్నది ప్రశ్నగానే మిగిలి పోయింది.

నవనవలా నివేదన

ఆశేష ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకు ఇదే నా అక్షరాంజలి.

చిత్తశుద్ధితో, కార్యదీక్షతో చేసే ఏ రచనకైనా రచయిత పురిటి నొప్పులు అనుభవించక తప్పదు.

ఈ భూమ్మీద –

ఏది పాపం......?

ఏది పుణ్యం......?

ఇదే... ఇదే... ఈ ప్రశ్నే ఎన్నో సంవత్సరాలుగా నాతో పాటే పెరుగుతూ నన్ను ఎంతో అంతర్మథనానికి గురిచేసింది. నన్ను అనుక్షణం కదిపి కుదిపివేసిన ఆ ప్రశ్నకు నా పరిధిలో చేతనైనంతమేరకు పరిష్కారం యివ్వడానికి చేసిన ప్రయత్నానికి అక్షర రూపమే ఈ 'పవిత్రపాపి'.

ఈ సమాజంలో ఏది సత్యం? ఏది ధర్మం? ఏది నీతి? ఏది అవినీతి? ఏది న్యాయం? ఏది అన్యాయం? అనేది గట్టిగా నిర్ణయించి చెప్పడం అసాధ్యం. ఎందుకంటే వాటి మధ్య వున్న గీత సూక్ష్మాతి సూక్ష్మమైంది. మన ప్రస్తుత వ్యవస్థలో నూటికి పదిమంది (డబ్బు, పలుకుబడి, అధికారం వున్నవాళ్ళు) ఆ గీతకు ఎగువనే వుంటారు. వాళ్ళు ఏ అన్యాయం చేసినా ధర్మంగా చెలామణీ అవుతుంది. వాళ్ళ అక్రమాలూ, అన్యాయాలూ సజావుగా, నిరాటంకంగా సాగేందుకే సహాయపడుతుందీ వ్యవస్థ. వాళ్ళ క్షేమమే దేశ క్షేమంగా వాళ్ళ కనుసన్నల్లో మెదులుతూ వాళ్ళ అన్యాయపు హక్కుల్ని నిరంతరం పరిరక్షిస్తుంటుంది పరిపాలనా యంత్రాంగం, న్యాయస్థానాలూ, శాస్త్రాలూ, చట్టాలూ, రక్షకభట వర్గాలూ అన్నీ వాళ్ళచేతుల్లో కీలుబొమ్మలైపోయాయి.

మిగిలిన తొంభైమందిలో ఏ ఒక్కడైనా ధైర్యంచేసి జరిగే అన్యాయాన్ని ప్రతిఘటిస్తే జైళ్ళు నోళ్ళు తెరుస్తాయి. లాఠీలూ, తూటాలూ వీరవిహారం చేస్తాయి. ఉరికంబాలు సాదరంగా ఆహ్వానిస్తాయి.

న్యాయాన్యాయాలు నిర్ణయించే ఆ భగవంతుడు నేరస్థులకి ఈ లోకంలోనే శిక్ష వేస్తాడట! నీచాతినీచ నికృష్ట జన్మ నిస్తాడట! వాళ్ళు దుర్భరమైన హేయమైన బతుకు గడిపేలా చేస్తాడట! అలా అయితే ఈ రోజు సుఖ భోగ లాలసత్వాలకు బందీలై, స్వార్థ దేవతాచరణ సంసేవలో, అధర్మ దేవతా కరుణా కటాక్ష వీక్షణాలతో, వెచ్చని వెండి గొడుగు నీడల్లో, అక్రమమార్గావలంబనంతో కోట్లకు కోట్లు ప్రజాధనాన్ని దోచుకుంటూ, సామాన్య ప్రజా జీవితాన్ని కాలరాస్తున్న నరరూప నరకాసురులు ఈపాటికి ఏ శిక్షలు అనుభవిస్తూ వుండాలి.....?

పాపం దూష్యం. నేరం నింద్యం. కానీ ఆ నేర ఫలం ప్రజా ప్రయోజనకారి అయితే..... పదిమంది క్షేమంకోసం ఒక పాపం చేస్తే......! వేలాదిమంది ప్రాణరక్షణ కోసం ఒక ప్రాణం తీస్తే......!

అప్పుడు –

ఆ పాపిని.....

ఆ నేరస్థుణ్ణి.....

ఆ ధర్మ శాస్త్ర విధ్వంసకుణ్ణి.....

చట్టం చట్రంలో బంధించి శిక్షించాలా?

మానవతా దృష్టితో రక్షించాలా?

– అందుకే మళ్ళీ అంటున్నాను......

ఏది పాపం.....?

ఏది పుణ్యం.....?

మీ తీర్పుకై మీ ముందుకొస్తున్నాడు–

'పవిత్రపాపి'

నేను అవిశ్రాంతంగా సల్పిన ఈ నేర పరిశోధనా యజ్ఞంలో ఎంతవరకు కృతకృత్యుణ్ణయ్యానో నిర్ణయించాల్సింది మీరే......! మీరే రచయితగా నా భవిష్యత్తుకి శాసనకర్తలూ, న్యాయనిర్ణేతలూ. ఈ నవలపై మీ అభిప్రాయాలనూ, సూచనలనూ ఎప్పటికప్పుడు తెలియజేస్తూ నన్ను ముందుకు నడిపించాలని మనవి చేస్తున్నాను.

ఎప్పటికీ మీ ఆదరాభిమానాల్నీ, ఆశీస్సుల్నీ ఆశించే......

మీ

అయితే అది హత్య అనీ ఆ హత్య 'రాకా' నే చేశాడనీ తెలిసిపోయింది!"

"ఎలా? ఎలా తెలిసింది?" ఆశ్చర్యంగా అడిగాడు డి. జి. పి. కళ్యాణ్‌రాం.

కుందన్‌లాల్ కొంచెం యిబ్బందిగా ఫీలవుతూ చెప్పాడు "మర్నాడు రాకా నాకు ఫోన్ చేసి మీరు చెయ్యలేని పనిని ఎవరో చేసేసారు. మీ ఏరియాలో అల్లర్లకి కారకుడైన చిట్టిబాబు పీడ విరగడైందని చెప్పాడు".

"ఐ...... సీ.. ."

"రాకా ఫోన్ రాకముందే చిట్టిబాబు హత్యకి అతనే కారకుడని నేను అనుమాన పడ్డాను సర్.... రాకా హెచ్చరింపులకి గురయిన ప్రతి వ్యక్తికీ భూమ్మీద నూకలు చెల్లిపోవడం మామూలేగా!" అన్నాడు కుందన్‌లాల్

"నో..... నో.... అలా ఒక కంక్లూషన్‌కి రాకండి! సరైన ఎవిడెన్స్ లేకుండా మనం మర్డర్ను పిన్‌అప్ చెయ్యకూడదు.. .." అన్నాడు డి. జి. పి.

"మనం యిలా ఆలోచించే లాగానే తెలివిగా అతను నేరాలు చేస్తున్నాడు సర్"! అన్నాడు చటుక్కున డి. ఐ. జి. కృష్ణారావు

"పైగా అతను ఏ పద్ధతి ఎప్పుడు అనుసరిస్తాడో అనూహ్యం!" అంటూ అందుకున్నాడు సౌత్ జోన్ ఎస్. పి. రాజారావు.

'ఈ మధ్య నగర శివార్లలో జరుగుతున్న బందిపోటు దొంగతనాల గురించి అందరికీ తెలుసు అలాగే మనం ఆ విషయంలో ఎంత అప్రమత్తంగా వున్నామో కూడా అందరికీ తెలుసు!"

"యస్.. . యస్. మీ అబ్జర్వేషన్స్ చెప్పండి. ." అన్నాడు కళ్యాణ్‌రాం.


"సిటీకి దగ్గర్లో వున్న సీతాపురం అనే వూళ్ళో ఒక యింట్లో మొన్న నలుగురు బందిపోటు దొంగలు చచ్చిపడి వున్నారు. వాళ్ళు చుట్టు పక్కల అనేక గ్రామాల్లోని సామాన్యుల్ని గాయపరచి, చంపి ఎన్నో ఘాతుకాలు చేసిన దొంగలు వాళ్ళ చావుకి కారణం వంటగ్యాస్ లీకవడం. యింట్లో ప్రవేశించగానే మారణాయుధాల్ని తీసి రడీగా పట్టుకుని లైట్ వెయ్యడం కోసం స్విచ్ వేసారు' అంతే ఒక్క సారిగా పేలిపోయింది యిల్లు. ఆ యింట్లో వుండే వ్యక్తులు అదృష్టవశాత్తూ ఆ రాత్రి అక్కడ లేరు. వాళ్ళని రాకాయే ఎక్కడికో తరలించి బందిపోటు దొంగల్ని మట్టుపెట్టాడని నా ఊహ. మర్నాడే 'రాకా' నాకు ఫోన్ చేసి దొంగలు చచ్చిపోయిన శుభవార్త అందరికీ చెప్పండి' అని చెప్పాడు. ఈ నేరంతో రాకాపేరు ప్రజల్లో మార్మోగడం ప్రారంభించింది" అని చెప్పాడు రాజారావు.

అతని మాటల్ని అందుకుంటూ మరో అధికారి లేచి నిలబడి - "నా జ్యూరిస్‌డిక్షన్‌లో 'రాకా' చేసిన నేరం చాలా చిత్రంగా వుంది సర్!

వృద్ధాప్య పెన్షన్లు యివ్వకుండా ఓ వంద మంది ముసలి వాళ్ళని యిబ్బంది పెడుతోన్న ఎం. ఆర్. ఓ (మండల రెవెన్యూ అధికారి), అతనికి అండగా వున్న జిల్లా కలెక్టర్‌నీ 'రాకా' హెచ్చరించాడు. కానీ వాళ్ళతని మాటలు ఖాతరు చెయ్యలేదు.

అయితే వారం రోజులు గడిచాక తీర్థయాత్రలకని వెళ్ళిన జిల్లా కలెక్టర్ తండ్రీ, మామ, ఎం. ఆర్. ఓ తండ్రీ విచిత్రంగా ఫోర్స్ చేసి, వృద్ధాప్య పెన్షన్‌ల మీద సంతకాలు పెట్టించారు. అప్పట్నుంచీ ఆ వృద్ధులు ముగ్గురూ మతి భ్రమించిన వాళ్ళలా మాట్లాడు తున్నారు. ఎంక్వయిరీ చెయ్యగా తెలిసిన దేంటంటే ఆ ప్రయాణంలో – ఓ మజిలీలో ఓ యువకుడు కలిసాడనీ, అతను వాళ్ళతో కొంతసేపు గడిపాడనీ, ఆ వెం ఆ వృద్ధులు మంత్రింప బడిన వాళ్ళలా యాత్ర పూర్తి కాకముందే యింటికి తిరిగి వచ్చేసి– పెన్షన్ పని పూర్తయే వరకూ యింట్లో వాళ్ళ ప్రాణాలు తినేసారనీ తెలిసింది. వాళ్ళకి దారి మధ్యలో కలిసిన యువకుడే రాకా అయుంటాడు."

"మరి ఆ ముసలి వాళ్ళని యింటరాగేట్ చెయ్యలేదా?" ప్రశ్నించాడు డి జి. పి.



"చేశాం సర్! కానీ వాళ్ళకేమీ గుర్తున్నట్లు లేదు. పైగా జరిగిందేదో జరిగిపోయింది. వాళ్ళని వేధించ కండి అని కలెక్టర్, ఎం. ఆర్. ఓ.లు అన్నారు.... అందుకే ఊరుకున్నాం. పోతే ఈ సంఘటన జరిగి పెన్షన్లు తీసుకున్న వృద్ధులు ఒక మహానుభావుడి వల్ల మాకు డబ్బులు వచ్చాయని ప్రచారం చేస్తున్నారు!" అన్నాడు రాజారావు.

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా కూర్చున్న కళ్యాణ్‌రాం అన్నాడు–

"ఒక నేరస్తుడు తన తెలివి తేటలతో పోలీసుల కళ్ళు కప్పి ఘోరమైన నేరాలు చేస్తూ వుంటే మనం చేతులు ముడుచుకు కూర్చున్నట్లుగా వుంది. అతన్ని పట్టుకోవడానికి మనం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నామో ప్రజలకి అవసరం లేదు. పట్టుకున్నామా? లేదా? అన్నదే వాళ్ళకి కావాలి! దట్సాల్! ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి దాకా వెళ్ళాయి. నన్నూ, సర్కిల్ యింటలిజెన్స్ యస్. పి. లను కూడా పిలిచి చర్చించారు." అంటూ తన ముందువున్న ఫైల్లోంచి కొన్ని పేపర్ కటింగ్స్ తీసి అందరికీ కనపడేలా పైకి ఎత్తి చూపించాడు కళ్యాణ్‌రాం.

"రాకా ముందు మన పోలీసులు తలవంచారా?"

"నలుగురు యువతులను పెళ్ళాడిన మోసగాడు శ్యాంసుందర్ దారుణ హత్య– రాకా పగ తీర్చుకున్నాడా?"

కిరాయి రౌడీలకు రాకా హెచ్చరిక!"

"నిత్యావసర వస్తువుల ఉన్నతాధికారి కళ్ళువేత!"

"పిల్లల సొమ్ము అరగించి వాళ్ళను ఆకలికి మాడ్చి అసువులను కూడబెట్టుకున్న ముగ్గురు హాస్టల్ వార్డెన్ల దారుణ హత్య!"

కొన్ని పత్రికలు సంపాద కీయాలు కూడా రాసాయి. "జనవాణి" పత్రిక సంపాదకీయాన్ని బిగ్గరగా చదివాడు, కళ్యాణ్‌రాం.

– ఈ రాష్ట్రంలో ముఖ్యంగా రాష్ట్ర రాజధానిలో పోలీసుల గుండెల్లో మోగుతున్న ఫిరంగి "రాకా!" ప్రజల గొంతుల్లో వినబడుతున్న ఘోష రాకా! బ్లాక్ మార్కెటీర్లు, నకిలీ వ్యాపారస్తులు, లంచగొండి అధికారులు..... వీళ్ళందరికీ రాకా పేరు వింటేనే గుండెలాగి పోతున్నాయి. విజిలెన్స్ శాఖలూ, నిఘా విభాగాలు విఫలమైన చోట రాకా ప్రత్యక్షమై దొంగ నిల్వలు బైటకు లాగుతున్నాడు.

"రాకా" ఎవరో– ఎక్కడుంటాడో, అసలెలా వుంటాడో యింతవరకూ మన పోలీసు– యింటలిజెన్స్ శాఖలు కనుక్కోలేక పోయాయంటే వాళ్ళ సమర్థతను శంకించవచ్చు. నిర్దోషులను నిరపరాధులను లాకప్‌లో పెట్టి చితకబాదడం తప్ప మన పోలీసులకు యింకేం ప్రతిభలేదని ప్రజలు హేళన చేస్తున్నారు. పైగా "రాకా" చేసే పనులన్నీ పోలీసులకు చెప్పి మరీ చేస్తున్నట్లు కొందరు పోలీస్ ఆఫీసర్లు మా ప్రతినిధికి రహస్యంగా చెప్పారు. ప్రజల్లో అతనిపట్ల వున్న క్రేజ్, ఆరాధన వల్లనే అతన్ని పట్టుకోవడం కష్టమౌతోందని కొందరు ఉన్నతాధికారులు చెప్పడం మరీహాస్యాస్పదం.

ఈ రోజు రాకా కావొచ్చు. రేపు మరొక "శాకా" రావొచ్చు. బరితెగించిన నేరస్తులు యిలా భయంకరంగా ప్రజల మధ్య తిరుగుతూ ఘోరాలు చేస్తుంటే పట్టుకోలేక పోతున్నందుకు ప్రజలకు పోలీసుల మీద నమ్మకం సన్నగిల్లుతోంది. ఆ నమ్మకం పూర్తిగా సడలక ముందే పోలీసులు "రాకా"ని పట్టుకోవాలి! లేకపోతే సెంట్రల్ యింటలిజెన్స్ సహాయమైనా కోరాలి!"

సంపాదకీయం చదవడం ముగించిన కళ్యాణ్‌రాం కర్చీఫ్‌తో ముఖం తుడుచు కున్నాడు. హాలంతా నిశబ్దంతో నిండి పోయింది.

"చూశారా? మన పత్రికలు ఎలా రాస్తున్నాయో!" అన్న కళ్యాణ్‌రాం కంఠం ఖంగు మంది.

"వీళ్ళ యాంటీ పబ్లిసిటీ మన పోలీస్ ఫోర్స్ ఆత్మ స్థయిర్యాన్ని దెబ్బ తీయడమే కాకుండా రాకాకి హీరో వర్షిప్ పెరిగేలా చేస్తోంది. రామన్‌రాఘవ్, చార్లెస్ శోభరాజ్ లాంటి నేరస్తుల పట్ల ప్రజలలో పెరిగిన క్రేజ్ మూలంగా జరిగిన పరిణామాలు మీకు తెలుసు. అదే పరిస్థితి మన రాష్ట్రంలో రిపీట్ అవడం నా కిష్టం లేదు." అన్నాడు.

అందరూ నిశ్శబ్దంగా ఆయన మాటలు వింటున్నారు.

"మీరంతా ఈ విషయంలో ఎంతో కృషి చేస్తున్నారు. యిందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను. అయినా "రాకా"ని బంధిస్తే తప్ప అటు ప్రభుత్వం, యిటు ప్రజలు మన కృషిని గుర్తించరు. అందుకే అతన్ని పట్టుకోవ డానికి ఏర్పాటయిన స్పెషల్ స్క్వాడ్స్ యింకా అప్రమత్తంగా పని చేయాలి!

మరో విషయం! రాకాని సజీవంగా పట్టుకున్న వాళ్ళకి గానీ, హతమార్చిన వాళ్ళకి గానీ హోంశాఖ యాభైవేల రూపాయల బహుమతి ప్రకటించింది. పోలీస్ పతకం కూడా లభిస్తుంది. ఈ పతకాన్ని పొందడానికి ప్రతి పోలీస్ ఆఫీసర్ కృషి చెయ్యాలని కోరుతున్నాను..." అని అంటుండగానే డి. జి. పి. టేబుల్ ముందున్న అన్‌లిస్టెడ్ టెలిఫోన్ మోగింది.

లిస్ట్‌లో లేని టెలిఫోన్ మోగడంతో– అదేదో చాలా ముఖ్యమైన ఫోన్‌కాల్ అనుకున్న ఆఫీసర్లంతా ఆసక్తిగా ఫోన్ వేపు చూసారు. పైగా యిక్కడ జరుగుతున్న అత్యవసర సమావేశం గురించే ముఖ్యమంత్రి, హోంమంత్రి, హోంసెక్రటరీలకు మాత్రమే తెలుసు!

ఫోన్ ఎత్తిన కళ్యాణ్‌రాం "హలో ....!" అన్నాడు. అవతల్నుంచి రెండు నిముషాల పాటు డి. జి. పి.ని మాట్లాడ నివ్వకుండా ఎవరో మాట్లాడారు. అది వింటోన్న కళ్యాణ్‌రాం ముఖం వివర్ణమైంది.

"యస్సార్..." అని ఫోన్ పెట్టిన కళ్యాణ్‌రాం దీర్ఘంగా నిట్టూర్చాడు.

"మళ్ళీ 'రాకా' రంగంలోకి దిగాడు. నేనిప్పుడు సి. యం. యింటికి వెళ్తున్నాను. ఓ గంటలో వచ్చేస్తాను. ఒక ముఖ్యమైన విషయాన్ని బహుశా చర్చించాల్సి వస్తుంది!" అనేసి వాళ్ళ సమాధానం కోసం ఎదురు చూడకుండా తన పి. ఎ.కి సైగ చేసి బయటికి నడిచాడు డి. జి. పి. కళ్యాణ్‌రాం. అక్కడ సమావేశమైన ఉన్నతాధికారుల గుండెల్లో రైళ్ళు పరుగెత్త నారంభించాయి!!

* * * * *

హోటల్ బ్లూనైల్–

సాయంత్రం ఏడు గంటలు–

నియాన్ లైట్ల కాంతితో మెరిసి పోతోంది అక్కడి వాతావరణం. వచ్చి పోయే జనంతో ఆవరణంతా కోలాహలంగా వుంది. అంతలో రివ్వున దూసుకొచ్చిందొక ఎర్రటి మారుతీ కారు.


"అరె.... ఏమిటీ.... యిక్కడికి తీసుకొచ్చావ్? యిక్కడ క్యాబరే డాన్సులు జరుగుతాయ్!" అంది కుసుమ డ్రైవింగ్ సీట్లో కూర్చున్న దేదీప్యతో.

"అలా భయపడి చచ్చిపోతావనే నీ కొరైనా, డ్రైవింగ్ నేను తీసుకున్నాను. బైదవే- ఈ హోటల్లో క్యాబరే డాన్సులు ఆగిపోయి చాలా కాలమైంది! నో ప్రాబ్లం.... పద!" అంది దేదీప్య కారు దిగి డోర్ లాక్ చేస్తూ. ఆమె జస్టిస్ సీతాదేవి ఏకైక సంతానం.

కుసుమ కూడా కారు దిగి దేదీప్య వెంట హోటల్లోకి నడిచింది. యిద్దరూ వెళ్ళి ఓ కార్నర్ టేబుల్‌లో కూర్చున్నారు.

"యింతకీ.... హఠాత్తుగా యిక్కడి కెందుకు తీసుకొచ్చావ్....?" అని కుసుమ అంటున్నంతలో మరో నలుగ రమ్మాయిలు హడావుడిగా అక్కడికి వచ్చారు.

"అబ్బ.... ఏవిటి దేదీప్యా! షార్ప్‌గా ఏడింటికి ఎట్టి పరిస్థితుల్లోనూ యిక్కడుండాలని ఫోన్ చేసేసరికి హడావుడిగా పరుగెత్తుకొచ్చాం. ఏవిటి విషయం?"



దేదీప్యకి ఎదురుగా కూర్చుంటూ గబగబా అడిగింది లక్ష్మి. మిగిలిన ముగ్గు రమ్మాయిలు కూడా కూర్చుంటూ,

"ఏవిటి తల్లీ.... అసలు విషయం?" అన్నారు.

దేదీప్య సన్నగా నవ్వి....

"చెప్తాను.... ముందు మంచి నీళ్ళు తాగండి!" అంటూ నీళ్ళతో నింపిన గ్లాసులు వాళ్ళ కెదురుగా జరిపింది. వాళ్ళు మంచి నీళ్ళు తాగాక-

"డియర్ ఫ్రెండ్స్.... ఈ రోజు నా కలల హీరో.... నా అభిమాన హీరో.... యిక్కడికి రాబోతున్నాడు... అందుకే మిమ్మల్నందర్నీ పిలిచాను..." అంది దేదీప్య.

"వాట్!?! హీరో ఏకదంతం యిక్కడికి వస్తున్నాడా? ఏదైనా షూటింగా?" ఉత్సాహంగా అడిగింది కుసుమ.

"నో! హీరోలంతా సినిమా హీరోలే అయుండక్కర్లేదు. నిజ జీవితంలో హీరోల్ని బహుశా మీరెప్పుడూ చూసి వుండరు!"

"నిజ జీవితంలో హీరోనా? ఎవరే? మా కెవరికీ తెలీకుండా నీకు లైన్ ఎలా వెయ్య గలిగాడు?" అంది లక్ష్మి ఆశ్చర్యంగా.

"ఊ.... యింకా లైన్నదాకా రాలేదులే! వన్‌సైడ్ లవ్! నా వేపు నుంచి నేనతన్ని తీవ్రంగా ప్రేమిస్తున్నాను." అంది దేదీప్య కొద్దిగా సిగ్గుపడుతూ.

"వ్వాట్!? నీలాంటి అందగత్తెకి యిదేం ఖర్మ? ఎందరో అబ్బాయిలు నీ వెంట పడుతుండగా- వాళ్ళందర్నీ కాదని ఎవరో అనామకుడ్ని పైగా.... అతనికి తెలీకుండా నువ్ ప్రేమించెయ్యడం ఏం బాగో లేదు!" అంది రూప.

"అతను అనామకుడు కాదు!" అంది దేదీప్య కాస్త కోపంగా.

"ఏదో ఒక దిక్కుమాలిన పేరు ఉండేవుంటుందిలే! అయినా అతను నిన్ను ప్రేమించకపోవడంలో అర్థం లేదు! మొదటి చూపులోనే గాఢాతిగాఢంగా నీ ప్రేమలో పడిపోవలసింది!" అన్న రూప మాటలకి-

"యస్ రూపా! యు ఆర్ రైట్! అతను మొదటి సారిగా ఈ రోజే నన్ను చూడబోతున్నాడు!" అంది దేదీప్య సిగ్గుపడుతూ.

"వ్వాట్? అతను నిన్నింకా చూళ్ళేదా? కనీసం నువ్వైనా అతన్ని....."

"చూళ్ళేదు....."

"చూడకుండా ప్రేమేంటి? ఫోటో అయినా చూసావా?"

"లేదు-"

దేదీప్య మాటకి ఆ అయిదుగురమ్మాయిలూ విపరీతంగా ఆశ్చర్యపడిపోయారు.

"డోంట్ బి సిల్లీ దేదీప్యా! ఒకర్నొకరు చూసుకోకుండా రెండు హృదయాలమధ్య ప్రేమ ఎలా జనిస్తుంది?" అంటూ మొదటి సారిగా నోరు విప్పింది రచయిత్రి కావాలని ప్రయత్నిస్తున్న కనకమహాలక్ష్మి. దేదీప్య నవ్వేసి-

"ప్రేమ పుట్టడానికి ఒకర్నొకరు చూసుకో అక్కర్లేదు మహాలక్ష్మీ! వింటే చాలు..... నేను అతని గురించి చాలా విన్నాను.... సాహసాలు చేసే వాళ్ళంటే నాకు చాలా యిష్టం..... అతను గొప్ప సాహసి!" అంది.

"అబ్బ..... ఏవిటీ వెధవ సస్పెన్సు? ఎవరమ్మా నీ మనసుని దోచిన సాహస వీరుడు?" అడిగింది కుసుమ.

"రాకా!"

"వ్వాట్?!?" ఐదుగురమ్మాయిలూ ఒక్కసారిగా అదిరిపడ్డారు.

"అవును..... అతను చిత్ర విచిత్రమైన నేరాలు చేస్తున్నాడు... పోలీసుల్ని ఓ వూపు ఊపుతున్నాడు!" అంది దేదీప్య.

"ఛ! పచ్చి నెత్తురుతాగే ఓ రాక్షసుణ్ణి..... ఒక జడ్జిగారి కూతురువైన నువ్వు ప్రేమించడమా? ఎంత ఘోరం?" అంది లక్ష్మి గుండెలు బాదుకుంటూ.

"ఒక నేరస్తుడిని నువ్వింత దారుణంగా ప్రేమించడం మాకు నచ్చలేదు దేదీప్యా!" అంది కుసుమ.

"హుఁ! అందుకే ప్రేమ గుడ్డిదన్నారు!" అంటూ దీర్ఘంగా నిట్టూర్చింది కనకమహాలక్ష్మి!

"ప్లీజ్ షటప్! కట్నం తేలేదని భార్యని కిరోసిన్ పోసి చంపే వెధవలకన్నా యితను చాలా గొప్పవాడు! అతను రేప్స్ చెయ్యడం లేదు. రాత్రుళ్ళు ఒంటికి ఆముదం రాసుకుని యిళ్ళలో దూరడం లేదు..... మొగాడిలా ఛాలెంజ్ చేసి మరీ డాషింగ్ పనులు చేస్తున్నాడు!"

అంతలో "ఎక్స్‌క్యూజ్‌మి!" అన్న మాటవిని తలలు తిప్పి చూశారంతా. ఎవరో యువకుడు- జీన్‌ప్యాంట్ - బ్యాగీషర్ట్ - జులపాల జుట్టుతో తమాషాగా వున్నాడు.

"రెస్టారెంట్ మొత్తం ఫుల్ అయిపోయింది. మే ఐ సిట్ హియర్‌మిస్?" అన్నాడు. వీళ్ళంతా కూర్చోగా మరో రెండు కుర్చీలు మిగిలాయి.

"ఐ డోంట్ మైండ్!" అంది దేదీప్య తన పక్కసీటు చూపిస్తూ. క్షణంలో పూర్వపు మూడ్స్‌లోకి వచ్చేసిన అమ్మాయిలంతా ఆ యువకుణ్ణి మర్చిపోయారు.

"ఏది ఏమయినా ఓ క్రిమినల్‌ని ఆరాధించడం ఏం బాలేదు దేదీప్యా!" అంది రూప.

"అదుగో మళ్ళీ.... ! అతని నేరాల గురించి నేను మాట్లాడ్డంలేదు. అతని హీరోయిజం గురించి...... ఏ యువకుడైనా నిజ జీవితంలో హీరోలా బ్రతికితే నాకు యమ లైకింగ్!"

"సరేనే బాగానే వుంది! కానీ – అతనెలా వుంటాడో అతని వయసెంటో ఏమీ తెలీకుండా మనసు పారేసుకుంటే నిరాశకు గురి అవ్వాల్సి వస్తుందేమో!" అంది కనకమహాలక్ష్మి.

"నో.... అతనెలా ఉన్నా నేనతన్ని అరాధిస్తూనే వుంటాను!" అంది దేదీప్య మొండిగా.

"నీకిదేం పిచ్చే! ఆ క్రిమినల్ రాకాని చూపించడం కోసం మమ్మల్నందర్నీ పిలిపించడమే కాకుండా – మొండిగా అతన్ని ప్రేమిస్తున్నాననడం..... అసలు ఎవరైనా మంచి కుర్రాళ్ళని లైక్ చేస్తారుగానీ....."

దేదీప్య సూటైన చూపులకి మాట్లాడ్డం ఆపేసింది కుసుమ:

"మంచి కుర్రాళ్ళంటే ఎవరు? నిన్ను పెళ్ళాడబోయే పప్పు సుద్ద మీ మామయ్య లాంటి వాళ్ళా!" అంది దేదీప్య.

"పోనీలే! మా మావయ్య ఎలావున్నా నా కిష్టమే!

అంతలో హొటల్లో ఏదో కలకలం విన్పించింది. పోలీసు సైరన్లూ – కార్ల హడావుడీ ప్రారంభమైంది.

"ఏమిటి? ఏమైంది మిస్?" అడిగాడా యువకుడు.

దేదీప్య నవ్వుతూ–

"బహుశా ..... రాకా వస్తున్నాడు.... అందుకే ఈ హడావుడి! ఈ పోలీసులు నిజంగా వెర్రివాళ్ళు.... రాకాని పట్టుకోవడం వాళ్ళకి సాధ్యమా?" అంది.

"రిడిక్యులెస్! అఫ్టరాల్ ఓ క్రిమినల్ని పట్టుకోడానికి యింత హడావుడెందుకు. అయినా ఏదో సినిమా యాక్టర్ని చూడ్డాని కొచ్చినట్లు ఈ జనమేంటి? ఫన్నీ!" అన్నాడతను.

"ఏయ్ మిస్టర్! తమది ఈ ఊరు కాదేమో! అసలు రాకా అంటే ఏమనుకుంటున్నావ్?"

"నేనేమీ అనుకోవడం లేదు మిస్! ఎందుకంటే అతనెవరో నాకు తెలీదు. యిప్పుడు మీ మాటల్ని బట్టి కిమినల్కాబోలను కుంటున్నాను" అన్నాడా యువకుడు.

"కాబోలేంటి? అతని పేరు ఉచ్చరించడానికే అందరూ భయపడతారు. అతన్ని గురించి పబ్లిగ్గా కామెంట్ చెయ్యడం అంత మంచిది కాదు!" అంది దేదీప్య.

"ఐడోంట్ కేర్ ఎనీ బడీ మేడమ్! నేనో గిటారిస్టుని! .... బెంగుళూర్ నుంచి కొత్తగా హోటల్ న్యూసంగీత్లో ప్రోగ్రాం యివ్వడాని కొచ్చాను. అయినా మా బెంగుళూరు పోలీసులయితే మక్కెలిరగదన్ని వుండే వాళ్ళు. మీ పోలీసులు....." అన్నాడు.

"అరె.... పోలీసుల్ని గురించి గట్టిగా మాట్లాడకండి...." అంది దేదీప్య కంగారుగా.

"నాకేం భయం లేదు మేడమ్! డైరెక్ట్గా డెలిబరేట్గా కామెంట్ చెయ్యగల్ను! ఎందుకంటే..."

"మీరు ఆర్టిస్టులు! ఆ సంగతి యిందాకే చెప్పారు. కాని మిస్టర్...."

"మై నేమ్ ఈజ్ రాజాజానీ.... నిన్నటిదాకా బెంగుళూరు కాసినోలో గిటార్ వాయించి....."

"యిప్పుడిక్కడ వాయించడాని కొచ్చారు! అదీ తెలుసు!" అంది దేదీప్య.


"యస్.... యస్.... యు ఆర్ రైట్!"

"మీరీ సిటీలో గిటార్ వాయించడమేమో గానీ. మిమ్మల్ని ఈ ఊళ్ళో పోలీసులో – రాకానో వాయించేసేట్టున్నారు– యిలా మాట్లాడితే –" అంది దేదీప్య.

"నో మిస్..... నేనెవరికీ భయపడను. ఒక్క ఆడియన్స్కి తప్ప–" అంటుండగానే – టకటకమని బూట్ల శబ్దమయింది.

"హలో బేబీ....! ఏమిటి నువ్విక్కడున్నావ్?" అని అడుగుతూ ఓ భారీ కాయం అక్కడికొచ్చింది.

"హలో అంకుల్! మీ హడావుడి గురించే మాట్లాడుకుంటున్నాం!



ఎమిటంకుల్ విశేషాలు?" అనడిగింది దేదీప్య ఆ పోలీస్ ఆఫీసర్ని చూడగానే.

ఆయన ఆ యువకుడి పక్క సీట్లో కూర్చుంటూ–

"ఉత్తి హడావుడి కాదమ్మా! యమ హడావుడి! ఆ రాకా లేడూ! ఒక జ్యూవెలరీ షాపుని దోచి ఈ ఏరియా మీదుగా తాను 'వెళుతున్నట్టుగా హెచ్చరించాడు. యింతకు ముందు దోపిడీ గురించి హెచ్చరించేవాడు. యిప్పుడు మా పోలీసుల్ని ఆట కట్టించడానికన్నట్టు తాను ఈ దారిన వెళతాననీ, దమ్ములుంటే పట్టుకొమ్మనీ చెప్పాడట! పోలీసులంటే తమాషా అనుకున్నాడులా వుంది. వాణ్ణి పట్టుకుని యాభైవేలు కొట్టేద్దామనే వచ్చాను గానీ.... బ్యాడ్‌లక్.... నన్ను చూసి హడలుపుట్టి పారిపోయినట్టున్నాడు...." అన్నాడు.

"ఏమో! వస్తాడేమో అంకుల్?" అంది దేదీప్య అమాయకంగా.

"నా బొంద – వాడి పిండాకూడూను! వాడి కంత ధైర్యం కూడానా? సరేగాని? మీరేంటమ్మాయిలూ? యింత ధైర్యంగా ఈ ఏరియాలో తిరుగుతున్నారు? ఆ రాకాగాడు వెరీడేంజరస్ ఫెలో!' అన్నాడు.

"మీరంతా వుండగా మాకేం భయం అంకుల్? బైదవే ఈయన పేరు రాజాజానీట! బెంగుళూర్‌లో గిటార్ ఆర్టిస్ట్–" అని చెప్పింది దేదీప్య.

రామార్పణం

రామనామం విని విని
రామ రామా అని అని
మనసు తీయని గానమాయె
మలచుకుంటే కావ్యమాయె .రామ.

రామపాదము సోకి అడవి అమనైపులకించి పూచె
రామ పాదుక రాజ్యమేలి రాగ నిధులను పంచియిచ్చె
రామ చరణం తాకి ముని సతి శాప దోషం మాసిపోయె
రామగానం చేసి శబరి కామితము వీడేరిపోయె .రామ.

రామ స్పర్శను పొంది పక్షి మోక్ష ద్వారము ముందు నిలిచె
రామ బాణము తాకలేమని రిపులు సైత తలచి మురిసె .రామ.

–ఆదూరి సత్యవతీదేవి

ఆ వ్యక్తి ఓ సారి రాజాజానీని ఎగాదిగా చూసి ముందుకు వంగి దేదీప్యతో –

"ఏమ్మా..... వీడేమన్నా మిమ్మల్ని .టీజ్ చేస్తున్నాడా? చెప్పు! జుట్టుపట్టుకుని ఈడ్చు కెళ్ళి లాకప్‌లో పారేస్తా!" అన్నాడు రహస్యంగా.

"అబ్బే లేదంకుల్! యిప్పుడే నేను రాకా గురించీ మీ ప్రతిభ గురించీ చెప్తున్నాను!"

"ఓ.... అలాగా!" అని రిలాక్స్ అయి రాజాజానీ వేపు తిరిగి–

"అయాం కుక్కుటేశ్వర్రావ్. సర్కిల్ కుక్కుటేశ్వర్రావ్! మా ఆఫీసర్లంతా కుక్కుట్! అంటారు". అన్నాడు కాస్త గర్వంగా.

"ప్లీజ్ టు మీట్ యు ఆఫీసర్! అఫ్టరాల్ ఓ నేరస్తుడి కోసం మీరింత హడావుడి పడడం ఆశ్చర్యంగా వుంది!" అన్నాడు రాజాజానీ.

"ఏంటీ! అఫ్టరాల్ నేరస్తుడా? ఈ మాట మరెవరన్నా అనుంటే లాకప్‌లో పడేసే వాడ్ని. వాడు.... ఆ రాకా గాడు డేంజరస్ క్రిమినల్! జిత్తుల మారి నక్క! ఎత్తులమారి గుంటనక్క. వాడి తల మీద అరలక్ష రూపాయలు ప్రకటించింది ప్రభుత్వం. వాడిని పట్టుకోడమంటే వంకరగా నిలబడి గిటార్ వాయించినట్టు కాదబ్బాయ్! హి ఈజ్ వెరీ డేంజరస్ అండ్ హార్ట్‌నట్!" అన్నాడు కుక్కుటం.

"సారీసర్! అతనంత డేంజరని తెలీదు నాకు! మొత్తానికి మీకు చాలా కష్టాలు వచ్చిపడ్డాయ్!" అన్నాడు రాజాజానీ.

"నో! నో! యింతవరకూ లైఫ్‌లో డిఫీట్ ఎరగను నేను! ఏ దొంగా– ఏ క్రిమినల్ నా నుంచి తప్పించుకు పోలేదు. కారణం – ఎవరూ నా కంట పడకపోవడమే!" అన్నాడు ఖాళీ చేసిన డ్రింక్ బాటిల్ టేబుల్‌మీద పెడుతూ.

మిగిలిన వాళ్ళంతా ఐస్‌క్రీమ్స్ తిన్నారు. బేరర్ బిల్ తీసుకొచ్చాడు అందరికీ కలిపి. దేదీప్య తీసుకునే లోపలే ఆ యువకుడు అందుకుని బిల్ పే చేసాడు.

"వాటీజ్ దిస్ మిస్టర్ రాజాజానీ? మా బిల్ మీరు పే చెయ్యడ మేంటి?" అంది దేదీప్య యిబ్బందిగా.

"ఈ రోజు నా పుట్టిన రోజు మేడమ్! ఎటూ అయిన వాళ్ళమధ్య. ఫ్రెండ్స్ మధ్య ఉండలేక పోయాను..... అందుకే...."

"యిట్సాల్‌రైట్! థాంక్యూ!" అంది కుసుమ కల్పించుకుని.

ఆ యువకుడు యిన్స్‌పెక్టర్ వేపు తిరిగి–

'సర్! ఆ రాకా గాడి పని మీరే పట్టాలి!" అన్నాడు.

"ఏదీ దొరికి చావందే! దొరికితేనా.... ఫట్ ఫట్ లాడించేస్తాను.

అవును గిటారబ్బాయ్! కాస్త ఆ జులపాలు తగ్గించుకోకూడదు? గిటారిస్టుకి అంతలేసి జులపాలెందుకు?" అన్నాడు.

రాజాజానీ సన్నగా నవ్వి–

"క్రిమినల్స్‌ని పట్టుకోవలసిన మీకు బాన కడుపు యిబ్బంది కదా' తగ్గించుకోకూడదూ? సారీ – ఉన్నమాటన్నాను....." అన్నాడు.

అమ్మాయిలంతా కిలకిలా నవ్వేశారతని మాటలకి.

కుక్కుటేశ్వర్రావు కూడా సరదాగా నవ్వేసాడు.

"బైదిబై నా ప్రోగ్రాంకి మీరంతా రావాలి!" అంటూ హోటల్ విజిటింగ్ కార్డొకటి తీసి కుక్కుటానికిచ్చాడు.

"అలాగేనోయ్!" అంటూ సబ్–యిన్స్‌పెక్టర్ పిలవడంతో అవతల కెళ్ళాడు కుక్కుటం.

"మిస్.... మన స్నేహానికి గుర్తుగా...." అంటూ ఓ తెల్ల గులాబి పువ్వుతో కలిపి విజిటింగ్ కార్డిచ్చి–

"మీ ఫ్రెండ్సుందర్నీ తీసుకు రండి! బై..... బై ఫ్రెండ్స్!" అంటూ అమ్మాయిల దగ్గర సెలవు తీసుకుని ఎంట్రన్స్ వేపు నడిచాడు. అక్కడే వున్న కుక్కుటంతో –

"సర్! ఏవిటి? ఈ బందోబస్తు?" అన్నాడు బయట నిలబడివున్న పోలీసుల్ని చూస్తూ.

కుక్కుటం రాజాజానీ భుజం మీద చెయ్యేసి–

"పోలీసులంటే అషామాషీ అనుకున్నావటోయ్? ఆ రాకాని ఈ రోజు ఎలాగయినా పట్టుకుంటాం!" అన్నాడు ముందుకు నడుస్తూ.

"అవున్సార్! మీ తెలివి తేటలు అమోఘం! బెస్టాఫ్ లక్!" అన్నాడు రాజాజానీ కుక్కుటం వెంటరాగా రాజాజానీ హోటల్ గేటు దాటి జనంలో కలిసి పోయాడు.

వెనక్కి తిరిగి నాలుగు అడుగులు వేసిన కుక్కుటం పరుగెత్తుకుంటూ బయటికి వచ్చిన దేదీప్యని చూసి–

"వాట్ బేబీ! వాట్ హేపెన్డ్?" అనడిగాడు.

"అంకుల్.... అతను.... రాజాజానీ...." అంటున్న ఆమె పెదవులు ఆశ్చర్యానందాలతో వణికి పోతున్నాయ్.

ఆమె చేతిలో వున్న తెల్లగులాబీ, ఆ గులాబీతో పాటు వున్న విజిటింగ్ కార్డ్ మీద మెరుస్తున్న ఎర్రటి అక్షరాలు..... 'రాకా' అన్న అక్షరాలు ఆమెని వివశురాల్ని చేస్తున్నాయ్. తనెవరికోసమైతే ఎదురు చూస్తోందో..... ఆ వ్యక్తే స్వయంగా వచ్చి.... తన తలలోని పువ్వునే తనకి బహుమతిగా యివ్వడం .... చెప్పలేనంత థ్రిల్లింగ్‌గా వుంది. ఉద్వేగంతో ఆమె నిలువెల్లా సన్నని ప్రకంపన.

(ఇంకా ఉంది)

సినిమా విశేషాలు

—జీ.వి.జీ.

"కృష్ణగారి అబ్బాయి"లో ఏకోదరుని త్యాగం

కారాగారం వద్ద రమేష్, మహేష్ కలుసుకున్నారు.

"మహేష్‌కి కోసం నేను ఏ త్యాగమైనా చేస్తానని చెప్పాను. గుర్తుందా? నాకిప్పుడా అవకాశం వచ్చింది. రేపే నన్ను విడుదల చేస్తున్నారు."

"కంగ్రాచ్యులేషన్స్!" అన్నాడు మహేష్ పరమానందభరితుడవుతూ...

"థాంక్స్! కానీ, రేపు విడుదలై వెళ్ళేది రమేష్ కాదు, మహేష్! అవును. నా పేరు మీద నువ్వు విడుదలవుతావు."

"రమేష్! నా కోసం మరీ ఇంత త్యాగం..."

"ఎస్.. మహేష్! ధర్మం నిద్రపోతే, అధర్మం రాజ్యమేలుతుంది. న్యాయం చేతులు ముడుచుకు కూర్చుంటే, అన్యాయం పిచ్చికుక్కలా రెచ్చిపోతుంది. ఈ అరాచకాన్ని నువ్వు ప్రతిఘటించాలి. అందు కోసం నువ్వు బయటకు వెళ్ళాలి. నువ్వు నిర్దోషివని నిరూపించుకోవాలి. ఇక నువ్వేం అడ్డు చెప్పకు! ఆలోచించకు." అంటూ దుస్తులు మార్చుడానికి సిద్ధమయ్యాడు.

రమేష్‌బాబు ద్విపాత్రాభినయంతో కె.ఎస్. చౌదరి సమర్పించే సముద్రాల మూవీస్ వారి "కృష్ణగారి అబ్బాయి" చిత్రంలో గౌతమి, సీతు నాయికలు. ఏ. మధుసూదనరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో సముద్రాల జయరాజ్ నిర్మాత.

"సోగ్గాడి కాపురం" చివరి షెడ్యూల్

"ఏప్రిల్‌లో ఐదురోజుల షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది." అన్నారు కోడి రామకృష్ణ. ఈయన కథ, దర్శకత్వంలో సి. శ్రీధరరెడ్డి, కె. వెంకటేశ్వర్లు నిర్మించే ఆర్. ఆర్. ఆర్ట్ మూవీస్ వారి పై చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ, రాధ, సత్యనారాయణ, గొల్లపూడి, గిరిబాబు, చలసాని, గోపి, ఆలీ, వై. విజయ, తాతినేని రాజేశ్వరి, కె. విజయ వగైరా తారాసందోహం. సత్యమూర్తి మాటలు, సి. నారాయణరెడ్డి గీతాలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, రాజు శిల్పం, శివశంకర్ నృత్యాలు, కమల్‌తేజ్ సంయుక్త దర్శకత్వం, వి. ఆర్. ప్రతాప్ – కోడి రమేష్‌బాబు సహకార దర్శకత్వం, వి. మోహన్ – ఆర్. నాగేశ్వరరావు ప్రొడక్షన్, తాతా సురేష్ కూర్పు నిర్వహిస్తున్నారు.

"యముడికి మొగుడు"లో



రాధ, చిరంజీవి

మాన్ ఆఫ్ ది ఇయర్ శ్రీ టి. సుబ్బరామిరెడ్డి



ఆంధ్రదేశంలో అతి స్వల్ప కాలంలో అత్యుత్తమ వ్యక్తి ప్రజలచేత గుర్తించబడిన వాణిజ్యవేత్త... శ్రీ టి. సుబ్బరామిరెడ్డి-

మానవసేవే మాధవ సేవ అని నమ్మిన మంచి మనిషి శ్రీ రెడ్డి-

ఇవాళ పదవిలో వున్న పెద్ద పెద్ద నాయకుల కంటే... మంచి కీర్తిప్రతిష్ఠలను కేవలం తాను చేసే ప్రజాహిత కార్యక్రమాల ద్వారా సంపాదించుకున్న కళాబంధు శ్రీ సుబ్బరామిరెడ్డి.

ఇటు దైవభక్తి... అటు కళాసేవ రెండూ సమపాళ్ళలో మేళవించిన ఆదర్శ వ్యక్తి.

'ఇటీవల 'ఆంధ్రజ్యోతి' వారు నిర్వహించిన 'మేన్ ఆఫ్ ది ఇయర్' ఎన్నికలలో ప్రజల చేత ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ సుబ్బరామిరెడ్డి- ఇది కేవలం ప్రజలకు తనమీద గల అభిమానం అని వారిని అభినందించారు.

ఇలాంటి ఎన్నికల వలన తన బాధ్యత మరింత పెరుగుతుందని చెపుతూ-

ఇకముందు ప్రజాసేవకు మరింత కాలాన్ని వెచ్చిస్తానని వాగ్దానం చేశారు-

కేవలం దేవీ కృప... ప్రజల అభిమానం వలన ఈనాడు యీ స్థితిలో వున్నాననీ... నా సంపాదనలో కొంత భాగం ఎప్పుడూ.... ఆధ్యాత్మిక ప్రచారానికి... ప్రజాసేవకి... కళాసేవకి ఖర్చు చేస్తూ వస్తున్నానని అన్నారు!

ఇదే 'మాన్ ఆఫ్ ది ఇయర్' ఎన్నికలలో లోగడ ... శ్రీ పి. వి. నరసింహారావు... జనరల్ కె. వి. కృష్ణారావు... శ్రీ యన్. టి. రామారావు....స్వర్గీయ శ్రీ శ్రీ మొదలైన వారున్నారు... ఈ ఏడు ఆ అగ్రస్థానం శ్రీ రెడ్డికి లభించింది!

లోగడ ఎన్నికైన 'వారితో పోలిస్తే శ్రీ రెడ్డి చిన్న వయస్కులు! ఈనాడు కళారంగానికి ఇటువంటి వారి ప్రోత్సాహం ఎంతయినా అవసరం! ఏ పార్టీకి చెందని అజాతశత్రువు... శ్రీ రెడ్డిగారు.

శ్రీ సుబ్బరామిరెడ్డిగారు చెప్పే కొన్ని సూక్తులు!

★ ఒక మంచి పనికి ఎంతయినా ఖర్చు పెట్టు! కానీ... అనవసరంగా ఒక పైసా కూడా ఖర్చు వృథా చెయ్యకూడదు!

★ నీ దగ్గర పనిచేసే వారిని నీ కన్నబిడ్డల్లాగ చూసుకో! నీ శ్రేయస్సును కోరేది వారే!

★ స్నేహాన్ని పెంచుకో! శత్రువుల్ని పెంచుకోవద్దు! వారు తిట్టే తిట్లు శాపాలు అవుతాయి!!

★ ఆర్జించినదంతా నువ్వే తినకు! ఎంతో కొంత దానం చెయ్యి! మానవసేవ... కళాసేవ... దైవచింతన... మనకి మహత్తర శక్తిని ఇస్తాయి...

- సుధ

రాఘవేంద్రరావు – చిరంజీవిలతో ఆర్. కె. అసోసియేట్స్ చిత్రం

"ఫిబ్రవరి 21 నుంచి 29 వరకు మొదటి షెడ్యూల్ జరిగింది. తదుపరి షెడ్యూల్స్ మార్చి 21– 31, ఏప్రిల్ 20– మే 5, జూన్ 1–10. పూర్తి గ్రామీణ వాతావరణంలో తయారవుతోందీ చిత్రం," అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వం వహిస్తున్న ఆర్. కె. అసోసియేట్స్ వారి చిత్రంలో చిరంజీవి, విజయశాంతి, మోహన్‌బాబు, నూతన్‌ప్రసాద్, సుధాకర్, ప్రసాద్‌బాబు, వేలు, చిట్టిబాబు, అరుణ, సుమిత్రతో పాటు మురళీమోహన్ ఒక కీలకమైన పాత్రను ధరిస్తున్నారు. ఎం. వి. ఎస్. హరనాధరావు రచన, జొన్నవిత్తుల గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాశ్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, తార నృత్యాలు, జి. ఆనందకుమార్ సహదర్శకత్వం, సునీల్ వర్మ, రఘు సహకార దర్శకత్వం, రామారావు ప్రొడక్షన్, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో కె. కృష్ణమోహన్‌రావు నిర్మాత.

"భార్యా భర్తలు"

"రెండో షెడ్యూల్ ఫిబ్రవరి 20 నుంచి మార్చి 10 వరకు జరిగింది. చివరి షెడ్యూల్ మార్చి 25 నుంచి ఏప్రిల్ 5 వరకు," అన్నారు కె. మురళీమోహనరావు. ఈయన దర్శకత్వంలో రాశీ మూవీ క్రియేషన్స్ నరసింహారావు నిర్మిస్తున్న పై చిత్రంలో శోభన్‌బాబు సరసన సుహాసిని, రాధ నాయికలు. గౌతమి, నూతన్‌ప్రసాద్, రంగనాథ్, గొల్లపూడి మారుతీరావు, ప్రసాద్‌బాబు, సాక్షి రంగారావు, పొట్టిప్రసాద్, ధమ్, రాజ్యలక్ష్మి, మమత ఇతర పాత్రధారులు. బాలమురుగన్ కథకు సత్యానంద్ సంభాషణలకర్త. వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త. డి. డి. ప్రసాద్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, తార నృత్యాలు, జ్యోతీంద్రనాథ్ – చందన్ కిశోర్ సహకార దర్శకత్వం, బత్తుల నాగేశ్వరరావు– రాజు – మూర్తి ప్రొడక్షన్, వి. కొండలరావు నిర్వహణ, నరసింహారావు, కూర్పు వగైరా సాంకేతిక వర్గం.

సినిమా

నేను కష్టపడి నటిస్తే చెమట పడుతుంది. మేకప్ చెరిగిపోతుంది – మళ్ళీ మేకప్ వేయించుకుంటే మీకు ఖర్చు అవుతుంది కదా– అందుకని నేను కష్టపడి నటించటం లేదు నిర్మాతగారూ!



"రాముడు – భీముడు"

"మార్చి 11 నుంచి 20 వరకు మూడో షెడ్యూల్ జరిపాం. చివరి షెడ్యూల్ ఏప్రిల్ 11 నుంచి 20 వరకు," అన్నారు సి. హెచ్. వి. వి. సత్యనారాయణ. ఈయన నిర్మిస్తున్న పై చిత్రంలో బాలకృష్ణ ద్విపాత్రధారి. సుహాసిని, రాధ, రావుగోపాలరావు, సత్యనారాయణ, జగ్గయ్య, శ్రీవిద్య, అన్నపూర్ణ, సాక్షి రంగారావు, శ్రీ దుర్గ ఇతర తారాగణం. వి. సి. గుహనాధన్ కథకు పరుచూరి సోదరులు మాటలు రాశారు. చక్రవర్తి సంగీతం, నందమూరి మోహన్‌కృష్ణ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, రఘు నృత్యాలు, సూపర్ సుబ్బరాయన్ సాహసాలు, ఎన్. శ్రీనివాసరావు సంయుక్త దర్శకత్వం, మురళి –చిరంజీవి ప్రొడక్షన్స్, కె. వెంకటేశ్వరరావు కూర్పుతో జి. సత్యం ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. కె. మురళీమోహనరావు దర్శకుడు.

తెలుగు నిర్మాతల హిందీ చిత్రాలు

ఎ. మధుసూధనరావు దర్శకత్వంలో జి. హనుమంతరావు నిర్మించే పద్మాలయ స్టూడియోస్ "కలియుగ కర్ణుడు" హిందీ వెర్షన్‌కు ఏప్రిల్‌లో ముహూర్తం. జితేంద్ర, ఋషికపూర్, సోనమ్, శక్తికపూర్ ప్రభృత తారాగణం. కాదర్‌ఖాన్ మాటలు, బప్పీలహరి సంగీతం, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయ, జి. ఆదిశేషగిరిరావు నిర్వహణతో కృష్ణ సమర్పణ.

ఆనంద్ ఇంటర్నేషనల్ వారి తొలి చిత్రంలో జితేంద్ర, శతృఘ్న సిన్హా, జయప్రద, అస్రాని, కాదర్‌ఖాన్‌తో పాటు మరో హీరోయిన్ ఉంటుంది. ఎం. జి. సుందర్ కథ, స్క్రీన్‌ప్లే రాశారు. కాదర్‌ఖాన్ సంభాషణలు, ఎన్. ఎన్. రాజా ఛాయ, నాగరాజ్ శిల్పంతో విజయారెడ్డి దర్శకుడు.

"ఇంటి దొంగ" చిత్రాన్ని శ్రీ లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారు "ఘర్ కా చోర్" గా హిందీలో అక్టోబర్ నుంచి నిర్మిస్తారు. ఋషికపూర్ హీరో రవిశంకర్ దర్శకుడు: నిర్మాత, వాకాడ అప్పారావు.



టి. సుబ్బరామిరెడ్డి కళాపీఠం ద్వారా రూపొందించబడిన "హర విలాసం" నృత్య నాటికను ఇటీవల విశాఖపట్నంలో ప్రదర్శించబడిన సందర్భంగా జరిగిన సభలో కె. విశ్వనాథ్, టి. సుబ్బరామిరెడ్డి, అక్కినేని, వెంపటి చినసత్యం తదితరులు


రేలంగి దర్శకత్వంలో సుచిత్రా మూవీస్ చిత్రం

"అన్యాయంగా తనపై మోపబడిన హత్యానేరం నుండి తప్పించుకోడానికి కథా నాయకుడు నానా యాతనలు పడతాడు. ఇది అపరాధ పరిశోధక చిత్రమైనా హాస్యానికేం కొదవ వుండదు. ఫిబ్రవరి 15 నుంచి 25 వరకు పగలు షూటింగ్ జరిపాం. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 26 వరకు రాత్రిళ్ళు షూటింగ్ జరుగుతుంది" అన్నారు రేలంగి నరసింహారావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. ఎ. సుబ్బరాజు నిర్మిస్తున్న సుచిత్రా మూవీస్ చిత్రంలో రాజేంద్రప్రసాద్, కల్పన, కోట శ్రీనివాసరావు, వేలు, వీరభద్రరావు, రావి కొండలరావు, శ్రీలక్ష్మి, విద్యాసాగర్, ఈశ్వరరావు, విక్రమ్, రచయిత దివాకర్‌బాబు, మరో నాయికగా రజిత పాల్గొంటున్నారు. పి. శేఖర్ కథకు దివాకర్‌బాబు సంభాషణలకర్త. రాజ్ కోటి స్వరకల్పనలో ఆత్రేయ, వేటూరి, సి. నారాయణరెడ్డి, జొన్నవిత్తుల గీతాలు రాశారు. పి. ఎస్. ప్రకాశ్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, ఆంథోని నృత్యాలు రమణబాబు సంయుక్త దర్శకత్వం, ప్రకాశ్ ప్రొడక్షన్, బాలు కూర్పుతో కె. బసవయ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

త్వరలో "కూలి"


"పేదవాడి తలరాత తమ చేతుల్లో ఉందని తర తరాలుగా విర్రవీగే ధనమదాంధుల వాడి కోరలను పెకలించే పేదల ప్రతినిధిగా అర్జున్ తన విశ్వ రూపాన్ని ఈ చిత్రంలో చూపెట్టాడు" అన్నారు చక్రవర్తి. ఈయన దర్శకత్వంలో గోగినేని ప్రసాద్ నిర్మించిన సాయి కిరణ్ మూవీస్‌వారి పై చిత్రంలో రమ్యకృష్ణ నాయిక, నూతన్‌ప్రసాద్, కోట శ్రీనివాసరావు, కాంచన, నిర్మల ఇతర పాత్రధారులు. భీశెట్టి కథ సమకూర్చిన ఈ జన చైతన్య చిత్రానికి మధు సంభాషణలకర్త. చక్రవర్తి సంగీతం. జయరామ్ ఛాయ, సాయికుమార్ శిల్పం నిర్వహించారు.

"బాబా సాహెబ్ అంబేద్కర్"లో మాస్టర్ జి. అరవింద్



"మా తెలుగుతల్లి"గా శారద పరుచూరి సోదరుల దర్శకత్వంలో

"అలనాటి హీరో హరనాథ్ పుత్రుడు శ్రీనివాసరాజుతో పాటు మరో 32 మంది నవ నటీ నటులను కూడా పరిచయం చేస్తున్నాం. అమరావతిలో మార్చి 1 నుంచి 18 వరకు, గుంటూరులో ఏప్రిల్ 1 నుంచి 20 వరకు. శారదగారిది వెరీ పవర్‌ఫుల్ కేరెక్టర్" అన్నారు ఎన్. పి. శివలింగేశ్వరరావు. ఈయన నిర్మాణ సారథ్యంలో శ్రీనాథ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ జాగర్లమూడి మురళీమోహన్ నిర్మించే పై చిత్రంలో దగ్గుపాటి రాజా, శివకృష్ణ, నూతన్‌ప్రసాద్, చలసాని కృష్ణారావు, రాజ్‌వర్మ, రమణారెడ్డి, కల్పన, దివ్యతో పాటు ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు సమకూర్చి, దర్శకత్వం నెఱపే పరుచూరి సోదరులు కూడా రెండు విశిష్టమైన పాత్రలు నిర్వహిస్తున్నారు. చక్రవర్తి సంగీతం, మహీధర్ ఛాయ, పేకేటి రంగా శిల్పం, ప్రమీల నృత్యాలు, అప్పాజీ సాహసాలు, శివప్రసాద్-శివకుమార్ సహకార దర్శకత్వం, తాండవకృష్ణ-వి. చంద్రమోహన్ ప్రొడక్షన్‌తో ఆలపాటి రంగారావు సమర్పణ. □



(గత సంచిక తరువాయి)

"ఏయ్ మిస్టర్! గెటప్!" ఎవరో భుజం మీద తట్టి పిలుస్తున్నారు. ఆనంద్ ఎలాగో కళ్ళు తెరచి చూసాడు. అతన్ని ఆవరించుకున్న విస్కీ మత్తు ఇంకా వదల లేదు. కళ్ళు విప్పి అయోమయంగా చూసాడు. ఎదురుగా టిప్‌టాప్‌గా ఉన్న మగ వ్యక్తి లెమ్మన్నట్టుగా చిటికెలు వేస్తున్నాడు.

ఆనంద్ అతన్ని లెక్క జేయలేదు. మళ్ళీ అలానే బెంచీ మీదకు వరగ బోయాడు.

"స్టుపిడ్! తాగి ఎలా పడుతున్నాడు" అతను అసహ్యంగా అంటున్నాడు.

ఆ సమయంలో సారధి ఈ రోజు ఆదివారం ఇంటి దగ్గర ట్యూషన్స్‌కు సెలవు కాబట్టి ఇలా షికార్‌గా ఈ పార్క్‌కు వచ్చాడు ఆనంద్‌ను అసహ్యించు కుంటున్న పెద్దమనిషిపై సారధి దృష్టి పడింది. అతను ఆనంద్ అని సారధికి తెలియదు

తను మామూలుగా ఈ బెంచీ దగ్గరకు వచ్చాడు. ఆనంద్‌ను చూసి ఉలిక్కి పడ్డాడు.

చూడండి తాగి ఎలా పడున్నాడో. నేను రోజూ ఇక్కడ కాసేపు కూర్చుని వెళతాను. ఆనంద్ దగ్గరగా నిలబడిన అతను అసహనంగా అన్నాడు.

ఆ స్థితిలో ఆనంద్‌ను చూసిన సారధికి మొదట జుగుప్సగా అనిపించింది కానీ తన క్లాస్‌మెట్‌ను ఆ పరిస్థితుల్లో వదలడం సభ్యత కాదని పించింది.

"అతను నా ఫ్రెండేనండి. ఉండండి. లేపుతాను" ఆ వ్యక్తికి జవాబిచ్చి ఆనంద్ కుదిపి లేపాడు.

ఆనంద్ కళ్ళు తెరవాలని చూసాడు కానీ అవి విడివడ లేదు.

పక్కనే ఉన్న పంపు దగ్గరకు వెళ్ళి జేబులో కర్చీఫ్ తీసి తడిపాడు. దానితో ఆనంద్ మొహం మీద నీళ్ళు పిండాడు.

దాంతో ఆనంద్ మత్తు కాస్త విడింది. కళ్ళు విప్పి చుట్టూ చూసాడు. బాగా సాయంత్రం అయిపోయింది. నిర్మానుష్యంగా ఉన్న పార్క్ జంటలతో కళకళ లాడుతూ ఉంది. ఎదురుగా సారధిని గుర్తుపట్టాడు.

"సారధీ! మీరా! నేను ఇక్కడకు ఎలా వచ్చాను?" ఆశ్చర్యంగా అంటూ సారధిని చూసాడు. అతని నోటి నుండి వచ్చే విస్కీ వాసనకు సారధి తల తిప్పాడు.

"ప్లీజ్! ఆనంద్! నీకు ఎక్కువ వయసు లేదు. నువ్వు చదివేది ఇంటర్ మాత్రమే. అంత మాత్రానికే ఇలా తాగడం బాగో లేదు. లే, బైటకు పోదాం" అంటూ చేయి అందించాడు.

జరిగిన కథ-1 ఆనంద్, సారధి స్నేహితులు. ఆనంద్‌కు తాగడంవంటి అలవాట్లుంటాయి. మధ్య తరగతి నుంచి వచ్చిన సారధి ఒబ్బిడిగా ఉంటాడు. సారధికి ఆనంద్ పరిచయం గుర్తుకు వస్తుంది.

ఆనంద్ సందేహించ కుండా ఆ చేయి అందుకున్నాడు. ఇద్దరూ కలసి బీచ్‌కు వచ్చారు. తన నోటి వాసన పోవడానికి సారధి సలహాపై ఆనంద్ కాంటిన్‌లో మజ్జిగ తాగి తాంబూలం వేసాడు. ఇద్దరూ నీటి దగ్గరగా వెళ్ళి కూర్చున్నారు.

సారధి చదువులో జీనియస్ అని కాలేజీలో చాలా మందికి గౌరవం ఆనంద్‌కు అది తెలుసు. అదీకాక ఆనంద్‌కు కంటే సారధే వయసులో కొంచెం పెద్ద. అందుకని ఆనంద్ సారధిని మీరు అని పిలుస్తున్నాడు.

అలవాటు లేని విస్కీ తాగడం మూలాన కాబోలు ఆనంద్‌కు కణతలు పగిలి పోయేంతగా తల నొప్పి వచ్చింది. సారధి ఏదో చెప్తున్నా అన్యమనస్కంగా ఊ కొడుతున్నాడు. ఒళ్ళంతా నొప్పులుగా జ్వరం వచ్చేలా ఉంది.

"హల్లో. ఏమిటి అలా వున్నావు? నా కంపెనీ నచ్చలేదా?" సారధి నవ్వుతూ అన్నాడు.

ఆనంద్ నవ్వాలని ప్రయత్నించి విఫలు డయ్యాడు.

"నాకేం బాగా లేదు" సముద్రం మీద నుండి వచ్చే చల్లని గాలికి వణుకుతూ అన్నాడు ఆనంద్.

"అలా అయితే నిన్ను హాస్టల్‌లో దిగబెట్టేస్తాను పద" అంటూ వెనక్కి తిరిగాడు సారధి.

మెయిన్ రోడ్ ఎక్కేసరికి ఆనంద్‌కు విపరీతంగా చలి పుట్టుకొచ్చింది. గడగడా వణికి పోసాగాడు.

సారధికి కంగారు అయింది. సమయానికి హాస్టల్‌కు వెళ్ళే బస్ కూడా రావటం లేదు. ఇటు చూస్తే ఆనంద్ వణికి పోతున్నాడు. చుట్టూ జనం ఉన్నారు. ఎవరి ఆలోచనలో, ఎవరి పనిలో వారున్నారు.

ఆనంద్ చలికి ఆగలేక పోతున్నాడు. సారధి ఇక లాభం లేదని ఆటో పిలిచాడు. ఆనంద్‌ను ఎక్కించి తనూ ఎక్కాడు.

హాస్టల్ ఎడ్రెస్ చెప్పాడు. ఆటో కదిలింది. ఆనంద్ వణుకుతుంటే చూడలేక తన వంటిమీద చొక్కా తీసి ఆనంద్‌కు కప్పాడు. అయినా ఆనంద్ గుండెలలో నుండి తన్నుకు వస్తున్న చలిని ఆపలేకపోయాడు.

ఆ స్థితిలో ఆనంద్‌ను హాస్టల్‌కు తీసుకువెళ్ళాలనిపించలేదు. అక్కడకంటే అతన్ని ఈ రాత్రి తమ ఇంట్లో వుంచి చలి తగ్గాక తెల్లారి హాస్టల్‌కు పంపితే మంచిదనిపించింది సారధికి.

ఆటో తమ యింటివేపు తిప్పించాడు. ఆదివారం కావటంతో ఇంట్లో అంతా వున్నారు. సారధి కేకతో బైటకువచ్చి ఆటోలో ఆనంద్‌ను చూసారు. అంతా సాయంపట్టి లోపలకు తీసుకువచ్చారు. ప్రమీల గబగబా పక్క పరిచింది.

ఆనంద్‌ను పడుకోబెట్టి రగ్గు కప్పారు. ఒక గంటకు ఆనంద్ స్థిమితపడి నిద్రలోకి జారిపోయాడు.

ఆనంద్ గురించి యింట్లోవారితో వివరంగా చెప్పాడు సారధి.

ప్రకాశం నిట్టూర్చి వూరుకున్నాడు.

"ఇటువంటి అలవాట్లు ఇతనికి వున్నాయని తెలిస్తే వాళ్ళ తల్లి, తండ్రీ

ఎంత బాధపడతారో కదా?" అంది జాలిగా సారథి తల్లి విమల.

ఆనంద్ ఆ రాత్రి మరిలేవలేదు. గాఢ సుషుప్తిలో మునిగిపోయాడు.

సారథి ఆ రాత్రి మెలకువ వచ్చినప్పుడల్లా ఆనంద్‌ను చూస్తూ, అతడికి తొలగిన దుప్పటి సరిచేస్తూనే వున్నాడు.

తెల్లవారిపోయింది. సారథి లేచి ఆనంద్ మంచంవేపు చూసాడు. ఆనంద్ లేడు. అప్రయత్నంగా సారథి గుండె ఝల్లుమంది.

బైటకు వచ్చాడు దూరంగా వస్తూ ఆనంద్ కనబడ్డాడు. సారథి అలానే నిలబడ్డాడు. ఆనంద్ దగ్గరగా వచ్చాడు.

'ఎక్కడికి వెళ్ళావు?" ఆనంద్‌ను ప్రశ్నించాడు సారథి.

'టీ తాగుదామని వెళ్ళాను."

"నువ్వు వెళ్ళావా? మా అమ్మను అడగితే యిచ్చేదిగా!" నొచ్చుకున్నాడు సారథి.

"ఫరవాలేదు మీ అమ్మగారూ, మీ చెల్లి లోపల పనిలో వున్నట్టు వున్నారు. మీ నాన్నగారు, తమ్ముడు, నువ్వు లేవలేదు నాకేం తోచక అలా వెళ్ళాను. అంతే!" ఆనంద్ చిరునవ్వుతో అన్నాడు అతని మొహం తేటగా మెరుస్తోంది రాత్రి బాగా నిద్రపోయినందుకు కాబోలు.

"నీకు చలి తగ్గిందా?" సారథి

'ఓ ఎస్' తగ్గింది. రాత్రి మీరు చేసిన హెల్ప్ ఈ జీవితంలో ఎప్పుడూ మరిచిపోను" ఆనంద్ సారథి చేయి అందుకున్నాడు

'పరవాలేదు నువ్వు బాగున్నావు అంతేచాలు' అంటూ ఆనంద్‌ను లోపలకు తీసుకువచ్చాడు.

ఇద్దరూ బాత్‌రూంలోకి వెళ్ళి మొహాలు కడుక్కువచ్చారు. ప్రమీల కాఫీ తెచ్చి యిద్దరికీ యిచ్చింది.

నీళ్ళలా వున్న ఆ కాఫీని ఆనంద్ తాగలేకపోయాడు కానీ అంత సాయం చేసిన వీరిని ఎంచడం బాగోదని బలవంతానా తాగాడు.

"మరి నాకు సెలవా?" లేచాడు ఆనంద్.

"ఒక గంట వుండండి. ఇద్దరం వెళదాం" సారథి మాటతో తిరిగి కూర్చున్నాడు

సారథి లోపలకు వెళ్ళి తల్లితో చెప్పాడు. టిఫిన్ చేయమని. దాంతో మరో పావుగంటకు ఆనంద్‌కు ఉప్మా ప్లేటు అందింది. అప్పుడు సారథి స్నానానికి వెళ్ళాడు.

"ఆయన్ని కూడా రానివ్వండి" ఆకలిగా వున్నా ఆనంద్ మర్యాదకోసం ఉప్మా తెచ్చిన ప్రమీలతో అన్నాడు.

'మా అన్నయ్య వచ్చేసరికి చల్లారిపోతుంది మీరు తీసుకోండి" అంది ప్రమీల

అప్పటికి ప్రమీల టెన్త్ చదువుతోంది.

ఆనంద్ మౌనంగా టిఫిన్ చేసాడు.


సారథి పని కూడా పూర్తి అయ్యాక బస్‌లో కాలేజీకి వచ్చారు.

'సారథిగారూ! నేను ఈ రోజు క్లాస్‌కు రాలేను. హాస్టల్‌కు వెళ్ళి పడుకుంటాను' ఆనంద్ అన్నాడు

"ఓ.కే. పద నిన్ను హాస్టల్‌లో దింపి వస్తాను" సారథి హాస్టల్ బిల్డింగ్స్ వేపు నడిచాడు.

వార్డెన్ శేఖర్ ఆనంద్‌ని చూడగానే రాత్రంతా ఎందుకు రాలేదని సంజాయిషీ అడుగుతూ అగ్గిరాముడు అయ్యాడు.

సారథి జరిగిన సంగతి చెప్పాడు నిన్న ఆనంద్‌కు ఆకస్మికంగా చలిజ్వరం



రావడం, అతను రాత్రంతా తన యింట్లోనే వున్నట్టు చెప్పాడు.

సారధి మాటలతో శేఖర్ తగ్గాడు.

ఆనంద్‌కు రూమ్‌కు వెళ్ళటానికి పర్మిషన్ యిచ్చారు.

సారధి క్లాస్‌కు వచ్చేసాడు.

అలా మొదలైన సారధి, ఆనంద్‌ల స్నేహలత క్రమంగా పెరిగి పెద్దదై విస్తరించింది.

ఇద్దరి అలవాట్లకూ తేడా వున్నా అవి వారి స్నేహాన్ని విడదీయలేకపోయింది.

స్నేహానికి మనసు మనసు కలవటమే కానీ అలవాట్లు కలవాల్సిన అవసరంలేదు.

ఆనంద్‌ను మార్చాలని సారధి ఎంతో ప్రయత్నంచేసాడు. కానీ ఆనంద్ సాగనివ్వలేదు. దాంతో సారధి ఆ విషయంలో నిస్సహాయంగా వుండిపోయాడు.

ఒకరినొకరు ఒరేయ్ అని పిలుచుకునేంత చనువు ఏర్పడిపోయింది.

ఎగ్జామ్ అప్పుడు వార్డెన్ పర్మిషన్‌తో ఆనంద్ సారధి ఇంటికి వచ్చేవాడు. ఇద్దరూ కంబైన్ స్టడీస్ చేసేవారు.

పస్టియర్ సారధి ఫస్ట్‌లో, ఆనంద్ ఆర్డనరీలో పాస్ అయ్యారు.

ప్రమీల టెన్త్ పాసయింది. సారధి చెల్లెలిని కూడా తమ కాలేజీలోనే ఇంటర్‌లో జాయిన్ చేశారు.

సారధి కాలేజీలో ఎవరితో సన్నిహితంగా వుండేవాడు కాదు. ఆనంద్‌తో కూడా కాలేజీలో ఎక్కువగా మాట్లాడేవాడుకాదు. ఆనంద్ మాత్రం సారధిని వదిలేవాడు కాదు. ఆనంద్ పది మాటలకు సారధి రెండు జవాబులిచ్చినా ఆనంద్ అది అతని గర్వంగా భావించేవాడుకాదు. సారధి స్వభావం ఆనంద్‌కు బాగా అర్థం అయ్యింది. అందుకని తనే ఎక్కువగా కల్పించుకుని మాట్లాడించేవాడు.

ఆనంద్ మిగిలిన స్నేహితులకు అది అసూయ కలిగించేది. కానీ ఆనంద్ తపతో కూడా మార్పులేకుండా ఎప్పటిలా స్నేహంగా వుండటంతో అది బైటపెట్టలేకపోయేవారు.

సుబ్బారావుగారు ఆనంద్ చదువులో ముందుకు పోతున్నందుకు సంతోషంగా డబ్బు లెక్కచూసుకోకుండా పంపేవారు.

తండ్రి తనని చూడటానికి వచ్చినా, తను హాలీడేస్‌లో వెళ్ళినా సారధి గురించి, అతని కుటుంబం గురించి గొప్పగా చెప్పేవాడు ఆనంద్.

సుబ్బారావుగారు వచ్చినప్పుడల్లా సారధిని చూస్తూనే వున్నారు. తన కొడుకుతో నిష్కల్మషంగా స్నేహం చేస్తున్న సారధి అంటే ఆయనకూ బాగా అభిమానం ఏర్పడింది.

రాజేశ్వరి ఎప్పుడైనా హాలీడేస్‌కు సారధిని ఇంటికి తీసుకురమ్మని కొడుకుతో చెప్పింది.

కానీ ప్రతి సెలవలకూ సారధికి ట్యూషన్స్ మూలంగానో, లేక మరేదో సమస్యల మూలంగానో ఆనంద్ ఊరు రావటానికి వీలుపడేదికాదు.

ఆనంద్ అంటే సారధి ఇంట్లోనూ అందరికీ యిష్టమే.

ఆనంద్ ప్రమీలకు కానీ, శ్రీనివాస్‌కు కానీ సారధి వద్దన్నా వినక ఫీజులు కట్టేవాడు. వాళ్ళకు అవసరమైన బుక్స్ కొనేవాడు. సారధికి కూడా ఏ సహాయం అయినా అతడు అడగకపోయినా తెలుసుకుని చేసేవాడు

సారధి తీవ్రంగా ప్రతిఘటించేవాడు.

"సారధీ! నువ్వు నా కిచ్చే అమూల్యమైన స్నేహం ముందు నేను సర్వే ఈ తుచ్ఛమైన సొమ్ము పైసావిలువ చేయదురా! నా తృప్తికూడా తీరనీ" అని అర్థించేవాడు. దాంతో సారధి మరేం మాట్లాడలేకపోయేవాడు.

సారధి కుటుంబంలో ఆర్థిక సమస్యలు ఎక్కువని ఆనంద్ మొదట్లోనే గ్రహించాడు. అందుకే ఆ కుటుంబానికి తనకు చేతనయినంతలో సాయం చేసేవాడు. అతను తాగి వచ్చినా ఆ ఇంట్లో సభ్యులు అసహ్యించుకోరు. అది అతని కర్మగా తలుస్తారు. ఆ సమయంలో సారధి ఆనంద్‌ను గదిలో నుండి

న్యాయపీఠం



బి.బి.రావు. ఎమ్.ఏ.ఎల్ఎల్.బి.

మోటార్ ఏక్సిడెంట్‌లో నష్టపరిహారం మీద 12 శాతం వడ్డీ చెల్లించాలి

పంజాబ్ రోడ్ వేస్‌కు చెందిన బస్సుకు 1971 ఫిబ్రవరిలో ఏక్సిడెంట్ అయ్యింది. ఆ ఏక్సిడెంట్‌లో ముగ్గురు మరణించారు. మరణించిన వారిలో బల్‌బీర్‌సింగ్ కూడా ఉన్నాడు. బల్‌బీర్‌సింగ్ భార్య, అతని మైనర్ పిల్లలు నష్ట పరిహారం కోసం దావా వేశారు. మోటార్ ఏక్సిడెంట్ క్లయిమాక్స్ ట్రిబ్యునల్ వారు బల్‌బీర్ సింగ్ భార్యకు, పిల్లలకు 93,600 రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని 1975 సంవత్సరం అక్టోబర్ నెలలో ఆదేశాలు జారీ చేశారు. ఈ నష్ట పరిహారం మీద ఏడాదికి 6శాతం వడ్డీ కూడా ఇచ్చుకోవాలని ఆర్డర్ జారీ చేశారు. ఈ ఆర్డర్‌కు వ్యతిరేకంగా ప్రభుత్వం వారు హైకోర్టుకు అప్పీలు చేశారు. హైకోర్టు వారు అప్పీలును 1982లో డిస్మిస్ చేశారు. అయితే బస్సు డ్రైవర్ దుడుకుగాను, నిర్లక్ష్యంగాను నడపడం వలన ఈ ఏక్సిడెంట్ జరిగింది కనుక నష్ట పరిహారం 79,200 రూపాయలకు హైకోర్టు వారు తగ్గించి వేశారు. హైకోర్టు వారి తీర్పు మీద బల్‌బీర్‌సింగ్ భార్య, అతని పిల్లలు సుప్రీమ్ కోర్టుకు అప్పీలు చేసుకున్నారు. సుప్రీమ్ కోర్టు వారు అప్పీలు విచారణ చేసి నష్ట పరిహారం 93,600 నుంచి 79,200 రూపాయలకు తగ్గించి వేస్తూ హైకోర్టు వారు తప్పు చేశారని తీర్పు చెప్పారు. నష్టపరిహారం తగ్గించి వెయ్యడానికి తగిన కారణాలు లేవని పేర్కొన్నారు. మరణించిన బల్‌బీర్‌సింగ్‌కు వచ్చిన ఆదాయాలు దృష్టిలో పెట్టుకుంటే ఇంకా అధికంగా నష్ట పరిహారం చెల్లించాలని బల్‌బీర్‌సింగ్ భార్య తరఫున న్యాయవాది వాదించారు. కనుక ట్రిబ్యునల్ వారు నిర్ణయించిన నష్ట పరిహారం 93,600 రూపాయలు చెల్లించాలని సుప్రీమ్ కోర్టు వారు ఆదేశాలు జారీ చేశారు. వడ్డీ మాత్రం ప్రభుత్వం వారు నష్ట పరిహారం మీద దరఖాస్తు పెట్టుకున్న తేదీ నుండి ఏడాదికి 12శాతం ఇచ్చుకోవాలని కూడా సుప్రీమ్ కోర్టు 1986లో తీర్పు చెప్పారు. వడ్డీ 12శాతం ఇచ్చుకోవాలని సుప్రీమ్ కోర్టు (ముగ్గురు జడ్జీలు) వారు శ్రీమతి చమేలివతి కేసులో కూడా 1985లో తీర్పు చెప్పారు.

బైటకు రానివ్వడు.

అంత తాగినా ఆనంద్ మాత్రం వారితో అమర్యాదగా ప్రవర్తించేవాడు కాదు. వయసులో వున్న ఆడపిల్ల ప్రమీలతో కూడా అనుచితంగా ప్రవర్తించేవాడు కాదు.

ప్రమీల కూడా అన్నగారికిలా శాంతం ఎక్కువ. ఆమె చదువులో బాగానే వుంటుంది. కాలేజీలో ఆమెకు ఎవరూ చెప్పుకోదగ్గ ఫ్రెండ్స్ లేరు. అందరితో మాట్లాడదు. దాంతో ఆ అన్నా చెల్లెళ్ళకి మౌనగీతం అని నిక్‌నేమ్ పెట్టారు. ఆ సంగతి ప్రమీలకు తెలీదు.

ఆనంద్‌కు ఈ ఇంట్లో ఇంత చనువు, స్నేహం వుందని కాలేజీలో ఎవరికీ తెలియదు. ఒకరిద్దరకు తప్ప.

ఆనంద్ తమ ఇంటిచుట్టూ తిరిగినా ప్రమీల ఆనంద్‌తో ఎక్కువగా మాటలు కలవదు. అతడు అడిగినదానికి జవాబిస్తుంది. అంతే అతను ఇంట్లో వున్నంతసేపూ తను ఆ ఛాయలకు కూడా ఎక్కువగా వెళ్ళదు.

ఆనంద్, సారధి ఇంటర్ పూర్తిచేసారు. ఇద్దరూ కలసి ఒకే అభిలాషతో బి. ఎస్‌సి. లో కి జేరారు.

ప్రమీలకు ఇంటర్ సెకెండియర్‌లో పోయిన సంవత్సరం టైఫాయిడ్ పరీక్షలముందు వచ్చింది. దాంతో ఆమె ఎగ్జామ్స్ రాయలేకపోయింది. అలా ఆమెకు ఒక సంవత్సరం చదువు వృధా అయింది.

ఆమె టైఫాయిడ్‌లో ఆనంద్ ఆ కుటుంబానికి చాలా సాయం చేసాడు. అతను యిప్పించిన బలమైన మందులతో నే ప్రమీల త్వరగా కోలుకుంది.

ఆనంద్, సారధి బి. ఎస్ సి. ఫస్టియర్‌లో చేరినప్పుడు ప్రమీల డాక్టర్ సర్టిఫికెట్‌తో తిరిగి అదే కాలేజీలో ఇంటర్‌సెకెండియర్‌లో జేరింది.

ఆనంద్ అలవాట్లు మారకపోయినా సారధి, ఆనంద్‌లలో స్నేహం మార్పుచెందకపోయినా కాలం గడిచిపోతోంది. కాలేజీకి సంక్రాంతి సెలవులు యిచ్చారు.

ఈసారి మాత్రం సారధి తమ వూరు రావాల్సిందిదేనని ఆనంద్ పట్టుబట్టాడు. సారధికి కూడా ఈసారి వెళ్ళాలనిపించింది.

సిటీ వాతావరణం తప్ప పల్లెటూరి అందాలు అంతగా చూడలేదు. సారధిలో మంచి భావుకుడు వున్నాడు. అప్పుడప్పుడూ చిన్నచిన్న కధలు వ్రాసి పత్రికలకు పంపుతూ వుంటాడు. అలా పంపినవాటిలో కొన్ని ప్రింట్ అయ్యేవి, కొన్ని తిరిగివచ్చేవి.

సారధికి సిగరెట్ అలవాటులేదు. కనీసం ఒక్క వక్కపలుకు తినే అలవాటు కూడా లేదు.

ఆరు నెలలు సావాసం చేస్తే వారు వీరు, వీరు వారూ అవుతారంటారు. కానీ మూడేళ్ళ సావాసంలో వీరిద్దరి ఒకరి అలవాట్లు ఒకరికి ఎంతమాత్రం రాలేదు.

ఆనంద్ బలవంతంతో సారధి ఆనంద్ వెంట ఆనంద్ వూరు వచ్చాడు. సుబ్బారావుగారు, రాజేశ్వరి సారధిని ఎంతో ప్రేమగా ఆహ్వానించారు.

రాజేశ్వరి పెట్టిన పిండివంటల భోజనం తృప్తిగా తిని స్నేహితు లిద్దరూ పగలంతా బాగా నిద్రపోయారు.

ఆనంద్ చెల్లెలు జ్యోతి యింట్లోలేదు. పక్క గ్రామంలో రాజేశ్వరి చెల్లెలు వుంటోంది. ఆమెకు అనారోగ్యంగా వుంటే ఆమె పిల్లలకు సాయం కోసమని రాజేశ్వరి మరిది వచ్చి పది రోజుల క్రితం జ్యోతిని తీసుకువెళ్ళాడు.

సాయంత్రం లేచి ఆనంద్, సారధి స్నానాలుచేసి షికార్‌గా ఆనంద్ తోటలోకి వెళ్ళారు.

గతంలో నుండి తేరుకున్నాడు సారధి.

అలా సారధికి, ఆనంద్‌కు మధ్య స్నేహ బాంధవ్యం పెరిగింది.

దూరంగా గుడ్లగూబ కూస్తోంది. కర్ణకఠోరంగా అనిపించింది.

కోయిల గానానికీ, గుడ్లగూబ అరుపుకూ ఎంత వ్యత్యాసం వుంది అనిపించింది.

పరుపుమీద పక్కకువత్తిగిల్లాడు. ఆనంద్ హాయిగా నిద్రపోతున్నాడు. తదేకంగా అతన్ని చూసాడు. అలా ఆనంద్ మొహాన్ని చూస్తుండగానే సారధి కళ్ళు బరువుగా మూతలుపడిపోయాయి. (ఇంకావుంది)

ఫాలాక్షుని డైరీ

శివపురలో గెరిల్లాల దాడి!

ఉత్తర త్రిపురకు చెందిన శివపుర అనే గ్రామం మీద గెరిల్లాలు దాడి చేసి ఆరుగుర్ని నిర్దాక్షిణ్యంగా చంపేశారట మొన్న 25 వ తేదీ రాత్రి. 22 వ తేదీన వో పోలీసు జీపు మీద విరుచుకుపడి ఈ గెరిల్లాలే ఇద్దర్ని క్రూరంగా చంపేశారట. అమియా హలం అనే ఆయన తానే యీ గెరిల్లా దళానికి నాయకుణ్ణని ప్రకటన చేసుకున్నారట.

కమాండర్ అదృశ్యం!


శ్రీలంక వెళ్ళే వో నౌక తాలూకు కమాండర్ ఫిలిప్స్ వున్నట్టుండి అదృశ్యుడై పోయాడట. నౌక బయలు దేరినపుడు ఆయన్ను చూడవలసిన అధికార బృందం చూసినట్టు వొప్పుకున్నారట. ఈ నౌక మచిలీ పట్నానికి 200 కిలో మీటర్ల దూరంలో వుండగా యీయన కనబడలేదట. బహుశా ప్రమాదవశాత్తూ సముద్రంలో పడిపోయి వుండుండాలి అని మిగతా అధికారులనుకుంటున్నారట – కాపోతే ఎగిరిపోడం గానీ, అదృశ్యమైపోడంగానీ సాధ్యం కాదు కదా!

నిండు క్లాసులో భగ్న ప్రేమికుని ఆత్మహత్య!

అమెరికా కాటీ నగరంలోని వో కళాశాలలో చదువుకుంటున్న రమేష్ తుమాలాద్ అనే యువకుడు తాను ప్రేమించిన తన క్లాస్ చదువుతున్న వో సుందరాంగి తనను ప్రేమించ లేదని, తన ప్రేమను అంగీకరించ లేదని విరక్తి చెంది, నిండు క్లాసులో, ఆమె ఎదుటే పిస్టలు పేల్చుకుని చనిపోయాడట.

కట్నంగా నీళ్ళు

ప్రశాంత్ పాండ్య అనే యువకుడు జనఘడ్‌లో వో నెల క్రితం పెళ్ళిచేసుకున్నాడట. ఈ పెళ్ళికి పెళ్ళికొడుకు తండ్రి "నీళ్ళు" కట్నంగా అడిగాడట. జనఘడ్‌లో నే తన కొడుకు కాపురం పెడ్తాడనీ, ఆరు నెలలపాటు రోజుకు రెండు పీపాల నీళ్ళు ఆ నూతన దంపతులకు పంపాలనీ పెళ్ళికొడుకు తండ్రి పెళ్ళి కూతురు తండ్రిని కోరితే ఆయన సరే అని అలానే పంపుతున్నాడట. ఆహా ఎంత ఉదకాధిపతియో!



నిండు కోర్టులో లెంపకాయ!

తిరుపతికి 50 కిలో మీటర్ల దూరంలో వున్న ఇల్లువారిపల్లెకు చెందిన సుజాతను తాను 1985 లో వినాయకదేవాలయంలో వివాహం చేసుకున్నాననీ, అప్పుడామె మైనరైనందు వల్ల తానామెను కాపురానికి తెచ్చుకోవడం కుదరలేదనీ, ఇపుడామెకు 19 నిండి మేజరయినందు వల్ల తన భార్యను తనకు వప్పగించమనీ 26 ఏళ్ళ సురేంద్రనాథ్ కోర్టులో ప్రాధేయపడుతుండగా నాకు పెళ్ళి కాలేదు. కాలేదంటు ఆ సుజాత పలుమారులు ఆతని వాగ్ధోరణికి అడ్డొచ్చిందట. అయినా అతగాడు పదే పదే నా భార్య అని వుద్దేశించడం మాననందు వల్ల ఆ సుజాతకు కోపం వచ్చి, అలనాటి కావ్య శిరోమణి సత్యభామను తల్చుకొని కుప్పించి వో గంతేసి, శక్తినంతా కూడదీసుకుని, నిండు కోర్టులో సురేంద్రనాథ్ దిమ్మ తిరిగేలా సాచో లెంపకాయి కొట్టిందట. ఆ దెబ్బకు సప్తలోకాలూ, పంచభూతాలూ కనిపించిన ఆ సురేంద్రుడు పోలీసులను రక్షణ కోరుకున్నాడట. □

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

నాగార్జునహిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్-500482 ఫోన్: 37389/224445

డిపాజిట్ల స్వీకరణ/పునరుద్ధరణ

స్కీము 1	కాలవ్యవధి	కనీస డిపాజిట్లు	వడ్డీ రేటు	వార్షికాదాయము*
నెలసరి ఆదాయ పథకం	1 సంవత్సరం	రూ. 10,000	14%	14.90%
	2 సంవత్సరాలు	రూ. 8,000	14%	16.00%
	3 సంవత్సరాలు	రూ. 5,000	14%	17.25

* అదనపు సొమ్ము రూ 1000 – గుణిజములలో ఉండాలి * డిపాజిట్ చేయబడిన తేదీ నుండి మార్చినెల వరకు గల కాలవ్యవధికి గాను ఫిక్సిడ్ డిపాజిట్ రశీదుతో పాటు మొదటి సంవత్సరపు వడ్డీ వారెంట్లు ఇవ్వబడతాయి * సంబంధిత ఆర్థిక సంవత్సరాలకు (ఏప్రిల్ – మార్చి) గాను పన్నెండు నెలసరి వడ్డీ వారెంట్లు ఆ ఆర్థిక సంవత్సర ప్రారంభమునందు ఇవ్వబడతాయి.

స్కీము 11	కాలవ్యవధి	కనీస డిపాజిట్లు	వడ్డీ రేటు	వార్షికాదాయము*
త్రైమాసిక ఆదాయ పథకం	1 సంవత్సరం	రూ. 3,000	14%	14.75%
	2 సంవత్సరాలు	రూ. 3,000	14%	15.85%
	3 సంవత్సరాలు	రూ. 3,000	14%	17.00%

* అదనపు సొమ్ము రూ 1000/– గుణిజములలో ఉండాలి * డిపాజిట్ చేయబడిన తేదీ నుండి మార్చినెల వరకు గల కాలవ్యవధికి గాను ఫిక్సిడ్ డిపాజిట్ రశీదుతో పాటు మొదటి సంవత్సరపు వడ్డీ వారెంట్లు ఇవ్వబడతాయి * పూర్తి ఆర్థిక సంవత్సరానికి (జూన్ సెప్టెంబర్ డిసెంబర్ - మార్చి) గాను నాలుగు త్రైమాసిక వడ్డీ వారెంట్లు ముందుగా ప్రతి ఆర్థిక సంవత్సర ప్రారంభములో ఇవ్వబడతాయి

స్కీము 111	కాలవ్యవధి	కనీస డిపాజిట్లు	మెచ్యూరిటీ సమయంలో చెల్లించబడు మొత్తం	వార్షిక ఆదాయము*
క్యుమ్యులేటివ్ డిపాజిట్ల పథకం	6 నెలలు	రూ. 25,000	రూ. 26,735	14%
	1 సంవత్సరం	రూ. 2,000	రూ. 2,300	15%
	2 సంవత్సరాలు	రూ. 2,000	రూ. 2,640	16%
	3 సంవత్సరాలు	రూ. 2,000	రూ. 3,036	17.26%

* అదనపు సొమ్ము రూ 1000 – గుణిజాలలో ఉండాలి వడ్డీ ప్రతి నెలా కలుపబడుతుంది

రీ – ఇన్వెస్ట్‌మెంట్ మీద సంవత్సరానికి 14x వడ్డీ ఉద్దేశించ బడినది

అన్ని స్కీములకు వర్తించు అంశాలు * కంప్యూటరైజ్ ఎంబసిఆర్ వడ్డీ వారెంట్లు ఇండియాలో 7 000 పైగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అన్ని శాఖలలో ఒకే సారి చెల్లింపబడతాయి * ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా రూ 2 500/– దాటని వడ్డీ మీద పన్ను లేదు * డిపాజిటరు ఫారం 15 హెచ్/15 ఎ నందు డిక్లరేషన్‌ను దాఖలు చేసినట్లయితే ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా రూ 2 500/– దాటిన వడ్డీ మీద కూడా పన్ను ఉండదు * అన్ని స్కీముల విషయంలో కూడా మెచ్యూరిటీ సమయమునందు డిమాండ్ డ్రాఫ్ట్‌ల ద్వారా సకాలంలో ఖచ్చితమైన చెల్లింపులు జరుపబడతాయి

నాన్ – బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు మరియు మిస్లేనియస్ నాన్ – బ్యాంకింగ్ కంపెనీల (ప్రకటనలు) సవరించబడిన 1977 నిబంధనల ప్రకారం వివరాలు

ఎ కంపెనీ పేరు — నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్

బి ఏర్పాటు చేసిన తేది — 24-3-1982

సి కంపెనీ ద్వారా నిర్వహించిన వ్యాపారం మరియు శాఖల యొక్క వివరాలతో పాటు దీని యొక్క సబ్సిడరీలు — హైర్ పర్చేజ్ ఫైనాన్సింగ్ ఎక్విప్‌మెంట్ లీజ్‌కిచ్చుట పెట్టుబడులు మరియు పారిశ్రామిక ఆర్థిక సహాయం ఈ కంపెనీ ఎటువంటి సబ్సిడరీలు కలిగి లేదు ఈ కంపెనీ యొక్క శాఖలు/కార్యాలయాలు బొంబాయి మద్రాసు మధురై తిరుచ్చి వైజాగ్ విజయవాడ మరియు కోయంబత్తూరుల్లో ఉన్నవి

డి కంపెనీ నిర్వహణ యొక్క సంక్షిప్త వివరాలు — అర్హత మరియు అనుభవం కలిగిన ప్రొఫెషనల్స్ యొక్క టీమ్ చేత సపోర్టు చేయబడిన డైరెక్టర్ల బోర్డుచే ఈ కంపెనీ నిర్వహించ బడుచున్నది

ఇ. డైరెక్టర్ల పేర్లు, చిరునామాలు, మరియు వృత్తులు :

పేరు	చిరునామా	వృత్తి
శ్రీ ఆర్ కె తల్వార్ చైర్మన్	తిరువినయ్, 2వ అంతస్థు 13 పెరుమాళ్ కోవిల్ స్ట్రీట్ పాండిచ్చేరి – 605 001	బ్యాంకర్
శ్రీ మిహిర్ ఆర్ ప్రాఫ	జి కె బిల్డింగ్ ఎస్ మిరార్జీ మార్గ్ బల్లార్డ్ ఎస్టేట్ బొంబాయి – 400 038	ఫైనాన్షియల్ కన్సల్టెంట్
శ్రీ హెచ్ సి.రాపిన	కామన్‌వెల్త్ ఫ్లాట్, నెం 24 6వ అంతస్థు 181 బ్యాక్ బే రిక్లమేషన్ బొంబాయి – 400 020	అడ్వకేట్ సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా
శ్రీ నిమేష్ ఎన్ కంపాని	51 పెర్సిపోలిస్ అపార్ట్‌మెంట్స్ 100 కుఫే పరేడ్ కొలబా, బొంబాయి – 400 005	ఫైనాన్షియల్ కన్సల్టెంట్
శ్రీ కె ఎస్.రాజు	నెం 6 నాగార్జున హిల్స్ హైదరాబాద్ – 500 482	ఇండస్ట్రియలిస్ట్

ఎఫ్. లాభాలు మరియు లాభాంశాలు (డివిడెండ్లు)

గడువు	పన్నుకుపూర్వం లాభం (రూ లక్షలలో)	పన్ను తర్వాత లాభం (రూ లక్షలలో)	ఈక్విటీ డివిడెండ్ సొమ్ము (రూ లక్షలలో)	రేటు
30-9-87	159 42	134 27	56 06	23 x
30-9-86	143 07	133 72	56 06	23 x
30-9-85	109 55	109 55	30 00	20 x

జి ఆడిట్ చేయబడిన గత రెండు బ్యాలెన్స్ షీట్ల ప్రకారం సంగ్రహపరచబడిన కంపెనీ ఆర్థిక స్థితి

అప్పులు	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
వాటా మూలధనం	241 80	241 07
రిజర్వులు మరియు మిగులు	269 88	191 67
సెక్యూర్డ్ లోన్లు	2322 71	1508 93
అన్ సెక్యూర్డ్ లోన్లు	956 27	815 12
సప్లయర్స్ నుండి క్రెడిట్ చేయబడిన డిఫర్డ్ పేమెంట్	40 84	---
ప్రస్తుత అప్పులు మరియు ప్రొవిజన్లు	1820 97	1543 69
మొత్తం	5652 47	4300 48

ఆస్తులు	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
స్థిరాస్తులు	824 65	598 94
పెట్టుబడులు	37.75	37 50
ప్రస్తుత ఆస్తులు ఋణాలు మరియు బయానాలు (అడ్వాన్సులు)	4731 70	3593 84
మిస్లేనియస్ ఎక్స్‌పెండిచర్	58 37	70 20
మొత్తం	5652 47	4300 48

తాత్కాలిక (కంటింజెంట్ అప్పులు)	30-9-87 నాటికి (రూ లక్షలలో)	30-9-86 నాటికి (రూ లక్షలలో)
i) బ్యాంకు గ్యారంటీలు సంబంధించి కౌంటరు గ్యారంటీలు	48 25	1 49
ii) డిస్కౌంట్ చేయబడిన బిల్లులు	219 40	450 43
iii) నిర్వహించ వలసిన మిగిలిన కాంట్రాక్టుల అంచనా చేయబడిన సొమ్ము	లేదు	5 42

హెచ్ సవరించబడిన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీల (రిజర్వు బ్యాంక్ సూచనలు) 1977 నిబంధనల క్రింద డిపాజిట్ల ద్వారా కంపెనీ పెంచగల మొత్తం రూ 4 533 లక్షలు 30-9-1987 నాటికి నిర్వహించబడిన మొత్తం డిపాజిట్లు రూ 862 44 లక్షలు

ఐ ఈ ప్రకటన తేదీ నాటికి, అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు మినహా కంపెనీ ఎటువంటి ఓవర్‌డ్యూ డిపాజిట్లను కలిగిలేదు

జె కంపెనీ ఇందుమూలంగా ప్రకటించుచున్నది (డిక్లరేషన్)

i) సూచనల ప్రకారం వర్తించునటువంటి అన్ని నిబంధనలను ఈ కంపెనీ పాటిస్తు ంది

ii) సూచనల ప్రకారం నిబంధనలను పాటించినంత మాత్రాన డిపాజిట్లు తిరిగి చెల్లింపునకు రిజర్వు బ్యాంకు ఎటువంటి గ్యారంటీ ఇవ్వదు

iii) ఈ కంపెనీలచేత అంగీకరించబడిన డిపాజిట్లు అన్ సెక్యూర్డ్ డిపాజిట్లు మరియు ఇతర అన్ సెక్యూర్డ్ లయబిలిటీస్‌తో సమానమవుతాయి

ఈ ప్రకటన కంపెనీ డైరెక్టర్ల బోర్డుయొక్క అధికారంతో మరియు వారి పేరున జారీ చేయబడుచున్నది 30 11-87 నాడు నిర్వహించబడిన సమావేశమునందు ఈ ప్రకటన ఆమోదించబడి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా బెంగుళూరులో ఫైలు చేయబడినది

బోర్డువారి అజ్ఞానుసారము

నాగార్జున ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

స్థలము బొంబాయి — ఎస్ ఎ కృష్ణన్

తేది 30-11-1987 — ప్రెసిడెంట్

శాఖలు డిపాజిట్లు, హైదరాబాద్‌లో ని కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసులోను మరియు ఈ దిగువ శాఖలలోను స్వీకరించబడతాయి **బొంబాయి :** ఫ్లాట్ నెం 44, ఫ్రీ ప్రెస్ హౌస్, 215, ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ఫోన్ 2041622, 2042655, 2871383/2871384 **మద్రాసు** రేర్ వింగ్, 3వ అంతస్థు, ఇండియా గ్యారేజి బిల్డింగ్, 184, అన్నాసలై, ఫోన్ 862511/862566 టెలెక్స్ 041-6535 **మదురై**. 57, నాయకర్ న్యూ స్ట్రీట్ (మొదటి అంతస్థు) ఫోన్ 31741/35397 **కోయంబత్తూర్** 365, డా రాజేంద్రప్రసాద్ రోడ్డు తాతాబాద్, **తిరుచ్చి**, మొదటి అంతస్తు, ఎ-2 కాలనీ, మెయిన్ రోడ్డు (సౌత్), తిల్లాయ్‌నగర్, ఫోన్ 37276 **విజయవాడ**, ఫ్లాట్ నెం 6, రైల్వే ఆఫీసర్స్ కాలనీ, వెంకటేశ్వరపురం, ఫోన్ 65440, **విశాఖపట్నం** · 48-8-11 ద్వారకానగర్, ఫోన్ 65573

కొత్త పద్ధతుల్లో పెరుగుదల

Imageads/NFL/10-88R

వ్యక్తిగతం

శివాజీ గణేశన్ కొత్త పార్టీ!



ప్రముఖ సినిమా నటుడు, మాజీ కాంగ్రెస్ (ఐ) పార్లమెంటు సభ్యుడు శివాజీగణేశన్ కాంగ్రెస్ (ఐ) నుంచి రాజీనామా చేసి కొత్త పార్టీని స్థాపించారు. ఆయన కొత్త పార్టీకి తమిళగ మున్నేట్ర మున్నాని అని పేరు పెట్టారు. తమిళనాడు ప్రగతిశీల సంఘటన అనే అర్థం గల ఈ పార్టీకి శివాజీగణేశన్ అధ్యక్షుడుగా ఉంటారు. జానకీ రామచంద్రన్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వరాదని కాంగ్రెస్ (ఐ) తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పలువురు శాసనసభ్యులతో కలిసి ఆయన కాంగ్రెస్ (ఐ) నుంచి వైదొలిగారు. ఈ కొత్త పార్టీ అఖిల భారత శివాజీగణేశన్ అభిమానుల సంఘం సభ్యులతో ఏర్పడుతుంది. తన పార్టీని ప్రాంతీయ పార్టీగా నడపాలని ఆయన భావిస్తున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు.....

గవర్నర్‌గా కాసు బ్రహ్మానంద రెడ్డి

ఏడు సంవత్సరాల పాటు మన రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా తమ అమూల్యమైన సేవలను అందించిన శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. 1909లో జన్మించిన శ్రీ బ్రహ్మానంద రెడ్డి తిరువనంతపురంలో న్యాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రాజకీయాలలో ప్రవేశించి 1942– 45 మధ్య కాలంలో అనేక సార్లు జైలు జీవితాన్ని అనుభవించారు. 1946 ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల నుంచి 1971 వరకు ఆయన శాసన సభ్యుడిగా ఉన్నారు. 1952 నుంచి 1957 వరకు ఒక పర్యాయం మాత్రం ఇందుకు మినహాయింపు. 1958లో రాష్ట్ర మంత్రిగా ఉన్న శ్రీ రెడ్డి 1964లో ముఖ్యమంత్రి అయ్యారు. 1974 నుంచి కేంద్రంలో కేబినెట్ మంత్రిగా ఉండి సమాచార, ప్రసార, వ్యవసాయం, నీటి పారుదల శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు. అలాంటి సమర్థుడైన వ్యక్తికి ఈ గవర్నర్ పదవి ఇవ్వటం ఆయన సేవలని పూర్తిగా ఉపయోగించు కోలేక పోవటమేనని ఎంతో మంది అభిప్రాయ పడుతున్నారు.....

సమాచార మంత్రికి తెలియని సమాచారం!




కేంద్ర సమాచార, శాఖ సంబంధాల శాఖ మంత్రి అజిత్‌పాంజాకు కొంకణి భాషకు, మరాఠీ భాషకు మధ్య తేడా తెలియదా? ఆయన మంత్రిత్వశాఖ కిందనే ఉండే వార్తా పత్రికల రిజిస్ట్రార్‌ను ఆయన సంప్రదించరా? పార్లమెంటులో మంత్రి ఇచ్చిన ఒక లిఖిత సమాధానం ఈ ప్రశ్నలకు తావిస్తుంది. రాజీవ్‌గాంధీతో పాటు వాంకూవర్‌కు వెళ్ళిన 25 మంది పాత్రికేయులలో ఒక కొంకణి పత్రిక విలేకరి ఉన్నారని ఆయన ప్రకటించారు. కాని గోవాలో ఉన్న రెండు కొంకణి దిన పత్రికలు తమ విలేకరిని వాంకూవర్ తీసుకెళ్ళలేదని ప్రకటించాయి. మరో కొంకణి పత్రిక విలేకరి కూడా ప్రధాని బృందంలో లేరు.

వెంగ్‌సర్కార్ బహిష్కరణ!



ప్రఖ్యాత భారత్ క్రికెట్ క్రీడాకారుడు దిలీప్ వెంగ్‌సర్కార్‌ను క్రికెట్ నుంచి ఆరు నెలల పాటు బహిష్కరించారు. భారత క్రికెట్ కంట్రోల్ బోర్డుతో



వేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించిన నేరానికి ఆయన తన రాష్ట్రానికి గాని, దేశానికి గాని క్రికెట్‌లో ప్రాతినిధ్యం వహించడానికి వీలులేదని ప్రకటించారు. భారత క్రికెట్ చరిత్రలో అపూర్వమైన ఈ నిర్ణయాన్ని బోర్డు ఏకగ్రీవంగా తీసుకుంది. ఇండియా – వెస్టిండీస్‌ల మధ్య జరిగిన టెస్ట్ సందర్భంగా నిబంధనలను అతిక్రమించి పత్రికలకు వ్యాసాలు రాసినందుకుగాను ఆయనకు ఈ శిక్షతో పాటు రు. 10,000 జరిమానా కూడా విధించారు. ఈ నిర్ణయం తీసుకునేందుకు బోర్డు మూడున్నర గంటలసేపు ప్రత్యేక సమావేశం జరిపింది..... □



ఈకాలం పిల్లలు....

కె. నాగేశ్వరి

ఒక టీచరును ఆమె శిష్యురాలు నిలదీసి అడిగింది. అదీ ఏమని, "ఆడ మగస్నేహం పవిత్రంగా కొనసాగదా?" అని ఆ టీచరు ఏం సమాధానం ఇవ్వలేక తలబ్రద్దలు కొట్టుకుంది అది వేరే ఉంచి చర్చకు దిగితే అందులో మంచి ఎంత? అనిపిస్తుంది

మగస్నేహితుడు లేక బాయ్‌ఫ్రెండ్. హోటల్సుకి. పిక్నిక్‌లకి. సినిమాలకి. షికార్లకు ఎస్కార్టుగా. బాడీగార్డుగా కొందరికి కావాలి. అటువంటి వారికి ఆడ మగస్నేహం యొక్క పవిత్రత అక్కర్లేదు అవసరమున్నంత వరకూ వాడుకోడమే వీరి లక్ష్యం ఇక్కడ ఎరకు చేప చిక్కిందా? చేపకు ఎర చిక్కిందా అన్న ప్రశ్న వస్తుంది. చదువు ఉద్యోగం. పెళ్ళి అన్నీ అయిన తర్వాత ఫలానా పిల్ల. ఆమె స్నేహితుడిని ఎంత వరకూ గౌరవంగా తన భర్తకు లేక కుటుంబ సభ్యులకు పరిచయం చెయ్యగలదు. ఈ రకం వాడుకున్నవారు పరిచయస్థులని ఇట్టే మరచిపోతారు. పరిచయం మాట దేముడెరుగు ఎదుట పడితే మీ రెవరు అని అడిగినా ఆశ్చర్య పోనక్కర్లేదు ఈ రకమైన ఆడమగ స్నేహం ఎంతవరకూ మంచిది అంటే ఎంత మాత్రం మంచిదికాదనే అందరూ అంటారు. కానీ ఇటువంటి వారి సంఖ్య ఎక్కువ ఉండడం గమనించాల్సినది

ఇంకొక రకం వారుంటారు వారు పవిత్రంగా ఒక మగస్నేహితుడిని ఆరాధిస్తారు. ఆ ఆరాధన కొంచెం మితిమీరగానే ఇంట్లోవారు అభ్యంతరం పెడ్తారు. ఇంక వీరు తమ ప్రవిత్రతకి అందరూ కళంకం ఆపాదిస్తున్నారని గోలుగోలున ఏడుస్తారు. వారి స్నేహంలోని అతిని తగ్గించుకోరు. ఎందుకంటే వయసలాంటిది. అందుకే వయసులో ఉన్న ఆడా మగాకి స్నేహమే పనికిరాదంటారు కొందరు.

అయితే చర్చకు మొదటికే వచ్చింది. నిజంగా భిన్నధృవాలకి ఆకర్షణ ఎక్కువ? ఏ మానసిక వికారాలూ లేకుండా ఆడామగా స్నేహంగా ఉండలేరా?

ఉండ గలిగినా ఉండలేక పోయినా రాను రాను ఆడా మగా స్నేహంగా ఉండి తీరాల్సిన రోజులొస్తున్నాయి. ఒక అమ్మాయి అబ్బాయి స్నేహం మొదలుపెట్టాక ఏకాంతం కంటే నలుగురి లోనూ నిర్భయంగా అరమరికలు లేకుండా. పలకరించుకుంటే వారిస్నేహం మంచి మార్గానే పయనిస్తుంది.

అలాగే ఆ అమ్మాయి ఏం పనుంది తన దగ్గరకు వచ్చింది. ఆమె అందం, చందం, డబ్బు, కబుర్లు, ఇవన్నీ పక్కనపెట్టి ఆమెకి సహకరించే సంస్కారం అబ్బాయికున్న రోజు వారి స్నేహం జీవితాంతం పవిత్రంగా ఉంటుంది. ఒకరి నొకరు ఎక్స్‌ప్లాయిట్ చేసుకోరాదు అనె మానరిజం అమ్మాయికుంటే అతని


పవిత్రంగా ఉన్నంత వరకూ స్త్రీపురుష స్నేహం అభినందనీయమే!

స్నేహం ఎలన ఆమెబాటలో ఎవ్వరూ ముళ్ళుపరచరు.

అయితే చాలామంది దీనిని ఖండిస్తారు. ఏమనే మనచుట్టూ ఉన్న సమాజం అంతగా ఎదగలేదని. సమాజం ఎదగక పోవడానికి సగటు మనిషి బాధ్యత ఎంత వరకూ ఉందో తెలుసు కోడానికి అందరూ సివిక్సు చదవక్కర్లేదు. మన ఎదుగుదల, మన మాట, ఆలోచన ఎంతవరకూ సంస్కారపూరితంగా ఉన్నాయి. మనలో లోపాలు మనం దిద్దుకుంటామా అన్న ఆలోచన మనలో ఒక్క క్షణం కలిగినా సమాజం ఇంత వెనకబడదు. వ్యక్తికీ సమాజానికి ఎంతటి అవినాభావ సంబంధముందో తెలుసుకుంటే వారి బ్రతుకు వారి చేతిలో ఉన్నట్లే! ఎవరి బ్రతుకు బాధ్యత వారెరిగితే, ఎదుటి వారిని వేలెత్తి చూపే తీరికుండదు. అదీ అన్నిటికీ వెదుక్కునే ఈ రోజులలో!

ఇంతకీ ఆడామగా పవిత్రంగా స్నేహం కొనసాగించితే ప్రమాదంలో ఇరుక్కునేది యవ్వనంలోనే గనుక. ఈ సమస్య యువతరానిదే! అందుకే అమ్మాయి టీచరును భయంతోనో భక్తితోనో ప్రశ్నించింది అదే అమ్మాయి టీచరు టీనేజులోని స్నేహితుడిని నడివయసులో తీసుకొచ్చి ఇతడు నా సహధ్యాయి లేక నా ఆప్తమిత్రుడు అంటే ఆ పిల్ల ముఖం ముడిస్తే మన యువత రక్తంలో నిజాయితీ శాతం ఎంత? వారి ఆలోచనలలో ఆచరణ ఎంత వరకు? అన్న ప్రశ్నలు వస్తాయి వారికున్నది ఉత్త స్నేహమేనా అని ఆ అమ్మాయి అనుకుంటే నేటి యువతీ యువకులకి సంస్కారమంటే తెలుసా? అనిపిస్తుంది. అందువల్లే అనుభవశాలి అయిన ఆ టీచరు ఆడామగా స్నేహం పవిత్రంగా వర్ధిల్లుతుంది అని చెప్పాలనుకున్న చెప్పలేక పోయింది.

సృష్టిలోకెల్లా తీయనిదీ మాయనిదీ స్నేహమొక్కటే! ఆ తీయదనం కావాల్సిన ప్రతీవారూ తమ పరిధి చూసుకునే స్నేహం చేస్తారు. తమ స్నేహితుడిని వేలెత్తి చూపకుండా చక్కని నడవడిని అలవర్చుకుంటారు. తాము ఆడా మగా అన్న ఉనికి మరచి స్నేహ మాధుర్యాన్ని చవిచూస్తారు. కొన్ని సంవత్సరాలు గడిచాక తమ తీయని స్నేహలతను ఇరువురి కుటుంబాల్లో నెలకొల్పుతారు ఆఖరికి వారిపిల్లలకు కూడా ఈ స్నేహ మాధుర్యాన్ని పంచుతారు అప్పుడు ఆడా మగా స్నేహం తప్పా అన్న అవివేకత ప్రశ్న ఆ ఇంటిలోని వారికి రాదు అటువంటి వారుండబట్టే స్నేహం కూడా ఆడమగ మధ్య అవసరం అయింది





"తమస్"లో ఒక దృశ్యం

తమస్సు

తమస్సు తగ్గే సూచనలు కనిపించటం లేదు. ఎవరిలో? అధికంగా "తమస్" టి. వి. ధారావాహిక కథ మీద ఉద్యమం నడుపుతున్న వారిలో!

వీరిలో కొందరు ఈ సీరియల్ వల్ల మత ద్వేషాలు చెలరేగుతాయని దానిని ఖండిస్తున్నారు.

మత ద్వేషాలు చెలరేగేందుకు కాంగ్రెసు- ఐ, కమ్యూనిస్టు పార్టీల వారు కుట్ర పన్నినట్లు ఇలాంటి వారు ఆరోపిస్తున్నారు. ద్వేషాలు చెలరేగితే మహమ్మదీయుల వోట్లు కాంగ్రెసు- ఐకి పడతాయని ఎవరో ఏవో అంచనాలు వేస్తున్నట్లు వీరు ఊహిస్తున్నారనుకోవాలి.

ఈ రకం ఊహలలో ఎంత నిజం ఉంటుందో ఎవరు చెప్పగలరు? కాంగ్రెసు-ఐ, కమ్యూనిస్టు పార్టీల ప్రముఖులు ఏమి ఊహిస్తున్నా సరే ఏ రాజకీయ పక్షానికీ చెందని వారికి మాత్రం నిజంగా వైషమ్యాలని చెలరేగేట్లు చేసేవారు "తమస్"ని తిట్టేవారే అనిపిస్తుంది.

ఇది అలాగ ఉండగా దక్షిణ భారత దేశంలో, తెలుగు వారి రాష్ట్రంలో, హైందవ- మహమ్మదీయ సమస్య ఇంచుమించు లేని ప్రాంతంలో నివసించే దూరదర్శన్ ప్రేక్షకులకి "చరిత్ర"ని గురించి కొన్ని ఆలోచనలు రాకుండా ఉండవు.

చరిత్ర అన్నది ఎంత పాత కాలంలో జరిగినదయినా కావచ్చు. ఎంత ఇటీవలి కాలంలో జరిగినదయినా కావచ్చు. ఏ కాలానికి సంబంధించిన చరిత్ర అయినా సరే దాని ఫలితాలూ, పర్యవసానాలూ ఎప్పటికప్పుడు ఎంతో కొంత కనపడకుండా ఉండవు.

బడిలో చదువుకునే పాఠం పుస్తకాలు మౌర్య సామ్రాజ్యంతో మొదలు పెడుతూ ఉంటాయి. గ్రీసు దేశం నుంచి (మాసెడోనియా ఈ దేశంలో ఒక భాగమే అనుకుంటే) అలెక్సాండర్ అనే వీరుడు భారత దేశం మీదికి దండెత్తి వచ్చి కొన్ని యుద్ధాలు గెలిచిన తర్వాత హటాత్తుగా వెనక్కి తిరిగి వెళ్ళి పోయాడని చరిత్ర పుస్తకాలు చెబుతాయి. ఈ కథనాలకి ఆధారాలు విదేశీ- అంటే భారత దేశానికి చెందని- గ్రంథాలే. భారత దేశంలో ఈ రకం చరిత్ర చెప్పే పుస్తకాలు రాసిన వారు చాలా తక్కువ.

అలెక్సాండర్ లేదా సికందర్ అనంతరం క్రీ. శ. ఎనిమిదవ శతాబ్దం లేదా పదకుండవ శతాబ్దం దాకా భరత వర్షం మీదికి దండెత్తి వచ్చిన వారే లేరా? (అరబ్బులు సింధునీ, ఘజనీ మహమ్మద్ ఇంకా లోపలి ప్రాంతాలనీ దాడి చేసిన శతాబ్దాలు ఎనిమిది, పదకుండవవి.) ఉన్నారనే చరిత్ర పుస్తకాలే చెబుతాయి. యవనులు, హూణులు, ఆభీరులు, శకులు, కుషానులు వగయిరాల పేరులు చరిత్ర గ్రంథాలలో బాగా నలిగినవే. ఇవి వివాదం లేని పదాల జాబితా. ఘూర్జరులనీ, పల్లవులనీ ఇంకా కొందరనీ కూడా "బయటి నుంచి" వచ్చిన వారుగా పరిగణించేవారూ లేకపోలేదు.

("చరిత్ర- పూర్వ కాలం" అనేది ఒకటి ఉంటే ఆ కాలంలో నేటి భారత దేశంలోకి వలస వచ్చిన వారిలో యాదవులు ప్రముఖులు అని సాధారణంగా విద్యార్థులు చదివే కొన్ని పాఠం పుస్తకాలలో రాసి ఉంటుంది.)

ఇలాగ వలస వచ్చిన వారు అనేక విధాలుగా "భారతీయ సమాజం"లో కలిసి పోయారని చెప్పబడుతూ ఉంటుంది.

"హిందు" అనే మాట "సింధు" నుంచి వచ్చిందంటారు. ఇదే "ఇండియా"గా మారిందిట. అలాగయితే "అసలు ఇండియా" ఇప్పటి పాకిస్తాన్‌లో ఉన్నదన్న మాట!

"సింధుత్వం" అని ఘోష పెట్టే వారు ఈ విషయాన్ని గురించి ఆలోచించ వచ్చు....

ఈ సింధు ప్రాంతాన్ని మొదట అరబ్బులు జయించారు కాని భారతదేశం చరిత్రగా పరిగణించబడే దానితో పరిచయం కల వారికి ఎవరికయినా (ఆధునిక పరిభాషలో) ఈ ఉపఖండం మీద దండెత్తి క్రమంగా జయించిన వారు "తురుష్కు"లని అనిపించి తీరుతుంది. ఎందుకోగాని పారశీకులు మహమ్మదీయులు అయిపోయిన పిదప భారత దేశాన్ని పాలించ లేదని కూడా చరిత్ర విద్యార్థులు గమనిస్తారు. మొగల్‌లు సయితం తురుష్కుల కిందనే లెక్క.

భారత దేశంలో "హిందూ- ముసల్మాను సమస్య"గా రూపొందటానికి ఈ తురుష్కులే మూల కారణం అనిపిస్తుంది. (తెలుగు వారిలాగే పంజాబీ సిక్కులు కూడా మహమ్మదీయులని "తురక"లంటారని తెలుస్తోంది.)

మహమ్మద్ ఘజనీ, మహమ్మద్ ఘోరీ, మాలిక్ కాఫర్, అలావుద్దీన్ ఖిల్జీ, బాబర్, ఔరంగజేబ్- వీరు హైందవుల ఆలయాలని ధ్వంసం చేసి కీర్తి పొందారు. ఇతరులు వేరే లేరని కాదు కాని వీరు సుప్రసిద్ధులు. వీరు నాశనం చేసిన దేవాలయాలని గురించి చదివిన వారికి వ్యథ కలుగకుండా ఉండదు.

అయితే ఈ సందర్భంలో ఒక ముఖ్యమయిన ప్రశ్న ఉదయించక తప్పదు.

హైందవుల దేవాలయాలని ధ్వంసం చేసిన వారు తురుష్కులు మాత్రమేనా?

అంతేకాదు. ఇతర మతాల వారి దేవస్థానాలని హైందవులు మాత్రం మార్చి వెయ్యలేదా?

మాధవుడు ఎవరు?

కొన్ని విశేషాలు –


సోమనాథాలయాన్ని చివరికి పూర్తిగా నాశనం చేసిన వ్యక్తి "మాధవ" అనే పేరు కల బ్రాహ్మణుడని కీ. శే. కన్నయాలాల్ మున్షీ గారు సోమనాథ్‌ని గురించి రాసిన పుస్తకంలో ఉంది. (ఈ పనిని ఆ మాధవుడు తన మహమ్మదీయ యజమాని తరపునే చేశాడుట.)

అహోబిలంతో పాటు ఎన్నో హైందవ దేవాలయాలని ధ్వంసం చేసిన వ్యక్తి మురహరిరావు అనే మరాఠీ బ్రాహ్మణుడని ప్రొఫెసర్ నీలకంఠశాస్త్రిగారు తమ "ఎ హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియా"లో రాశారు.

బహమనీ సామ్రాజ్యం తరువాత వెలిసిన అయిదు రాజ్యాల సుల్తాన్‌లలో ఇద్దరు దక్షిణాది బ్రాహ్మణులని భారతీయ విద్యాభవన్ ప్రచురించిన బహుళ సంపుట చరిత్రలో ఉంది.

ఇక బౌద్ధుల, జైనుల మాట ఏమిటి? బౌద్ధ

హైదరాబాద్ దూరదర్శన్ కేంద్రంపై దాడి చేసి ప్రదర్శకులు జరిపిన విధ్వంసకాండ.



తగ్గదా?

మతాన్ని భారత దేశంలో ఎలాగ రూపురేఖలు లేకుండా బ్రాహ్మణ మతాభిమానులు నాశనం చేశారో కొందరు గొప్ప చెప్పుకోరా?

శైవ, వైష్ణవ మతాల మధ్య మాత్రం వైషమ్యాలు లేవా? ఉదాహరణకి శైవుడయిన ఒక చోళరాజు రామానుజా చార్యుల వారి మేనల్లుడి కళ్ళు తీయించాడని ఉంటుంది కదా? చిదంబరం లోని తిల్లై గోవిందరాజు విగ్రహాన్ని సముద్రంలో పార వేయించినది ఒక చోళరాజే.

మధురలో 8000 మంది జైనులని కొరత వేసి చంపిన సంఘటనని నేటికీ పండుగగా చేసుకుంటారని ప్రొఫెసర్ నీలకంఠ శాస్త్రిగారే రాశారు.

తిరుమల ఆలయం ఒకప్పుడు శైవుల ఆలయం అనీ దానిని రామానుజా చార్యుల వారు వైష్ణవుల గుడిగా మార్చేశారని కొన్ని పుస్తకాలలో ఉంటుంది– నారాయణ అయ్యర్ రాసిన ఎ హిస్టరీ ఆఫ్ సౌత్ ఇండియన్ శైవిసమ్‌లో దీని ప్రసక్తి ఉంది.

అమరావతిలోని గుడిని తిరిగి బౌద్ధులకి అప్ప చెప్పాలనీ, బెజవాడ మల్లేశ్వర స్వామి ఆలయాన్ని జైనులకి తిరిగి ఇచ్చెయ్యాలనీ వర్తమాన కాలంలో ఎవరయినా ఉద్యమం లేవ్రుతున్నారా?

మత కలహాలు భారత దేశానికి గాని, హైందవులకి గాని, మహమ్మదీయులకి గాని ప్రత్యేకంగా పరిమిత మయినవి కావు.

హిట్లర్ అరవయి లక్షల మంది దాకా యూదులని చంపించాడు.

శ్రీలంకలో ప్రస్తుతం బౌద్ధ సింహళీయులూ, హైందవ తమిళులూ యుద్ధం చేసుకుంటున్నారు. ఇక్కడ యుద్ధంలో తమిళ మహమ్మదీయులు పాలుగొనటం లేదుట.

ఐర్‌లాండ్‌లో "ఒకే" మతానికి చెందిన రోమన్ కాథలిక్‌లూ, ప్రొటెస్టెంట్‌లూ ఒకరి నొకరు దారుణంగా చంపు కుంటున్నారు.

పాలస్తీనాలో యూదులు ఒక సామ్రాజ్యం స్థాపించుకునే ప్రయత్నంలో ముసల్మానులతో యుద్ధం చేస్తున్నారు.

లెబనాన్‌లో షియా– సున్నీ మహమ్మదీయులు కొట్టుకుంటున్నారు.

"భారత దేశం ప్రత్యేకత ఏమిటి?" అంటే ఒక్కటే సమాధానం వీలవు తుందని ఈ విలేఖరి అభిప్రాయం: అది గాంధి గారి అహింసావాదం. ఆయన కన్నా ముందు హిందూ– ముసల్మానుల మధ్య సహజీవనం కావాలని కోరి, దానికోసం కృషి చేసిన వారు లేరని కాదు. కబీర్, నానక్ మొదలయిన వారి పేరులు ఈ సందర్భంలో జ్ఞాపకం వస్తాయి. కొందరు మహమ్మదీయులు కూడా మత విభేదాలని తొలగించ టానికి కృషి చేశారని అంగీకరించని వారు ఉండరు.

తురుష్కులు, యూరోపు దేశాల వారు భారత దేశం మీదికి దండెత్తి వచ్చినప్పుడు వారితో సహకరించిన హైందవులు లేరా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేనివారు ఎవరూ ఉండరు.

హైందవులు అనేవారు ఎవరు?

మహమ్మదీయులు, క్రైస్తవులు, యూదులు, జరాథుష్ట్ర మతం వారూ కాని వారేనా? బౌద్ధులు, జైనుల మాట ఏమిటి? సిక్కులు హిందువులా?

ఇలాంటి ప్రశ్నలకి సమాధానాల సంగతి ఎలాగ ఉన్నప్పటికీ హైందవులుగా (జనభా లెక్కలలో) వర్ణించబడే వారిలోని విభేదాల విషయం కూడా ముఖ్యమే అన్న యదార్థాన్ని గుర్తించాలి.

వీరిలో "ద్విజులు"గా గుర్తించబడే వారి శాతం ఎంత? కొంత కాలం కింద కంచి కామ కోటి శంకరా చార్యుల వారు వైశ్యులని గురించి వెలిబుచ్చిన అభిప్రాయం ఆ వర్గం వారిలో తీవ్రమయిన అసంతృప్తి కలిగించింది. సుమారుగా ఇరవయి ఒక్క సంవత్సరాల కింద మరొక శంకరాచార్యుల వారు తాము "హరిజను"డిని ఎవరినయినా ముట్టుకుంటే స్నానం చేస్తానని ప్రకటించి ఒక సంచలనాన్ని సృష్టించారు.



సోమనాధ దేవాలయం

"ధర్మ" శాస్త్రాలుగా పిలువబడే గ్రంథాలలో "శూద్రులు"గా పరిగణించ బడే వారిని గురించి ఎంత భయంకర మయిన మాటలు రచించబడి ఉంటాయో ఇక్కడ చెప్పటానికి వీలుకాదు. వాటిని చదివిన వారికి ఎవరికయినా చాలా వ్యధ కలిగి తీరుతుంది.

అంటరాని వారి మాట వేరే చెప్పనక్కర లేదు.

అటువంటి అంశాలు "పవిత్ర గ్రంథాలు"గా వర్ణించబడే వాటిలో ఉండటం ఏ మాత్రం న్యాయాన్యాయ విచక్షణ కలవారి కయినా భరించరాని సిగ్గు, బాధ కలిగించే ఒక వాస్తవం.

సమానత్వం లేదు

ద్విజేతరులు అందరి సంగతీ అలాగ ఉంచితే వారిలో పంచములుగా పిలువ బడేవారి పరిస్థితి ఇప్పటికీ బాగా లేదని ఎవరయినా ఒప్పుకుంటారు. కొందరికి ఏవో ఉద్యోగాలు, చదువులతో కొన్ని వీళ్ళు కల్పించబడి ఉన్నప్పటికీ అత్యధికుల పని చాలా హీనంగా ఉంటోంది.

మొత్తం మీద హైందవ సమాజంలో సమానత్వం అన్నది లేదు. అసమానతలని పోగొట్ట టానికి బుద్ధుడి కాలం నుంచి గాంధీ గారి కాలం దాకా కొందరు మహానుభావులు ప్రయత్నించారు కాని అవి అంతగా రాణించ లేదు. ఇంకా అర్చకులు, పురోహితులుగా ఎక్కువ మంది బ్రాహ్మణులే ఉంటారు; "చతుర్థ, పంచమ" కులజాలకి పురోహితులుగా, అర్చకులుగా ,ఉండే అవకాశాలు చాలా తక్కువ.

ఈ మధ్యనే రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా ఆలయంలోకి హరిజనుల ప్రవేశం విషయమయి ఒక పెద్ద సంచలనం చెల రేగింది. ఆ సందర్భంలో హైందవ మతాభిమానులలో ప్రముఖులుగా ఉండేవారు ఎందరు హరిజనుల ఆలయ ప్రవేశానికి వచ్చిన అడ్డంకులని ఖండించారు?

(కొన్ని "ధర్మ" శాస్త్రాలలో ఆడవారు అందరూ శూద్రులతో సమానం అని ఉందిట. చనిపోయిన భర్తతో పాటు భార్య కూడా చితి మీద కాలిపోవాలన్న అభిప్రాయానికి 1987లో ఒక రాజస్థానీ వనిత బలి అయితే ఎందరు హైందవ మతాభిమానులు ఆ ఉదంతాన్ని ఖండించారు?)

ధ్వంసం చేయబడిన కారు, అగ్నికి ఆహుతైన ఫర్నిచర్, చిన్నాభిన్నం అయిన డైరెక్టర్ బల్ల



తమస్సు తగ్గదా?

దక్షిణ ఆఫ్రికాలో నల్లవారి స్థితిని తలుచుకుని వ్యధ చెందేవారూ, ముసల్మానులలో ఆడవారిని బురఖాలో పెడతారని బాధపడేవారూ కొందరు భారత దేశంలో మతం పేర జరిగే అన్యాయాలని గురించి ఎక్కువగా మాట్లాడరు. ఈ దేశంలో దురాచారాలకి వ్యతిరేకంగా చట్టాలు ఉంటే వాటిని రూపొందించిన వారిలో వీరు ఎక్కువ మంది ఉండరేమో అన్న అనుమానం కలుగుతుంది.

ఈ విలేఖరికి తెలిసినంత వరకూ బ్రహ్మ సమాజం, ఆర్య సమాజాలలో సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి కాని ఆ మతాలు రెండూ క్షీణ దశలో నే ఉన్నట్లు తోస్తుంది.

అసలు భారత దేశంలో "అగ్ర వర్ణా"ల వారమని చెప్పుకునే వారు తప్ప పెద్ద పదవులని ఎందరు ఆక్రమించ గలుగుతున్నారు?

ముఖ్యమయిన రాజకీయ పక్షాలని తీసుకుంటే వాటి నాయకుల వివరాలు కొన్ని ఇలాగ ఉంటాయి– రాజీవ్ గాంధీ ఒక బ్రాహ్మణ వనితకీ జరాధుష్ట్ర మతస్థుడికీ జన్మించిన వ్యక్తి; అటల్ బిహారీ వాజపేయి బ్రాహ్మణుడు; ఒక లోక్‌దళ్ అధ్యక్షుడు కూడా బ్రాహ్మణుడే; రెండవ లోక్‌దళ్ అధ్యక్షుడు జాట్ కులానికి చెందిన వ్యక్తి; జనతా అధ్యక్షుడు క్షత్రియుడు; అఖిల భారత అన్నా ద్రావిడ కళగమ్ నాయకురాళ్ళు ఇద్దరూ బ్రాహ్మణ మహిళలే; రెండు కమ్యూనిస్టు పార్టీల ప్రధాన నాయకులూ ద్విజేతరులని తోస్తుంది; అలాగే తె. దే. పా., ద్రా. ము. క. నాయకులూను. కాని, చివరి నలుగురూ "దళిత" వర్గాల వారు మాత్రం కారు. రాష్ట్రపతీ, ఉపరాష్ట్రపతీ ఇద్దరూ బ్రాహ్మణులే. ప్రధాన న్యాయమూర్తి కూడా ఈ కులానికి చెందిన వారే.

సైన్యంలో పెద్ద పదవులన్నీ "అగ్ర" కులాల వారికే.

భారతీయ జన సంఘం, స్వతంత్ర పార్టీలు రెండూ ఒక పక్క మహమ్మదీయులకి వ్యతిరేకంగానూ, మరొక పక్క కమ్యూనిస్టులకి వ్యతిరేకంగానూ ఉద్భవించిన పార్టీలు అంటారు. మొదటి పార్టీ నుంచి జన్మించిన భారతీయ జనతా పార్టీ ప్రస్తుతం తీవ్రమయిన కమ్యూనిస్టు వ్యతిరేకతని ప్రదర్శిస్తోంది.

యూదుల మతం, క్రైస్తవ మతం, ఇస్లామ్– ఇవి మూడూ ఒకే సంప్రదాయానికి చెందిన వంటారు. కమ్యూనిజమ్ కూడా ఈ సంప్రదాయానికి చెందినదే అన్న సిద్ధాంతం లేకపోలేదు. తండ్రి– పరమాత్మ– మానవుడు అనే త్రికానికి మార్క్స్– గతితార్కిక భౌతిక వాదం– లెనిన్‌లు సరిపోతారనీ; మాస్కో ఒక రకంగా రోమ్‌తో పోల్చ దగిన కేంద్రం అయితే బెయిజింగ్ ఇంకొక రకంగా బయిజంటియమ్‌తో పోల్చతగినదనీ కొందరు చమత్కరిస్తారు. ఇటువంటి మతం (కమ్యూనిజమ్ ఒక మతమే అనవచ్చు) మూఢ విశ్వాసాలుగా వర్ణించబడే వాటికి కొదువ ఉండక పోవటంలో వింత ఏమి ఉంటుంది? నేటికీ లెనిన్ శవాన్ని పూజిస్తారు. మావ్‌త్సెటుంగ్ "ఎర్ర పుస్తకం" చదివితే సాధించ లేనిది ఏమీ ఉండదని కొందరు అనేవారు."

క్రైస్తవ మతం, యూదుమతం మాత్రం హైందవ మతాభిమానుల ఆగ్రహాన్ని తప్పించుకో గలుగుతున్నాయంటే దానికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని అనిపిస్తుంది.

యూదుల మతం కొన్ని విధాలుగా బ్రాహ్మణుల మతం/ మతాల వంటిది. దానిలోకి మారటం చాలా కష్టం. క్రైస్తవ మతం కొన్ని వందల సంవత్సరాలుగా పెద్ద మార్పులు చెందుతూ వస్తోంది. ప్రస్తుతం భూగోళం మీద ప్రథమ స్థానంలో ఉన్న దేశాలన్నీ (జపాన్‌ని వదిలి వేస్తే) క్రైస్తవ దేశాలే. క్రైస్తవులు చాలాకాలం కిందనే మహమ్మదీయులతో యుద్ధాలు చేసి తమ ఆధిక్యాన్ని నిరూపించుకున్నారు. వారికి ముసల్మానులని చూస్తే (కొందరి లాగ) భయం లేదు! క్రైస్తవులు సామ్రాజ్యాలు స్థాపించుకున్నా వారి రాజ్యాలలో ఆధునిక కాలానికి అనుగుణంగా ఉండే పరిణామాలు రానే వచ్చాయి. ఘర్షణలో తక్కువగా ఉండటానికి ఇదొక కారణం అయి ఉండవచ్చు.



"తమస్" సృష్టికర్త శ్రీ భీష్మ సహాని

ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్ గాంధీ కొంత కాలం కింద మహమ్మదీయులకి వర్తించే చట్టంలో సంస్కరణలు తీసుకు వచ్చేందుకు భయపడి నప్పుడు ఆయన పిరికితనాన్ని ఎందరో అవహేళన చేశారు. హైందవ సమాజంలో దురాచారాలకి ఏమాత్రం కొరత లేదు. వాటిని తొలగించేందుకు కృషి– ఒకప్పుడు రాజారామ్ మోహన్‌రాయ్, దయానంద సరస్వతి, వివేకానందుడు, గాంధీగారు, వీరేశలింగం పంతులు గారు, మహాత్మా ఫూలె, డాక్టర్ అంబేద్కర్, ఇ. వి. రామస్వామి నాయికర్‌లు కృషి చేసినట్లు హిందువుల ప్రతినిధులమని చెప్పుకునే వారు ఎందుకు చెయ్యరు?

వ్యక్తిగతం

గాంధీగారు అన్నట్లు మతం వ్యక్తిగతమయిన విషయం. మతం పేరు చెప్పి అవతలి వారి మీద పెత్తనాలు చెలాయింప జూసేవారు ప్రశంసా పాత్రులుగా తోచరు.

హైందవులు అధిక సంఖ్యలో ఉన్న సమాజంలో హైందవుల వోట్లు సంపాదించ లేని వారు "హిందుత్వా"న్ని ఏమి రక్షిస్తారు?

విదేశాల నుంచి వచ్చి ఇక్కడ సామ్రాజ్యాలు స్థాపించుకున్న వారు చెడ్డ పనులు ఎన్నో చేశారనటంలో సందేహం లేదు కాని ఇక్కడే అనాదిగా ఉంటూ వచ్చిన వారికి ఎక్కువ మందికి హైందవ మతం ద్వారా జరిగిన అన్యాయాల కన్నా వారు చేసిన చెడ్డ పనులు చెడ్డవి కావని పిస్తుంది. తురక వారు ఎలాగ హైందవుల ఆలయాలని ధ్వంసం చేశారో అలాగే బ్రాహ్మణులు బౌద్ధుల, జైనుల ఆలయాలనే కాదు ఒకరి ఆలయాలని ఒకరు కూడా ధ్వంసం చేశారన వచ్చు.

ద్వేషానికి అంతు ఎక్కడ?

పండిత జవహర్ లాల్ నెహ్రూ ఎన్నో ఏళ్ళు బ్రిటిష వారి జైళ్లలో ఉన్నారు. చివరికి ఆయన స్వతంత్ర భారత దేశం ప్రధాన మంత్రిగా సామ్రాజ్యవాది విన్‌స్టన్ చర్చిల్‌ని కలుసు కున్నప్పుడు ఆయన (చర్చిల్) "మిస్టర్ నెహ్రూకి ద్వేషం లేకపోవటం గొప్ప విషయం" అని ఒక ప్రకటన చేశారు.

డాక్టర్ అంబేద్కర్‌ని గురించి రాస్తూ సుప్రసిద్ధ కమ్యూనిస్టు పత్రికా రచయిత ఎడతాత నారాయణన్, "ఆయన దురాచారాలని ద్వేషించేవాడు కాని ఆయన ద్వేషానికి పరిమాణాలు లేవు" అన్నారు.

పాకిస్తాన్, బంగ్లాదేష్‌లు విడిపోయి నప్పటికీ భారత దేశంలో కోట్లమంది ముసల్మానులు ఉన్నారు. వీరందరితోనూ ఇతర మతాల వారు సహజీవనం చెయ్యటానికి ప్రయత్నించక పోతే ఎలాగ?

ఎవరో కొందరు రాజకీయ వాదులు వోట్ల కోసం ఏదో చెడ్డ పనులు చేసినట్లు అనిపిస్తే మత ద్వేషాలని మరింత రెచ్చగొట్టడం న్యాయంగా ఉంటుందా?

పోనీ, కోపం తెచ్చుకునే వారి చరిత్ర (అంటే వారు తమ మతం అని చెప్పుకునే దాని తాలూకు చరిత్ర) నిష్కళంకంగా ఉన్నదా అంటే అదీ లేదు కదా?

గతాన్ని మరిచి పోవటం వీలు కాదు. కాని, స్పర్ధలు ఎంత కాలమని కొనసాగాలి?

హైందవ సమాజంలో సంస్కరణ జరిగిన కొద్దీ దాని ప్రభావం మహమ్మదీయ సమాజం మీద ఉంటుంది కదా?

రాజా రామమోహనరాయి, దయానంద సరస్వతి, వినాయక దామోదర సావర్కార్, జ్యోతిపూలె, భీమారావు అంబేద్కర్, ఇ. వి. రామస్వామి నాయకర్ వంటి సంస్కర్తలు చేసిన మేలు కేవలం తమ మతాభిమానాన్ని మాత్రం చాటే వారు సాధించ గలరా?

బ్రాహ్మణ కులానికి చెందిన ఒక పీఠాధిపతికి "ధర్మ" శాస్త్రాల మీద ఉండే అభిమానం "హరిజన వాడ"లో నివసించే ఒక వ్యక్తికి ఉంటుందా?

అసమానం ఒక మతానికి చెందిన వారినీ, ఒక రాజకీయ పక్షానికి చెందిన వారినీ మాత్రమే దూషిస్తూ, ద్వేషాలని రెచ్చగొట్టి నట్లయితే ఈ దేశంలో ఐకమత్య భావాలు ఎలాగ పెంపొంద గలవు?

– ఆశావాది

సుమలత సమాధానాలు

ఏ. విజయలక్ష్మికుమారి, గుంటూరు

ప్ర: హాయ్ లతా! నువ్వూ, నేనూ ఒకే కాలేజీలో చదివాం గుర్తుందా? మరి నా పెళ్ళికి ఆహ్వానిస్తే వస్తావా?

జ: ఎప్పుడు.... ఎక్కడ? ముందుగా నా కంగ్రాట్యులేషన్స్ అందుకో!

పి. నరేందర్, వరంగల్ – 2

ప్ర: మేడమ్! మన దేశంలో జనసంఖ్య ఎప్పుడు తగ్గుతుంది? మా వూళ్ళో మీ అభిమానసంఘం పెట్టాలనుకుంటున్నాము.

జ: మీ అభిమాన సంఘంలో కూడా జనసంఖ్య తగ్గాలని కోరుకుంటున్నారా?

డి. పుష్ప, హైదరాబాద్ – 29

ప్ర: నటీనటులకు సామాజిక బాధ్యత ఏమైనా వుందంటారా? మీ వంతుగా మీ రేం చేశారు?

జ: ఉడుతాభక్తిగా.... చేసింది చెప్పుకుంటే స్వోత్కర్ష అవుతుంది.... కదా?

చర్పు నాగేశ్వరరావు, పాములవలస

ప్ర: సుమలతగారూ! సినీతారలపై అభిమానం ఎక్కువై, ముఖ్యంగా విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును, మహా విలువైన కాలాన్ని వృథాచేస్తున్నారు. మరి మీరేమంటారు?

జ: ఇందుకు నేనేం చేయగలను?

కీర్తి గౌరీశంకరి, కనగానపల్లి

ప్ర: జీవితంలో తప్పు తెలుసుకుని బాగుపడదాం - అనుకున్నే సమయంలోనే అడ్డంకులు వస్తాయి. ఎందుకండీ?

జ: అది మరో పరీక్ష.

పి. బాలయ్య, భాన్సువాడ

ప్ర: కనులు మూసి తెరిచేలోగా కనిపించనిదేది?

జ: కనురెప్పల కలయిక.... కదా!

ఏ. జి. గుప్త, పవరుపేట

ప్ర: పాఠకుల ప్రశ్నలకు జవాబులివ్వడం చాలా తేలిక అనుకుంటాను....?

జ: మొదట ప్రతిదీ అలగే అనుకుంటాం. దిగేవరకు లోతు తెలియదుకదా?

పి. గంగాధర్, జగిత్యాల

ప్ర: నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. కాని నా అధైర్యము చూసి ఆమె వెనుకంజ వేసింది. దాంతో నా బతుకు ఒక సినిమా కథలా అయిపోయింది. ఇప్పుడు నేనేం చేయాలి?

జ: సినిమాలోలా ఒక శోక గీతం ఆలాపించగలరా?

బుద్ధా కనకరాజు. అంబాజీపేట

ప్ర: ఏమండీ! తనను నరుకుతారని తెలిసీ కూడా గొడ్డలి కోసం చెట్టు తన కొమ్మలోంచి కర్రను ఎందుకిస్తుంది?

జ: మనకు తెలిసీ ఎన్నికలలో నిలుచున్న వారికి ఎలా ఓటు వేస్తామో అలాగే.



బి. హెచ్. రెడ్డి, గూడూరు

ప్ర: నదులు తమ నటన తామే తాగవు. వృక్షాలు తమ ఫలాలను తామే తినవు. మరి రాజకీయవేత్తలో......?

జ: వారి ఉపదేశాలను వారే పాటించరు.

ఎన్. ప్రేమ, కశింకోట

ప్ర: తార అవడానికి అందం ముఖ్యమా? నటన ముఖ్యమా?

జ: అవకాశం సంపాదించడానికి అందం ముఖ్యం. ఆ తర్వాత స్థిరపడడానికి నటన ముఖ్యం. □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సుమలత సమాధానాలు

ప్రశ్న...

....

....

పంపినవారి పేరు...

పూర్తి చిరునామా...

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎన్. కె. ఆర్. పర్లాకిమిడి

★ జీవితంలో మరిచి పోయేది ఏది? మరచి పోరానిది ఏది?

● చేసిన ధర్మం. అందుకున్న సహాయం.

★ ఈ స్పీడు యుగానికి బ్రేకులు లేవా?

● ప్రతి యాక్సిడెంటు ఓ బ్రేకు అనుకోవాలి.

పి. ఆర్. గుంటూరు

★ పెద్దలు నిర్ణయించిన పెళ్లి చేసుకున్న వారి కంటే ప్రేమించి పెళ్లి చేసుకున్న వారే విడాకులు ఎక్కువగా తీసుకుంటున్నారు. ఎందువలన?

● మీ లెక్కలకి ఆధారం ఏమిటి?! అది చెప్పండి ముందు. వివాహం అర్థం కోల్పోయాక 'పడి' వుండక – విడివడే ధైర్యం చూపుతున్నారేమో అంటే– నమ్మవచ్చు.

రఫీ. కాశీబుగ్గ

★ కోతి నుండి పుట్టిన మానవుడు కోతి కంటే హీనంగా ప్రవర్తిస్తున్నాడు కదా. మరి కోతికిమానవునికీ తేడా ఏమిటి?

● మెదడు! అలోచించకల్గే కోతి కంటే హీనంగా ప్రవర్తించ కల మానవుడు అంటే మాటలా?!

★ రాజకీయ నాయకుల మాటలు నమ్మి బాగుపడే వారుంటారా?

● ఉంటారు...... వాళ్ల వాళ్లు!

★ బాల మురళీకృష్ణ గారి పాటలంటే మీ కిష్టమేనా?

● ఎందు కిష్టం కాదు? సినీ గేయాలు విని విని తుప్పు పట్టిన చెవులకి– ఇలాంటి పాటలే కదా విరుగుడు?

ఎన్. ఆర్. బి. హైదరాబాదు

★ ఈ కాలంలో ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మ కూడదో తెలియడం లేదు.

● మనస్సాక్షి అనేది ఒకటి వుంటుంది– అది చూపిన మార్గాన పయనించడం హాయి.

★ భార్య గుణవంతురాలైతే భర్త గొప్ప యోగ్యుడై మంచి పేరు సంపాదిస్తాడని అంటారు. నిజమేనా?

● నిజమే అయివుండవచ్చు. కాని గ్యారంటీ అని చెప్పలేం.

సి. హెచ్. ఎస్. ఆర్. సత్తెనపల్లి

★ నేడు కవులను, రచయితలను గౌరవించి పోషించే దెవరు?

● న్యాయానికి – ఆ పని ప్రజలు చేయాలి. కాని ఆ పని ప్రస్తుతం ఎవరికి వారే – చేసుకుంటూ బ్రతుకుతున్నారు. ఈ ప్రచార యుగంలో – ఎవరి బాకా వారు వూదుకుంటూ, ఎవరి అభిమానులను వాళ్ళు కూడగట్టుకుంటూ – పఖ్యం గడుపుకోవాలి. రచన వృత్తిగా స్వీకరించినవాళ్ళు – అందులోనూ కాస్తో కూస్తో ఆదర్శాల కట్టుడి పెట్టుకున్నవాళ్ళు ఎప్పుడూ ఎక్కడైనా అర్థాకలితో కాలం గడపాలి.

★ నూతన సంవత్సర శుభాకాంక్షలు. మీకు సంవత్సరానికి ఎంతమంది పాఠకులు గ్రీటింగులు పంపుతున్నారు?

● తిట్టుకుంటూ జ్ఞాపకం పెట్టుకునే నాలాంటి వారికి గ్రీటింగ్సు ఎవరు పంపుతారండీ. ఇంకా కావలిస్తే – "యీ కొత్త సంవత్సరంలోనైనా మీ బెడద తప్పుతుందా" అంటూ పల్కరిస్తారు!

★ ప్రశ్నావళిలో కె. రామలక్ష్మిగా కాక రామలక్ష్మి ఆరుద్రగా మీ పేరు వేస్తే మీ హోదా పెరుగుతుంది కదా?

● ఏమో పాపం వారి పేరు కెందుకు నేను హాని తలపెట్టడం? అందుకే రచయితగా రామలక్ష్మిగానే వుండిపోయాను.

★ ఉద్యోగాలు, పదవులు వాటిలో వున్న స్త్రీలు వారి కుటుంబానికి, సంతతికి తమ వంతు బాధ్యతను చేకూర్చుకల్గుతున్నారా?

● అవసరానికి మించి బాధ్యతలు మోస్తారు – ఉద్యోగినులు వృత్తులలో వున్న స్త్రీలు – అటు పనిచేసే చోట – యిటు యింటిలో – ఆమె కెవరూ సాయపడరు సరికదా – చిన్న అవకాశం యిచ్చినా దెప్పకుండా వుండరు అయినవాళ్ళు.

సి. క. సికింద్రాబాదు

★ మనిషికి మనిషికి ఎంత దూరం అంటారు కవులు. ఎంతవరకు నిజం?

● చాలా నిజం. ఒకే పంచన వుండే ఇద్దరే – మానసికంగా వేల మైళ్ళ దూరంలో బ్రతికేస్తూండడం చూడలేదా?

★ ఆరుద్రగారికి యిటీవల అవార్డు వచ్చింది. వివరిస్తారా?

● కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డు అది. అంతా యిప్పుడా వచ్చింది? అని ముక్కుమీద వేలేసుకుంటున్నారు. మాలతి, సీతాదేవి వంటి వారైతే – అకాడమీ తనకి తాను యిచ్చుకుంది బహుమతి అన్నారు. కొందరైతే – ఇది రెండోసారి వచ్చిందను కుంటున్నారు...... పెద్దవారి కెప్పుడిస్తే నేమిటి? యిప్పుడిచ్చారు అనుకున్నా న్నేను.

★ 1–7–88న మీ రిచ్చిన జవాబు నా మనస్సుకి మిమ్మల్ని మరింత దగ్గిరచేసింది......

● భద్రం! అతి దగ్గర ఎప్పుడూ అతి లో కువకి దారి తీసే ప్రమాదం వుంటుంది.!


ఎస్. ఎల్. విజయవాడ

★ అక్కయ్యా! మనిషికి తృప్తి అనేది ఎప్పుడు లభిస్తుంది?

● తృప్తి – మనిషి ఎంత దగ్గిరో అంత దూరం – నాణేనికి రెండువక్కలా ముఖం ముఖం చూసుకోడం – అసంభవం.

★ మీరు టి. వి. లో సీరియల్ చూస్తున్నారా?

● నేను చూడను. వార్తలు వింటాను. అవీ మనం ముందురోజో, ఆరోజే ఉదయమో – మనం చదివేసినవే వుండి విసిగిస్తాయి! తమిళ నాటకాలు చూస్తాను. పద్మిమంద్రమ్ చర్చలు వింటాను. సంగీత కచేరీలు, క్లాసికల్ నాట్యాలు చూస్తాను. అంతే. □



సీరియల్

ఆదర్శాలు - అనుభవాలు

హరికిషన్

(గత సంచిక తరువాయి)

చెంపదెబ్బ

ప్రతి సమస్యకూ ఏదో పరిష్కారం మానవుడి మనస్సులో కలిగినా ఆచరణలో ఎట్లా పెట్టాలి, అనేది మరో సమస్య. థీరీకి, ప్రాక్టికల్‌కీ చాలా తేడా కనిపించినట్లే సమస్యకూ, సొల్యూషన్‌కూ పొంతన కుదరదు.

ముఖ్యంగా మూడు ప్రధాన సమస్యలు జగదీష్ మనస్సులో, మస్తిష్కంలోకి ప్రవేసించి వేధిస్తున్నయ్యి. మొదటిది తల్లీ, చెల్లిలూ కూడా తన చర్యల్ని ఇష్టపడటం లేదు, విముఖులుగానే ఉన్నారు. అడబ్బిచ్చిన వ్యక్తి ఎవరు? రెండోది సావిత్రి సమస్య ఏమిటి? సావిత్రి తనని ప్రేమిస్తున్నదా? ఆరోజు రాత్రి అభిలాష్ కారులో వెనక్కువచ్చి సావిత్రి అని వెళ్ళిపోయాడు, దాని అర్థం. మూడో సమస్య, తన పార్టీయందు ప్రజలకు నమ్మకం కలగాలి. సహాయ కార్య క్రమాలు జరపాలి. చాలావరకూ వ్యక్తిగత సమస్యల్ని చేపడితే, తను స్వార్థపరుడనే అభిప్రాయం ఏర్పడుతుందా! వ్యక్తిగత సమస్యలే సాంఘిక సమస్య అయినప్పుడు ముందుగా ఒక వ్యక్తి గత సమస్యనే తీసుకుంటే?

తన పార్టీయందు అభిమానం ఉంచి నలుగురు యువకులు తనకు సహాయ కారులుగా ఉండేందుకు ముందుకు వచ్చారు. ఆ నలుగురూ వర్మ బ్యాంక్‌లో క్లార్కు, రెండో అతను శాండిల్య రైల్వేలో ఉద్యోగం, మూడో వ్యక్తి రంజిత్. అతను పొగాకు వ్యాపారి. నాలుగో వ్యక్తి ఒక బి. ఇడి టీచరు, పేరు అవినాష్. ఈ నలుగురూ మధ్య తరగతి కుటుంబీకులు. కుటుంబ జీవితాల్లో సుఖ సంతోషాలను అనుభవిస్తున్నవారు, మానవసేవే మాధవ సేవగా భావించిన వారు, అందరూ ముప్పై అయిదేళ్ళ లోపు వారు. పార్టీకి తాముగా ఆర్థిక సహాయం చెయ్యలేకపోయినా, తమ పరపతిని ఉపయోగించి కొద్దిపాటి విరాళాలు వసూలు చేయగల సమర్థులు.

ఆరోజు సాయంత్రం ఆరు గంటలకు నలుగురూ మళ్ళీ సమావేశం అయ్యారు. పరిస్థితుల్ని స్థూలంగా చర్చించారు. చెయ్యవలసిన కార్యక్రమాల్ని నిర్ణయించుకున్నారు. ఆడవారి సమస్యలు ఆడవారికే బాగా తెల్సినా తీర్చవలసింది మగవారే. సమస్య జటిలమైతే పరిష్కారం కూడా కష్టసాధ్యమే అవుతుంది. అంతవరకూ రాకుండా చూడటం తమకు సాధ్యం అవుతుందా?

ఆరోజున శర్వాణి రానేలేదు. ఆ మర్నాడు ఉదయం పది గంటలకు వచ్చింది. జగదీష్‌కు నమస్కరించి కూర్చున్నది.

"బ్రదర్, ఏదో ఇన్‌స్పిరేషన్‌తో, సమస్యల్ని పరిష్కరించటానికి ప్రయత్నిద్దామనే ధ్యేయంతో ఈ "కలిమిలేములు" పార్టీ స్థాపించాం. కాని సమస్య మీదే అయినప్పుడు ఇల్లు చక్కదిద్దుకోవాలి, అవునా" అన్నది శర్వాణి.

"తప్పకుండా" సమస్య చెప్పింది శర్వాణి. నవ్వి వూరుకున్నాడు.

అదే సమయంలో పదిమంది వ్యక్తులు "కలిమిలేముల పార్టీ" జిందాబాద్, "కలిమిలేముల పార్టీ" వర్థిల్లాలి అంటూ ఒక జండా పుచ్చుకుని వచ్చారు. ఎదురేగి వాళ్ళకు నమస్కరించి అందర్నీ కూర్చోబెట్టాడు జగదీష్. అందరూ కొత్తవారు, కాస్త పల్లెటూరి వాళ్ళలానే కనిపించారు.

"చెప్పండి" అన్నాడు జగదీష్.

"మీది పౌరాణిక సంస్థా, సాంఘిక నాటకాల్లో మాదిరా, ముందు చెప్పండి" అందులో కాస్త చదువుకున్నవాడు అన్నాడు.

అర్థంకాక క్షణం చూసి, "మాది బీద, గొప్పవారి మేలు కలయికల పార్టీ, ఆధ్యాత్మిక సంస్థా, అనేనా మీ ఉద్దేశ్యం."

"ఔ, ఔ, అదే పురాణాలూ, అరికదలూ...."

"అదేంకాదు, రాజకీయాలకు తావులేని ప్రజాహిత కార్యక్రమాలూ, ప్రజాసేవా కార్యక్రమాలు చేపడుతుంది మా పార్టీ. మీ ఊరికి మేం చెయ్యవలసిన సహాయం ఏదో చెప్పండి."

వాళ్ళు ఒక్క నిమిషం ఒకరి నొకరు సంప్రదించుకుని "మా ఊరి రోడ్డు పక్కన బస్సు ఆగేసోట బస్సు సెల్టరు కావాలి, ఎండాకాలం, వానాకాలం అల్లాడిపోతున్నాం, చోటిత్తాం, సిమెంటు రేకులున్నయ్యి ఇత్తాం, కట్టుడు పూర్తి సెయ్యండి" అన్నారు.

అంతా అర్థం చేసుకున్నాడు, ఇదొక చక్కని ప్రజాసేవా కార్యక్రమం, పదిమందికే పని కొచ్చేది, కాని డబ్బు? ఖర్చు ఎంతవుతుందో, అయినాసరే. సరే నన్నాడు జగదీష్, ఎల్లుండి వచ్చి స్థళం చూస్తానన్నాడు. వాళ్ళు సంతోషంతో వెళ్ళిపోయారు.

ఆ సాయంత్రం సభ్యులందరితోనూ సంప్రదించాడు. వాళ్ళూ సరే నన్నారు. ఆ రోజున ఆ ఊరు వెళ్ళి చూసొచ్చారు. దాదాపు నాలుగు వేలకు పైగానే అయ్యేటట్లున్నది.

ఈ వార్తను శర్వాణి వెళ్ళి సత్యభామతో చెప్పింది. తండ్రితో చెప్పింది సత్యభామ.

"సత్యా, భగవంతుడు కరుణామయుడు. ఆయన లీలలు మనబోటి పామరులకు అర్థం కావు. సిరి, సంపద, చక్కని శీలవతి, గుణవతి అయిన భార్యనూ ఇచ్చాడు. తెలివితేటలూ - సద్గుణాలు కల సత్యభామను ప్రసాదించాడు. పదేళ్ళ కొడుకు పోయాడనే తపనతో, మనోవేదనతో, మీ అమ్మ కన్ను మూసింది. నిన్నొక అయ్య చేతుల్లో పెట్టి ఈ వ్యాపార బాధ్యతనూ వప్పగిద్దామనుకున్నాను. నువ్వేమో...."

తండ్రి మాటను మధ్యలోనే అడ్డుకున్నది సత్య. "పరిస్థితీ, మీ మనోవేదనా నాకూ బాగానే తెలుసు నాన్నగారూ, భౌతిక విషయాలు, ఆదర్శాలూ మాటల్లో అందరూ చెప్పగలరు. కావలసింది ఆచరణ. ఒక్క కూతుర్ని, ఇంత డబ్బూ, ఆస్తి ఉన్నది. అల్లుణ్ణి తెచ్చుకుని బాధ్యతను వప్పగించాలనుకున్న మీ కోరిక చాలా సహజమైనదే. మీ సంపద, అదృష్టం ఒక్క వ్యక్తి పరమే చెయ్యటం నాకు ఇష్టం

జరిగిన కథ-9 జగదాంబకు దూరపు బంధువు అయిన హరిబాబు శ్రీవిద్యను పెళ్ళి చేసుకుంటానంటాడు. తర్వాత ఆయన నిజ స్వరూపం తెలిసిపోతుంది. ఉద్యోగం రాని నిరాశలో పార్టీ పెడదామనుకుంటాడు జగదీష్. సావిత్రి చేస్తానన్న సహాయాన్ని నిరాకరిస్తాడు. సర్టిఫికెట్లు తాకట్టు పెట్టుకుని డబ్బు ఇమ్మని సత్యభామ తండ్రిని అడుగుతాడు. జగదీష్ పార్టీ ప్రారంభం విజయవంతంగానే జరుగుతుంది. జగదాంబ, శ్రీవిద్య జగదీష్ సహాయం అవసరం లేదంటారు. జగదీష్ సావిత్రికి సాయం చేయడానికి వెళ్తాడు.

లేదు. జన్మాంతర సంస్కారం, దాన ధర్మాలయందు ఆసక్తి ఉండటం అందుకు పూనుకోటంలో నే నాకు ఆసక్తి ఉన్నది అందుకు తగినవాడు జగదీష్. ఇక మిగతా కథను మీ మనోనేత్రంతో. నా వెండి మనస్సుపై చూడుడు' అన్నది. ఆయన చిరునవ్వుతో చూసి ఏదో అనాలనుకుని ఏమి అనలేకపోయాడు. ఈ తండ్రీ, కూతురూ సంభాషణ శార్వాణీ విన్నది సత్యభామ, శార్వాణి మళ్ళీ వచ్చి ఇవతల గదిలో కూర్చున్నారు

"సత్యాదేవీ, అంగబలం, అర్ధబలం అన్నట్టుగా ధనబలం, మనోబలం నీ కున్నయ్యి నువ్వు జగదీష్‌ని ప్రేమిస్తున్నావుకదూ" అన్నది శార్వాణి

క్షణం ఆలోచించింది సత్యభామ

"ప్రేమ, కామం ఇవి మనిషిలో చాలా సహజమైన కోరికలు. మగవాడు ఆడదాన్ని ప్రేమించక, ఆడది మగవాణ్ని ప్రేమించక జడ పదార్థంలా మిగిలిపోలేరు. లవ్ ఈజ్ నాచురల్ బట్ లస్ట్ ఈజ్ డిజైర్, నా కు అతనిమీద ప్రేమ, సానుభూతి ఉన్నయ్యి. నువ్వూహించిన కోరిక మాత్రం లేదు"

శార్వాణి ఆలోచనలు ఇంకాస్త ముందుకు వెళ్ళినయ్యి సత్య మనస్సు సంపూర్ణంగా తెల్సుకోవాలి. అది అవసరం



ఆడపిల్లలు - అనుభవాలు

"మనస్సులో, అంతర్యంలో ఏ కోరికా లేకుండానే జగదీష్‌కు సహాయం చేస్తున్నావా, ప్రేమలో గల తియ్యదనం, స్వార్థపూరితమైనదే కాని కేవలం షరబత్‌లా తాగేసి మనస్సనే గ్లాసును ఎవ్వరూ కింద పెట్టరు"

నవ్వింది సత్య. ఇంట్లోకి వెళ్ళి అయిదువేలూ తెచ్చి ఇచ్చింది

"చూడు శార్వాణీ, మనిషిలో ఉత్పన్నమయ్యే విషయ పరిజ్ఞానానికీ, మన ఎదట మనం చూస్తున్న బహిర్గత వాతావరణానికీ సంబంధం ఉన్నదంటాను నీ అభిప్రాయం"

"తప్పకుండా ఉన్నది. యువతీ యువకుల మధ్య ఉన్న ఈ బహిర్గత వాతావరణమే ఇష్టత. దొంగకూ, వ్యభిచారికీ, రాజకీయవేత్తకూ, అధికారికీ, భార్యకూ భర్తకూ ఈ అందరిలో ఉండే విషయ పరిజ్ఞానానికీ, యువతలో ఉండే విషయ పరిజ్ఞానానికీ ఎంతో తేడా ఉన్నది. మనకున్న జ్ఞానేంద్రియాలే ఈ బహిర్గత వాతావరణాన్ని స్పందింప చేస్తాయి. అదే ప్రేమ. నువ్వు జగదీష్‌ని ప్రేమిస్తున్నాను అని ఒప్పుకోకపోయినా, నా అభిప్రాయం తియ్యని నిజం" డబ్బును బ్యాగ్‌లో పెట్టుకున్నది

సత్యకు కోపం వచ్చింది.

"నువ్వెవరివి శార్వాణీ" ప్రశ్న అర్థం కాలేదు.

"యవ్వన సౌభాగ్యాన్నీ, పురుష స్పర్శనూ కొన్నాళ్ళు అనుభవించిన దానివి. ఆ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కోరికను చంపుకోలేక వాతావరణం మార్పు కోసం, మనశ్శాంతి కోసం, నూతన చైతన్యం కోసం, నీ మనుగడ కోసం, జగదీష్ పార్టీలో చేరావు. నువ్వూ నేనూ కూడా ఆడవాళ్ళం, నీలో ఉన్న స్త్రీత్వం నిన్ను రెచ్చగొడితే నువ్వేదయినా తప్పు చేస్తే అందరూ నిన్ను దుయ్యబడతారు.

అదే తప్పు నేను చేస్తే? నేను అతన్ని ప్రేమించాను, పెళ్ళి చేసుకుంటాను, అని నా తప్పుని కాపాడుకోవచ్చు. అట్లాగే మనకున్న అనుభవంతో పోల్చి చూసినప్పుడు ఆ వాతావరణానికీ, మనకూ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. ఇంకా చాలా ఉపమానాలు చెప్పగలను. అతనిలో ఉన్న మానవత్వానికి ఊపిరపోసి, అతన్ని ఉన్నత స్థాయికి తీసుకురావాలనేదే నా ఆశయం" అన్నది సత్య. శార్వాణి సత్యకు నమస్కరించి వెళ్ళిపోయింది.

జరిగిన సంభాషణ అంతా చెప్పి జగదీష్‌కు డబ్బు ఇచ్చింది శార్వాణి.

"సిస్టర్ శార్వాణీ! ఆలోచనల్లో, అభిప్రాయాల్లో భేదాలున్నంత మాత్రాన, అనుమానాలకు ఆస్కారం ఉంటుంది గాని, ఆచరణలో ఎన్నడూ వక్రమార్గం ఉండదు" అన్నాడు జగదీష్.

మరో పది రోజుల్లోనే బస్ షెల్టర్ నిర్మాణం పూర్తయింది. ప్రారంభోత్సవానికి ఆ ఊరి ప్రజలంతా వచ్చారు ఊరి పెద్ద అధ్యక్షతన సభ జరిగింది. ఆ సభకు పార్టీ అధినేత జగదీష్, శార్వాణీ, ఇంకా ఇతర సభ్యులూ వచ్చారు సభలోని వక్తలు జగదీష్ చొరవకూ, కార్యదీక్షతకూ సహృదయతకూ ప్రశంసించారు. జగదీష్ మాట్లాడాడు.

"సభ్యులందరికీ నమస్కారాలు. ఈ "కలిమిలేములు పార్టీ" రాజకీయపార్టీ కాదనీ, ప్రజాహిత, సాంఘికావసర కార్యక్రమాల్నే చేపడుతుందనీ ఆ రోజునే చెప్పాను. దీక్ష, పట్టుదల ఉన్నా డబ్బు లేనిదే ఏ కార్యక్రమం జరగదు. డబ్బు గలవారు తమ పరిస్థితి ననుసరించి దానధర్మాలు చెయ్యకపోతే, సమాజంలో అతనొక పెద్ద దొంగ. అధికార వికేంద్రీకరణ, సంపద వికేంద్రీకరణ, సోషలిస్టిక్ ప్యాట్రన్ ఆఫ్ సొసైటీ, ఇటువంటి రాజకీయ పురుగుల వ్యాఖ్యానాలు మా సంస్థకు అక్కర్లేదు. మాసంస్థకు మేమందరం ఉత్సవ విగ్రహాలలాంటి వాళ్ళం ప్రతి విషయంలోనూ మా వెనుక ఉండి మాకు భయం లేదని మా వెన్ను చరుస్తూ, మమ్మల్ని ఇటువంటి కార్యక్రమాల్ని చేపట్టమని ప్రోత్సహించే దేవత ఒకరున్నారు, ఆ దేవతకు ధన్యవాదాలు చెప్పుకుంటున్నాము. ఆ దేవతకు మనసారా నమస్కరిస్తున్నాను. పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని ఆ పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను.'

కార్టూనిస్టులకు సూచనలు !

- ★ కార్టూన్‌లను మంచి డ్రాయింగు కాగితంమీద ఇండియన్ యింకుతో గీసి పంపాలి.
- ★ ప్రతీ కార్టూన్ వెనుక కార్టూనిస్టు పేరు, చిరునామా ఉండాలి.
- ★ వ్యంగ్య చిత్రాలు ప్రస్ఫుటంగా సాధ్యమైనంతవరకూ వాటిపై 'వ్యాఖ్య' చదవటానికి ముందే నవ్వించేవిగా అర్థవంతంగా వుండాలి !
- ★ వ్యాఖ్య **చిన్నదిగా, క్లుప్తంగా** వుండాలి. అక్షరాలు కుదురుగా మొదటిసారి చదివినప్పుడే అర్థం అవ్వాలి ! కార్టూన్ మీదే పేరూ, వూరూ అన్నీ రాస్తే అవి తిరస్కరింపబడే అవకాశాలుంటాయి.
- ★ సొంత చిరునామాగల తపాలా బిళ్లలు అంటించిన కవరుగల కార్టూన్‌లను త్రిప్పి పంపడం జరుగుతుంది. దారిలో పోయేవాటికి మా బాధ్యత లేదు.
- ★ ఎన్నుకొన్న కార్టూన్‌లలో అన్నీగాక కొన్ని మాత్రమే ఒక్కోసారి వేసుకోడం జరుగుతుంది. పరిశీలనకు ఐదారు వారాలు పట్టవచ్చు.
- ★ పండుగల కార్టూన్‌లు — బాగా ముందుగా వాటి కవరుమీద ఆ "ప్రత్యేక" సందర్భాన్ని పేర్కొంటూ పంపడం అవసరం.
- ★ రంగుల కార్టూన్‌లు, పెన్సిలు బొమ్మలు, తెల్లకాగితంమీద వేసిన బొమ్మలు పంపవద్దని మనవి.
- ★ మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కార్టూన్‌లు అందజేసేవారు కూడా స్వంత చిరునామాగల స్టాంపులతికించిన కవరు జతచేయాలి. కాపీ కార్టూన్‌లు పంపరాదు.

ఆ దేవత ఎవరో ఆ ప్రజానీకానికి అర్థం కాలేదు. "ఎవరా దేవత" అని ప్రశ్నించారు.

"ఆ దేవత కుమారి సత్యభామ" అన్నాడు జగదీష్.

"ఎవరా కుమారి సత్యభామ" అని మళ్ళీ అడిగారు ఎవరో.

ఓ చిన్న కారు, ఫియట్, దుమ్ము రేపుకుంటూ వచ్చి ఆగింది. అందరూ ఆవిడ అందులో ఉన్నదేమోనని చూశారు. డోర్ తీసుకుని దిగాడు అభిలాష్. చక్కగా, నీట్‌గా, స్టైలిష్‌గా, ట్రిమ్‌గా ఉన్నాడు అందరూ అప్రయత్నంగానే అతనికి నమస్కరించారు. చిరునవ్వులు చిందిస్తూ అందరికీ ప్రతి నమస్కారం చేసి, అధ్యక్ష స్థానపు కుర్చీ లాక్కుని కూర్చున్నాడు. ఈ చర్య ఎవరికీ అర్థం కాలేదు. జగదీష్ వైపు కొరకొరలాడుతూ చూసేడు. మరోసారి అందరికీ నమస్కరించి, లేచి నిల్చుని "మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్, ఈ "కలిమిలేముల పార్టీ" అనేది ఈ జగదీష్ జీవన్నాటకంలో ఒక తురుపు ముక్క. ఆ సత్యభామ చక్కని చుక్క, చదువుకున్నది, కలవారి ఏకైక పుత్రిక. తండ్రి బాగా డబ్బూ, ఆస్తీ, వ్యాపారమూ ఉన్నవాడు. మరులుగొలిపి మత్తెక్కించి, ఆ పిల్లను భయపెట్టి వేలకొద్దీ డబ్బును రాబట్టి, తను స్వాహా చేస్తూ, కపట నాటక కన్నీటి సూత్రధారి మాదిరిగా ఈ కక్కుర్తి పార్టీ పెట్టి, ఈ వారాలు చేసుకుని చదువుకున్న బికారి, పార్టీ అధినేతగా చలామణి అవుతున్నాడు. ఈ బస్ షెల్టర్‌కు ఖర్చు పెట్టింది నాలుగున్నర వేలు, కైంకర్యం చేసింది పదివేలు. మీ అందరి కళ్ళముందూ ఇంతటి నాటకం ఆడిన ఈ దాత, ఈ వితరణశీలి, ఈ దయార్ద్ర హృదయుడు, తన కన్న తల్లికీ, ఆ కన్న తల్లి రక్తాన్ని పంచుకు పుట్టిన తోబుట్టువు శ్రీవిద్యనీ, ఓ ప్లీడరుగారింట్లో వంట చేసుకుని బ్రతకమని, నిర్దయగా నెట్టివేశాడు.

ఈ శర్వాణితో కులుకుతూ తిరిగే ఈ త్రాష్టుడినా మీరు నమ్మింది. నే చెప్పింది నిజమో కాదో తెల్సుకోవలసిన బాధ్యత మీది. అందరికీ నమస్కారం" అని కుర్చీలోనుంచీ ఇవతలకు వచ్చాడు అభిలాష్. అందరూ అప్రతిభులయినారు. ఇదేమిటో ఎవరికీ అంతు పట్టనే లేదు. "మిస్టర్ అభిలాష్" అన్నది శర్వాణి. అటు చూసేరు అందరూ

"ఈ సంస్థ అధ్యక్షుడు కపట నాటక కన్నీటి సూత్రధారి. నాతో కులుకుతున్నాడు. ఈ జగదీష్, వేలు వసూలు చేసి వందలు మాత్రం ఖర్చు పెడుతున్నాడు. అదేనా నీ బాధ" అన్నది.

"బాధ కాదు, యదార్థం. సత్యం, నిజం" కటువుగా అన్నాడు అభిలాష్.

"ఈ సత్యంలో, నిజంలో, యదార్థంలో నీకు ఉన్న, నువ్వు కావాలనుకున్న సంబంధం ఏమిటో"

"యదార్థాన్ని వీరందరికీ చెప్పవలసిన నైతిక బాధ్యత నాకున్నది"

"నువ్వు చెప్పేదే యదార్థం అయినప్పుడు ఇంతమందిలో నేను చెయ్యబోయేది కంటికి కనిపించే యదార్థం అవునా"

"అవును"

"నాతో జగదీష్ కులుకుతున్నాడు, ఇది నువ్వు చెపుతున్న విషయం"

"అవును, అవును, అవును"

"నేను ఇంతమందికీ నిజాన్ని చక్కగా చూపిస్తాను. ఒప్పుకుంటావా"

"తప్పకుండా నిజాన్ని ఒప్పుకుంటాను"

జన సందోహానికి ఏమీ అర్థం కాలేదు. ఉత్కంఠతతో చూస్తున్నారు.

అభిలాష్ రెండు దవడలూ నాలుగుసార్లు వాయించింది శర్వాణి. అదిరిపోయాడు. చెంపలు రాచుకున్నాడు. విస్తుపోయాడు.

"మిస్టర్ అభిలాష్, నువ్వు చెప్పిన అన్ని విషయాలూ సర్వాబద్ధాలు. నేనునిన్ను కొట్టింది యదార్థం, ఇక ఈ యదార్థాన్ని అందరూ చూశారు. ఇక వెళ్ళు" అన్నది శర్వాణి. ఆ కళ్ళల్లో చింత నిప్పులు, ఆ గుండెల్లో ఆరని జ్వాల, ఆ మనస్సులో తీరని ఆవేదన. ఎవ్వరూ మాట్లాడలేదు. చెంపలు రాచుకుంటూ కార్లో వెళ్ళిపోయాడు అభిలాష్.

"అతను అన్ని మాటలు అంటున్నా మీరు మాట్లాడరేం" జగదీష్‌ని అడిగారొకరు.

రచయిత జవాబులు



ప్రఖ్యాత రచయిత శ్రీ హరికిషన్ తమ సీరియల్ నవల "ఆడపిల్లలు – అనుభవాలు"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు. ఈ అవకాశాన్ని వినియోగించుకో దలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ- 520003 అనే చిరునామాకి పంపవచ్చును. వాటిలో రచయిత ఎంపిక చేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారం వారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము. ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపిక చేసిన ప్రశ్నని పంపిన వారికి ఆయన రాసిన నవలలలో ఒక దానిని బహుమతిగా అంద జేయటం జరుగుతుంది. పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము.

–సం.

"అబద్ధం ఎప్పుడూ పద్మవ్యూహం లాంటిది. ఎంతో చొరవగా వేగంగా ప్రయాణం చేస్తుంది. ఆ వ్యూహంలో చొరబడి దూసుకుపోతున్నానని ప్రగల్భాలు పలికేవాడు దురభిమన్యుడు. తిరిగి వచ్చేలోగానే అబద్ధం మరణిస్తుంది" అన్నాడు జగదీష్

"వీరు...." తటపటాయిస్తూ శర్వాణి వైపు చూసేడు గ్రామ పెద్ద. ఈ సంస్థలో ఏదో దోషం, నేరం ఉన్నదని ఆయన అనుమానం.

"శర్వాణి నివురుగప్పిన నిప్పు. మగవాని చేతిలో దెబ్బ తిన్న యువతి అయినా బలహీనురాలు కాదు, ఆవిడ వ్యక్తిత్వం ముందు ముందు కొంతమందికయినా తెలుస్తుంది" అన్నాడు జగదీష్. శర్వాణి కళ్ళలో జ్యోతులు వెలిగాయి.

"జగదీష్‌గారూ! రివాల్వర్‌నే పేల్చటం చాలా తేలిక. కాని ఆ బుల్లెట్ దెబ్బ తిన్న అభాగ్యుడి మరణ వేదన ఆ రివాల్వర్‌కి ఏం తెలుస్తుంది. మాక్కావల్సింది మంచి మనస్సుగల వ్యక్తుల సహాయం గాని, వ్యక్తిగత విషయాలు కాదు, ఇక అందరం శలవు తీసుకుందాం" అన్నాడు గ్రామపెద్ద.

అందరివద్దా శలవు తీసుకుని జగదీష్, శర్వాణీ పర్ణశాలకు వచ్చేశారు. ఆ రాత్రి భోజనం అయింతరవాత శర్వాణి రోజూలా ఇంటికి వెళ్ళలేదు. కారణం అడిగాడు జగదీష్.

"అన్నయ్యా, ఈరోజు నుంచీ ఈ చెల్లెలు కూడా నీతో పాటే ఈ పర్ణశాలలో ఉంటుంది. అన్నకు అండగా ఉన్నప్పుడు ఎన్ని అభాండాలు, ఎందరు నాగురించి మాట్లాడినా నేను భయపడేది లేదు, నన్ను మరోసారి ఆశీర్వదించు" అశ్రునయనాలతో అర్థించింది శర్వాణి. (ఇంకా ఉంది)

పెళ్ళాం తప్పిపోయింది

-ఉత్పల వరదరాజా

పెళ్ళాం అనే శాల్తీని కలిగివుండటంలో ఎంత యిబ్బంది వుందో పార్వతీశానికి పెళ్ళాం పోయాక తెలియటం విశేషం. పెళ్ళాన్ని చూసినపుడల్లా అతనికి రైల్వే గూడ్సు వాగెను గుర్తుకు వస్తుంది. దీనికి కారణాలు రెండు. ఒకటి అతను అందులో పని చేయటం, రెండు గూడ్సు వాగెనుకు విసుగుండదు పెళ్ళానికీ విసుగుండదు.

సరే- యింతకీ పార్వతీశానికి వచ్చిన కష్టం ఏమిటి?

గత సాయంకాలం తను ఆఫీసు నుండి వచ్చేసరికి తను అగ్నిసాక్షిగా పెళ్ళాడిన వారిజాక్షి అంతర్ధానం కావటం జరిగింది.

రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో పోలో మంటూ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి శోకరాగంతో ఒక రిపోర్టు యిచ్చాడు.

అక్కడ నుండే అసలు కథ ప్రారంభమయింది.

ఇనస్పెక్టర్ లక్ష్మీవరం సంతలో షికారు తిరిగే ఆబోతు తమ్ముడులా వున్నాడు. వివరాలన్ని తాపీగావిని బంగారపు బ్రాండ్ సిగరెట్టు వెలిగించి

"నీకు పెళ్ళి అయి ఎంత కాలమయింది?" అడిగాడు.

"ఆరేళ్ళయిందండి"

"నీభార్య కట్నం ఎంత తెచ్చింది?"

"అవి పర్సనల్ విషయాలు.. మీకెందుకు చెప్పాలి?"

"యు ఆర్ అండర్ అరెస్టు" ఇనస్పెక్టర్ ఘర్జించటంతో పార్వతీశం ప్రాణాలు పేలిపోయాయి.

'ఎ...ఎ.... ఎందుకు?' కంగారుగా అడిగాడు.

"ఎందుకేమిటోయ్ నీవు వరకట్నం కొరకు నీ భార్యను మర్డర్... హత్య చేశావ్" ఇనస్పెక్టర్ అనటంతో గతుక్కుమన్న పార్వతీశం "శ్రీరామచంద్ర ప్రభో యిదేం పీడండి బాబు. నా పెళ్ళాం కనిపించడంలేదని నేను అఘోరిస్తుంటే దిక్కుమాలిన అభియోగం నా నెత్తిన అభిషేకిస్తారే!"

"నోర్ముయ్.... అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పు. నీ భార్య వయస్సు"

"యిప్పుడా? పెళ్ళి అయినప్పుడా?"

"యిప్పుడు"

"యిరవై మూడున్నర సంవత్సరాలండి"

'అయితే నీవు ఖచ్చితంగా వరకట్నం గురించి చంపి వుంటావు

"అయ్యో! ఆమె మా మేనమామకూతుర్నండి. పైసా కట్నం పుచ్చుకోలేదు

'సరె రెండో పాయింట్‌కి వస్తున్నా'.

"రాండి".

"మీ ఆవిడ తరచు వీధిలో నిలబడి పరాయి మగాళ్ళను చూస్తుంటుందా?"

'ఛ... ఛ... పెద్ద అపభ్రంశం మాటలు అంటున్నారు. ఇనస్పెక్టర్ దగ్గరమార్వాడీలా పొయ్యి ముందు కూర్చోవటం తప్ప వీధి బాగోతాలు తెలియవండి.'

"నీ భార్యను ప్రేమిస్తున్నావా,

"యిదేం ప్రశ్న మహాప్రభూ..... ఎక్కడయినా పెళ్ళాంతో ఎంచక్కా కాపురం చేస్తుంటారు గాని ప్రేమిస్తారటండి".

"సరె.... నీ భార్య – అందంగా వుంటుందా?"

"వుండదండి".

"వుండదా?"

"వుండదండి"

"మరెందుకు పెళ్ళి చేసుకున్నావ్?"

'లెక్క తప్పింది లెండి. పెళ్ళితో పెళ్ళాం వస్తుంది అనుకున్నాను గాని, అందంగా వుండాలనుకో లేదండి. అసలు యీ పెళ్ళాం వల్ల లాభమా? నష్టమా? అని నిన్న రాత్రి కూడా ఆలోచించాను ఆమధ్య వాళ్ళ అమ్మ నాన్నతో తిరుణాలకి వెళ్ళి తాపీగా తల నీలాలు యిచ్చి వచ్చింది. ఆ మనోహర రూపం చూసి ఆరురోజులు మంచం ఎక్కాను."

"అయితే నీ భార్య అందంగా వుండదు?

అందుకే నీ భార్యను కాదని పరాయి ఆడదానితో శృంగారం వెలిగిస్తూ మర్డర్ చేశావ్"

"మర్డరా?"

"యస్ ఫస్ట్ డిగ్రీ మర్డర్"

"యిదేం ఖర్మండి పోలీసు వారూ! నా పెళ్ళాం కనిపించ లేదని నేను మొరపెట్టు కుంటానికి వస్తే నామీద మర్డర్ నేరం వేస్తున్నారు."

"దేశం ఎలావుంది?"

"మబ్బు పట్టివుంది".

"కాదు. రోజుకో వరకట్న మరణం, క్షణానికి ఒక ఆత్మహత్య, నిమిషానికో మానభంగం. సో.... యీ దారుణాలలో ఎవరు హంతకులు? మనసు పాడయి పోయి బుర్ర తిరిగి పోతోంది."

"తిరగ నివ్వకండి... మీ బుర్రతో మీకు చాలా పనుంది"

"అవును" వులిక్కిపడి "ఏమిటి"? నన్నే కాకా పడుతున్నావ్.... కమ్‌టుద పాయింట్. మీ ఆవిడ, నీవు ఎందుకు పోట్లాడు కున్నారు".

"లేదండి.... మా ఆవిడతో నేను పోట్లాడలేదండి"

"బుద్ధిమంతుడివా?"

"అంతే-అనుకుంటారు.... సార్ భగవంతుడి సాక్షిగా యీ పోలీస్ స్టేషన్ మీద ప్రమాణం చేసి చెపుతున్నాను. నా భార్య కనిపించటం లేదండి."

"నిన్ను లాకప్‌లో వేసి నాలుగు వుతికితే అదేకనిపిస్తుంది".

"ఆఁ"

"ఆఁ.... ఒక సారి గొర్రెలగోకవరంలో యిలాంటి కేసే జరిగింది. నీలాంటి వాడు తన భార్యను మర్డర్ చేసి గోనె సంచిలో పెట్టి 'నా పెళ్ళాం మాయమయింది' అంటూ రిపోర్టు యిచ్చాడు. నా దర్యాప్తులో తేలిపోయింది..."

"మా యింట్లో గోనె సంచులు లేవండి".

"చూడు మిస్టర్ పార్వతీశం నీవు నీ భార్యను దారుణంగా మర్డర్ చేశావ్! యీ విషయంలో మేము నిజాలు తెలుసుకోవాలి. అలా తెలుసుకోవాలంటే నీవు అరెస్టు కావాలి. అంటే మేము నిన్ను తాత్కాలికంగా లాకప్‌లో పికప్ చేయాలి".

"నా మాట వినండి".

"వినను... ఓయ్ త్రీనాట్ ఫోర్".

"నేను ఫోర్ నాట్ త్రీ సార్" అన్నాడు హాజరయిన కానిస్టేబుల్.

"యితన్ని లాకప్‌లో వేసి అడ్రసు తీసుకో" అన్నాడు తాపీగా.

"యస్ సర్"

ఫోర్ నాట్ త్రీ బలవంతంగా లాకప్ లోకి తోస్తూ వుంటే చెట్టంత కోలాహలం చేశాడు పార్వతీశం "అయ్యా పోలీసు వారూ. నా మాట వినండి.... నా భార్యను నేనేం చేయలేదండి.... కనిపించలేదండి అంతే...."

"మిస్టర్ పార్వతీశం..... నీవు నోరు మూసుకొని లాకప్‌లో పడుండు కాగల కార్యం గంధర్వులు చూస్తారు."

"వారెవరు?"

"మేమే" చిద్విలాసంగా నవ్వాడు యస్. ఐ.

* * * * *

ఆ అరుపుతో అదిరిపోయాడు ఇనస్పెక్టర్.

తటాలున కుర్చీలో నుండి లేచాడు. అదే సమయంలో బయట నుండి లోపలకు విసిరినట్టు

లోపల పడ్డాడు ఫోర్ నాట్ త్రీ కానిస్టేబుల్.

అవాక్కయ్యాడు ఇనస్పెక్టర్.

భూమి కృంగినట్లు, పోలీస్ స్టేషన్ కదిలిపోయినట్లు కంగారయ్యాడు.

సరిగ్గా అదే సమయంలో లోపలకు వచ్చింది ఒక స్త్రీ ఆకారం. "మా వారు కనిపించలేదు" అంది.

పార్వతీశం ముఖం నూట యిరవై డిగ్రీల టెంపరేచర్ ప్రసాదించే సూర్యుడులా వెలిగిపోయింది.

"యిదిగో నేను యిక్కడ వున్నానే'!

"యిక్కడెందు కున్నారు?"

జరిగింది చెప్పాడు పార్వతీశం. ఆమె ముఖం వివర్ణ మయింది. "యింతలో ఏ కొంప మునిగిందని యిలా వచ్చారు. నిన్న బస్‌లో పిన్నిగారింటికి వెళ్ళాను. ఆవిడకు గుండె నొప్పి. అసలు ఎప్పుడో పోవలసిన ప్రాణం పోటానికి ఓపిక లేక అలా ఆగిపోయింది." అంటూనే లాకప్ రూం తలుపును రెండు చేతులో బలంగా లాగటంతో తలుపు వూడి ఆమె చేతుల్లోకి వచ్చింది.

అంతే!- యస్సై గుండె గొంతుకలోక వచ్చి లోలకంగా వూగిసలాడింది" ఎవడయ్యా నీకు వుద్యోగం యిచ్చింది."

"యిచ్చినోడు చచ్చాడమ్మా"

"బ్రతికివుంటే యిప్పుడు చచ్చేవాడు. పెళ్ళాం కనిపించ లేదని మొగుడు వస్తే మూసెయ్యటం, మొగుడు కనిపించ లేదని పెళ్ళాం వస్తే రేప్ చేయటం.... ఛ ఛ..." అంటూ పార్వతీశాన్ని వెంట పెట్టుకొని తాపీగా వెళ్ళిపో సాగింది.

ఇనస్పెక్టర్ బరువుగా నిట్టూర్చి "యిదిగో త్రీనాట్ ఫోర్" పిలిచాడు.


"నేను ఫోర్ నాట్ త్రీనండి"

"అదేలేవయ్యా.... యిలాంటి పెళ్ళాం తప్పిపోయిందని పోలీస్ స్టేషన్‌కి వచ్చాడేమిటయ్యా!?" అన్నాడు.

"బహుశా అతగాడి పెళ్ళాం ఎవర్నయినా మర్డర్ చేసి వుంటుందేమో నని వచ్చి వుంటాడు!"

"అంతేనంటావా!?" విస్తుపోయాడు.

పెళ్ళాం అనే శాల్తీని కలిగి వుండటంలో ఎంత ఆనందం వుందో భార్య వెంట నడుస్తున్న పార్వతీశానికి తెలిసింది. □





సీరియల్

ఈతరం యువతి

వద్దమన్నాటి కుటుంబరావు

(గతసంచిక తరువాయి)

"అయ్యా"

"నువ్వు చేసే పనేమిటో చెప్పు. అందరూ వింటారు"

"అలాగేనండీ నాపేరు అవతారం అంటారండీ. నేను ఒక ఆఫీసు పెట్టానండి. దానికి బోర్డు ఉండదుగానీ శానామందికి తెలుసండి దాన్ని రూవార్స్ ప్రీవెంటింగ్ ఆఫీసులేదా నిందా నివారణా కార్యాలయం అంటారండి దానికి అధిపతినండీ నేను"

"దానికి అధిపతిగా నువ్వేం చేస్తుంటావ్?" అనడిగారు మధుసూదనంగారు.

"లుచ్చాపన్లు చేస్తుంటానండీ"

"అంటే?"

మా కింద పరమసన్యాసులు పని చేస్తుంటారండీ. వాళ్లు మీ ఇళ్ళకు వచ్చి.. ఎంతో తెలివిగా మీ లోటుపాట్లు తెలుసుకుంటారండీ. మాకువచ్చి చెబుతారండీ. మేము పైకి మాత్రం నిందల నివారణకు కృషి చేస్తున్నామని చెపుతూనే లోపాయకారీగా మీ మీద అపనిందలు తయారు చేసి మార్కెట్లో రిలీజ్ చేసేస్తామండి. ఇలాంటి పనులు చెయ్యటాన్కి మీ శత్రువుల దగ్గరనుంచి మా అందరికీ బాగానే ముడుతుందండి అసలు వాళ్లేనండి తెరవెనుక కథానాయకులు."

"ఈమె పాత్ర ఏమిటి?" అనడిగారు మధుసూదనంగారు.

"ఏం తాయారూ చెప్పు నువ్వే" అన్నాడు అంకుల్ కొంకూ.

"మా ఆయన చేసే తప్పుడు పన్లన్నీ నాకూ తెలుసండీ. కానీ... తెలియనట్టుంటానండీ. ఎందుకంటే.. నాకు చీరలు.. నగలూ వచ్చేది ఈ ముదనష్టపు సంపాదనతోనే కదండీ."

"ఇక దీనిలో వినండి మధుసూదనంగారూ!" అన్నాడు అంకుల్ కొంకూ. త్రీ ఇన్ పన్‌లోని ఒక బటన్ నొక్కాడు.

టేప్‌లో ఇప్పుడు మాట్లాడిన అవతారం గొంతు వినిపిస్తోంద

అయ్యా కొంకూ బాబూ! కొట్టకు కొట్టకు. అయ్యా ముసుగు దొంగగారూ కొట్టకండి. కత్తి అవతల పారెయ్యండి. బాబోయ్ పొడిస్తే చస్తాను. మధుసూదనంగారి అమ్మాయి మృదుల ఆడతనం లేని మాసకమ్మని నిందవేసి... కరపత్రాలు వేసింది మేమే. అయితే ఇదంతా మాచేత చేయించింది ఆటోనగర్ జగదీష్ నారాయణ్. కారణం..."

బటన్ నొక్కి ఆపు చేశాడు అంకుల్ కొంకూ. ఇందాక నేను చెప్పిందంతా దీంట్లో టేపులో రికార్డు చేయబడింది. దీన్ని జగదీష్ నారాయణ్‌కి వినిపిస్తే.. వీళ్లతోళ్లు ఒలిచేస్తాడు. నీళ్లలో పారేస్తాడు అందుకని ఇది మన దగ్గర ఉన్నన్నాళ్లూ.. వీళ్లు మన చేతిలో కీలు బొమ్మలు వీళ్లని వెతికి పట్టుకుని వీళ్లచేత నిజా ని-ాలు కక్కించటానికి చాలా వ్యయ ప్రయాసలకు లోను కావలసి వచ్చింది. ఇప్పుడు చెప్పండి మధుసూదనంగారూ! మీ అమ్మాయికి పెళ్లికాక పోవటానికి పరోక్షంగా కారణం మీరు కాదంటారా?

సిగ్గుతో తల వాల్చేశారు మధుసూదనంగారు. "నా మీద నాకే అసహ్యం వేస్తోంది" అన్నారు మెల్లగా గొణుక్కుంటున్నట్టుగా.

రుక్మిణమ్మ.... సుదర్శనం... లక్ష్మీరాణి, విజయ, ఆనంద్, రాజేంద్ర... ఇద్దరు ముసలమ్మలు కూడా తలలు దించేసుకున్నారు.

మన మృదులకు పెళ్లి కాకుండా చెడగొట్టిన వాళ్లం మనమేనన్నమాట అన్నభావన వాళ్ల నరనరాల్నీ కుంగదీస్తోంది.

"ఈ పరిస్థితిలో తన తల్లి దండ్రుల వల్ల తనకు పెళ్లి కావటం అసంభవం అని తెలుసుకున్న మృదుల.. తన జీవిత భాగస్వామిని తనే వెతుక్కుంది తప్పా?" సూటిగా ప్రశ్నించాడు అంకుల్ కొంకూ.

మధుసూదనంగారు.. రుక్మిణమ్మ.. తప్పు అని చెప్పలేక పోయారు.

"మా మృదుల పెళ్లి చేసుకున్న ఆ రాస్కెల్ ఎవడు? వాడ్ని చితక తంతాను" కోపంగా లేచాడు రాజేంద్ర.

"తన్నావుగాని కూచోవయ్యా! నీకోసారి పోలీసుస్టేషను... అందులో వాళ్లు పెట్టే చిత్రహింసలు విందు భోజనంలా చేసి రావాలని ఉందా? ఉంటే చెప్పు నువ్వు తంటాలు పడకుండా నేనే తీసుకెళ్లి.. అప్పజెప్పి వస్తాను."

"అంకుల్ కొంకుగారూ" బాధగా అంది రుక్మిణమ్మ.

"ఏమిటి సిస్టర్?"

"మా అబ్బాయిని జైల్లో పెట్టిస్తారా"

"మీ అబ్బాయినే కాదు.. మిమ్మల్నందర్నీ కూడా జైల్లో తోస్తారు"

"ఎందుకు"

జరిగిన కథ– 18: రవికాంత్ మీద మృదులకు కూడా అనుమానం కలుగుతుంది. నిర్మలకు, రవికాంత్‌కు సంబంధం ఉన్నదని మృదులకు కోపం వస్తుంది. నిందలు ప్రచారం చేస్తున్న అవతారంతో నిజాలు చెప్పిస్తారు. నిర్మలకు రవికాంత్‌కు పెళ్ళి జరుగు తున్నదని చెప్పి మృదులను కళ్యాణ మంటపానికి రప్పిస్తారు. మృదుల, రవికాంత్‌ల మధ్య అపార్థాలు సమసిపోయి పెళ్ళికి సిద్ధ మవుతారు. అంకుల్ కొంకూ రెండు వైపులా జరిగిన విషయాలు వివరిస్తుంటారు.

"మీ అమ్మాయి చేసుకున్న వివాహాన్ని కాదన్నా.. ఆమె మొగుడి మీద చెయ్యి చేసుకున్నా."

"కారణం"

"మీ అమ్మాయి నిమ్మతొనలు తినే చిన్న వ్యక్తిత్వం సంతరించుకున్న పిల్లకాదు. మైనారిటీ తీరి మేజర్ అయిన పరిపూర్ణ యువతి. కాయకష్టం చేసుకునేవాడ్ని పెళ్లి చేసుకున్నా అది ఆమె ఇష్టం. కాదనే హక్కు ఎవరికీలేదు." అన్నాడు అంకుల్ కొంకూ.

"ఓహో" అంటూ బాధగా నిట్టూర్చి హతాశుడయ్యారు మధుసూదనంగారు.. వారి ఫామిలీ మెంబర్సు మొత్తం.

"మా అబ్బాయి నిర్దోషి అని ఇప్పటికయినా ఒప్పుకుంటారా మధుసూదనంగారూ. దెబ్బలు తగిలిన మా అబ్బాయిని అంత శ్రద్ధగా తీసుకొచ్చి అప్పచెప్పటానికి కారణమేమిటో.. అంకుల్ కొంకూగారు ఇప్పుడు చెప్పేంత వరకూ నాకు తెలియదు" అన్నారు రాఘవయ్యగారు ఎత్తిపొడుపుగా... బాధగా.

"సారీ" అన్నారు మధుసూదనంగారు.

"రాఘవయ్యగారూ" ఆవేశంగా అరిచాడు అంకుల్ కొంకూ.

ఈ సారి రాఘవయ్యగారు.. వారి కుటుంబ సభ్యులతో పాటు.. మిగిలిన వాళ్లు కూడా ఆశ్చర్యపోయారు

అంకుల్ కొంకూవేపే ఆత్రంగా చూడసాగారు.

"మీ అబ్బాయి నిర్దోషి! కానీ. మీరు మాత్రం దోషి!" గంభీరంగా అన్నాడు అంకుల్ కొంకూ.

"నేను దోషినా! ఏం పాపం చేశాను నేను?" కళ వళ పడిపోయారు రాఘవయ్యగారు.

"గుర్తు తెచ్చుకోండి"

". . . . ."

"ఏం మాట్లాడరే, సరే! మీ నోటికి పని నేనే కల్పిస్తాను మీ అబ్బాయి రవికాంత్ పెళ్లి చెయ్యటం మీ బాధ్యత కాదా?"

"అవును"



"ఇన్నేళ్ళ నుంచి ఎందుకు వాయిదా వేశారు? మీ అబ్బాయి అందగాడు కాకనా. ఉద్యోగం లేకనా లేక పిల్లనిస్తామంటూ ఎవరూ రాకనా?''

"అవేమీ కాదు.''

"నిజం చెప్పారు. ఉద్యోగం వచ్చిన కొత్తలో మీ అబ్బాయికి పిల్లనిస్తామని.. వధువు తల్లిదండ్రులు... క్యూలో నిలబడ్డారు... మంచి కట్నం ఇస్తామనీ... వాళ్ళమ్మాయిని చేసుకోమనీ కాళ్ళావేళ్ళా పడ్డారు. అయినా మీరు దారుణంగా తిరస్కరించారు. ఇప్పటిల్లో మా అబ్బాయికి పెళ్ళి చేసే తలంపేలేదని.. ఖరాఖండిగా చెప్పి తిప్పి కొట్టేశారు... కారణం?''

"అదీ ... అదీ'' నసిగాడు.రాఘవయ్యగారు.

"నేనే చెపుతా వినండి. మీ ఇద్దరి అమ్మాయిలకీ పెళ్ళిళ్ళు కావాలి. అందుకు మీ అబ్బాయి దగ్గర నుంచి ఆర్థిక సాయం కావాలి. కళ్ళ నీళ్ళు పెట్టి... చెల్లెళ్ళ పెళ్ళిళ్ళయ్యేంత వరకూ నువ్వు పెళ్ళి చేసుకోరాదని శాసించారు మీ అబ్బాయిని''

"తల ఊపారు రాఘవయ్యగారు బాధగా "పర్యవసానం ఏమయిందో మీకు తెలుసు. అతనికి మగతనం లేదని కొందరు స్వార్థపరులు ఓ విషప్రచారం వెలుగులో కి తీసుకొచ్చి... బాగా ప్రచారం చేశారు. అవునా?

రాఘవయ్యగారి కుటుంబ సభ్యుల్లో అలజడి బయలుదేరింది అంకుల్ కొంకూ మాటలకి. 'అయ్యో! ఎంత దారుణం?' అనుకుని గుండెలు పిండేసుకున్నట్లుగా బాధపడ్డారు.

మధుసూదనంగారి కుటుంబ సభ్యులు కూడా నిర్ఘాంత పోయారు.

"చెప్పండి రాఘవయ్యగారూ! తెలిసీ మీరు మీ అబ్బాయికి పెళ్ళి ప్రయత్నాలెందుకు చెయ్యలేదు? అలా మీరు దోషికాదా? మీ అబ్బాయి మగవాడు కాదన్న దుష్ప్రచారానికి మీరు పరోక్షంగా బాధ్యులు కాదా?''

"బాధగా లేచి నిల్చున్నారు రాఘవయ్యగారు. అవును అంకుల్ కొంకూగారూ. నేను దోషినే... మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను. ఈ ఇద్దరి ఆడపిల్లల పెళ్ళికోసం. వాడి జీవితాన్ని ముడిపెట్టాను. అపనిందకు వాణ్ణి బలిపెట్టాను. నన్ను క్షమించండి అంకుల్ కొంకూ.''

"ఇప్పుడు విలపిస్తే ఏం ప్రయోజనం రాఘవయ్యగారూ? మీరు వెళ్ళి కాళ్ళు పట్టుకున్నా... పిల్లని ఇవ్వరెవరూ మీ అబ్బాయికి. ఛైది ఛై... మీ అబ్బాయి మీద ఇంత నింద వేయించింది ఎవరో తెలుసా?''

"అదే అర్థం కావటం లేదు''

"వీళ్ళు... వీళ్ళే'' అవతారాన్ని తాయారుని చూపించాడు అంకుల్ కొంకూ.

"వీళ్ళ కడుపుమాడ.... ఈ పాపం కూడా వీళ్ళేనా చేసింది. వీళ్ళ నెత్తిన నిప్పులు పొయ్యాలి'' సీతమ్మ ఆవేశాన్ని ఆపుకోలేక పైకే అనేసింది

"అవతారం?'' అన్నాడు అంకుల్ కొంకూ

"అయ్యా!''

"ఏం జరిగిందో చెప్పు'' ఆదేశించాడు అంకుల్ కొంకూ

ఆసక్తిగా వినసాగారు శ్రోతలు.

"అయ్యా రాఘవయ్యగారూ! మీ అబ్బాయి మీద విష ప్రచారం చేసింది మేమయినా... తెరవెనకుండి నడిపించింది.. విషవృక్షం విశ్వేశ్వరరావ్! అండీ''

"అవతారం ఆగు'' గట్టిగా అన్నాడు అంకుల్ కొంకూ.

విస్తుపోయిన రాఘవయ్యగారు...'' అతన్ని చెప్పనియ్యండి అంకుల్ కొంకూగారూ'' అన్నారు.

"కాదు. మీ చేతే చెప్పిస్తాను చూడండి. విశ్వేశ్వరరావ్ మీకు తెలుసా?''

"తెలుసు''

"ఎలా తెలుసు''

"మా యింటికి ఫర్లాంగు దూరంలో ఉంది వాళ్ళిల్లు''

"ఏం చేస్తుంటారు?''

బొగ్గుల వ్యాపారం చేసి బోలెడంత బంగారం కొన్నాడంటారు''

"ఆయనకో కూతురుంది కదూ''

"అవును''

"ఎలా ఉంటుంది?''

"ఆయన చేసే వ్యాపారంలోని ముడిసరుకులా ఉంటుంది పైగా ముఖాన స్ఫోటకం మచ్చలు.''

"కూతురి పెళ్ళి గురించి మీతో ఎప్పుడయినా ఏమయినా మాట్లాడాడా??''

"అవును''

"ఏమని''

"మామూలుకన్నా నాలుగురెట్లు కట్నం ఇస్తాను చేసుకోమన్నాడు.

"మీరేమన్నారు?''

"మా అబ్బాయి ఒప్పుకోడు కుదరదన్నాను''

"అద్గదీ సంగతి! అక్కడి నుంచి మీ మీద మీ అబ్బాయి మీద కక్ష కట్టాడు. చెల్లెళ్ళ పెళ్ళయ్యేదాకా మీ అబ్బాయి పెళ్ళి చెయ్యక పోవటమనే మీ నిర్ణయాన్ని అతను పూర్తిగా వాడుకున్నాడు. ఇప్పుడు చెప్పు అవతారం'' అన్నాడు అంకుల్ కొంకూ.''

"మీ యింటి దగ్గరలో వున్న తంపులుపెట్టే తాయారమ్మ, కొంపలు కూల్చే కొండమ్మలని..... మాకు ఏజంట్లుగా పెట్టి.... మీ అబ్బాయికి మగతనం లేదని విస్తృతంగా ప్రచారం చేయించాడు. మా స్టాఫ్ మెంబరు వీరసుత్తి రత్తయ్య సహకారాన్ని పూర్తిగా వాడుకున్నాడు విశ్వేశ్వరరావు. ఆఖరికి..... మీ అబ్బాయి దగ్గరకు తరచుగా వచ్చే మృదుల.... మీ అబ్బాయి నెగరేసుకుపోతుందేమో నని. తన తమ్ముడితో మధుసూదనంగారికి ఫోను చేయించాడు.....మృదులకు ఆడతనం లేదని కరపత్రాలు వేయించింది రవికాంతేనని..... ఆ అమ్మాయికి కూడా మాచేత బెదిరింపు లేఖ రాయించాడు.... సంసారసుఖానికి పనికిరానివాణ్ణి పెళ్ళిలా చేసుకుంటావని. ఆ లేఖని మృదుల తన స్నేహితురాలు నిర్మల ద్వారా మీ అబ్బాయికి పంపించింది. మీ అబ్బాయి ఆ ఉత్తరాన్ని చదివి నిరుత్తరుడయిపోయాడు. ఈ పాపం నెత్తినేసుకుని చేసింది మేమే.... విశ్వేశ్వరరావు స్వార్థం కోసం, ఆయనిచ్చే డబ్బుకోసం'' అంటూ ముగించాడు అవతారం.

సరిగ్గా ఆ క్షణంలో ట్రీ.... ఇన్.... వన్ బటన్ నొక్కాడు అంకుల్ కొంకూ.

ఇప్పుడు చెప్పిన విషవృక్షం విశ్వేశ్వరరావు కథంతా అందులో వుంది సంభాషణల రూపంలో.

"కొంకూగారు కొట్టకండి. ముసుగు దొంగగారూ చంపకండి!'' అంటూ అరుస్తున్న అవతారం దంపతుల కేకలు టేప్‌లోంచి స్పష్టంగా వినిపిస్తున్నయ్.

అంతా విన్న రాఘవయ్యగారు నోరు వెళ్ళబెట్టేశారు. "అయితే.... ఈ సంగతంతా మా అబ్బాయికి కూడా తెలిసిపోయిం దన్నమాట!" దిగాలుగా తల పట్టుకున్నారు. బామ్మగారు, సీతమ్మ, పద్మిని, వసంతలు కూడా కంగుతినిపోయారు ఆ విషయాన్ని విని.

"ఇంత కథ వుందని మాకు తెలియదే? ఇందులో మా అమ్మాయి ప్రస్తావన కూడా వుందన్నమాట" అంటూ నివ్వెరిపోయారు మధుసూదనంగారు.

"అంకుల్ కొంకూ?" అందరివెనుకగా నుంచుని వింటున్న నిర్మల గట్టిగా అరిచింది. "ఏమిటమ్మా?" అన్నాడు అంకుల్ కొంకూ కళ్ళజోడు సవరించుకొంటూ.

"మృదుల వాళ్ళొచ్చే సమయమయినట్టుంది. బోరుకొట్టే సీరియల్ నవల్లాగా..... లింకులు మరీ సాగదియ్యకు అంకుల్ కొంకూ."

"సరేనమ్మా! శ్రోతలారా..... ముఖ్యంగా మధుసూదనంగారూ అండ్ రాఘవయ్యగారూ...... చూశారుగా?.... విన్నారుగా? అందాల రాకుమారుడి లాంటి వరుడికోసం.... ఏకాభిప్రాయం కోసం మీ మృదుల వివాహం విషయంలో మీరు చేసిన జ్యాపం..... కూతుళ్ళ పెళ్ళిళ్ళకోసం మీ అబ్బాయికి వివాహం చెయ్యటంతో మీరు చేసిన అలసత్వం.... కొందరు స్వార్థపరులు.... విషనాగులు..... అవతారం.... అతని అనుచరుల లాంటి నీచులద్వారా..... ఎలా వాడుకున్నారో....? మీ అమ్మాయి.... మృదుల.... మీ అబ్బాయి రవికాంత్ జీవితాల నెలా కాలరాయటానికి ప్రయత్నించారో....? ఏదో చిన్నసైజు సంఘసంస్కర్తగా, రచయితగా బతుకుతున్న నా నోటీసుకు వచ్చిం దీ విషయం. ఎవ్వరిద్వారా అన్నది చివరలో చెపుతాను. వెంటనే రంగంలోకి దిగాను..... దీన్నిగురించి రాత్రింబవళ్ళు నిశితంగా ఆలోచించి, మధుసూదనంగారు రౌడీల స్థావరాల్లోనే వెతికించాడు తన మనుషుల్నిపెట్టి..... అందుకని అవతారం లాంటి నయవంచకుల్ని..... నిందలు ప్రచారం చేస్తూ..... ఆ కన్నీటి కూటితో కడుపు నింపుకుంటున్న పరాన్నభుక్కుల్ని పట్టుకోలేకపోయారు. నిందా నివారణా కార్యాలయం అన్నపేరు వినగానే నాకు సందేహం కలిగింది. తీగ లాగాను. డొంక కదిలింది.... లింకు తెలిసింది! జగదీష్ నారాయణ్..... విశ్వేశ్వరరావు లాంటి నీచాతి నీచుల్ని బయటకు లాగగలిగాను. వాళ్ళని మనమేం చెయ్యలేకపోవచ్చు. కానీ ముందు జాగ్రత్త పడవచ్చుగదా!"

"అబ్బా! అంకుల్ కొంకూ! నీ లింకు లింకా తెగటంలేదు...... సాగుతూనే వున్నయ్." మళ్ళీ అరిచింది నిర్మల.

"అయిపోయింది బేబీ... ఆఁ! ఇంతకీ నా పేరు అంకుల్ కొంకూ ఏమిటనేగా మీ అదుర్దా?"

అవునన్నట్టుగా తలలూపారు శ్రోతలు.

"నా పేరు కొంకూ ....కాదు."

"కాదా?" ఆశ్చర్యంగా అన్నారు మధుసూదనంగారు.

"ఏమిటి మరి?" అన్నాడు రాజేంద్ర.

"కొం. కూ. పా. కా. రావ్."

"ఇదేమిటండోయ్.... యింతబారు పేరా?" అన్నాడు సుదర్శనం.

"అవును! కొంకూ అనేది షార్ట్ కట్."

"త్వరగా చెప్పండిసార్" అన్నాడు రాజేంద్ర ఆరాటంగా.

తాడిని తన్నేవాడి తల దన్నేవాడున్నట్టుగా.... "కొంపలు కూల్చే.... అవతారం..... జగదీష్ నారాయణ్..... విశ్వేశ్వరరావులను కాల్చేసేవాడు ఒకడుండాలిగా.... వాడే... వీడు."


"అర్థంకావటం లేదు సార్" అన్నాడు రాజేంద్ర.

"కొంపలు కూల్చేవాళ్ళను కాల్చే రావ్ నా పేరు. పొడిగా కొం. కూ. వా. కా. రావ్. పొట్టిగా 'కొంకూ'..... ఆప్యాయంగా 'అంకుల్ కొంకూ' అవతారం లాంటి నీచులు కొంపలుకూలుస్తుంటే.... వాటిని నేను సరిచేస్తుంటా."

"బాగుంది. మరా ముసుగు దొంగ ఎవరు?" అనడిగారు మధుసూదనంగారు.

విజ్ఞానం – వినోదం

బాబ్‌బ్రౌన్



సమస్య

దృష్టి భ్రమ

అవసరం

చతురస్రాకారపు లేదా గుండ్రని అట్ట, పెన్సిల్, రూళ్ళకర్ర, కంపాస్.

ఈ విధంగా చేయండి

అట్టపై అర్ధంగా నల్లని దట్టమైన చారలు గియండి. మధ్యలో బజ్జాలను చేసి, బొమ్మలో చూపిన విధంగా దారాన్ని బెజ్జాలలో దూర్చి ముడివెయండి. ఇరువైపుల దారాన్ని పట్టుకుని లాగి వదులుతుంటే అట్ట గిరగిర తిరుగుతుంది. అట్ట గిరగిర తిరుగుతుంటే తిన్నగా ఉండే చారలు వంకరగా కనిపిస్తాయి.

ఇలా ఎందుకని?

ఇది దృష్టి మాయకు ఒక ఉదాహరణ. ఇక్కడ కన్ను దేన్నయితే చూస్తున్నదో దానిని మెదడు ఖచ్చితంగా వివరించలేదు. తిరుగుతున్నప్పుడు చారలు వర్తులాకారంగా కనిపిస్తాయి.

"టేప్‌లో దాక్కున్న ముసుగుదొంగ గురించేకదూ? వేచి చూద్దాం..... విసుగుపుట్టి..... ముసుగు తీసి.... మనదగ్గరకి రాకపోతాడా!" అన్నాడు అంకుల్ కొంకూ.... వేదిక దిగిపోతూ.

"అమ్మా నిర్మలా.... మృదుల యింకా రాలేదమ్మా...?" ఆందోళన వ్యక్తపరిచాడు మధుసూదనంగారు.

"వచ్చేస్తుంటుంది బాబాయ్" అంది నిర్మల ముందుకొచ్చి.

ఆలోపుగా ఎవడో కుర్రాడు ఒక తాటాకు బుట్ట తీసుకువచ్చి వేదికమీద పెట్టాడు. దాంట్లోంచి రెండు గులాబీ పూల దండలు తొంగిచూస్తున్నయ్.

"ఏమిటమ్మా ఇవి?" అన్నారు మధుసూదనంగారు.

"ఇవా పూల దండలు బాబాయ్..... కనుపిస్తున్నయ్‌గదా?" అంది నిర్మల.

"ఎవరికోసమో?"

"నాకుమాత్రమేం తెలుసు బాబాయ్?" అంటూ అటుగా వెళ్ళింది నిర్మల.

రాఘవయ్యగారు లేచి నిర్మల వెనకాలే వెళ్ళారు..... "అమ్మాయ్..... మా వాడ్ని చూపించమ్మా.... ఆగలేకుండా వున్నాం..... నేనూ మావాళ్ళు..... వాడు క్షేమంగానే వున్నాడుగదా?" అంటూ ప్రాధేయపడ్డారు. జాలేసింది నిర్మలకి. అంతపెద్దాయన అలా జాలిగాఅడుగుతుంటే.

"అయిదు నిముషాల్లో చూపిస్తాను కూర్చోండి. కంగారుపడకండి" అంది నిర్మల

గుండెమీద చెయ్యివేసుకొని తిరిగివచ్చి తన కుర్చీలో కూర్చున్నారు రాఘవయ్యగారు.

నిర్మల మాటలు ఆలకించిన రాజేంద్ర కోపంతో జేవురించిన ముఖంతో లేచాడు.

"నిర్మలా" హాలు అదిరిపోయేలా గట్టిగా అరిచాడు.

"ఏమిటి బ్రదర్.... అలా అరుస్తున్నావ్? కాలులో ఏ పురుగన్నా కాలిమీద కుట్టి.... బొబ్బ పుట్టిందా?" నవ్వుతూ అంది నిర్మల.

"చాలించు నీ నాటకం! రవికాంత్ పైనున్నాడా అంటే లేదని మాతో చెప్పావ్. రాఘవయ్యగారితో అయిదు నిముషాల్లో చూపిస్తానంటున్నావ్.... మా మృదుల ఏదీ అంటే.... మొగుడితో ఎక్కడికో వెళ్ళింది, ఇప్పుడే వచ్చేస్తుందన్నావ్. ఇంతవరకూ రాలేదు. నువ్విక్కడ వుంటం.... నీతో పాటు నీ స్నేహితురాళ్ళిద్దరూ వుంటం..... ఈ అంకుల్ కొంకూ యిక్కడో ప్రముఖపాత్రలో ప్రత్యక్షమవటం.... యిదంతా చూస్తుంటే.... నా కేదో అనుమానంగా వుంది నీమీద. ఏమిటి అసలు సంగతి?" గద్దిస్తూ అడిగాడు రాజేంద్ర.


"అంకుల్ కొంకూ...." కీచుగా అరిచింది నిర్మల.

"ఏమిటమ్మా?"

"రాజేంద్ర అన్నయ్య నా మీద యింత నిందవేస్తుంటే చూస్తూ వూరుకుంటావా అంకుల్ కొంకూ."

"లేదమ్మా! నిరూపిస్తాను నీ నిజాయితీ .... దాని కివ్వలేరు ఎవరూ ఎలాంటి రాయితీ" అంటూ మళ్ళీ వేదికమీదకు వచ్చాడు కొంకూ. "లేడీస్ అండ్ జెంటిల్‌మన్స్! నిర్మల నెవ్వరూ చేసుకోరాదు అపార్థం.... అది కలిగిస్తుందెంతో అనర్థం."

"అంకుల్ కొంకూగారూ! ఇది సాహిత్య వేదికకాదు.... ప్రాసపెట్టి నసకొట్టి



గేయాలు చదవటానికి అసలు విషయమేమిటి?" తీక్షణంగా అడిగాడు రాజేంద్ర.

"మీరే చూడండి.... మీకే తెలుస్తుంది!" అన్నాడు అంకుల్ కొంకూ ... నవ్వుతూ.

అంతలో ..... "అయ్యో! ఇప్పుడు నా గతేమిటి?" అన్న ఏడుపు వ్వస మూలుగు కలగలిపిన గొంతొకటి వినిపించింది..... వెనకగా.

అంతా ఆ వేపు చూశారు ఆశ్చర్యంగా! నెత్తిమీద నుంచి భుజాలదాకా పల్చటి గుడ్డకప్పుకొన్న ఒక ఆడశాల్తీ వేదికమీదకి వచ్చింది. ఆమెను జాగ్రత్తగా నడిపించుకు వచ్చారు సుశీల.... కమలలు.

"ఏమిటి తల్లీ యిల్లు మునిగిపోయినట్టుగా అలా ఏడుస్తున్నావ్ కుళ్ళికుళ్ళి?" అన్నాడు అంకుల్ కొంకూ.

"నా ఏడుపు నా యిష్టం" నిర్లక్ష్యంగా అంది.

"ఏమిటి నీ కొచ్చిన కష్టం?"

"తల్లి దండ్రులు పెళ్ళిచెయ్యటంలేదన్న కక్షతో.... అవలక్షణా లున్నవాణ్ణి రహస్యంగా పెళ్ళిచేసుకున్నాను. నా కిప్పుడు మూడో నెల కూడా. ఈ సంగతి ఎవడో దొంగతనంగా మా తల్లి దండ్రులకి జేరవేశాట్ట. వాళ్ళు .... నా మొగుడిని కాళ్ళూ.. కీళ్ళూ విరిచేస్తామని, కార్లలో యిక్కడికి వచ్చారట! ఆయ నేమో పాపం కుళ్ళికుళ్ళి ఏడుస్తున్నారు. ఈ పరిస్థితిలో నేనేం చెయ్యాలి అంకుల్ కొంకూ! ఆయన చేసే పనే నేనూ చేస్తాను."

"ఎందుకమ్మాయ్ అంత భయం? నా మొగుణ్ణి నా తల్లిదండ్రులు.... అన్నయ్యలు కలిసి హత్యచేసేట్టున్నారు. రేపేదన్నా జరిగితే వారే బాధ్యులంటూ అర్బన్ ఎస్. పి. గారికి.... జిల్లాకలక్టరుగారికి కంప్లెయింట్ లెటర్లు పంపించానన్నావుగా? ఇక నిన్నేం చెయ్యగలరు వాళ్ళు? బ్లేడుతో మీ ఆయన తనే స్వయంగా చేతిమీద గీసుకుని వెళ్ళినా.... మీవాళ్ళకు పడుతుంది కటకటాల శిక్ష."

"థాంక్యూ! అంకుల్ కొంకూ! సరైన సమయానికి గుర్తుచేశావ్. రైల్లో బెర్తుమీద పడుకున్నప్పుడు కూడా గుర్తుంచుకుంటా నీ మేలు. తెప్పించమంటావా ఓ గ్లాసుడు వేడి పాలు?"

"చాలించు నీ వేషాలు! ముసుగు వేసుకున్నంతమాత్రాన గుర్తుపట్టలేమనుకున్నావా?" ఒక్కుదుటున వచ్చి.... ఆ శాల్తీ నెత్తిమీద కప్పుకున్న ముసుగుని లాగేశాడు రాజేంద్ర.

ఆశ్చర్యం.... ఆ ఆడశాల్తీ ఎవరో కాదు మృదుల.

తలదించుకుని వేదికమీద నిలుచుని విలపిస్తున్న మృదుల.

"అమ్మా! మృదులా యిదంతా నిజమేనా? ఎంతపనిచేశావు తల్లీ" బావురుమంటూ వచ్చి కావలించుకుంది మృదులని రుక్మిణమ్మ.

లక్ష్మి రాణి..... ముసలమ్మలు..... మృదుల చేతుల్నీ భుజాలనీ తడువుతూ కన్నీటితో తడుపుతున్నారు.

మధుసూదనంగారు పూడిపోయిన గొంతుతో అన్నారు "ఎంతపనిచేశావు బేబీ? ఇలాంటి పరిస్థితిలోనా .. నా చిన్నారి డాళింగ్‌ని నేను చూడాల్సివచ్చింది.... అంతా నా ఖర్మ" చేతులతో జుట్టు పీక్కున్నారు.

"రెండు తగిలించి తీసుకువెళ్ళి.... వేరేపెళ్ళి చేద్దాం డాడీ" ఆవేశంగాఅన్నాడు రాజేంద్ర.

"అలా రెచ్చిపోకు బ్రదర్! మన చేతులకి తగులుకుంటాయ్ సంకెళ్ళు. అవతల పోలీసు కంప్లెయింటు లాడ్జయివుంది మనమీద" హెచ్చరించాడు సుదర్శనం.

తెల్ల ఈశ్వరవేరు వాసన చూపించిన తాచుపాములా పడగ ముడిచాడు రాజేంద్ర.

"అంకుల్ కొంకూ!" ఏడుపు గొంతుతోనే అంది మృదుల.

"ఏమిటమ్మా?"

"ఇక భయం లేదనుకుంటా... మా వారినిలా వచ్చి అందరికీ కనిపించమను"

"ఏమయ్యోయ్ ... మృదుల మొగుడుగారూ! త్వరగా బయటికి రావయ్యా.... నిన్ను ఎప్పటికీ.... ఎన్నటికీ ఎవ్వరూ ఏమీ చెయ్యరట లేవయ్యా! అవునా మధుసూదనంగారూ? ఏమంటారు సిస్టర్‌గారూ?"

"తప్పుతుందా అంకుల్ కొంకూగారూ.... అమ్మాయి నెల తప్పినతరవాత? ఇదంతా మా ప్రారబ్ధం" పమిటకొంగు నోట్లో కుక్కుకుంది రుక్మిణమ్మ.

మధుసూదనంగారు మిగిలిన కుటుంబ సభ్యులు అసహాయంగా చూశారు.

"ఏమయ్యా పిరికి మగడా యింకా రాలేదు బయటికి. వస్తావా.... లాక్కురమ్మంటావా?"


"వస్తున్నా... వస్తున్నా.... భయంతో ఛస్తున్నా.... అయినా వస్తున్నా" వణుకుతున్న ఒక గొంతు వినిపించింది.

అందరూ తలలటు తిప్పారు

నిలువెల్లా నల్ల ముసుగు వేసుకున్న ఓ శాల్తీ.... మెల్లగా కదులాడుతూ వస్తోంది ... వెళ్ళండి... వెళ్ళండి అంటూ పోరుతున్న నిర్మల కేసి తలాడిస్తూ.

"అమ్మబాబోయ్" అంటూ ఎగిరి గంతేసి కూలబడ్డాడు అవతారం వణికిపోతూ.

"అమ్మ నాయనోయ్" ఎగరకుండానే గోడకు జేరగిలబడింది తాయారు భయంగా.



సవాలుగా తీసుకొనే అభిరుచి గలవారి కోసం
PANAMA
పనామా
ఫిల్టర్ డిలైట్
చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ త్రాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH
Govan/PFTD/1/88/TL

ఈతరం యువతి

"మీ టింకలు ఎగరగొడతాను.....మీ లింకులు వూడదీస్తాను ఖబడ్దార్. ఎందుకా వణుకుడు?"

"బాబోయ్ ముసుగుదొంగగారు.... మీతో పాటు నన్ను మృదంగం వాయించినవారు... నాకు భయంగా వుంది కొంకూగారూ!"

"తంపులుపెట్టి నిలువునా కొంపలు కూలుస్తున్నప్పు డుండాలిరా ఈ భయం.... నిన్నూ.... ఆ జగదీష్ నారాయణ్‌గాణ్ణీ.... విశ్వేశ్వరరావుగాణ్ణీ నిలువులోతు గోతిలో సజీవంగా పాతిపెట్టాలిరా.... మీవల్లే గదరా అందరికీ ఈ తిప్పలు?" అవతారాన్ని, తాయారుని చీధరింపుగా చూశాడు అంకుల్ కొంకూ.

"క్షమించండి కొంకూగారూ. ఇంక ఎప్పుడూ యిలాంటి తప్పుడుపనులు చెయ్యం" చేతులు జోడించాడు అవతారం.

ఈలోపుగా ఆ నల్లముసుగు వీరుడు.... అదే... మృదుల మొగుడు వేదికమీదకు జేరాడు.

"ఇంకా వణుకేమిటయ్యా మృదుల మొగుడూ. చెణుకులు విసురుకుంటూ నవ్వా మీ ఆవిడా పెసరపుణుకులు తినక....!"

"అంకుల్ కొంకూ..." అంటూ సైగచేసింది మృదుల.

"అర్థమయ్యిందమ్మా.... అలాగే...ఆఁ చూడు. మృదుల మొగుడూ. ఏదీ చూపించు నీ దివ్య మంగళవిగ్రహం.....నిగ్రహంతో. మీ అత్తమామలకు"

"........."

"ఏమిటయ్యా... సిగ్గుపడతావ్? వాళ్ళమ్మాయి మొగుడు ఎంత బాగుంటాడో అని మీ అత్త మామలకు, మా బావగారు ఎంత చక్కగా వుంటాడో అని మీ బామ్మరుదులకు వుండదంటయ్యా.... కానీ... ఆ ముసుగు తియ్యి!"

"..........."

"ఏమయ్యోయ్ సిగ్గుపూడి జగ్గారావ్‌లా వుందే నీ సంగతి. నిజమేనయ్యా నీది-చింపిరిజుట్టే.... నెత్తిమీద రూపాయంత బొట్టే ముఖంమీద. నీది రాక్షసుడి వళ్ళే.... దెయ్యపు కళ్ళే.... బోదకాలే.... చేతికి ఆరో వేలే.... అయితే మాత్రం ఏమిటి? అది నీ ప్యూర్ ఒరిజినాలిటి. కానీ త్వరగా!"

"తీస్తున్నా.... ముసుగు తీస్తున్నా.... మూసుకోండి కళ్ళు. తెరుచుకోండి నోళ్ళు." అన్నాడు నల్లముసుగు మనిషి.

"ఈ గొంతెక్కడో విన్నట్టుందే... కదుటే సీతా?" అన్నారు రాఘవయ్యగారు.

పైనుంచి కిందదాకా వేసుకున్న నల్ల ముసుగు తీసిపారేశాడా వ్యక్తి.

మధుసూదనంగారు, వారి కుటుంబ సభ్యులు నిర్ఘాంతపోయారు.

"ఆఁ" అన్న కేక వెలువడింది వారందరి నోటి నుంచి ఒక్కసారిగా.

రాఘవయ్యగారి కుటుంబ సభ్యులు సంతోషాతిరేకంగా గంతులేసినంతపని చేశారు.

రాఘవయ్యగారు పుత్రోత్సాహంతో కౌగలించుకున్నారు రవికాంత్‌ని. సీతమ్మ కొడుకు వీపు నిమిరింది ప్రేమగా. "అన్నయ్యా" అంటూ రెండు చేతులు పట్టుకున్నారు పద్మిని, వసంతలు. "కాంతూ! నిన్నా రమాకాంతుడే రక్షించాడు నాయనా" అంది బామ్మగారు.

"అయ్యలారా! అమ్మలారా! అన్నలారా.... పిన్నలారా! మీ కలిదరికీ ఓ షాక్ ట్రీట్‌మెంట్" అన్నాడు అంకుల్ కొంకూ!

'ఇంకా ఏమిటి?' అన్నట్టుగా భయం భయంగా చూశారందరూ

"ఆ సంగతేమిటో.... వాళ్ళమ్మాయి పెళ్ళికి అంగీకరిస్తున్నట్టుగా మధుసూదనంగారు రవికాంత్‌కి – వాళ్ళబ్బాయి పెళ్ళికి అంగీకరిస్తున్నట్టుగా, రాఘవయ్యగారు మృదులకీ దండలు చేతికిచ్చిన తరవాత చెప్పబడును" నవ్వుతూ అన్నాడు అంకుల్ కొంకూ

ప్రేమించుకున్న ఈ యిద్దరికీ పెళ్ళిచేసి మావల్ల లోగడ జరిగిన పొరపాటుని సవరించుకుంటాం అన్నట్టుగా.... యిద్దరు యింటి యజమానులు.... వధూవరులకు దండలందించారు.

క్రీగంట చూసిన మృదుల మెడలో దండవేశాడు రవికాంత్.... ప్రేమగా.

రవికాంత్ మెడలో దండవేసింది మృదుల. నువ్వు నావాడవని అప్పుడే చెప్పాగా!' అన్నట్టుగా.

అందరూ చప్పట్లుకొట్టారు ఆనందంగా.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్స్ వినండి" అంకుల్ కొంకూ మొదలుపెట్టాడు.

"మృదుల తల్లిదండ్రుల కిచ్చిన మాట తప్పి రవికాంత్ సరసన జేరిందిగానీ నెల తప్పలేదు!"

మధుసూదనంగారు ఆశ్చర్యంతో అన్నారు ఆనందంగా "మృదులా..... మై స్వీట్ బేబీ."

మిగిలినవారంతా హర్షం వ్యక్తం చేశారు.

"మధుసూదనంగారికి ఉదయం ఫోనుచేసిన గొంతెవరిదో కాదు.... అంకుల్ కొంకూదే!"

"ఇందాకటి నుంచీ నేనూ అదే అడుగుదామనుకుంటున్నాను" అన్నారు మధుసూదనంగారు చిరునవ్వుతో.

"ఇక్కడికి మిమ్మల్నందరినీ తలా ఒక రకంగా రప్పించి.... మెప్పించి..... చివరగా మృదుల – రవికాంత్‌ల పెళ్ళికి ఒప్పించిన ఘనత ఒక అజ్ఞాతవ్యక్తిది.

మృదులకు... రవికాంత్‌కి యిది నిశ్చితార్థం లాంటిది.

పెళ్ళి మా అందరి పెళ్ళిళ్ళతో పాటే నాలుగు నెలల తరవాత – మంచి ముహూర్తాలు దొరకగానే అంది.

రవికాంత్‌ని.... మృదులనీ... వేదికపైనున్న కుర్చీలలో పక్కపక్కనే కూర్చోబెట్టి మురిసిపోయింది.

"పదండి.... ఈ శుభ సందర్భంలో.... కళ్యాణచక్రవర్తి వేంకటేశ్వరుని అనుగ్రహాశీస్సులని పొందివద్దాం" అంది.

అందరూ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు.


"అందరికీ అన్ని లింకులూ కలిశాయి. ఆ సందర్భంలో స్టార్ హోటల్‌లో గ్రాండ్ లంచ్" అన్నాడు అంకుల్ కొంకూ.

నవ్వులు పువ్వులవ్వగా.... కారులు బారులుతీరి బయలుదేరాయి.

విందుభోజనం ముగిసింది.

అందరిముఖాల్లోనూ ఆనందం వెల్లివిరిసింది.

గడుసులోకం — బాబు



మృదుల పడుతున్న ఆవేదనని గ్రహించి సమస్యను నాకు – రవికాంత్‌కి వివరంగా చెప్పి.... మమ్మల్నిద్దరినీ.... అవతారం... జగదీష్ నారాయణ్.... విశ్వేశ్వరరావుల గూడుపుఠాణీని ఛేదింపజేసిన..... ఈ వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో ప్రేమికులను పెళ్ళి కూతురు – పెళ్ళికొడుకు హోదాలోకి మార్చగలిగిన ధీశాలి..... క్రియాశీలి.... ఆ వ్యక్తి. ఆ పథకం.... ఆ నిబ్బరం.... ఆ ధైర్యం ఎక్కడో గానీ చాలామందికి వుండవ్. ఎవరో ఊహించండి ఆ అజ్ఞాతవ్యక్తి!"

"నిర్మల.... నిర్మల.... నిర్మల" కళ్యాణమంటపం మారుమ్రోగిపోయింది. అందరి ప్రశంసలతో.

నిర్మలని వేదినిమీదకు పిలిచారు అంకుల్ కొంకూ.

మృదుల నిర్మలని కృతజ్ఞతగా స్నేహపూర్వకంగా కౌగలించుకొంది. "నువ్వే గెలిచావే నిమ్మూ!" అంటూ.

అందరికీ సవినయంగా నమస్కరించింది నిర్మల. పెద్దలను కష్టపెడితే క్షమించమని వేడుకొంది. కమల... సుశీలల సాయాన్ని మెచ్చుకొంది.

రవికాంత్‌కి.... అంకుల్ కొంకూకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపింది.

మార్పువచ్చిన అవతారం దంపతులను ప్రశంసగా చూసింది.

ఎవరిళ్ళకు వాళ్ళు వెళ్ళిపోయారు.

* * * * *

మంచి ముహూర్తాల్లో.... అనుకున్నప్రకారం అందరి పెళ్ళిళ్ళూ అయిపోయాయి.

ఆ రాత్రి మృదులకు తెల్లచీర..... మల్లెపూలు..... పాలగ్లాసు కార్యక్రమం.

"అభినందనలు! ఆడతనంలేని అమ్మాయిగారూ!" కొంటెగా అన్నాడు రవికాంత్ కవ్విస్తూ.

"అభివందనాలు..... తనంలేని అబ్బాయిగారూ" అంది మృదుల సిగ్గుపడుతూనే చిలిపిగా.

"ఏమన్నావ్?" అంటూ లైటార్పేశాడు రవికాంత్.

ఓ పావుగంట తరవాత ఆమెను కౌగిలిలో అలాగే బంధించి కొంటెగా అడిగాడు "రుజువయిందా.... రాణీగారూ?"

"మీకు మాత్రం కాలేదా?" అంది సిగ్గుగా. ఆపైన..... ఆమెను మాట్లాడనీయలేదు రవికాంత్.


(అయిపోయింది)

క్రొత్త

లిప్టన్ టాప్ స్టార్ టీ
దీని యదార్థమైన శక్తి
దీని రుచే



లిప్టన్ టాప్ స్టార్.
రుచే ఎప్పుడూ దాని గొప్ప బలిమి.
ఇప్పుడు అది మరింత మెరుగైంది.
ఎందుకంటే ఇప్పుడు క్రొత్త
లిప్టన్ టాప్ స్టార్ మెప్పించగల
దిగ్విజయమైన మిశ్రమాల
సమ్మిళితాన్ని అందిస్తున్నది. అవే ఎక్కువ రుచి, ఎక్కువ స్ట్రాంగ్.
ఆ కోవలోని ఏ టీతో పోల్చినా అది ఎక్కువ రుచిగాను ... స్ట్రాంగ్‌గాను
ఉంటుంది. ప్రయత్నించి చూడండి అందులోని వ్యత్యాసమేమిటో
మీకే తెలుస్తుంది. క్రొత్త లిప్టన్ టాప్ స్టార్ ఇప్పుడు ఆకర్షణీయమైన సరిక్రొత్త
ప్యాక్‌లో వస్తున్నది.




జయప్రదమైన రుచి మరియు శక్తిల మేళవింపు

LINTAS LIL TS P1 2620 TEL

ఈ కాలం పెళ్లిళ్లు

ఆడపిల్లై పుట్టేకంటే అడవిలో మానై పుట్టడం మేలు అనే సామెత ఎందు వలన వచ్చిందో తెలియదు కాని ప్రస్తుత పరిస్థితులలో అబలగా పుట్టి కొంత మంది అటు తలిదండ్రులకు భారమై ఇటు అత్త, మామ, భర్తలచే అగచాట్లు పడుతున్నారు.

ఏ బిడ్డ అయినా ఒకటిగా కని పెన్చినా ఒక వయసు వచ్చేసరికి ఆడవారిని తక్కువగానే అంచనా వేస్తున్నారు. ఇంజనీరింగ్, మెడిసన్ మొదలగు కోర్సులకు పంపాలంటే ఎందుకు దండగ ఎంత బాగా చదివితే మటుకు ఇపుడు చదివించిన ఖర్చు తప్పదు తర్వాత పెండ్లికి ఇవ్వాల్సిన కట్నం తప్పదు. చదువుందని కట్నం మానరు తర్వాత సంపాదించినా అది మాకేమొస్తుంది అని తలిదండ్రులు భావిస్తున్నారు. కనీసం డిగ్రీ కావాలంటున్నారని అమ్మాయి చదివినా తర్వాత ఎన్నో కోర్కెలు ముందు అమ్మాయి తెల్లగా, సన్నగా, పొడవుగా అందంగా సినీమా స్టార్‌లా ఉండాలి తర్వాత చదువు, వంశం, సాంప్రదాయం ఇన్నీ నచ్చాక తెచ్చే కట్నం నచ్చాలి. సారె, చీరలు, స్కూటర్లు అన్నీ భరించి వారి కోర్కెలు తీర్చాలి. సంతలో పశువులా వచ్చే వెళ్ళే వారి ముందు కూర్చుని వారు చేసే నిలువెల్లా పరీక్షల్లో నెగ్గాలి. ఇన్ని ఒడిదుడుకులకు ఎంతో మంది వరుల పరీక్షల ముందో పాల్గొని నెగ్గి కట్న కానుకల విషయంలో ఒక అభిప్రాయాన్కి వచ్చి ఒకే అన్పించుకోవటంలో 10లో ఒక శాతం నెగ్గినట్లు. ఆ తర్వాత అత్త, ఆడ పడుచుల లాంఛనాలు, బంగారు వెండి నగలు, వచ్చే వార్కి అతిథి మర్యాదలు. ఇవి సరిబెట్టాలి. కట్నం డబ్బుకే సరిబెట్ట డాన్కి తటపటాయించే మధ్య తరగతి కుటుంబీకులు ఆడపిల్లను కని అగచాట్లు పడుతూ ఆపై జరిగే సరదాకే వీళ్ళు (పూల కావడి, శ్రావణ పట్టీలు, మామిడి పళ్ళ తగవు) మొ. ఖర్చు తలచుకుంటే గుండె బేజారే. ఎంతో కాలం పైసా, పైసా కూడబెట్టి అమ్మాయితో సమర్పించుకోవటమే కాకుండా వారి కుటుంబాన్కి అవసరమైన సంసార సామాగ్రిని కూడ ఈయవలసి వస్తుంది. నేటితో సరిపోలేదు. రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించినదంతా పెండ్లి జరుపుటకు ఒక్క రోజులో ఖర్చయి పోతుంది. వధూ వరులు సింపుల్‌గా మిత్రుల సమక్షంలో వివాహం చేసుకుని చిన్న పార్టీతో సరిపెడితే వారికి అనవసరంగా అయ్యే ఖర్చుండదు. సాంప్రదాయాన్ని త్రోసిరాజనలేక అప్పులలో మునిగి ఒక అమ్మాయిని అత్తవారింటికి పంపి తను మాత్రం నిండు అప్పుల భారంతో క్రుంగిపోతున్నారు అందువల్లే అమ్మాయి పెండ్లి కుదరటం ఒక యజ్ఞమయితే చేయటం మరొక యజ్ఞంగాను భావించి భయపడుతున్నారు. లేనిచో ఆ అమ్మాయిలు తండ్రి గుండెల మీద కుంపటిగా భావిస్తున్నారు. మరి నేటి రోజుల్లో పురుషులతో సమానంగా చదివి కొంత మంచి ఉద్యోగాలు చేసి సంపాదిస్తున్నా వార్ని కూడా బరువుగా భావించడం భావ్యమేనా? ఇంత చేసి పెండ్లి చేసినా ఆ సంసారం ఏ పొరపొచ్చాలు లేకుండా గమ్యాన్ని చేరటం అనుమానమే భార్య భర్తల్లో అత్త మామలతో సఖ్యతతో నెగ్గుకు రాలేక సమస్యలు కొట్లాటలు, ఇంకా ఇవి తేలేదని తోటి వారికా తెచ్చారని సాధింపులు పుట్టి పెరిగి అన్నాళ్ళు జీవించిన వాతావరణాన్ని వదలి పూర్తిగా తెంపు చేసుకొని వచ్చిన వధువులో తప్పులెన్నుతారు. అలవాట్లు, పద్ధతులు తెలియబరిచి అలవాటు చేయాలి. కాని తమ పెత్తనానికి ఎక్కడ అడ్డు వస్తుందోనని అత్త ఆడపడుచులు సాధిస్తే అది వధువుకు నరకమే. కోటి కోర్కెలతో ఊహలతో వచ్చిన వధువు మొదటిలోనే భయంతో రోజులు గడుపుతుంది. భర్త తిట్టినా కొట్టినా పడి ఉండాలి. ఆత్మాభిమానాన్ని చంపుకొని వారినే దేహి అనాల్సిన పరిస్థితులు. బజారులో మనకు నచ్చిన వస్తువు కొనే అవకాశాలున్నాయి. కాని మనకు నచ్చిన భర్తను మన డబ్బుతో కొనే అవకాశాలు లేవు. అదే మగవార్కి తమకు నచ్చిన అమ్మాయినే సెలక్టు చేసుకుంటారు. మనసు మెచ్చిన వారినే మనం వివాహం చేసుకోవాలి. అదే మన డబ్బుతో అలా అయినా పద్ధతులు ఆడవార్కి సరిపడకపోయినా బలవంతాన వారి పద్ధతులు ఆచరించాలి. లేనిచో సంసారం నరకం. ఏమి చేసినా తప్పే. పని మనిషి, వంట మనిషి చాకలి అన్నీ భార్యే భర్తకు. వాటికి సహించి పని చేసినా నీ పుట్టింటినుంచేం తెచ్చావు? స్కూటర్ అడుగు, ఫ్రిజ్, టి.వి అడుగు పండుగకు అనిపంపుతారు. లేనిచోవదిలివేయటాలు కొట్టడాలు, కిర్సనాయిలు పోసి తగలబెట్టడం. మళ్ళీ పెళ్ళయితే మళ్ళీ కట్నం వస్తుందని అనుకోవటం, సగ భాగంగా భావించి ఇద్దరూ తోడు నీడగా ఉంటే ఆ సంసారం స్వర్గం. శారీరకంగా స్త్రీ బలహీనమైతే అవచ్చు కాని మిగిలిన విషయంలో స్త్రీ సంసారాన్ని చాక చక్యంగా నడిపించగలదు. ఆమె మనోభావాల్ని అర్థం చేసుకొని కష్ట సుఖాలు కలసి పంచుకొంటే సంసారమే స్వర్గంగా సాగుతుంది. తేలిక భావంతో చూడకూడదు. ఓర్పు వహిస్తుందేగాని తెలివి తక్కువగా భావించరాదు.



తల్లిదండ్రుల దృక్పథం మారాలి

భార్యను బానిసగా భావించరాదు. తన తోటి, సాటి మనిషి తనలాంటిదే అని ఆమెకు భావాలుంటాయని భావించి భర్త ప్రవర్తించిన ఆమె బ్రతుకు ధన్యమే. కాని ఆడదాని అదృష్టం చిన్నప్పుడు కాదు తెలిసేది. పెండ్లయాక. కత్తి మీద సాములాంటిది ఆమె బ్రతుకు ఆడపిల్లలని పుట్టిన దగ్గర నుంచి ఈసడించకుండ మగవారితో సమానంగా ఒకలాగే చూడాలి అలా జరిగిననాడు ఎవరైనా ఒకటే. వరకట్నం లేకుండా సింపుల్‌గా పెండ్లిండ్లు జరగాలి.

—కె. రత్న, రాజమండ్రి

కూపన్
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఈ కాలం పెళ్లిళ్లు

పంపిన వారి పేరు..

పూర్తి చిరునామా..

....

....

పిన్ కోడ్ :. ....

ఉపకారికి అపకారము

జియాలక్ష్మి

దయానందంలో అంతటి సహృదయత, సహకారం, మంచితనం ఉండటం నా అదృష్టం. కాకపోతే నా కూతురికి ఇంత మంచి సంబంధాన్ని కుదుర్చుతాడా??

అతడు వ్రాసిన లెటరు ఎన్నిసార్లు చదివినా ఇంకా చదవాలనే అన్పిస్తుంది. ఎలాగయినా నా చిట్టి తల్లి అదృష్ట జాతకురాలు!!

దాని సంబంధం కోసం ఎంత తిరిగానని? ఎంత హైరానా పడ్డానని?? అయినా ఫలితం లేకపోయింది. విసుగొచ్చి, నా మీద నాకే కోపమెచ్చి ఏదో సందర్భంలో దయానందం చెవిలో వేసాను.

చెప్పినట్టుగానే గొప్ప కుటుంబంతో వియ్యం కుదిర్చాడు. అబ్బాయి ఇంజనీరు. ఏ విధమైన బాదరాబందీ లేదు. ఒక్క తమ్ముడు మాత్రం ఉన్నాడు. అతడు కూడా ఇంజనీరింగే చదువుతున్నాడు.

ఆస్తిపాస్తులు చెప్పుకోదగ్గ ఉన్నాయి. డబ్బుకి కాక, గుణంకి, మర్యాదకి, శీల్యతకి ప్రాధాన్యత ఇచ్చే కుటుంబం వారిది.

అంతకంటే ఇంకేం కావాలి? కొన్ని రోజులు ఆగినా మంచి సంబంధం కుదిరింది! అదే పది వేలు.

అప్పుడే భోజనం చేసివచ్చి, వక్కపొడి నములుతూ వాలుకుర్చీలో వెనక్కి వాలుతూ తృప్తిగా నిట్టూర్చాను.

వెంటనే దయానందంకి లెటరు వ్రాయాలని అన్పించింది. ఇంత మంచి చేసిన వాడికి కృతజ్ఞతలు తెలుపుకోవటం నా కనీస కర్తవ్యంగా భావించి- "జానకీ! టేబుల్ మీద ఇన్‌లాండ్ కవరుంటుంది. ఇలా ఇయ్యి" అని కేకేసాను వంటింట్లో ఉన్న మా ఆవిడకు వినపడేలా.

"దయానందం అన్నయ్యకా.... నా నమస్కారాలు చెప్పండి" అంటూ లోపలి నుంచి లెటరు తెచ్చి ఇచ్చింది జానకి.

వ్రాశాను-

దయానందంకి,

ప్రేమతో వ్రాయునది-

నువ్వు వ్రాసిన లెటరు అందింది. విషయం తెలుసుకుని ఎంతో సంతోషించేం.

ఆ భగవంతుడే నీ రూపంలో మా సమస్యని పరిష్కరించాడని ఎంతో పొంగి పోయేం. నీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ విషయానికి నీకు మేమెంతో ఋణపడి ఉంటాం.

అబ్బాయి రామంకి నిన్ననే ఇక్కడికి బదిలీ అయింది. అదొక సంతోషకరమైన వార్త.

విశాలాక్షిని, అమ్మాయిని నేను అడిగినట్టు చెప్పు. జానకి నీకు హృదయపూర్వక నమస్కారాలు తెలిపింది.

అమ్మాయి సువర్ణ సంతోషానికి హద్దుల్లేవు. తను కూడా నమస్కారాలు చెప్పింది. జవాబు వ్రాయి.

ఉంటాను

కరుణానిధి

లెటరు మడిచి, అంటించి, ఎడ్రస్సు వ్రాసి అమ్మాయిని పిలిచి ఇచ్చాను- వెంటనే పోస్టు చెయ్యమని. కవరు తీసుకొని రివ్వున పావురంలా పరుగుతీసి వీధి ప్రక్కనే ఉన్న పోస్టు డబ్బా దగ్గరకు వెళ్లింది.

సరిగ్గా ఆ సమయంలో

పోస్టుమాన్ టెలిగ్రామ్ తెచ్చి యిచ్చాడు. నాకు టెలిగ్రాము న్యూస్ అంటే భయం. వణుకుతున్న చేతులతో మడత విప్పి చదివాను.

నా కాళ్ల క్రింద భూమి బద్దలయ్యింది!!?

రెండు నిముషాల క్రితం నా ఊహల్లో సజీవంగా ఉన్న దయానందం ఇకలేడు అన్న నిజం నా మనసు జీర్ణించుకోలేక పోతోంది.

అప్రయత్నంగా నా కళ్లు తడి అయ్యాయి. జానకి భోరున ఏడ్చింది. సువర్ణకసలు నోట మాటే రాలేదు. స్థాణువులా ఉండిపోయింది.

నా ఇంట్లో శుభం జరగబోతున్న ఇలాంటి తరుణంలో... అంతటి అశుభం దయానందం కుటుంబానికి జరగడం నా దురదృష్టం.

వెంటనే బయలుదేరాను విజయనగరం. దయానందం చివరి చూపుకైనా దక్కుతాడని.

* * * * * *

నేను వెళ్లేటప్పటికే అన్నీ జరిగిపోయాయి. విశాలాక్షి నన్ను చూసి "అన్నయ్యా! ఎంత ఘోరం జరిగిపోయిందో చూశావా??" అంటూ కరిగిన మేఘంలా వలవల ఏడ్చేసింది. నా గుండె చెరువయ్యింది!!

హఠాత్తుగా గుండెపోటు వచ్చి చనిపోవటం అరుదు కాకపోయినా మరీ అంత ఆరోగ్యంగా ఉన్న మనిషి అకస్మాత్తుగా చచ్చిపోవటం అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది.

ఏం చేస్తాం??

పుట్టే వాడికి చావు తప్పదు. చచ్చేవాడు పుట్టకా తప్పదు. అలా అని సరిపెట్టుకుని మనసు కుదుట పరచుకున్నాను.

అక్కడ్నుంచి బయల్దేరే ముందు నాకో విషయం తెలిసింది. అది నిర్ధారణ చేసుకుందామని విశాలాక్షిని అడిగితే- "అవునన్నయ్యా! అమ్మాయివలనే జరిగింది. ఇదంతా?" అంది రహస్యంగా.-

"ఏవిఁటమ్మా నాకు అర్థం కావట్లేదు!!" అన్నాను.

దయానందంకి ఒకే ఒక్క కూతురుంది. పేరు శ్రీలత. కాకినాడలో చదువుకుంటోంది.

"అమ్మాయి చెప్పిన ఆ గుండెలు బద్దలు చేసే విషయంవలనే ఆయన గుండె ఆగిపోయింది." కళ్ల నీళ్లు తుడుచుకుంటూ అంది. గొంతు గాద్గదికంగా మారిపోయింది.

"ఏవిఁటమ్మా అది??"

ఎంతో రహస్యంగా నా చెవిలో చెప్పింది. నా గుండె కొలిమిలా మండింది!!

మూల కూర్చుని ముసుగేసుకొని ఏడుస్తున్న శ్రీలత వైపు చూసి నాకు పట్టరాని కోపం వచ్చింది.

మహానుభావుడు దయానందం కడుపులో చెడబుట్టింది. ఛీ! అగ్నిహోత్రంలాంటి పవిత్రమైన కులంలో జన్మించి, ఇలా వంశాన్ని అప్రతిష్ఠ పాలు చేస్తుందా?

చదువుల పేరు చెప్పి, పట్నంలో తిరిగి ఆకర్షణకు లోనయి, ప్రేమలు... దోమలు అనుకుని చివరకి నిండు జీవితాన్ని బలి చేసుకునే వారిని ఎవరు రక్షిస్తాడు?

ఉపకారం తప్ప అపకారం తెలియని జాలి హృదయుడు దయానందంకి ఈ విషయం తప్పక గుండెను చీల్చేసి ఉంటుంది.

నాకు కళ్లు తిరిగినంత పనయ్యింది.

విశాలాక్షితో " చూడమ్మా!! జరిగిందేదో జరిగిపోయింది. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుంది. ఎవరిని నిందించి ప్రయోజనం లేదు. ముందు ఆ కుర్రాడెవడో కనుక్కున్నావా" అన్నాను.

"ఎన్నిసార్లు ప్రయత్నించినా చెప్పటం లేదన్నయ్యా. ఒకటే ఏడుపు."

"దానివలన సమస్య పరిష్కారమవుతుందా??"

"అదే నేను చెబుతున్నాను. దాన్ని చూస్తుంటే నాకు పిచ్చెక్కి పోతోంది. కన్న తండ్రిని పొట్టన పెట్టుకుంది ముదనష్టపు ముండ!" తిట్టింది విశాలాక్షి కడుపు తరుక్కుపోతుండగా.



"ఎందుకు దానిని తిట్టటం? ఆయన కాలం చెల్లి పోయింది వెళ్ళి పోయాడు... దేనికి మనం బాధ్యులం కాం.... అంతా నిమిత్త మాత్రులమే.... నువ్వేం బాధపడకు. నయానో, భయానో అమ్మాయి దగ్గర నిజాన్ని నేను కనుక్కుంటాను." అని నా కళ్ళని తుండుగుడ్డతో తుడుచుకొని– శ్రీలత దగ్గరికెళ్ళి, ప్రక్కన కూర్చుని–

చాలా నెమ్మదిగా, అనునయంగా "అమ్మా!! అమ్మ చెప్పింది నిజమేనా??" అనడిగాను.

మనిషి చిగురుటాకులా వణికి పోయింది. నా హృదయం మీద తలవాల్చి భోరున ఏడ్చేసింది.

"చదువుకున్న దానివి నువ్వే నీ గురించి జాగ్రత్త పడకపోతే మేం ఏం చెయ్యగలమమ్మా??"

"నన్ను క్షమించు మామయ్యా" అంది కళ్ళ నీళ్ళతో. ఇంట్లో ఈ విషయం కదపటం సానుకూలంగా ఉండదని "లే. లేచి వెళ్ళి మొహం కడుక్కుని రా!!" అన్నాను.

వచ్చింది.


మనిషి ఏడ్చి, ఏడ్చి చాలా నీరసించి పోయినట్టు కనిపిస్తోంది.

* * * * * *

పార్కులో ఇద్దరమూ కూర్చుని ఉండగా శ్రీలతని

ధర్మ పథం

యాచనను గురించి



మానవుడు సంఘ జీవి. ఇతరుల సహాయం మనిషికి అవసరం. ఇతరులను యాచించకుండా తన పనిని జరుపుకోవడం అసాధ్యం. ఒక్క డబ్బును విడిచి దేనినైనా అడగడం అనుచితం కాదు. ఉత్తమ, మధ్యమ, అధమ భేదాలుగల మానవుల్లో ఉత్తములు, మధ్యములు సహాయపడతారు. అడగకుండానే పరిస్థితులు గమనించి ఉత్తములు, అడిగితే మధ్యములు తోడ్పడగలరు. అధములు సహాయం చెయ్యరు; అంతే కాకుండా పనులు జరగకుండా అడ్డు పడతారు. ఒక వేళ కోటికీ, లక్షకూ ఒకడు సహాయపడినా, అతని సహాయం తీసుకోవడం తగదు. ఏమంటే- ఆ సహాయం వెనుక ఏదో స్వార్థం ఉందనే ఉంటుంది. పరోపకార స్వభావం గల ఉత్తములు ఏ సందర్భంలోనైనా సహాయం చెయ్యలేకపోయినా, యాచకునికి బాధ అనిపించదు. కాని, అధముని వల్ల ఉపకారం జరిగితే అది బాధగానే ఉంటుంది. దీనిని బట్టే "యాచ్ఞామోఘావరమధి గుణే- నాధమే లబ్ధకామా" అనే సూక్తి ఏర్పడింది. ఉత్తముణ్ణి యాచిస్తే, అది వ్యర్థమైనా మంచిదే! కాని అధముని వల్ల నెరవేరిన కోరిక మేలైనది కాదు. ఇక ధన విషయం- మానవుడు ఇతరులని డబ్బు యాచిస్తే చాలా తేలికగా చూడబడగలడు "తృణాదపి లఘు స్తూలః తూలాదపిచ యాచకః" అనే సూక్తి ప్రసిద్ధమై ఉన్నది. 'గడ్డి పోచకంటే ప్రత్తి తేలికైనది. ఆ ప్రత్తికంటే కూడా యాచకుడు తేలిక' అని దీని అర్థం. ఎంతో పరిచయం, స్నేహం ఉన్న వారినైనా డబ్బు అడిగితే వాళ్ళు వెనక తీస్తారు. ఏదో సాకు చెప్పి మొండి చేయి చూపిస్తారు. అప్పుగా ఇమ్మని అడిగినా లాభం ఉండదు. ఇదే పద్ధతి అప్పిచ్చిన డబ్బు తిరిగి వస్తుందనే నమ్మకం ఉండదు. అప్పు అడిగితే పరిచయం, స్నేహం దెబ్బ తింటాయి. ఆత్మాభిమానం గల వారు ఆర్థికంగా కష్టాలకు గురియై, తిండికి లేక మల మల మాడుతున్నా ఎవ్వరినీ యాచించరు. భార్య నిర్బంధం వల్ల కుచేలుడు ధనార్థి అయి శ్రీమంతుడగు శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళినా, 'శ్రీకృష్ణుడు ఏమి కావాలి?" అని అడిగినా- తన కోరికను నోరు విడిచి చెప్పలేకపోయాడు. శ్రీకృష్ణుడే పరిస్థితిని గ్రహించి అతణ్ణి శ్రీమంతుణ్ణి చేశాడు. ఈ గాథ అందరూ ఎరిగినదే!

ఏ సహాయాన్నయినా యాచించ వచ్చును గాని, ధనాన్ని మాత్రం యాచించ కూడదు. అది మనిషిని చాలాచులకన చేస్తుంది.

—బులుసు వేంకట రమణయ్య

అడిగాను–

"అతనెవరు" అని. సమాధానం చెప్పలేదు.

"ఎందుకు తొందర పడ్డావమ్మా" మళ్ళీ అడిగాను.

సమాధానం లేదు. మౌనంగా ఏడుస్తోంది.

గొంతులో స్వరం మారి కోపంగా "నిన్ను లో బరుచుకున్న వాడికి నీపై నైతిక బాధ్యత వహించవలసిన అవసరం లేదా??" గద్దించాను.

నాకు బాగా కోపం వచ్చింది. అప్పుడు చెప్పింది–

"ఆయన పేరు రామం" అని.

ఆ పేరు వినగానే ప్రక్కలో బాంబు పడ్డట్టు అదిరి పోయాను.

ఆత్రుతగా "పూర్తి వివరాలు తెలుసా?" అనడిగాను.

"రెవిన్యూ ఆఫీసులో పని చేస్తుంటారు. పూర్తి

ఉపకారానికి అపకారము

పేరు జి. పట్టాభిరామం.' కొద్ది రోజుల క్రితమే కాకినాడ నుంచి వాళ్ల సొంత ఊరు బదిలీ అయ్యింది."

నాకు చెంప మీద చెళ్ళున కొట్టినట్లయింది. ఇంత దారుణం చేసిన వాడు నా పుత్రుడే అని తెలిసి గుండె మండిపోయింది. వాడొక మనిషిలా అన్పించలేదు. ఒక హంతకుడిలా అన్పించాడు. ఒక మంచి మనిషిని పొట్టన బెట్టుకున్న రాక్షసుడిలా అన్పించాడు.

సిగ్గుతో తలదించుకున్నాను.

అసలు వీళ్ళిద్దరికి ఇటీవల కాలంలో రెండు కుటుంబాలు దగ్గరయినట్లు తెలియదు. ఒక వేళ తెలిసినా ఒకరి గురించి ఇంకొకరికి తెలిసి ఉండదు. లేకపోతే ఈ విధంగా జరిగి ఉండకపోను.

ఎలాగయితేనేం నా గుండెలో చిచ్చుపెట్టాడు.

* * * * *

విజయనగరంలో నాలుగు రోజులు ఉన్న తరువాత, విశాలాక్షి మనసు కుదుట పడ్డాక అక్కడ్నించి బయలు దేరాను, నా కొడుకు తరపున ఆమెకు క్షమాపణలు చెప్పి "చెల్లెమ్మా!! నువ్వేం బాధపడకు. దైవ వశాత్తు మనకి అనుకూలంగానే జరిగింది. నేను ఇంటికి వెళ్లగానే ముహూర్తాల పెళ్ళి లెటరు వ్రాస్తాను. సువర్ణ పెళ్ళి, శ్రీలత పెళ్ళి ఒకేసారి చేసేద్దాం" అన్నాను.

ఆమె మొహంలో ఆనంద రేఖ వెల్లి విరిసింది. అనుకున్నట్లుగానే ఇద్దరికి ఘనంగా పెళ్ళిళ్ళు జరిపించాను. □

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

(గత సంచిక తరువాయి)

కుమారస్వామి మరల ఒకనాడు ధర్మారావు కొరకు వచ్చి "అయ్యా! నాకు వివాహము తప్పక కావలయును. ఇప్పుడు కాకపోయినచో తరువాత నాకీ పిల్ల నీయరేమో అని నా కనుమానముగా ఉన్నది ఎట్లయిన మీ రీ వివాహము చేసి పుణ్యము కట్టుకొనవలయును" అనెను.

ధర్మా – ఇప్పుడంత భయమేమి వచ్చెను?

కుమా– భయమేమియును లేదు. మీరు నాకు సాహాయ్యము చేయవలయును.

ధర్మా – ఏదో మనసులో ఉన్నది. దాచుకొను చున్నావు. చెప్పినచో వచ్చెదను.

కుమా – రెండు నెలల క్రిందట బి. యస్. సి పరీక్ష నిచ్చిన ఒక నాయుడు వారి యింటికి వచ్చెను. ఆయనది నెల్లూరట. ఆయన కులగోత్రము లంత మంచివి కావు. మేము కాశీలో ఉన్నప్పుడాయనకూడ అచట చదువుచుండెను. అతని పేరు చక్రవర్తి. అసలు పేరది కాదు లెండి. అతడొక యూడిగదానిని నొక ఆచార్యులుగా రుంచుకొనగా పుట్టినవాడు. తండ్రియు తల్లియు చనిపోయిరి. ఆ ఆచార్యులు పదివేల రూపాయ లితనికిచ్చి చచ్చెను. అతడు చనిపోయిన తరువాతనే ఇతడు కాశీకి వెళ్ళినది. వాడు చాల జిత్తులమారి! కాశీలో పేదవాని వలె నటించి అచట బహుమాన వేతనములు. చందాల మీద చదువు సాగించినాడు. ఇక్కడ ఉన్నను కాఫీ హోటలునకు స్నేహితులతో గాని పోడు. అందరి వస్తువులను తనవిగానే వాడుకొనును. మొన్న మరల వచ్చినాడు. నా గుడ్డలు బ్రతకనీయడు. అతనికి శ్యామలకును కాశీలో ఉన్నప్పుడే పరిచయము కొద్దిగా కలిగెను. ఇప్పుడతనికి వారణాసి హిందూవిశ్వవిద్యాలయములో దెబ్బదిరూపాయల అపకార వేతనముతో ఎమ్. ఎస్. సి. చదువుటకు రమ్మని వార్త వచ్చినది. ముందు నాటికి పోవును. అతడు మంచి "కాకా" పట్టునులెండి, కొద్దిగా ఇంగ్లీషులో కవిత్వము కూడ వ్రాయును. అచట ప్రిన్సిపాలు మీద ప్రొఫెసర్ల మీద పద్యములు వ్రాసెను. వారితనికన్న మొనగాడు లేడనుకొనిరి.

ధర్మా – శ్యామలను పెండ్లాడినచో నీవేమగుదువు?

కుమార – మంచిరోజులు వచ్చుననియే కదా యీ ప్రయత్నము. మీరు మధ్యమధ్య నన్నేడిపించకుడు. కథ చెప్పనిండు. వీని పేరసలు చక్కయ్య. వీడు చదువుకొనిన బాగుండునని ఎవరనుకొనిరి! వీడదృష్టజాతకుడు. చక్రవర్తియైనాడు. వీడిచ్చుటికి వచ్చినప్పుడెల్ల శ్యామల వీనితోడనే మాట్లాడును. ఆమెకు నేనున్నట్లు అనిపించదు. ఇదిగాక మూన్నాళ్ళ క్రిందట మాటాడుచు పంకజమ్మగారు "నీవు బి. ఎ. ప్యాసయిననే మా పిల్లదాని నిచ్చెదను. లేకపోయినచో ఈయ"ననెను. ఇది అంతయు చూచినచో చివరకు నాకు వీరెగగొట్టుదురేమో అని భయముగా ఉన్నది. నాపని ఉభయ భ్రష్టత్వము, ఉపరి సన్యాసము అగునేమో? నిగమ శర్మ చెప్పినట్లు "ఈ కడజాతినారికి హిహిహి మహాదేవుడు చిక్కనంచునన్ రాకకు బోకకున్ జనపరంపర కెంపగుచూడ్కి జూచి యంబూకృత మాచగించుటకు బుద్ధిదలంక" కాని అసలుకే మోసము వచ్చునేమో ఉని భయపడుచున్నాను.

ధర్మా : నీకీ బలవంతపు బ్రాహ్మణార్థ మెందులకు?

కుమా : మరల మా బంధువులు నన్ను రానీయరు. నేను రెంటికిని చెడుదునా?

ధర్మా : మరి నన్నిపు డేమి చేయమందువు?

కుమా : మీరనినచో పంకజమ్మగారికి చాల గౌరవము, మీ మాట తీసివేయదు. మీరీనాడు సాయంకాలము రండు. వారి యిద్దరి పికాళ్లైనను తప్పును.

ధర్మా : అబ్బాయీ! అటువంటి సంఘములో ప్రవేశించిన తరువాత ఇట్టి అనుమానములు పెట్టుకొనరాదు. వారందరను న్యాయముగా ప్రవర్తింతురనియే అనుకొనవలయును. చదువుకొనినవారు, వారట్లు చేయుదురా?

కుమార : మీరు దయచేసి సాయంకాల మటురండు. ఇంకొకటి చెప్ప మఱచితిని. ఇప్పుడు రాధాపతి మంగమ్మలకును, మా యింటికిని చాల స్నేహము కలసినది. పంకజమ్మగారికి రాధాపతిగారు పెద్ద పండితులని, సంఘసంస్కర్తలని ఊహ కలిగినది.

ధర్మా : మఱి వెనుక నాతో అతనిని గూర్చి పరిహాసముగా మాట్లాడినదే!

కుమా : అప్పుడాయనను సరిగా ఎఱుగదు. ఇప్పుడెఱుగును. ఆయన యొద్ద హిందీ చదువుకొనునట. మీరు వానిని జూచితిరా!

ధర్మా : చెంగల్రావునా?

కుమా : అబ్బో! వాడెంత వాడనుకొనుచున్నారు, పైకి అడంగి రేకులవానివలె కనిపించును గాని లోలోపల చాల గుండ ముండకొడుకు! వాడు స్త్రీవలె ప్రవర్తించును. అది అంతయు అభినయము. వాడెందుకో మంగమ్మ దగ్గఱ తిష్ఠవేసెను. నేను నెమ్మదిగా చాలు తీయుచున్నాను లెండి. మీకు తరువాత చెప్పెదను" అని కుమారస్వామి వెడలిపోయెను. ధర్మారావు లోనికి పోయెను.

అరుం : కుమారస్వామి చక్కగా చదువుకొన్నవాడా ఏమి? నిగశర్మ అనుచున్నాడు. "ఫలానుమేయాః ప్రారంభాః" అను చున్నాడు.

ధర్మా : మఱి జాతీయకళాశాలలో సంస్కృతాంధ్రముల యందు పంచకావ్యములు చదివినాడుకదా!

అరుం : అతని కీ సంబంధము కాకపోయినచో కులము గల సంబంధమేదైనా తేరాదా?

జరిగిన కథ– 45: రంగారావుగారు దొరసానిని వివాహం చేసుకుంటాడు. గవర్నరుగారు సుబ్బన్న పేటలో పురపాలక సంఘ భవనాన్ని ప్రారంభిస్తాడు. దేవదాసి గిరిక ప్రతి రోజూ దేవాలయానికి పోయి స్వామిని సేవిస్తూ ఉంటుంది. రామేశ్వరము జైలుకి పోయిన తరువాత ఆస్తి అంతా మంగమ్మకు దక్కుతుంది. ధర్మారావుకు కొడుకు పుడతాడు. గణాచారి ఎప్పటిలాగానే ఊరిలో తిరుగుతూ ఉంటుంది. వేంకటరత్నము సత్యాగ్రహము చేయిస్తాడు. ఊళ్ళకు ఊళ్ళు తరలి వచ్చి సత్యాగ్రహములో పాల్గొంటాయి. తనకు, పెళ్ళి విషయములో సహాయము చేయమని ధర్మారావుని కుమారస్వామి అడుగుతాడు.

ధర్మా : అతనికి దమ్మిడీ ఆస్తిలేదు. ఆర్షేయపారు షేయములు చూచి, బుద్ధిచూచి నేటి బ్రాహ్మణ్యము పిల్లనిత్తురా? అతనికి గుంటూరులో బంధువు లున్నారు. వారందరును ధనవంతులు. ఒకాయన పెద్ద ప్లీడరు. మేనమామ తహసీలుదారు. వీండ్లు తిండిలేక నానాగడ్డియు కఱచుచుండగా చూచెడు దిక్కు లేకపోయినది. ఈ కాలపు బ్రాహ్మణులనే చెప్పవలయును. దేశములో బ్రాహ్మణేతరోద్య మమునకు ఈ బ్రాహ్మణుల దుర్వృత్తియే సగము హేతువు. ధర్మశాస్త్రములు పోవునది ఒక మార్గమున. ఈ బ్రాహ్మణులు పోవునది మరియొక మార్గమున. వీరియందు దయాతితిక్షాదులు లేనేలేవు.



బైబిలులో చెప్పినట్లు వీరు "మేమను"- అనగా ధనాధిదేవత- వానిని పూజింతురు. ఏదో చెప్పెదరే! శాస్త్రము- "మా యింటికి వచ్చుచు మా కేమి తెచ్చెదవు? మీ యింటికి వచ్చినచో మాకేమి పెట్టెదవు?" అన్నట్లుగా ఉండును వీరి ప్రవర్తన. ఏ పూటకా పూట గడుచుట కష్టమై వీరి సంసారము గుంటూరులో బాధపడుచున్నది. మేనమామలు, పిన తండ్రులు వీరి వంక చూడరు, వీరి నప్రయోజకులని, యెందుకు కొరగానివారని నిందించుటలో లోపమేమియులేదు. వీరి యింటిలో పిల్లి సమర్తయాడినదనుకొందము; అందఱును పెట్టెలోని వెండిచెంబులను, పట్టుతాపితాలనుదీసి భోజనాలకు తయారగుదురు. భోజనములలో లోపమేదైన జరిగినచో "చేతగాని వెధవ. ఈ మాత్రమువాడు భోజనమున కెందుకు పిలువ వలయును?" అని అల్లరిచేయుదురు. ఎచ్చటనో తల తాకట్టుపెట్టి అప్పుతెచ్చి వీరందఱిని మేపుననుకొనుము; అప్పుడువాడు ప్రయోజకుడు. "ఎచ్చటనో తెచ్చుచున్నాడు. సంబాళించు చున్నాడు. వాడు కాబట్టి ఆ సంసార మీదుచున్నా డని పొగడెదరు. పెట్టినచో పెండ్లి; పెట్టకున్న శ్రాద్ధము. ఇది యీ బ్రాహ్మణబ్రువుల నడత. ఏబదియేండ్లు వచ్చి పెండ్లి వచ్చి పెండ్లి చేసికొను వారు, స్త్రీయందును తమయందును గల దుర్నీతి గోప్యముగా దాచుకొనువారు, తమయందు బ్రాహ్మణ గుణములేదు. "పరుడువాని కొంపలో భోజనము చేసినాడు, పంచములను ముట్టు కొన్నాడు, గూడెమువారితో కలసియున్నాడు!" అని

వారికి వెలి. కొడుకుచేత నింగ్లీషు చదివించని అవధానులు, సోమయాజులును జూపించుము. హైకోర్టులో వకీలనినచో, తహసిల్దారనినచో గొప్ప మర్యాద. వారందరు దొరలతో కలిసి టీ త్రాగువారే. స్పెన్సరు హోటళ్ళలో కోడిగ్రుడ్లు అట్లు తినెడివారే. కుమారస్వామిపోయి పంకజమ్మగారి యింట భోజనము చేసిన తప్పువచ్చినది. ఎందుచేతననగా పంకజమ్మ కధికారం లేదుగనుక. బ్రాహ్మణజాతి యంతయు నశించిపోయినది. అధికారమును, ధనమును నాశాధింతురేగాని, మతధర్మములు నిలుప బ్రొక్కుకొనవలయునని ఆశ ఎవరికిని లేదు. ఉత్తమసంతానములులేవు, వీరిని పడవుటకన్న వాగ్దోష మింకొకటుండదు. వేలకువేలు కట్నములు పుచ్చుకొనిగాని కొమాళ్ళకు పెండ్లిచేయరు. ఇంత ధనాశాదూషితమైన జాతికి ఆత్మచ్యుతియే ప్రాప్తి.

అరుం: అయినచో కుమారస్వామి చేయుచున్న



పనియే మంచిదనియా మీ అభిప్రాయము?

ధర్మా: నేనది అనుటలేదు. కుమారస్వామి యేమి చేయును? బ్రతుకుటకు వేరే మార్గము కనిపించ లేదు. బంధువులెవరును సాయపడలేదు. ఆవిడ డబ్బిచ్చి చదువు చెప్పించుచున్నది. ఏదో ఒక విధముగా వారి సంసారమును నడుపుచున్నది, బ్రతుకుటకు సాగినగదా ధర్మమును గూర్చి విచారణ? జీవికకే కష్టమైపోయెను. అందుచే కుమారస్వామి చేయుచున్నది, ఆపద్ధర్మముగా బాగుగనే ఉన్నది.

అరుం: ధర్మశాస్త్రములందాపద్ధర్మము లిట్లే చెప్పబడినవా?

ధర్మా: ఆశ్రమ ధర్మములు, నేటి బ్రాహ్మణు లాచరించుచున్నట్లే చెప్పబడినవా?

అరుం: ఆరు నెలలు సావాసము చేసినచో వారు వీరగుదురట!

ధర్మా: (నవ్వి) వాదించుటకు వచ్చితివికదే ప్రియురాలా! తోకముడిచితివేమి?

అరుం: నా కెవరైన డబ్బు ఖర్చుపెట్టి చదువు చెప్పించిరా, నాకు మీతో వాదించగలశక్తి వచ్చుటకు?

ఆనాటి సాయంకాలమున ధర్మారావు పంకజమ్మ యింటికి పోయెను. పంకజమ్మ, శ్యామల, చక్రవర్తి, రాధాపతి, మంగమ్మ వీరందరును సభ దీర్చి యుండిరి. ధర్మారావుతో చక్రవర్తికి పరిచయము కలిగించిరి. శ్యామల వీణవాయించుటతో సభ ప్రారంభమయ్యెను. టీకాచి అందఱకునిచ్చిరి. ధర్మారావు రెండుపూటల భోజనము తప్ప మరియింక ఏమియు చేయడు. అందుచేనతడు టీ త్రాగలేదు. పంకజమ్మ "మా యింటిలో టీ కూడ త్రాగరాదటండీ" అనెను. ధర్మారావు: "ఎబ్బే, నా కదిపడదండి" అనెను. కొంతసేపటికి ధర్మారావు "శ్యామలా కుమారస్వాముల వివాహమెప్పు"డని అడిగెను.

చక్రవర్తి తలయెత్తి ధర్మారావు వంక చూచెను.

ధర్మా: అట్లు చూచుచున్నారేమి? మీకు తెలియదా యేమి వారి ప్రేమకథ? "జాతీయ కళాశాలలో నేను కొన్నాళ్ళు ఉపాధ్యాయుడను. వీరిద్దరును నా వద్ద చదువుకొనిరి. అప్పుడు ప్రేమలేఖలు వ్రాసికొనిరి. పంకజమ్మగారు కుమార స్వామికి శ్యామలనిచ్చుట కంగీకరించెను. ఇప్పుడతడు వివాహము చేయుమనియు పంకజమ్మగారు పట్టభద్రుడవైనగాని చేయననియు వాదోపవాదములుగా ఉన్నది.

చక్రవర్తి: 'అసలు వివాహసంస్థ యందు నాకు విశ్వాసము లేదండి!

ధర్మా: అయినచో తమతో మాటాడుటకు మాకు దాకత్తు చాలదు. ఎందుచేత విశ్వాసము లేదు?

చక్ర: నేను వాదనకి సన్నద్ధుడనుకాను.

ధర్మా: వాదన కాదు. మీ యభిప్రాయమేమో తెలిసికొందమని.

రాధాపతి: మీకు వాదించవలయునని ఉన్నచో నేను వాదించెదను. నాకును వివాహ వ్యవస్థ యందు విశ్వాసము లేదు.

ధర్మా– కుమారస్వామి! నీకు కలదుకదా!

కుమా: నాకును, శ్యామలకు ఇద్దరికిని కలదు పంకజమ్మగారికి కూడ కలదు.

ధర్మా– అయినచో ఫరవాలేదు, పిల్లకు పిల్లవానికి విశ్వాసమున్నచో చాలును. లేనివారు చేసికొనరు, ఉన్నవారు చేసికొందురు. నష్టమేమి? చక్రవర్తికి ధర్మారావు తప్పించుకొని వెక్కిరించి నట్లు మాటాడుట కోపహేతు వయ్యెను. అయి యిట్లనెను: "మీకు విశ్వాసమున్నదా– లేదా మీరది చెప్పరేమి?

ధర్మా: దేనియందు?

రాధా: పంకాయకూరయందు.

చక్ర: వివాహ సంస్థ మీద.

ధర్మా: నేను వివాహితుడను. నాకొక కుమారుడు కూడ కలడు.

చక్ర: వివాహము చేసికొన్నంత మాత్రముచేత నా సంస్థ మీద విశ్వాసముండ నక్కరలేదు.

ధర్మా: ప్రతి విద్యకును నాల్గుదశలు– అధీతి బోధాచరణ ప్రచారము"లని అవి నాల్గును గలిసినచో టనే విద్యకు సంపూర్ణమైన స్థితి కలదు. నేనొకటి చదువుకొని, నే నది యితరులకు చెప్పి, దాని నాచరించి, యితరులచేత చేయించుటయు ననునవి నాల్గు దశలు, తనకర్థముకాని దాని నాచరించుటయు, అర్థమైన దాని నాచరించకుండుటయు మా శాస్త్రములలో లేదు.

చక్ర: మీరు చదివిన విద్య తప్పు విద్య కావచ్చును. మీ కర్థమగుటలో సరిగా కాకపోవచ్చును.

ధర్మా: కావచ్చును.

కుమా: మీరు మా సంగతి వదలిపెట్టి మీలో మీరు వాదించుకొనుచున్నారు.

ధర్మా: చక్రవర్తిగారు వాదించరట. అందుచే నేను వారితో వాదించుటలేదు.

రాధాపతి: నేను వాదింతు నంటిని గదా!

ధర్మా: సరే, వాదించుడు.

రాధా: లోకములో స్త్రీ పురుషు లందఱును కామేచ్ఛకలవారు. ఎచట చూచినను భర్తయు, భార్యయు ఇతర స్థలములయందు సంచరించుచునే ఉన్నారు. వివాహమన్నది ఆచారముగా చేసికొనుచున్నారు గాని, "ఇదిగో వీడు ఏకపత్నీ వ్రతుడు; ఈమె పతివ్రత," అని చూపించగల వారిని చెప్పుడు.

ధర్మా: వీరి ప్రవర్తన బాగుగా ఉండలేదని మీరు చూపించుడు.

రాధా: లక్షోపలక్షలు మంచివారు నా కెచ్చటను గనుపించలేదు.

ధర్మా- మంచివారనగానే ఏకపత్నీవ్రతులు, పతివ్రతలు అనియే కదా మీ అర్థము. అట్టివారు మంచివారైనప్పుడట్లుండుట మంచిదనియె కదా! అట్లుండుట మంచి; ఇట్లుండుట చెడ్డ- ఇది మీరన్న మాటయే. వేఱే వాదన అక్కఱలేదు.

చక్ర: పండితులందఱును చేయునది యిదియే. మాటల అర్థమును విరిచెదరు. అది వాదన కాదు.

ధర్మా: అది వాదన అగునో కాదో తరువాత; మీరు వాదించుడు. లోకములో దాంపత్య మాదర్శ ప్రాయముగా లేదనుట వాదనకాదు. మనము కొన్ని మామిడిపండ్లు పుచ్చువైనచో చక్కని మామిడి పండే ఉండదని వాదించుట యెట్లు? లోకమునం దేకపత్నీ వ్రతు లుండరాదా?

రాధా: లేరని నా ఉద్దేశ్యము.

ధర్మా: ఆ మాట తప్పు. నేనున్నాను.

రాధా: మీకు పర స్త్రీ మీద బుద్ధియె ప్రసరించదా? ధర్మా: మీరు సరిగా మాటాడ వలయును. "మనస్సే ప్రసరించదా" అనవల యును. మనస్సు వేరు; బుద్ధివేరు. మనస్సు చంచలమైనది; బుద్ధి సిద్ధాంత రూపమైనది. పరస్త్రీ సంగమము దోషము కాచనుబుద్ధినాకు లేదు. మనస్సు ప్రసరింపవచ్చును. మనస్సు నిత్యము చంచలమైనది. దానిని ప్రయత్నముచే నియమింపవలయును.

రాధా: ఎందుకు నియమింపవలయును? దాని యిష్టము వచ్చినట్లది పోయినచో తప్పేమి!

ధర్మా- మనము విద్య కావలయునని చదువు కొనుచున్నాము. చదువుకొని కొంత నీతిగా ప్రవర్తించుచున్నాము. చదువుకొనక పోయిననేమి? నీతిగా ప్రవర్తించక పోయినచో సమాధాన మేమియును లేదు. చదువుకొని వాడు జానపదుని వలె, నాగరికుల యందు జక్కగా ఎట్లు ప్రవర్తించలేదో - అట్లే అనియమితమైన మనస్సు మహా విషయములయందు అనాగరకమై ఉండును. ఆధ్యాత్మికమైన గౌరవము కలుగదు, నాగరికత అనగా నియమముల కొదిగి ఉండుట. మనము దగ్గఱ స్నేహితులతో ఉన్నప్పుడు యధేచ్ఛగా మాట్లాడు దుము. సభలో నున్న పుడొక నియమము నవలంబింతుము. దాని పేరే సభ్యత వాఙ్మయమము యెట్టిదో, నలుగురిలో మర్యాదా ప్రవర్తన యెట్టిదో, వానిననుసరించి సభలో పురుషునకు యోగ్యత యెట్లు కలుగునో అట్లే మనస్సునకు నియమావలంబనము చేత ఉత్తమ యోగ్యత కలుగును. వాంఛ అణంచని వానికి లఘుత; నియమించిన వానికి గురుత.

రాధా. నేను మీ సిద్ధాంతముల కొప్పుకొనను.

ధర్మా: అయినచో వాదింతు నన నక్కఱలేదు.

పంక: ఈ వేదాంత విచారణలతో కాలము దుర్భటముగా నడచును. నలువురమును కూడినప్పుడు కాలయాపన అగునట్లు సరదాగా మాటలాడుకొనవలయును గాని యిట్టి విశేష విషయములు ప్రసంగించుకొనినచో అందఱును రుచించవు. ధర్మారావుగారూ! మీరు చక్కగా పాడెదరు ఏదైన కొంచెము పాడుడు.

చక్ర: ఆయన యిప్పుడు వేదిమీదనున్నారు. ఆయనను పాడుమనరాదు.

శ్యామల: మంగమ్మగారు సంగీతము చెప్పుకొను చున్నది కాబోలు!

రాధా: సంగీతమేమి? ఆపీపాటికి ప్రవేశ పరీక్ష ఇచ్చి వచ్చును. ఇంగ్లీషు, సంస్కృతము, తెలుగు, సంగీతము- ఎన్ని విద్యలలో ఆఱితేరును

మంగ: గురువుగారు శిష్యురాలిని, పొగడరాదు.

మంగమ్మ పూర్వపు మంగమ్మ కాదు. ముఖమల్ వేసిన బర్మా చెప్పులు, కనులకు కళ్ళజోడు, జడచొళ్ళెము, కొద్దిగా ప్రక్క పాపట, చేతుల కారుజతల బంగారు గాజులు, పట్టుచీర, బంగారు పిన్నులు- సర్వమును నాగరికతా చిహ్నములే తోచెను. ఆమె మాటాడుచు మధ్య మధ్య ఇంగ్లీషు ప్రయోగించును. తనకు వచ్చునని యితరు లనుకొనుటకు మాటల మధ్య గ్రాంథిక ప్రయోగ ములు చేయును. ధర్మారావు కూర్చున్నది మొదలామె వంక నొకసారియైనను చూడలేదు. రామేశ్వరము ద్వారా ధర్మారావునకు మంగమ్మ కథ అంతయు తెలియును. మంగమ్మ, ధర్మారావు విషయమే యెరుగదు. అందుచేత అతని ఎదుట కూర్చుండుట కామె కొంకదు. ఏదో జనసామాన్య మున కందఱకు దెలిసినట్లు తన కథ అతనికి తెలియునని ఆమె యుద్దేశ్యము. రామేశ్వరము నకును, ధర్మారావుకు గలపూర్వ కథ ఆమెకెట్లు తెలియును? దానివలన ధర్మారావునకు రామేశ్వర మెంత హేయుడో, తానెంత హేయురాలో ఆమెయెరుంగదు.

కుమా: మంగమ్మగారూ మీరు మరల సినిమా నడిపెదరటగదా!

మంగ: ఒక నాటక సమాజము కూడ పెట్టవలయునని ఉన్నది. శ్యామ అందులో మీరు వేషములు వేసెదరా?

చక్ర: వేసినచో తప్పా?

ధర్మా: పాప మూరకే ఆ పిల్ల అడిగినది. తప్పని యెవరన్నారు?

చక్ర: మీ రింగ్లీషు నాటకములు వేసినచో నేను కూడ పాత్రధారణము చేయుటకు నా కభ్యంతరము లేదు.

రాధా: వేసినచో ఇంగ్లీషు నాటకములే వేయవలయును. తెలుగులో నాటకము లేమున్నవి అసలు తెలుగు వాండ్రకు వాఙ్మయమే లేదు. తిక్కన ఒకడున్నాడని పట్టుకొని ఊగులాడెదరు. వాడొక వార్తాపత్రిక.

ధర్మా: మీరు తెలుగులో పండితు లందరో మీరు కూడ ఇట్లనుట బాగుగా లేదు.

లెగ్ షేకింగ్

బెల్జియం దేశంలోని ఛార్లెస్ ఫెలూ అనే వ్యక్తి 1830వ సంవత్సరంలో పుట్టాడు. అయితే ఇతనికి పుట్టుకతోనే రెండు చేతులూ లేవు. అంగవైకల్యం ఉన్నవారనేక మందిలో అపురూపమైన ప్రతిభ ఉంటుందని గమనించవచ్చును. ఈయనకూడా చేతులు లేకపోయినా కాళ్ళతోనే కుంచపట్టి బొమ్మలు గీయడం నేర్చుకున్నాడు. సరదా కోసం గీయడమే కాదు. ఆయన చిత్రించిన వర్ణ చిత్రాలన్నీ అద్భుత కళాఖండాలుగా ప్రఖ్యాతిని పొందాయి. తాను చిత్రించిన ప్రతి చిత్రం కిందా ఈయన "పెడిపిన్క్సిట్" అని బెల్జియం భాషలో రాసేవాడు. దీని అర్థం పాదాలతో చిత్రించబడినది అని ఈయనని బెల్జియం, రష్యా పాలకులు ఎంతగానో అభిమానించి ఆదరించారు. ఈయనకున్న ప్రముఖ స్నేహితులలో ముగ్గురు రాజులు ఒక చక్రవర్తి ఉండేవారు.




పరస్పరం కలుసుకున్నప్పుడు కరచాలనం (షేక్ హాండ్) చేయడం పాశ్చాత్య సాంప్రదాయం. అది గౌరవాన్ని సూచిస్తుంది. మరి చేతుల్లేని ఈయనతో షేక్‌హాండ్ చేయడం ఎలా? అయినా సాంప్రదాయం వదులుకోకుండా వీరందరూ తమ చేతితో ఛార్లెస్ ఫెలూ పాదాన్నే స్పృశించేవారు. దీనికి వారు బిడియపడేవారు కాదు. పైగా బెల్జియం రాజు "ఈయన పాదాన్ని స్పృశించడం నా అనుభవంలో మధురాతి మధురమైన అనుభూతి" అనేవాడు.

చేయి చేయీ కలిస్తే "షేక్‌హాండ్" అంటాం. కాలూ కాలూ కలిస్తే "లెగ్ షేకింగ్" అనవచ్చు కాని చెయ్యి కాలు కలిస్తే ఏమనాలి? హాండ్- లెగ్ షేకింగ్ అనాలేమో!! ఏ విధంగా అనుకున్నా వికలాంగుడైనా ఇంతటి గౌరవం పొందిన చిత్రకారుడు మరొకడు లేడనడం అతిశయోక్తి కాదు. ఈయన 70 సంవత్సరాలు జీవించి 1900లో కన్నుమూశాడు.


–కె. ఆర్. కె. మోహన్

మిలియన్ పౌండ్ల బదిలీ

మొట్ట మొదటిసారి మిలియన్ పౌండ్లను బదిలీ చేసిన వ్యక్తి డచ్చి సోకర్ క్రీడాకారుడు జోహాన్ క్రూయిఫ్ 1973లో అజాక్స్ నుంచి బర్సెలోనాకు ఆయన మారినప్పుడు ఈ బదలాయింపు జరిగింది.



1973 నుంచి గడ్డికోత యంత్రాల పందానికి ఇంగ్లండ్‌లో ఇతోధికంగా ప్రాముఖ్యం లభిస్తున్నది. ఈ యంత్రాలతో గంటకు 50 మీటర్ల వేగాన్ని సాధించవచ్చును. నిబంధనల ప్రకారం గడ్డి కత్తిరించే కత్తులను తీసివేయాలి లేదా కప్పి ఉంచాలి. కిందికి ఏమీ వేలాడదీయగూడదు. గడ్డి డబ్బా నేలనుంచి మూడు అంగుళాలు ఎత్తున ఉండాలి.



గడ్డికోత యంత్రాలపందెం

రాధా: నిజముగా నా యుద్దేశ్యమే అంత.

ధర్మా: అయినచో మీరు తెలుగులో కవిత్వము వ్రాయుట యెందుకు? ఇంగ్లీషులో నే వ్రాయరాదా? చక్ర తెలుగు వారికి భావవైశాల్యము లేదు. ప్రతిదానికి కుదించికొని గిరిగీసికొని కూర్చుందురు సంఘములో గాని మతములో గాని, సారస్వతమున గాని నూత్న మార్గముల నవలంభించరు. అట్లైనను ఏదియును అభివృద్ధి పొందదు. ఇంగ్లీషులో చూడుడు. ఎలిజీ, సెటైరు, ట్రాజెడీ, కామెడీ బాలెడ్, ఒడ్సు సానెట్సు మొదలైన ప్రబంథ విశేషము లెన్నియైన గలవు. మనకో యెంతసేపు చూచికొనినను బూతుకూతలైన ప్రబంథము లొక్కటియే.

ధర్మా- పొరపాటు పడుచున్నారు. సరిగా చూచినచో మనకును లక్షరకముల ప్రబంధ మున్నవి. పురాణములు ఇతిహాసములు కావ్యములు- కావ్యములలో ఎన్నియో రకములు; మనుచరిత్ర వంటి కావ్యములు కొన్ని, కృష్ణ కర్ణామృతమువంటివి కొన్నియు, నాటకములు, అవి పది రకములు; పదములు- క్షేత్రయ్య పదముల వంటివి; యక్షగానములు జంగము కథలు, బొబ్బిలి పాటలు, శతకములు, ఉదాహరణములు, చాటువులు స్తోత్రములు- ఇన్ని కలవు. వారికి లేనివి లక్షణ గ్రంథము లనిశాస్త్ర గ్రంథములు కలవు. అవి శాస్త్రమునునిర్దేశించుచు తాము కూడ మహాకావ్యములవలె ప్రకాశించుచున్నవి. అవి శాస్త్రగ్రంథములు కావ్యములు కూడను. అట్టి విలక్షణమైన సృష్టి యితర దేశము లందు చూపించుడు!

చక్ర: సంస్కృత గ్రంథములను గూడ తెలుగులో కలిపివేయుచున్నారే!

ధర్మా: మీరు లాటిన్ గ్రీకు. సంప్రదాయ గ్రంథము లింగ్లీషుగా చెప్పలేదా! తమ రింగ్లీషు గ్రంథములు

వేయి పడగలు

తెలుగు గ్రంథములుగా చేయుటలేదా? తెలుగును హూణభాషా మయముగా చేయవలయునని మీరు ప్రయత్నించుట లేదా! తెలుగనగా సంస్కృతమే కాదని కొందరు వాదించినచో ఏమి ప్రయోజనము!

చక్ర: మీ వన్నియు బి. సి. నాటి ఊహలు.

ధర్మా: అది మీ కొలతబద్దలోని దోషము, మీరు కాలమునకు, భావనాశక్తికి బి. సి. లతో, ఏ. డి. లతో కొలిచిన తేలదు. మీరు బి. సి. అనుట తోడనే మీ మనస్సునందు, పాశ్చాత్య లోకాభిప్రాయములు ప్రమాణమైనట్లు తెలియుచున్నది.

అనితరసంస్కారస్పృష్టమైన మనస్సుతో గదా చర్చించవలయునందురు. మీ మనస్సు పాశ్చాత్య నాగరికతాభిప్రాయములకు లొంగిపోయినది. అందుచే మీరు వాదించుటకు పనికిరారు.

చక్ర: మీరు చాల దురుసుగా మాటాడుదురు. మనకు గల పరిచయము కొద్ది. ఇంతలో నే మీరు మర్యాదోల్లంఘనము చేసెదరు.

ధర్మా: అయ్యో! ఒక వ్యక్తికి మర్యాదోల్లంఘనము జరిగినదని మీరింత కష్టపడుచున్నారే! మీ భావముల వలన, మీ పవర్తన లవలన ఒక మహాదివ్య సంఘమునకు నాపత్తి కలుగుచున్నది. మీరు సంఘమర్యాదోల్లంఘనము చేయుట తప్పులేదు కాని, నేను వ్యక్తి మర్యాదోల్లంఘనము చేసితినని మీకు కోపము. నేనదియును చేయలేదు. ఏల అనగా ఒక విషయము మాటాడుచుంటిమి. వాదించునపుడు మీ వాదన తప్పనవలసి వచ్చును. దానికి కోపము తెచ్చుకొనరాదు, అదియుగాక మీ వ్యక్తి మర్యాదా శబ్దము విచిత్రమైన అర్థము కలది. మీకు యథార్థ విషయ మెట్లున్నను సరే పైకిజాల వినయముగా ఎవని మనస్సును నొచ్చునట్లు మాటాడవలయును. ఎవరి ఉద్దేశ్యములు వారివి. ఎవరి ఆచరణ వారిది. ఇతరులకు దానితో జోక్యములేదు. అని మీ రందురు. మీ రితరుల జోక్యము కలిగించుకొనకుండ నుందురా?

కుమా: ఈ ప్రసంగమింతటితో మానివేసిన బాగుండును. ధర్మా. నాకేమియు అభ్యంతరము లేదు. ప్రొద్దుపోయినది.

ధర్మారావు తన దారిని తాను పోయెను.

చక్ర : ఏమండీ! రాధాపతిగారూ! బలేమనిషిని తెచ్చితిరే; ఈయన భావములన్నియు చాదస్తముగా నున్నవే!

పంక: వారును బి. ఎ. పరీక్షయైనారండి.

చక్ర: నిజముగానా? ఇట్టివారు కూడ బి. ఎ. పరీక్ష ఎట్లగుదురో!

రాధా: అట్లనకుడు. ఆయన చాల గడుసువాడు. వివేకి, మనకు నచ్చలేదు. ఆయన చక్కగా వాదించెనా, లేదా?

చక్ర: ఆ వాదనలన్నిటిని మనసు పరాభూతులను చేయవచ్చును. కుమా- మరి చేయకపోతిరా?

చక్ర- నాకదియే పని.

శ్యామల: మరి కొంతసేపు వాదించితిరి గదా!


మంగ: నాకు తోచినంత వరకు ధర్మారావుగారి మాటలే బాగుగా ఉన్నవి. ఆయన మనస్సును నియమింపవలయుననెను. ఆ మాటఎంత బాగుగా నున్నది!

రాధా: అవునవును, మీరు మనస్సును బాగుగా నియమించగలరు

మంగ: అని నేను చెప్పుటలేదు.

రాధా: అది పుస్తకములోని మాట. ఈ ధర్మారావు గారు తాము చెప్పినట్లుగా ఏకపత్నీ వ్రతుడా ఏమి?

అడ్డంకుల మీదుగా గుఱ్ఱపు పందెం



అడ్డంకుల మీదుగా సాగే గుఱ్ఱపు పందెం మొదటిసారిగా 1811లో ఇంగ్లండ్‌లోని బెడ్‌ఫోర్డ్ వద్ద ప్రత్యేకంగా నిర్మించిన కంచెలపైగా జరిగింది. నాలుగు కంచెల్ని నిర్మించారు. వాటి మీదుగా రెండుసార్లు చొప్పున గుఱ్ఱాల్ని దూకించారు.

మన యొద్ద దబాయించినాడు. మనము మొగము నెదుట కాదందుమా?

పంక: అట్లనకుడు నేనాయనను చాల రోజుల నుండి ఎఱుగుదును. ఆయన శీలము మెచ్చదగినదే కాని వేరుకాదు?

రాధా: ఈయన అన్ని సందర్భములలోను జితేంద్రియుడుగా ఉండగలడా? మనసు నెవరు నిగ్రహించగలరు.

కుమా: అది ఆయనయే చెప్పెను. మనసు నొకడు నిగ్రహించలేక పోవుట యొకటి; ఆ నిగ్రహించలేక పోవుట న్యాయమే అనుకొనుట మఱొకటి.

శిశిరర్తువు ప్రొద్దు క్రుంకక ముందే ప్రొద్దు క్రుంకించి భోజనము చేసి పండుకొనక ముందే దుప్పటులు కప్పించెను. చీకటిపడి కోరడుల వెంట మిణుగురు పురుగులు తిళ్కలార్చుచుండెను. భోజనము చేయుటకు పాదప్రక్షాళనము చేయునప్పటికే నీళ్ళు కాళ్ళ మీద పోసికొన ప్రాణములు పోయినవి? కట్టుకొనుటకొక మడిబట్ట కప్పుకొనుటకొక మడిబట్టయు కావలసివచ్చెను; రెండును చల్లగానే ఉండెను. బట్టలు కప్పుకొనుట వలన శరీరమునకు వచ్చిన వేడి లేదు. శరీరము వేడియే బట్టల కెక్కి కప్పుకొన్న కొంతసేపటికి చల్లని బట్టలు వెచ్చనయ్యెను. ఫాల్గుణ బహుళము పవళ్ళు వసంతకాలము వలె నాతపబహుళములైనను ఆ సంవత్సరము వర్షములు విస్తారముగా కురియుటచేత చలి తగ్గలేదు. చీకట్లు మరింత బలిసి. చేయి కడుగుకొనుటకు దొడ్డిలోనికి పోయినను దీపమే కావలసివచ్చెను. అరుంధతియు భోజనము చేసినది. భార్యాభర్తలిద్దరు ఏకశయ్యాగతులైరి. కుఱ్ఱవాడు నిదురించుచుండెను. అరుంధతి భర్తను కౌగలించుకొనెను. అతడు మాటాడలేదు. ఆమె అతనిని ముద్దాడెను. అతడు మాటాడలేదు. ఆమె చేతులతో భర్తను తన కభిముఖముగా త్రిప్పుకొనుటకు లాగెను. అతడు కదలలేదు. ఆమెకు కోపమువచ్చి "ఫలితము ప్రారంభించినది" అనెను.

ధర్మా: దేని ఫలితము?

అరుం: పోరాని యిండ్లకు పోయిన ఫలితము.

ధర్మా: ఆ ఫలితము స్వరూప మేమిటి?

అరుం: స్వభార్యా తిరస్కృతి.


ధర్మా: అవును. నీవు నా యెడ పతివ్రతవని నమ్మక మేమిటి? సర్వజనులును కామమునే వాంఛింతురు. మనస్సు చంచలమైనది. చంచలముగాని మనస్సు గల మానుషజన్మము లేదు. నీవు సదా నన్నే ధ్యానించితివని యేమి నమ్మకము?

అరుం: మనుజులు వేషములలో, ముఖ లక్షణములలో ఆచారములలో తెలివితేటలలో ఎట్లు భిన్నులో కూడ అట్లే భిన్నులు. ఒకడు చెప్పరాని ఘోరపాపములు చేయును. ఒకడు చేయుదునని చెప్పును. మఱొకడు మనసా మాత్రమే అనుకొనును. ఒకడనుకొని ఛీ కాదని త్రోసివేయును. ఒకడు వానిని గురించియే ఊహించడు. తక్కిన అన్ని రకములైన మనస్సులను ఉన్నవనుట అందరు ఒప్పుకొందురు. పాపము నూహించనే ఊహించని వాడుండు ననుట ఒప్పుకొనరు. అది నిజముగా ప్రత్యక్షముగా చూపించ దగినది కాదు కాని అనుమానముచేత తెలిసికొనవచ్చును.

ధర్మా: అనుమానము! తార్కికార్థమునందు ప్రయోగించుచున్నావే! నీకింత చదువెట్లు వచ్చినది!

అరుం: ఎట్లు వచ్చినదా!! ఇన్నాళ్ళును మీరు నా కభిముఖముగానుండుటవలన వచ్చినది.

ఇటీవల న్యూఢిల్లీలోని "మహారాష్ట్ర రంగాయన్ భవన్"లో 'ఢిల్లీ తెలుగు సంఘం వారు' నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తన మిమిక్రీ ద్వారా రెండు గంటలకు పైగా శ్రోతలను పరవశింపజేసిన ప్రఖ్యాత మిమిక్రీ కళాకారులు శ్రీ సిల్వెస్టర్‌ను సంఘ కార్యకర్తలు, గౌరవ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. ఎస్. ఆర్. రావు, డాక్టర్ రమేష్, కార్యదర్శి శ్రీ టి. నాగేశ్వరరావు, శ్రీ సుబ్రమణ్యం తదితర కార్యకర్తలు అభినందిస్తున్నప్పటి దృశ్యం.



మఱునాడు కుమారస్వామి వచ్చెను.

ధర్మారావు "విశేషములే"మని అడిగెను.

కుమా: రాత్రి మీరు వచ్చిన తరువాత మిమ్ము వారందరును ఆడిపోసికొనిరి.

ధర్మా: ఎవరెవరు? రాధాపతి కూడనా?

కుమా: ఆయన యెక్కువలేదులెండి! ఎక్కువగామా పుసుకుడు.

ధర్మా: చక్రవర్తియా? ఏమన్నాడు?

కుమా: మీరు వట్టి చాదస్తుల ట!

ధర్మా: అది వైదిక శబ్దమునకు పర్యాయవాచకము. నష్టములేదు.

కుమా: మంగమ్మ మిమ్ము వెనుక వేసికొని వచ్చినది.

ధర్మా: నేనచ్చుటలేనుగా! ఎట్లు వెనుక వేసికొన్నది?

కుమా: (నవ్వి) నిన్న బలే చమత్కారము చేసినారే.

ధర్మా: ఏమి చేసినాను.

కుమా: నాకు తెలియదండీ! వారు శ్యామలను నాకిత్తుమని నిర్ణయించుకొనినట్లు చక్రవర్తికి తెలియనీయలేదు. అందరు వెడలిపోయిన తరువాత ఒక గమ్మత్తు జరిగింది. చక్రవర్తి నా వద్దకు వచ్చి "ఏమండీ! శ్యామల మీకు వ్రాసిన ఉత్తరములేమైన చూపించెదరా? అని అడిగెను. నేనప్పుడే ఆకట్టితిని. రెండు మూడుత్తరములు చూపించి, మరికొన్ని చూపించక దాచితిని. చక్రవర్తి వానిని కూడ చూపించుమనెను. "నేను "వానిలో రహస్యములున్నవి చూపించరా"దంటిని అతడు ఏమి "ఏమి రహస్యము"లనెను. నేను "ఏమి రహస్యము లుండునండీ" అని నవ్వితిని, దానితో నేననుకొన్నంతయు జరిగినది. అతడు రాత్రి అంతయు శ్యామలతో మాట్లాడలేదు.

ధర్మా: (నవ్వుచు) శ్యామల యింత వఱకు వాసన చూడనట్టి ప్రసవమేనా?

కుమా: మనము పెండ్లియైనప్పటి నుండి చూచుకొనవలసినదేకాని యిటువంటి సంఘములో నిశ్చయములేదు. మన మనుమానపడితిమని కూడ అనరాదు. నా యందు ప్రేమకలది. అది నాకు, తెలియును

ధర్మా: చక్రవర్తి యింక ఎన్నాళ్ళుండును.

కుమా: పండ్లు పులిసినవి. ఊడిపోవుదాక ఉండునో, లేక ఈ లోపుగానే పోవునో!

ధర్మా: నా మీద అతనికి కోపము. నేను వాదించితినని మాత్రమేకాదు.

కుమా: అవునండోయి! అవును నాకు తెలిసిందండోయి! తెలిసినది.

ధర్మా: నీవు వట్టి పసివాడవు. ఆ కేకలేమిటి? అదియును గాక పంకజమ్మగారికి కూతును బ్రాహ్మణునికిచ్చి పెండ్లి చేయవలయునన్నది అతడు బి. ఎస్. సి. పాసైనను, నీవు బ్రాహ్మణుడవు.

కుమా: అవునండీ! వారందరును చూతునుగదా బ్రాహ్మణులన్నచో ద్వేషము. మఱల వారు బ్రాహ్మణులవలె ఉండవలయునని అభిలాష!

ధర్మా: మతాంతరులైన క్రైస్తవులకు మఱియును. నేను బందరులో చదువుకొనునప్పు డిద్దరు క్రైస్తవులకు పోరాటము వచ్చినది, వారిరువురు కాలేజీలో ఉపాధ్యాయులే! అందులో ఒకని తాత బ్రాహ్మణుడు. మరొకరి తండ్రి మాలవాడు.

మరొక బ్రాహ్మణోపాధ్యాయుని వద్దకు బోయి తమ పోట్లాట చెప్పి: "మేము వానితో కలసి కూడ భోజనము చేయమండి" వాని తండ్రి అచ్చముగా మాలవాడు. మా తాత బ్రాహ్మణుడండీ!" అనెను. ఆయన ఈ "భేదములు లేకుండుటకేగదా మీరు క్రైస్తవులలో కలసినది. ఇప్పుడును భేదములేనా!" అనెను. దాని కాబ్రాహ్మణ క్రైస్తవుడు మిగుల చక్కని సమాధానము చెప్పెను. అతడన్నదిది: "మేము క్రైస్తవుల మైనతరువాత క్రైస్తవులలోనున్న భేదములను హిందువులలోనున్న భేదములచేత హెచ్చు వేసినాము. మాలో రోమను కాథలిక్కులు, ప్రాటెస్టెంటులు నట్లుండగా, ప్రాటెస్టెంటులలో లూథరను మిషనువారు, ఇంగ్లీషు మిషనువారు మొదలుగా మన దేశములోననే చాలా బేధములు గలవు బేధములు లేనిదెచ్చుటనండీ! బేధము లేకపోయినచో మనుజులు కూడ పశువులవలె గుంపులు గుంపులుగా బ్రతకవలయును. మతమని అన్న వెంటనే బేధములున్నవి. ఎవని స్వార్థమెవడు వదులుకొనును.

కుమార: నిజమేనండి! పాపమతడెవరో మనస్సులో ఉన్నది బయటికి చెప్పినాడు. మరొకడు చెప్పడు.

ధర్మా: మనస్సులో ఉన్నది బయటికి చెప్పకుండ పైకి పెద్ద మనిషివలె నటించి, లోపల స్వయం పాకము చేయుట యిప్పటి నాగరికతకు కిరీటమైన చిహ్నము.

కుమా: మీరు నేడు మరల వత్తురా?

ధర్మా: ఇప్పుడప్పుడే కాదు.. రెండు మూడు రోజాలు పోనిద్దు.


కుమార: నేడెందుకు రాగూడదు?

ధర్మా: నీకు తెలియదోయి! అట్లుంచుము, మఱల వచ్చెదను గదా! **(ఇంకా ఉంది)**

తొలి ఝాము


నిశిరేకలు చీల్చుకుంటూ
నిశాచరుని తరిమివేస్తూ
ఉషా సమేతుడై వస్తున్నాడు
కమలా ప్రియుడు!
మంచు బిందువులు
ముద్దాడిన పూల బాలలు
బాల భానునికి స్వాగతాలు పాడుతున్నాయి
కనురెప్పలు విచ్చుకొని ఎదురు చూస్తున్నాయి!
కళ్ళు నులుముకుంటూ
కలల తెరలను చీల్చుకుంటూ
కన్నెపిల్ల కన్ను తెరచింది-
'అప్పుడేనా సూర్యోదయం?' అంటూ!
తొలి కోడి పిలుపులతో
ఆవు దూడల అంబాలతో
లేగ కుర్రల రంకెలతో
పల్లె వళ్ళు విరుచుకొంది!
వరునికై ఎదురు చూసే
నూత్న వధువులా-
పసుపు పారాణితో
అలంకరించుకొంది ప్రభాత కన్నియ!
నులివెచ్చని తొలి కిరణాలు
తమకంతో తనను స్పృశించగ
సిగ్గుల మొగ్గై పరవశించింది ప్రకృతి-
పులకించింది భూదేవి!

-శ్రీమతి ఝాన్సి కె. ఎ. కుమారి




చిన్నారి బాలల దీన గాథలు

"అమ్మా! కొంచెంసేపు బయటకు వెళ్ళి ఆడుకొని వస్తానమ్మా, సునీల్, సురేష్ అందరూ హాయిగా ఆడు కుంటున్నారు", వీధిలో ఆడు కుంటున్న పిల్లల వైపు చూస్తూ ఆశగా అడిగాడు ఎనిమిదేళ్ళ సుధీర్ వాళ్ళమ్మను. ఆటల్లేవు, పాటల్లేవు, నోర్మూసుకుని హోమ్‌వర్క్ పూర్తి చెయ్యి. పుస్తకాల ముందు నుంచి కదిలావంటే కాళ్ళిరగ్గొడతాను అంటూ, కోపంగా గుడ్లురిమింది వాళ్ళమ్మ. పగలంతా స్కూల్లో గడిపి, సాయంత్రం అయ్యేటప్పటికి బస్సుల్లోనో, రిక్షాల్లోనో నీరసంగా ఇంటికి వచ్చేటప్పటికి తోటకూర కాడల్లాగా వడిలిపొయ్యే చిన్నారులెందరో. ప్రొద్దున్నే నాలుగు మెతుకులు తినేసి, అదరాబాదరాగా స్కూలుకెళ్ళి వచ్చే పిల్లలకు సాయంత్రం కాస్త ఆటలాడి వూపిరి పీల్చుకోవాలను కోవడం సహజమే కదా! కానీ కొంత మంది. తల్లులు వాళ్ళు బడినుండి వచ్చాక కాసేపు కూడా ఆడుకోనీక, తినడానికి కాస్త పెట్టి, వెంటనే పుస్తకాలు ముందేసుకుని కూర్చో మంటారు. కాసేపు ఆడినంత మాత్రానే, జీవిత కాలం అంతా వృధా అయిపోయినట్లు, వాళ్ళ పిల్లలకు అందుకనే రాంకులు రావడం లేదన్నట్లు మాట్లాడతారు. రోజూ కొద్దిసేపు ఆడుకోవడం వలన శరీరానికి, మనసుకూ ఎంతో ఆహ్లాదంగా వుంటుందని వారు గమనించరు. ఎంతసేపూ చదువు, చదువు అంటూ ఏదో అయ్యేయెస్ పరీక్షలకు వెళ్ళే వాళ్ళలాగ చిన్నారులను చిత్ర వధ చేస్తుంటారు. వాళ్ళు రాత్రిళ్ళు నిద్రతో తూగుతున్నా, తిట్టి, కొట్టి చదివిస్తుంటారు. అందుకే, చిన్నప్పటి నుండి ఒక క్రమపద్ధతిలో ఆటలకు, చదువుకు ఇంత సమయం అని కేటాయిస్తే ఏ పేచీ వుండదు.



మరికొందరు తల్లిదండ్రులు ఒక ప్రక్క పిల్లలను చదవమని పోరుతూ, ఇంకొకప్రక్క వాళ్ళు రేడియో పెద్దగా పెట్టడమో, టి వి చూడటమో, ప్రక్కింటివాళ్ళతో పెద్దగా కబుర్లాడ్డమో చేస్తూంటారు. ఇంక ఆ పిల్లల బుర్రల్లోకి చదువు ఎట్లా దూరుతుందో చెప్పండి? చాల మంది, పిల్లలను చదువు చదువు అని చెప్పడంతోనే తమ డ్యూటీ అయిపోయిందనుకుంటారు. అసలు వాళ్ళు ఏం చదువుతున్నారో, ఎట్లా మార్కులు వస్తున్నాయో, పాఠాలు అర్థం చేసుకోగల్గుతున్నారో లేదో అనే విషయాలు అసలు పట్టించుకోరు. ఆనక, వాళ్ళు సరిగ్గా చదవక పరీక్ష తప్పితే, అది వాళ్ళ పిల్లల లోపం కానట్టు మాట్లాడతారు.



అదే విధంగా పిల్లలను చిన్నతనం నుండీ వారికి ఏ సబ్జెక్టు అంటే ఆసక్తి వున్నదో గ్రహించి, ఆ రంగంలో వాళ్ళకు శిక్షణ ఇప్పించి పైకి తీసుకువస్తే వాళ్ళెంతో వృద్ధిలోకి వస్తారు. అలాకాకుండా తల్లిదండ్రులు తమ కోర్కెల ప్రకారం పిల్లలను వారికి ఇంట్రెస్ట్ లేని కోర్సులలో చేర్చి, తర్వాత వాళ్ళు చదవలేకపోతే ఎంతో బాధపడవలసి వస్తుంది. పాశ్చాత్య దేశాలలో ఈ విషయానికి ఎంతో ప్రాముఖ్యత నిస్తారు. అక్కడ విద్యార్థులు చిన్న తనం నుండే తమకిష్టమైన ఆసక్తి వున్న విభాగంలోనైనా చదువుకోవడానికి సౌకర్యం వున్నది. తల్లి దండ్రులు కూడ వారి అభిప్రాయాలను పిల్లలపై బలవంతంగా రుద్దక, వారెన్నుకున్న విషయంలోని మంచి, చెడ్డలను అవగాహన కల్గించి, సలహాల నివ్వాలి. పిల్లలేకదా? వాళ్ళకేం తెలుస్తుందని నిర్లక్ష్యం చేస్తే మొదటికే మోసం! ఫలానా విషయం పై నాకు ఆసక్తి వున్నదని వాళ్ళంతట వాళ్ళే స్వయంగా ఆలోచించి, కృషిచేయగలిగేలా తీర్చిదిద్దాలి. ఏవిధంగానూ వాళ్ళకి చదువు అంటే భయం, విసుగు, ఏహ్యత కలగకుండేలా చేయగలితే, రేపటి పౌరులైన నేటి బాలలే నవభారత నిర్మాణానికి నడుం కడతారనడంలో సందేహం లేదు.

–నీరజ, వేటపాలెం

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు ....

పూర్తి చిరునామా ....

....

సంతకం

వారఫలం

15-4-1988 శుక్రవారం నుండి 21-4-1988 గురువారం వరకు

★ **మేషం:** వారమంతా శుభంగా జరిగిపోతుంది. ఒకానొక వ్యాపార విషయం మీకు అనుకూలం. సభా మర్యాద యున్నది. పత్రికా ప్రశంసలున్నాయి. ప్రజారంగాన ప్రసిద్ధియున్నది. స్త్రీలకు· అనుకూలం. ఆర్థిక రంగాన సర్వానుకూలం. ఉద్యోగాన మేలున్న వారం.

★ **వృషభం:** వారమంతా అనుకూలం. మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆదాయమున్నది. ప్రజారంగాన, వృత్తియందు అనుకూలం. రాజకీయంగా మీకు గెలుపున్నది. మాటకు విలువ గ్రామాన నగరాన చేకూరుట నిశ్చయం. ధనాదాయమున్నది. కళారంగాన, అనుకూలం. స్త్రీలకు: వృత్తిలో మేలు, రాజకీయాన మేలు లేదు, జాగ్రత్త!

★ **మిధునం:** ఉత్తమ ఫలదాయకమైన వారం. ఉద్యోగాన ప్రసిద్ధి యున్నది. కొందరకు క్రొత్త ఉద్యోగ మందు అభిమానులు వలన మేలున్నది. ఒకానొక విషయంలో మీకు పదిమంది సహకారంతో మేలు చేకూరుతుంది. విద్యా విషయంలో విద్యార్థి వర్గానికి అనుకూలం. స్త్రీలకు: వృత్తి యందు మేలే.

★ **కర్కాటకం:** విలువ గల వస్తు సేకరణకు మీకు అవకాశమున్నది. మీకు దగ్గర బంధువుల యింటికి వెళ్ళవలసిన అగత్యం ఏర్పడుతుంది. ఒకానొక వ్యవహారం సర్వానుకూలంగా పరిణమిస్తుంది. సంతాన సంబంధమైన ఉద్యోగాలందు కొంత మేలు కలుగుతుంది. స్త్రీలకు: రాజకీయాలందు అనుకూలం. సభా మర్యాద, వృత్తియందు గౌరవం.

★ **సింహం:** ఆదాయమున్నది. అనుకూల వార్తాశ్రవణం, అనారోగ్య బాధ తొలగుతుంది. కళారంగానుభవం గల వారికి అనుకూలం. సాహిత్య రంగాన అనుకూలత గల వారం. వ్యాపారంలో ఎలాంటి ఇబ్బంది రాదని గ్రహించాలి. స్త్రీలకు: మరియాద, గౌరవం, చిత్రరంగానుకూలత గల వారం.

★ **కన్య:** మీకు ధనాదాయ లోపం లేదు. అధికారమందు వృద్ధి చెప్పదగిన దినం. విరోధులున్నారు గమనించి మెలగండి, అనవసర వ్యవహారాలుంటాయి ఎంత జాగ్రత్త వహిస్తే అంత మేలు. చలనచిత్ర రంగానుకూలత గల వారికి చక్కని అవకాశాలుంటాయి. స్త్రీలకు: వృత్తియందు లోపం. ఆర్థికానందం.

★ **తుల:** వృత్తి యందు అనుకూలత చెప్పదగిన కాలం. ఇంకా కొంత కాలం కూడా సర్వ కార్యాలందు అనుకూత యున్నది. మీ ఆలోచనలు శుభాంతంగా ముగిసి పోతాయి. రాజకీయాలందు అనుకూలమే, గ్రహించాలి.

★ **వృశ్చికం:** ప్రత్యక్షంగా అపకారం జరగకపోయినా పనులు ఏ విధంగా సానుకూలం కావు. ఈ వ్యవహారం జరిగిందనే ఆనందం లేదు. సహాయార్థం యిచ్చిన అప్పులు వసూలయ్యే మార్గంలేదు. శుభ కార్యాలోచనలుంటాయి. స్త్రీలకు. 'ఈ విషయం యిలా సానుకూలమయింది' గదా అని మానసికానందం.

★ **ధనుస్సు:** అనుకూల మిత్ర సమాగమం. వ్యాపారరీత్యా అనుకూలం. విద్యా విషయకంగా పెంపు కళారంగాభివృద్ధి. సజ్జన సాంగత్యం, యిత్యాది శుభాలకు ఆస్కారమున్నా, అధికంగా, అనవసరంగా ఖర్చు పెట్టవలసిన పరిస్థితులు ఏర్పడుతాయి. స్త్రీలకు: రాజకీయాలందు మేలు, ఉద్యోగ సంబంధంగా వృద్ధి యున్నది.

★ **మకరం:** రాజకీయంగా అనుకూలత కలిగిందిగా! పోటీలందు నెగ్గినారుగా! ఇకనేం? ప్రజాసేవ చేయటమే ముఖ్య పనిగా గ్రహించాలి. సులభ సుందరంగా ఒకానొక పని సానుకూలం కాగలదు. స్త్రీలకు: అభిమానించే వారున్నారు. అందువలన మీరు ఏ కార్యం చేపట్టినా మేలే. ఆరోగ్యమందు వృద్ధి

★ **కుంభం:** 'అదేమి యిదేమి' అని ఒకానొక వ్యవహారం అలక్ష్యం చేస్తారు. అందు మూలాన కొంత అనానుకూలత చేకూరుతుంది. రాజకీయంగా చెప్పదగిన మార్పులు లేవు. అధికారమందు వృద్ధి చెప్పదగిన సమయం. స్త్రీలకు: సుఖశాంతులు, ఆదాయమందు వృద్ధి, ఆరోగ్యాభివృద్ధి.

★ **మీనం:** కొన్ని మార్పుల వలన వ్యాపారమందు మేలు జరుగనున్నది. క్రొత్త వ్యాపారం ప్రారంభించుటకు అనుకూలం. విద్యా విషయంగా, కళారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. ముఖ్య బంధు సమాగమమున్నది. శుభ కార్య ప్రస్తావనలుంటాయి. స్త్రీలకు· వృత్తియందు మేలు, ఆరోగ్యాభివృద్ధి గ్రహించండి.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada - 520 003. Acting Editor : M. Madhava Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 61247, 61248, 75569 Editorial : 75667



దూరదర్శనం

లత

తెనాలి రామకృష్ణ

తిరిగి ప్రారంభించి- టి. వి. ఒక మంచి పని చేసింది- బంగారు చిలక- మీరూ ఆలోచించండి- చాలా సీరియల్స్ వేసిన పాపం పోతుంది- కాస్త ప్రేక్షకులు ఆనందిస్తారు.

తాతాచార్యుల వారి వేశ్యాలంపటత్వాన్ని పసిగట్టి రామకృష్ణుడు పట్టుకుంటాడు. ఎవరితో చెప్పద్దని ఆచార్యులవారు బ్రతిమాలగా- చెప్పకుండానే గాడిదలు తాతాచార్యులవారి పూర్వీకులని ఆయన శిష్యుడి చేతే అనిపించాడు. కొంచెం డొంకతిరుగుడు ఉన్నాగాని మంచి పద్యాలూ- డైలాగులూ ఉన్నాయి. పుక్కిటి పురాణాలు ఎప్పుడూ బాగుంటాయి.

యక్షగానం

నాటిక- రచన ఎమ్. వి. యస్. హరనాథరావు. రచయిత కళాకారుల జీవితాలు దరిద్రంతో నశిస్తున్నాయని చెప్పటానికి సినిమాల్లో ఎక్స్ట్రా నటీనటవర్గాన్ని తీసుకోవాలిగాని- కూచిపూడి బ్రాహ్మనుల్ని తీసుకో కూడదు.

కూచిపూడి యక్షగానాలు రాజులకాలంలోనూ ఈ కాలంలోనూ కూడా ఆదరింప బడుతున్నాయి. మొన్ననే భామవేషం వేసే వేదాంతం సత్యనారాయణగారికి లక్ష రూపాయలు ఇచ్చింది ప్రభుత్వం- కొన్నాళ్ళ కిందట పద్మశ్రీ ఇచ్చింది. సహజంగా ఆస్తి ఉంది. మిగతావారు సినిమాలూ డాన్సు పాఠాలూ చెప్పి సుఖజీవనం చేస్తున్నారు. ఆ సంగతి నాకు తెలుసు. హరనాథరావుకి ఎడంవైపు ఆలోచనలకొద్దీ ఈ నాటకం వ్రాశాడు. నాటకం బాగానే ఉంది కాని యదార్థంకాదు. కళ యదార్థానికి దగ్గరగా ఉండాలి. ఆ విషయం రచయిత మరచిపోరాదు. హేతువాది మరి!

మీరూ ఆలోచించండి

దర్శకత్వం- తాతినేని ప్రకాశరావు. కనకారావు కట్టిన వంతెన కూలిపోయింది గనక కరణం జైలు కెళ్ళాడు- కరణీకాలు పోయాయి గనుక కనకారావుని ఆశ్రయించాడట. భూస్వామ్యవర్గం పైవాళ్ళనీ కిందవాళ్ళనీ కూడా అన్యాయం చేస్తోంది.

శ్రీరాములుగారు నల్ల కళ్ళజోడులోంచి పేపరు చదవటం- నటనాకాదు, మంచి దర్శకత్వం కాదు. నాగేశ్వరరావుగారు దాన్ని మెచ్చుకొంటూ కొన్ని డైలాగులు చెప్పడం ఆయన స్టేటస్‌కి తక్కువ. ఇది ముందే రికార్డయి పద్మభూషణ తరువాతొచ్చింది. ఏం చేస్తాడు ఆయన మాత్రం?


బంగారు చిలక

ఈ బంగారుచిలక అందానికితోడు కిందటివారం వేసిన ఫిలుమే మళ్ళీ చుట్టారు- ఇలాటి చెత్త నాటకానికి తోడు టి. వి. స్టేషనులో బి. జె. పి. వాళ్ళు చేసిన దాడిలో ఈ ఫిలిమ్ పోయిందా? మరి ఎందుకు వేసిందే వేశారు?

ఏమయినా గోవింద నిహలానీకన్నా పనికిమాలిన కవిగారి కలంలోంచి ఈ చెత్త వచ్చినట్టుంది. మొదటి నుంచీ ఇది ఏడిచి మొత్తుకున్నట్టున్నది- డైలాగుల సంబడం చెప్పనవసరంలేదు హీరో వేసినాయన చలిమిడి ముద్ద లాగున్నాడు. చిట్టిబాబు ఫరవాలేదు.

శక్తి

జయకాంతన్ కథా వాహిని పత్తే ఆశాకే- అయుండాలి. హిందీ అక్షరాల్లో పత్తు బదులు పక్క అక్షరం వ్రాస్తారు- ఒకావిడ తన యవ్వనాన్ని భర్తనీ ప్రేమనీ తుంచుకోటం - ఇప్పుడు వార్ధక్యంలో కోడలు చెప్పిన మాట వినటం లేదు. అదీ కథ. □



'జీవన్ సంధ్య' (టెలీ ఫిలిం)లో అనుపమ్‌ఖేర్

క్రీడారంగం వింతలు – విశేషాలు!

క్రీడారంగ వింతలు ఎన్నో. కొన్ని నమ్మలేని యదార్థాలు కలవు. ఈ యదార్థాలను విన్నవారు ఆశ్చర్యపడుట కలదు. అందులో కొన్ని....

గత యేడు ఐరోపాలో ఉత్తమ ఫుట్‌బాల్ ఆటగానిగా ఎంపిక అయిన ఇటలీ ఆటగాడు రూట్ గుల్లిట్ కాళ్ళు ఎంతో విలువైనవిగా భావించి పదికోట్ల లిరా అంటే 8.2 లక్షల డాలర్లు (మన రూపాయి విలువ పదకొండు కోట్లకు) ఇన్స్యూరెన్స్ చేయబడ్డాయి. డచ్‌లో జన్మించిన 25 ఏళ్ళ గుల్లిట్‌ను ఇంగ్లాండుకు చెందిన 'వరల్డ్ సోకర్', హాలెండ్‌కు చెందిన 'వోట్‌బాల్', బెల్జియంకు చెందిన 'ఫుట్ ఆఫ్' పత్రికలు నిర్వహించిన బాలట్‌లో గత యేడు ప్రపంచ ఫుట్‌బాల్ ఆటగానిగా కూడా ఎంపిక అయ్యాడు. పి. ఎస్. వి. హైకర్‌హోవన్ నుండి మిలాన్ క్లబ్‌నకు గత వేసవిలో ఆరు లక్షల పౌనులకు గుల్లిట్ మార్పు అయ్యాడు. బాలట్‌లో గుల్లిట్‌నకు గత ప్రపంచ కప్ హీరో మెరడోనా (అర్జంటీనా) కన్నా రెట్టింపు పైగా ఓట్లు బ్యాలట్‌లో వచ్చాయి. మెరడోనా కాళ్ళు ఎనిమిది కోట్లు లిరా (6.6 లక్షల డాలర్లకు) ఇన్స్యూరెన్స్ చేయబడ్డాయి. మిలాన్ క్లబ్‌కు చెందిన తోటి ఆటగాడు మార్కోవన్ బాస్టన్ తృతీయ స్థానము పొందాడు.

1956 మెల్బోర్న్‌లో 184". 11", 1960 రోమ్‌లో 194'.1 3/4", 1964 టోక్యోలో 200".1/1"2", 1986 మెక్సికో సిటీలో 212".6 1/2" దూరము డిస్కస్ విసరి వరుసగా నాలుగు ఒలింపిక్ క్రీడోత్సవాలలో స్వర్ణ పతకములు సాధించిన యు. ఎస్. ఎ కు చెందిన జి. ఆల్‌ఫ్రెడ్ బయర్టర్ 51వ ఏట సియోల్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకము తిరిగి సాధించుటకు ప్రయత్నం చేస్తున్నాడు. ఇదివరకు ఒలింపిక్స్ డిస్కస్‌లో రుమేనియా మహిళా లియామనోలిన్ ఆరు ఒలింపిక్స్‌లో ఏదో ఒక పతకము సాధించినది. అలాగే ఇటలీకి చెందిన పియోట్రో సియోల్ ఒలింపిక్స్ పరుగు పోటీలలో అయిదవసారి పతకము సాధించాలి అనే దీక్షతో ప్రయత్నము చేయుచున్నాడు.

క్రికెట్ ఆటలో సిక్సర్స్, ఫోర్స్ మించి ఒకే ఒకసారి బ్యాటింగ్ వలన పరుగులు సాధించుట కలదు. కాని ఈ నిబంధన ప్రవేశపెట్టక ముందు 286 పరుగులు సాధించిన విషయము తెలియకపోవచ్చును. ఇది డౌన్ అండర్‌లో జరిగిన ఒక క్రికెట్ పోటీలో బ్యాట్స్‌మన్ బంతిని గట్టిగా కొట్టగా అది ఆటస్థలము దగ్గరగా వున్న బాగా పొడుగుగా వున్న చెట్టు కొమ్మల్లో యిరుక్కున్నది. బంతి క్రింద పడలేదు. చెట్టు ఎక్కడానికి వీలులేదు. అది



అయిదవసారి ఒలింపిక్ పతకాన్ని సాధించాలని కృషి చేస్తున్న పియోట్రో మెన్నియా

తేనెపెట్టు. ఫీల్డింగు చేయుచున్న క్రీడాకారుల పరిస్థితి అస్తవ్యస్తంగా యున్నది. అక్కడ బ్యాట్స్‌మన్ వరుసగా పరుగులు చేస్తున్నారు. బ్యాట్స్‌మన్ 286 పరుగులుచేసి అలసిపోయాడు. బంతి క్రిందపడలేదు. ఆఖరికి ప్రేక్షకులలో ఒకరు తుపాకి తెచ్చి బంతిని గురిపెట్టి కొట్టాడు. బంతి

పదకొండు కోట్ల రూపాయలకి భీమా చేయబడిన కాళ్ళుగల రూట్ గుల్లిట్



క్రిందపడినది. తర్వాత క్రికెట్‌రంగ మేధావులు నిబంధనములలో మార్పుచేసి సిక్సర్స్, ఫోర్స్ ప్రవేశపెట్టారు.


జూన్ 10 నుండి 25 వరకు జర్మనీలో జరగనున్న ఎంతో ఆసక్తికరమైన "యూరో 88" (యూరోపియన్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్) చిహ్నము (మాస్కాట్) వాల్ట్‌డిస్ని రూపొందించినది. 'బెర్ని' అని నామకరణం చేశారు. ఈ చిహ్నము తమ ప్రకటనలతోపాటు ప్రకటించుకొనుటకు అనేక వ్యాపార సంస్థలు పోటీలుపడి వచ్చాయి. పోటీ నిర్వాహకులకు ఎంతో ఆదాయం లభించినది.

ఒలింపిక్ క్రీడలలో అత్యధిక పతకములు సాధించిన పురుష క్రీడాకారుడు అమెరికాకు చెందిన రేమండ్ క్లారన్స్ ఎవ్రి 10 పతకాలు గెల్చాడు. మహిళా విభాగములో చెకొస్లోవేకియాకు చెందిన వేరా కస్లవస్క – ఒడ్లజిల్ 7 పతకాలు గెల్చినది. ఒకే ఒలింపిక్ పోటీలో యు. ఎస్. ఎ. ఈతగాడు మార్క్ స్పిట్జ్ 4 వ్యక్తిగత, 3 రిలేపోటీలలో పతకాలు గెల్చాడు. 1912 ఒలింపిక్స్‌లో 65 సం. 258 రోజుల వయసు గలిగిన ఆస్కార్ జిస్వహ్న (1896 – 1976) రన్నింగ్ డీర్ షూటింగ్‌లో బంగారు పతకము గెల్చాడు.

ఫుట్‌బాల్ పోటీలో విచిత్ర ప్రథమశ్రేణి పోటీలో 36 గోలుల రికార్డు స్కాటిష్‌కప్ పోటీలో 1885 సెప్టెంబరు 5న అర్బ్రోత్ జట్టు బాన్ అక్కార్డ్‌జట్టును 36 – 0 స్కోరుతో ఓడించినది. వ్యక్తిగత రికార్డు పోలెండ్‌కు చెందిన స్టీఫన్‌స్టానీక్ 16 గోలులు 1942 డిసెంబరు 13న చేసాడు.

2000 ఏళ్ళ క్రితం నిర్మించిన "గ్రేట్ చైనా వాల్" (ప్రాచీన ప్రముఖ చైనాలో గల ఒక గోడ)ను యిటీవల మొదటిసారిగా చైనా వాస్తవ్యుడు గాక, విదేశస్థుడు గోడపై పరుగెత్తి రికార్డు నెలకొల్పాడు. బ్రిటన్‌వాసి, మాజీ టీచర్ విలియం లిండసే 2,500 కిలోమీటర్లు గల ఈ గోడపై ఎవరు తోడు లేకుండా మండు ఎండలో, ఎడారిలో, కొండ గుట్టలు రాళ్ళు దాటి, దప్పిక, ఆకలిని సహించి పూర్తిచేసాడు. జియాయుగాన్ వద్ద ప్రారంభమయిన ఈ గోడ షాన్ హై గుయాన్ వద్ద సముద్ర తీరము వరకు కలదు. సుమారు ఎనిమిది నెలలు పట్టినది అతనికి. విలియం లిండసీ ప్రాచీన ప్రముఖ గోడపై పరుగెత్తి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ఎక్కుటమేకాక క్షేమంగా తన స్వంత ఊరు లివర్‌పూల్ చేరానని అతనికి తృప్తి మిగిలినది.

– ముకరమ్


CAT 1000
Computer Aided Technology
CAT 1000 SE
Insight DE-688
Black

హైదరాబాద్ నోట్‌బుక్

గవర్నర్‌పై రాష్ట్ర మంత్రివర్గం విమర్శ:

రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి 3వ తేదీన సమావేశమై రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్‌జోషి రిపబ్లిక్‌డే పెరేడ్ ప్రసంగం ధోరణిని విమర్శిస్తూ అసాధారణమైన తీర్మానం చేయడం, రాష్ట్ర ప్రభుత్వానికీ, గవర్నరుకూ గల సంబంధాల విషయంలో ఆమెకు తగిన సలహాలిమ్మని రాష్ట్రపతిని కోరుతూ అసాధారణమైన తీర్మానం చేయటం నూతన పరిణామాలకు దారి తీయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాభివృద్ధి శాఖలలో చేసిన గణనీయమైన పురోగతిని గవర్నర్ తమ ప్రసంగంలో తక్కువ పరచడాన్ని ఈ తీర్మానం తీవ్రంగా విమర్శించింది. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని గురించిన వాస్తవ విషయాలను రాష్ట్రపతికి తెలియజేయాలని, రాష్ట్రపతి వాస్తవాలను తెలుసుకొని, గవర్నరుకు ప్రజలు ఎన్నుకొన్న రాష్ట్ర ప్రభుత్వంతో గల సంబంధాల పరిరక్షణాభివృద్ధులకు అనుగుణంగా గవర్నరు తన విధులను నిర్వహించేట్టు రాష్ట్రపతి మార్గదర్శకులు కాగలరని ఈ అసాధారణమైన తీర్మానం కోరింది. గవర్నర్ ప్రవర్తన, ప్రసంగాలు రాష్ట్రం ఆత్మ గౌరవానికి భంగకరంగా ఉన్నవని మంత్రివర్గం అభిప్రాయపడింది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, గవర్నరుకు మధ్యనగల దవరవలను మరింత పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం మరొక తీర్మానం చేసింది. ఇది గవర్నర్ సిబ్బంది ఖర్చుకు సంబంధించింది. గవర్నర్ సిబ్బంది ఖర్చు 1986-87, 1987-88 సంవత్సరాలలో గరిష్ఠ పరిమితిని దాటిపోయిందని, గవర్నర్ ఈ విషయాన్ని గమనించాలని ఈ తీర్మానం కోరింది. ఈ విషయాలను విధాన వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ వసంత నాగేశ్వరరావు వివరంగా పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ అసాధారణమైన తీర్మానాలు ఎలాటి పరిణామాలకు కారణమవుతాయో వేచి చూడాలి.

'అభినందన' ఏకాదశ కవయిత్రుల సమ్మేళనం:

అభినందన సంస్థ సంక్రాంతి సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో ఏకాదశ కవయిత్రుల సమ్మేళనం ఏర్పాటు చేసింది. దీనిలో డాక్టర్ వాసా ప్రభావతి మున్నగు పదకొండుగురు కవయిత్రులు పాల్గొన్నారు. అధ్యక్షత వహించిన డాక్టర్ సి. నారాయణరెడ్డి తమ ప్రసంగంలో అభినందన సంస్థ కృషిని ప్రశంసించారు. ఈ సమావేశంలో శ్రీమతి శారదా అశోకవర్ధన్ "మువ్వలు మూడు" అనే పుస్తకాన్ని సుప్రసిద్ధ రచయిత్రి కుమారి వాసిరెడ్డి సీతాదేవికి అంకితమిచ్చారు. శ్రీ బాపురెడ్డి, శ్రీమతి తురగా జానకీరాణి ఈ పుస్తకాన్ని ప్రశంసించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి మహిళలు మాత్రమే నిర్వహిస్తున్న అభినందన సంస్థ సేవను ప్రశంసించారు. శ్రీమతి భవాని స్వాగత వచనాలతో ప్రారంభమైన ఈ సమావేశం శ్రీమతి బాలా త్రిపుర సుందరి వందన సమర్పణతో సమాప్తమైంది.

సంఘ సేవా పరాయణలకు సన్మానం:

ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి సి. చంద్రమతీదేవి ప్రథమ వర్ధంతి సందర్భంగా తొమ్మండుగురు సంఘసేవా పరాయణలను లోక్ ఆయుక్త శ్రీ ఆవుల సాంబశివరావు ఫిబ్రవరి 2వ తేదీన ఆంధ్ర యువతీ మండలిలో జరిగిన సమావేశంలో సన్మానించారు. సమావేశానికి శ్రీ సాంబశివరావు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, శ్రీమతి చంద్రమతీదేవి స్వార్థ రహిత సంఘ సేవను ప్రశంసించారు. ఆమె జీవితమంతా సేవా త్యాగాల గాథ అని, సంఘ సేవకులు ఆమె గుణ గణాలను స్వాయత్తం చేసుకోవాలని, ఎలాటి వైయక్తిక, రాజకీయ ప్రయోజనాలను ఆశించని 'ఆమె ఆదర్శాన్ని' అనుసరించాలని ఆయన ఉద్బోధించారు. ఈ సందర్భంలో వెలువరించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన డాక్టర్ కె. లక్ష్మి రఘురామయ్య ప్రసంగిస్తూ, సాంఘిక సేవ రాజకీయాలకు దూరంగా వుండాలని కోరారు. పిదప సుప్రసిద్ధ సంఘసేవా పరాయణలు శ్రీమతులు మాసూమా బేగం, సి. అమ్మన్న రాజా, డాక్టర్ కె. లక్ష్మి రఘురామయ్య, అద్దేపల్లి వివేకానందాదేవి, ఎ. కె. ధగే, ఆవుల జయప్రదాదేవి, డాక్టర్ వి. సరస్వతీరావు, కె. సుగుణమణి, బి. కస్తూరీబాయి కృష్ణంరాజు గార్లు సన్మానింపబడ్డారు.

శ్రీ పదార్చనకు రెండు అవార్డులు:

ఒక విధంగా ఇది అన్నమయ్య యుగమేమో! గాలివలె, నీటివలె అన్నమయ్య సంగీతం సర్వత్రా వ్యాపిస్తున్నది. 15వ శతాబ్దంలో సాళువ వంశస్థులైన విజయనగర సార్వభౌముల కాలంలో జీవించిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వేంకటేశ్వరుడు మాత్రమే సర్వ శరణ్యమని నమ్మి, స్వామిపై 12 శతకాలు, 32వేల సంకీర్తనలు దేశి కవితలో రచించిన పద కవితా పితామహుడు అన్నమయ్య. అతని సంగీత సాహిత్య తాత్త్విక మార్గాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలనే సత్సంకల్పంతో శ్రీ శాండిల్య సారథ్యంతో "అన్నమాచార్య ట్రస్టు" అనే సంస్థ హైదరాబాదులో నెలకొన్నది. ఆయన రూపొందించబడిన 'గిఫ్టు బాక్సు' పథకంలో భాగంగా ప్రకటించబడిన గ్రంథం 'శ్రీ పదార్చన'. చారిత్రక నవలా చక్రవర్తి బిరుదాంచితులైన డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ ఈ గ్రంథం రచించారు. ఈయన ఇది వరకు 30 నవలలు వ్రాశారు. అన్నమాచార్యుని జీవితం ఆధారంగా ఈయన రచించిన శ్రీ పదార్చన అన్నమయ్యపై వచ్చిన తొలి తెలుగు నవల. దీనిని అన్నమాచార్య ట్రస్టు వారు లక్ష ప్రతులు ముద్రించారు. శ్రీ పదార్చనను ఉత్తమ నవలగా గుర్తించి, 1987 సంవత్సరపు ఉత్తమ నవలగా విజయవాడ పైడిపాటి కళాపీఠంవారు ఇటీవల సన్మానం చేశారు. హైదరాబాద్‌లోని రాజధాని ఆర్ట్స్ సంస్థ కూడా డాక్టర్ శివప్రసాద్‌ను 1987 సంవత్సరపు ఉత్తమ రచయితగా నిర్ణయించింది. అన్నమాచార్య ట్రస్టు వారు జేసుదాసు, బాలు, సుశీల వంటి గాయనీ గాయకుల చేత మాత్రమే కాక, ఈసారి శ్రీమతి ఆశాభోన్స్లే చేత అన్నమయ్య పాటలు పాడించి క్యాసెట్లను గిఫ్టు బాక్సులో ఉంచారు. తెలుగులో ఒక భక్తి ఉద్యమమే ప్రారంభమైందనవచ్చు.

ఉపశ్రుతి :

ఒక రాజకీయ నాయకుడు ముందు ప్రశంసించిన ఒక వ్యక్తిని విమర్శిస్తున్నారు. ఏం సార్, పూర్వం అతన్ని తెగ పొగడేవారు. ఇప్పుడు తిడుతున్నారేమిటి?- అనడిగాను. ఆ రోజులలో అతడు ఇప్పటికన్నా బుద్ధిమంతుడుగా ఉండేవాడు, తరుచు నా సలహాలు వినేవాడు- అని బ్రిటిష్ పూర్వ ప్రధాని విన్స్‌టన్ చర్చిల్ అన్నారు- అని ఆ నాయకుడు సమాధానమిచ్చారు.

—తిరుమల రామచంద్ర



"అభినందన" సంస్థ సంక్రాంతి సందర్భంగా ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నగరంలోని 11 మంది ప్రముఖ రచయిత్రులతో జరిగిన "ఏకాదశ" కవయిత్రుల సమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖ రచయిత్రి ప్రొఫెసర్ శ్రీమతి నాయిని కృష్ణకుమారి గారిని దుశ్శాలువాతో సత్కరిస్తున్న ఆనాటి ముఖ్య అతిథి ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి ప్రక్కన సంస్థ కార్యదర్శి శ్రీమతి భవాని.

కావలెను

కృష్ణా, కర్నూలు జిల్లాలలోని గ్రామములలో ... 10th ... రూ. 300/-లు ... 2 ... 75 ... [illegible]

(1) [illegible] (2) [illegible] కర్నూలు-3.

డా॥ కె. యల్. నారాయణ




[illegible]

L. K. క్లినిక్

[illegible]-522 201.

A Real Adventure With **AIR PISTOLS**

LICENCE NOT REQUIRED



"WEB-37" Rs. 620/-

"OLYMPIC-85" Rs. 395/-

.22 Bore Rifled Barrel

Postage Rs. 30/- Extra

High Quality at Low Price

For more details, write to

PRIME TRADERS

113, Rabindra Sarani, Calcutta-700 007

సీకో ఆటోమాటిక్ రిస్టువాచ్

[illegible] 10 ... రు. 40 ... [illegible]

Santi Trading Co (A)

P. O. LALBIGHA (GAYA)

ట్రాన్సిస్టర్‌తో కూడిన టేప్‌రికార్డర్ కేవలం రు. 60 లకు మాత్రమే.

[illegible] ... రు. 60 లకు మాత్రమే ... [illegible]

KALYAN TRADING CO. (T)

P. O. LALBIGHA (GAYA)

[illegible] (ఇంగ్లీషులో) [illegible]

1. [illegible]	రు. 40/-
2. [illegible]	రు. 100/-
3. [illegible]	రు. 100/-
4. [illegible]	రు. 150/-
5. [illegible]	రు. 100/-
6. [illegible]	రు. 65/-
7. [illegible]	రు. 1000/-

Mo / DD / IPO [illegible]

Premier Institute of Astrological Studies & Occultism

No. 24, [illegible] Street, West Mambalam,


MADRAS-600 033. Phone: [illegible] India





కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ తరఫున దక్షిణ మధ్య సాంస్కృతిక కేంద్రం నాగపూర్‌లో నిర్వహించిన 'యువ సంగీత నృత్య మహోత్సవ్' చివరి రోజులో ఎన్నికైన కూచిపూడి నర్తకి కుమారి శోభానాయుడు ... (అభినందిస్తున్న) కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ కమలాకర్ సొంటక్కె. ఈ పోటీలో ఆంధ్ర, కర్నాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఎన్నిక కాబడిన కథక్, కూచిపూడి, భరత నాట్యం, ఒడిస్సీ నృత్య కళాకారులు (18-30 సంవత్సరాల మధ్య వారు) పాల్గొన్నారు.

శుభమైన వంటి పేరు తాగాలనుకుని ... విద్యుతులున్నాయి. నీళ్ళు మరగబెట్టి వడపోసుకుంటారు. ... ఉపయోగిస్తారు. ... వాటి లోపాలు ఉన్నాయి. మరగబెడితే ... తొలగిపోయినా ... తగ్గిపోతాయి. ... దీనిని ఉపయోగించడం సులభం. గంటకు వందే లీటర్ల వేగంతో ... ఈ ఫిల్టర్‌తో ... నీళ్ళు ... 430/-రూ ...



ఉత్తమ వ్యాస పోటీ

అబ్బూరి కృష్ణమూర్తి స్మారకం — నేటి సమాజంపై ... ప్రభావం (అని) అంశంపై వ్యాసం. "... యువకుల పాత్ర" అన్న అంశంపై ... పోటీకి ... ఫౌండేషన్ ... ఇరువది పుటలు ... లేదు. రచన ... వ్రాయాలి. ... పంపాలి. ఎంట్రీ ఫీజు లేదు. ... 15 పైసలు కార్డు ...

60 పైసలు ... ఉత్తమ వ్యాసానికి ... బహుమతులు ... వారికి ... ప్రశంసా పత్రాలు ప్రత్యేక సభలో అందించబడతాయి. పంపవలసిన ఆఖరు తేదీ: ఏప్రిల్ 15. ... ఫౌండేషన్, ... 531214, విజయనగరం జిల్లా, ఆం. ప్ర.

అవీ - ఇవీ - అన్నీ

ఆంధ్రప్రదేశ్ మెజీషియన్స్ అసోసియేషన్ తరఫున విజయవాడ నగర మెజీషియన్ల ఆధ్వర్యంలో 1988 ఏప్రిల్ 22వ తేదీన విజయవాడలోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ ఇంద్రజాలికుల దినోత్సవం జరుగుతుందని కన్వీనర్లు మెజీషియన్ బోస్, మెజీషియన్ వై. వెంకటేశ్వరరావుగారు తెలియచేస్తున్నారు. ఉత్సవంలో పాల్గొనటానికి మెజీషియన్లకు ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదు. ఇతర వివరాలకు మెజీషియన్ బోస్, 39-4-15, దుర్గా టెంపుల్ రోడ్, లక్ష్మీపేట, విజయవాడ-520010 అనే చిరునామాకు రాయవచ్చును.